శ్రీ శ్రీనివాస పరబ్రహ్మణే నమః

శ్రియై పద్మావత్యై నమః

# శ్రీవేంకటాచలమాహాత్మ్యమ్

మఙ్గళాచరణమ్

శ్రియః కాన్తాయ కల్యాణనిధయే నిధయేఽర్థినామ్ ।
శ్రీవేంకటనివాసాయ శ్రీనివాసాయ మంగళమ్ ॥

శ్రీవేంకటాచలాధీశం శ్రియాఽధ్యాసితవక్షసమ్।
శ్రితచేతనమందారం శ్రీనివాసమహం భజే ॥

## శ్రీగరుడపురాణే

## త్రిషష్టితమోఽధ్యాయః

### వసిష్ఠం ప్రతి శ్రీవేఙ్కటాద్రి మాహాత్మ్య శ్రవణేచ్ఛ్వురున్ధతీ ప్రశ్నః

**శ్రీ గరుడః :-**

అరున్ధతీ సమస్తానాం అఙ్గనానాం పతివ్రతా ।
పతిం స్వం పరిపప్రచ్ఛ లోకానాం హితకామ్యయా॥ 1

**అరున్ధతీ :-**

"బ్రహ్మాత్మజ! నమస్తుభ్యం! ఇదం విజ్ఞాపనం శృణు ।
పతి శుశ్రూషణా దన్యత్ స్త్రీణాం ధర్మో న విద్యతే ॥ 2

న యాగ యోగౌ న తపో న తీర్థం న సురార్చనమ్।
సర్వధర్మాధికం స్త్రీణాం పత్యురేవ ప్రహర్షణమ్ ॥ 3

ఇతి శ్రుతం మయా త్వత్తః ఋషిభ్యోఽన్యేభ్య ఏవ చ
తథాఽపి జాయతే ప్రీతిః మమ కాచి ద్గరీయసీ ॥ 4

విష్ణుక్షేత్రే క్వచిత్పుణ్యే తీర్థే సర్వాతిశాయిని ।
కఞ్చిత్కాలం తపః కృత్వా విష్ణు ముద్దిశ్య యత్నతః ॥ 5

శ్రీ శ్రీనివాస పరబ్రహ్మణే నమః

శ్రియై పద్మావత్యై నమః

# శ్రీవేంకటాచలమాహాత్మ్యము

మంగళాచరణము

లక్ష్మీదేవికి భర్తయును, సమస్త శుభములకు నిధివంటి వాడును, పేదల పాలిటి పెన్నిధియై శ్రీవేంకటాచలమున నివసించు శ్రీనివాసునకు మంగళమగుగాక!

శ్రీ వేంకటాచలాధిపతియును, లక్ష్మీదేవిచే నధిష్ఠింపబడిన వక్షస్థలము కలవాడును, తననాశ్రయించిన చేతనుల కోర్కెలను దీర్చుటలో కల్ప వృక్షమును బోలినవాడునునగు శ్రీనివాసుని నేను సేవించుకొనుచున్నాను.

## శ్రీగరుడపురాణమునోని

## అరువది మూడవ అధ్యాయము

### శ్రీ వేంకటాచల మాహాత్మ్యమును వినగోరి అరుంధతి వసిష్ఠుని ప్రశ్నించుట:

**శ్రీ గరుడుడు :-**

స్త్రీలందరి యందును పతివ్రతయగు అరుంధతి లోకములకు మేలుచేయగోరి తన భర్తయగు వసిష్ఠుని 1

**అరున్ధతి :-**

బ్రహ్మపుత్రా! నీకు నమస్కారము. నా విన్నపము నాలింపుము, స్త్రీలకు పతిసేవకంటే వేరొండు ధర్మములేదు. 2

యజ్ఞములుకాని, కర్మజ్ఞానాది యోగములుకాని, పుణ్యతీర్థసంసేవనము కాని, దేవతారాధనములుకాని పతిని తన సేవలచే సంతసింపచేయుటకంటే నుత్కృష్టములు కానే రవు. పతి సంతసమే అన్ని ధర్మములను మించిన ధర్మమని 3

నీవలనను, పెక్కుమంది ఋషులవలనను వినియుంటిని. అయినను నాకొక గొప్ప కోరిక యొకటి కలుగుచున్నది. 4

ఒక పవిత్రమగు సకల పుణ్య క్షేత్రరాజమగు విష్ణు క్షేత్రమున కొంతకాలము శ్రీమన్నారాయణుని గూర్చి అతి ప్రయత్నముతో తపమునాచరించి 5

విష్ణో ర్ముఖేన సద్ధర్మం వాచయిత్వా జగత్కృతే ।
సర్వధర్మోత్తమం నృణాం దర్శయామీతి మే మతిః ॥ 6

అనుజ్ఞయా స్త్రియో భర్తుః ధర్మాచరణ ముత్తమమ్ ।
విష్ణుక్షేత్రం తాదృశం మే వద తీర్థోత్తమం తథా ॥ 7

గరుడః :-

అరున్ధత్యా పృష్ట ఇత్థం వసిష్ఠో వాక్య మబ్రవీత్ ।
సమ్య క్పృష్ట మిదం దేవి సర్వలోక హితేచ్ఛయా ॥ 8

తథా వదామి శృణు మే యథా హృత్సమ్ప్రహృష్యతి।
శ్రోతర్య ప్రతిపత్తౌ తు వక్తు ర్వాక్యం తథా భవేత్ ॥ 9

యథాఽన్ధే భర్తరి స్త్రీణాం సౌన్దర్యం సకలంవృథా ।
సావధానమనా భూత్వా శృణు తస్మాద్వచో మమ ॥ 10

## వసిష్ఠ వర్ణిత శ్రీ వేంకటాచల మాహాత్మ్యమ్

సువర్ణముఖరీ తీరే! కశ్చి దస్తి మహీధరః ।
వేఙ్కటాచలనామాఽసౌ సర్వ భూభృత్కులోత్తమః ॥ 11

అతిప్రీతి ర్మహావిష్ణోః తత్ర వేఙ్కటభూధరే ।
శ్వేతద్వీపా చ్చ వైకుణ్ఠాత్ భానుమణ్డల మధ్యతః ॥ 12

య న్నామ కీర్తయిత్వాఽపి సర్వ పాపక్షయో భవేత్ ।
సమస్తశ్రేయసాం సిద్ధిః తాదృశోవేఙ్కటాచలః ॥ 13

యస్మైవేఙ్కటశైలాయ నమస్కృత్వాఽపి దూరతః ।
సర్వపాపైః ప్రముచ్యేత తత్పుణ్యం క్షేత్రముత్తమమ్ ॥ 14

తత్ర స్వామి సరోనామ తీర్థమేకం విరాజతే ।
తతప్రశ్చిమే భూమికోలః తటే రాజతి దేవరాట్ ॥ 15

శ్రీమద్వరాహ దేవస్య వేఙ్కటాచల వాసినః ।
న మయా శక్యతే వక్తుం మహిమా బహుహాయనైః ॥ 16





శ్రీమన్నారాయణుని వలన లోకోపకారకమగునట్లు అన్ని ధర్మములను మించిన మంచి ధర్మము నొకదానిని మనుజులకు నొకదానిని తెలపుమని యడిగెను. 6

స్త్రీలు భర్తయనుమతి ననుసరించియే ధర్మము నొనరించుట శ్రేయస్కరమైనది. కావున నాకట్టి శ్రేష్ఠమగు విష్ణు స్థలము నొకదానిని తెలుపమని యడిగెను. 7

గరుడుడు :-

ఇట్లరుంధతి యడిగినంతనే వసిష్ఠుడు 'దేవీ! ప్రపంచము నకంతకు మేలు చేయగోరి చక్కగా అడిగితివి. 8

నా మనః ప్రీతి పూర్వకముగా తెలిపెదను వినుము. వినువారికి నమ్మకము లేనిచో 9

గ్రుడ్డివాడగు భర్త సాన్నిధ్యమున స్త్రీల సౌందర్యమంతయు వ్యర్థమగునట్లే యుపదేశికుని యుపదేశము వ్యర్థమగు చున్నది. కావున నా మాటలను నిశ్చలమగు మనస్సుతో వినుము. 10

## వసిష్ఠుడు శ్రీ వేంకటాచలమాహాత్మ్యమును వర్ణించుట

సువర్ణముఖరీ నదీతీరమున పర్వతశ్రేష్ఠమై వేంకటాచలమను పేరెన్నికగన్న పర్వతరాజమొకటి గలదు. 11

శ్రీమన్నారాయణుడు శ్రీ వేంకటాచలమున శ్వేతద్వీపము కంటెను, వైకుంఠము కన్నను, సూర్యమండల మధ్యస్థితి కంటెను అధికమగు ప్రీతిని కలిగియుండును.

శ్రీ వేంకటాచలమను నామమునుచ్చరించిన మాత్రముననే సకలపాపములు నశించి, సమస్త మంగళములు సిద్ధించు నట్టి మాహాత్మ్యము వేంకటాద్రికిగలదు. 13

దూరమున నుండియైనను శ్రీ వేంకటాచలమునకు నమస్కరించిన సకల పాపములు నశిసిపోవును. అట్టి వేంకటాచలము విలసిల్లిన క్షేత్ర మతిశ్రేష్ఠమైనది. 14

ఆ క్షేత్రమున స్వామి పుష్కరిణియను పుణ్యతీర్థము కలదు. దానికి పశ్చిమ తీరమున దేవతాశ్రేష్ఠుడగు వరాహస్వామి భూదేవితో విరాజిల్లుచున్నాడు. 15

ఎన్ని వేల సంవత్సరములు వర్ణించినను వేంకటాచల నివాసి యగు వరాహస్వామి మహిమను వర్ణింప నా తరముకాదు. 16

దక్షిణే స్వామితీర్థస్య తీరే నీరజలోచనః ।
శ్రీవేఙ్కటేశో భక్తానాం వరదః శ్రీనికేతనః ॥ 17

నివస త్యచ్యుతో నిత్యం సులభ స్సర్వదేహినామ్ ।
తస్య సేవా మపేక్షన్తే బ్రహ్మరుద్రాది దేవతాః ॥ 18

తస్య వేఙ్కట శైలస్య సన్తి నామాన్య నేకశః ।
కీర్తనాత్పాపహారీణీ శ్రేయోదాని శ్రుణుష్వ మే ॥ 19

అఞ్జనాద్రి శ్శేషగిరిః వృషాద్రి ర్వృషభాచలః ।
నారాయణాద్రి స్సింహాద్రిః శ్రీశైల స్సింహభూధరః ॥ 20

ఏవ మాదీని నామాని। యః కీర్తయతి మానవః ।
ప్రాతః కాలే ప్రతిదినం తస్య పుణ్యమనన్తకమ్ ॥ 21

తస్మిన్ శ్రీవేఙ్కటాధీశే భక్తిమన్తః కలౌ యుగే ।
మనోరథాన్ ప్రాప్నువన్తి మనుష్యా భాగ్యశాలినః ॥ 22

## శ్రీవేంకటాచలస్థ ఆకాశ గంగా పాపనాశన తుమ్బురు తీర్థ ప్రశంసా

ఉత్తరే స్వామితీర్థస్య వియద్గఙ్గా విరాజతే ।
తస్యా మాహాత్మ్య మతులం ప్రవదన్తి మనీషిణః ॥ 23

తతః పాపవినాశాఖ్య ఉత్తరే తీర్థనాయకః ।
స్నానేన తత్ర నశ్యన్తి పాపాని వివిధా నృపి ॥ 24

తత ఉత్తర ఐశానే భాగే గిరివనాన్తరే ।
తుమ్బుతీర్థ మితి ఖ్యాతః కశ్చి దన్తి వరాననే ॥ 25

అనేక వృక్షవితతి సింహ శార్దూల సంయుతే ।
నిమ్నోన్నతస్థలే తత్ర ప్రకృష్ట స్తీర్థనాయకః ॥ 26

దేవగన్ధర్వ మునయః తుమ్బుతీర్థే కృతాప్లవాః ।
కృతార్థా అభవన్ పూర్వం ఇతి మే బ్రహ్మణశ్రుతమ్॥ 27

స్వామిపుష్కరిణీం గత్వా స్నాత్వా తత్ర యథావిధి ।
ఆదిపోత్రిణ మాలోక్య వేఙ్కటేశే కృతాఽనతిః ॥ 28





స్వామి పుష్కరిణికి దక్షిణ తీరమున పద్మపత్రనేత్రుడును, భక్తుల యభీష్టముల తీర్చువాడును, లక్ష్మికాశ్రయభూతుడు నగు శ్రీవేంకటాచలపతి 17

సకల ప్రాణులకు సందర్శనసులభుడై నిత్యము నివసించుచున్నాడు. బ్రహ్మ రుద్రాదులు కూడ నా వేంకటాచలపతిని సేవింప నుత్సహింతురు. 18

ఉచ్చరించినంతనే పాపహరణములును మంగళప్రదములు నగు నామము లనేకములా వేంకటాద్రికి కలవు. తెలిపెదను వినుము. 19

అంజనాద్రి, శేషాద్రి, వృషాద్రి, వృషభాద్రి, నారాయణాద్రి, సింహాద్రి, శ్రీశైలము (తిరుమలై), సింహాద్రి, గరుడాచలము. 20

మొదలగు నామములను ప్రతిదినము ప్రాతఃకాలమున ననుసంధించు మనుజున కత్యంత పుణ్యము సిద్ధించును. 21

కలియుగమున శ్రీ వేంకటాచలపతియందు భక్తికల యదృష్ట వంతులగు మనుష్యులు తమ యభీష్టములను పొందుదురు. 22

## శ్రీ వేంకటాచలమునందలి ఆకాశగంగ, పాపనాశనము, తుంబురు తీర్థములను ప్రశంసించుట

స్వామిపుష్కరిణికి ఉత్తర దిశలోగల గంగామాహాత్మ్యము సాటిలేనిదని విజ్ఞులు తెలుపుదురు. 23

దాని కుత్తరమున పాపవినాశ తీర్థరాజమున్నది. దానియందు స్నానమొనరించిన సర్వవిధ పాపములు నశించును. 24

దాని కుత్తరదిశలో ఈశాన్యమూలమున తుంబురుతీర్థము ప్రసిద్ధికెక్కియున్నది.

ఇచ్చట అనేక వృక్షములు సముదాయములుగా నుండును. సింహ వ్యాఘ్రములు సంచరించుచుండును. అచటి స్థలమెత్తుపల్లములుగా నుండును. 26

మున్ను దేవతలు, గంధర్వులు, మునులు తుంబురు తీర్థమున స్నానమాచరించి జన్మసాఫల్యతనందిరని బ్రహ్మ నాకు తెలిపెను. 27

స్వామిపుష్కరిణికేగి అందు యథాశాస్త్రముగ స్నాన మాచరించి ఆదివరాహమును దర్శించి, శ్రీ వేంకటేశ్వరు నికి నమస్కరించి 28

ఆకాశగఙ్గాతీర్థే చ పాపనాశే కృతాప్లవా ।
తత్ర గత్వా తుమ్బుతీర్థే స్నాత్వా నిర్మల మానసా॥ 29

ప్రాఙ్ముఖీ త్వం స్థితా భూత్వా తపః కుర్వి త్య చోదయత్।
వసిష్ఠేనాఽభ్యనుజ్ఞాతా అరున్ధతీ తం ప్రణమ్య చ ॥ 30

## వసిష్ఠోక్త్యా అరున్ధత్యా స్తుంబుతీర్థే తపఃకరణాయ శేషాచలాగమనమ్

ఆగత్య వేఙ్కటాధస్తాత్ కపిలాఖ్యే సరోవరే ।
కృత్వా స్నానం తదాఽఽరుహ్యా వేఙ్కటాద్రితటే శుభే ॥ 31

కృతస్నానా స్వామితీర్థే భూవరాహం ప్రణమ్య చ
శ్రీనివాసం వేఙ్కటేశం నమస్కృత్యా స్య సన్నిధౌ ॥ 32

ప్రార్థయామాస భగవన్ పరిపాలయ మాం హరే ।
తపః కరోమ్య హం తుమ్బు తీర్థం గత్వా కృపానిధే ॥ 33

గత్వా తత్ర నిమజ్జ్యాఽఽశు తుమ్బుతీర్థ ముపాగమత్।
స్మరన్తీ భరతృవచనం తత్ర స్నాత్వా విధానతః ॥ 34

గత్వా తత్ర నిమజ్జ్యాఽఽశు తుమ్బుతీర్థ ముపాగమత్।
స్మరన్తీ భర్తృవచనం తత్ర స్నాత్వా విధానతః ॥ 35

పతిప్రోక్తం విష్ణుమన్త్రం జపన్తీ తపసి స్థితా ।
వయస్యానుమతి ర్నామ శుశ్రూషా మకరో త్సదా॥ 36

ద్వాదశాబ్దం తపశ్చక్రే నిరాహారా యతవ్రతా ।
దేవగన్ధర్వమునయః తాం దృష్ట్వా తపసి స్థితామ్ ॥ 37

## అరున్ధతీ సమీపే భగవదావిర్భావః

ఆశ్చర్య మాశ్చర్య మితి బ్రువాణా ముదు మాయయుః
తస్యా స్తపస్సుప్రసన్నః ప్రాదురాశీ త్పరః పుమాన్ ॥ 38





పిమ్మట ఆకాశగంగయందును, పాపనాశనమునందును స్నానమొనరించి తుంబురుతీర్థమునకేగి అందు నిర్మలమైన మనస్సుతో స్నానమొనర్చి 29

నీవు తూర్పు ముఖముగా కూర్చుని తపమాచరింపు'మని యాజ్ఞాపింపగా అరుంధతి యాతనికి నమస్కరించి 30

## వసిష్ఠుని యనుమతిపై అరుంధతి తుంబురుతీర్థమున తపమాచరింపగోరి శేషాద్రికేగుట

వేంకటాచలమునకు క్రిందనున్న కపిలతీర్థమున స్నాన మొనరించి వేంకటాచలము నధిరోహించి 31

స్వామిపుష్కరిణిలో గ్రుంకి, భూవరాహస్వామికి నమ స్కరించి, లక్ష్మీవల్లభుడగు శ్రీ వేంకటాచలపతికి నమస్కార మొనర్చి 32

'కల్యాణగుణాకరా! నన్ను రక్షింపుము. నేను తుంబురు తీర్థమునకేగి తపమొన రింపగోరుచున్నాను. 33

అచ్చట నీవు శ్రీదేవితో నాకు ప్రత్యక్షమగు'మని ప్రార్థించి ఆకాశగంగ, పాపనాశన తీర్థములకేగి 34

వానిలో స్నానముచేసి తుంబురుతీర్థమును సమీపించి యందు పతిమాటలను తలంచుకొనుచు విధివిధానముగా స్నానమొనర్చి 35

తన భర్త యుపదేశించిన విష్ణుమంత్రమును జపించుచు తపమొనర్చుటకు దీక్షను బూనెను. అనుమతి యను చెలికత్తెయామెకు నిరంతర సేవలొనరించసాగెను. 36

అట్లామె నియమములుకలదై ఆహారమును వీడి పండ్రెండువత్సరములు తపమా చరించెను. తపమొనర్చుచున్న అరుంధతినిగాంచి దేవగంధర్వమౌనీంద్రులు 37

## అరుంధతి సమీపమున భగవంతుడు ప్రత్యక్షమగుట

ఆశ్చర్య మాశ్చర్యమని పలుకుచు సంతసించిరి. ఆమె తపమునకు మిక్కిలి సంతసించి 38

ఫాల్గునే మాసి పౌర్ణమ్యాం మీనే భాస్వతి భాస్వతి ।
తదా బ్రహ్మాదయో దేవా ఋషయో వ్యాసపూర్వకాః ॥ 39

సనన్దసనకాద్యా శ్చ యోగిన స్సర్వ ఏవ హి ।
మునిపత్న్యో దేవపత్న్యః సమీయు స్సఙ్ఘశో మునే! ॥ 40

అరున్ధతీ మహాభాగా లక్ష్మ్యాఽఽలిఙ్గిత వక్షసమ్ ।
దృష్ట్వా హరిం వేఙ్కటేశం ప్రణనామ ముదాన్వితా ॥ 41

తాం దృష్ట్వా ప్రణతాం విష్ణుః ఇద మాహదయానిధిః।
ఉత్తిష్ఠాఽరున్ధతీదేవి! తపసా క్లేశవత్య సి ॥ 42

తవేప్సిత మహం దాస్యే వరం వరయ సువ్రతే ।
సుప్రీతం తం విదిత్వా సా తుష్టావాఽఞ్జనశైలపమ్ ॥ 43

## అరున్ధతీకృత భగవత్ స్తుతిః

నమస్తుభ్యం మహాదేవ! నారాయణ! కృపానిధే! ।
పాహి మాం ఫణిశైలేశ భక్తబన్ధో! దయానిధే ॥ 44

న జానే వేఙ్కటాధీశ లక్ష్మీనాయక కేశవ ।
త్వాం వినా సర్వలోకానాం దృష్టాదృష్ట ఫలప్రదమ్ ॥ 45

యస్యోరస్య నిశం విధాతి జగతీ సౌభాగ్యధాత్రీ రమా
ధత్తే యస్య పదావనేజనజలం మూర్ధ్నా పురారి స్సదా।
శ్రీమద్వేఙ్కటశైల నిత్యనిలయం దేవోత్తమం త్వాం వినా
దృష్టాదృష్ట ఫలప్రదం కి మపరం దృష్టిం క్షితౌదైవతమ్॥ 46

ఇతి స్తుత్వా పునః ప్రాహ శేషశైల శిఖామణిమ్ ।
యది ప్రీతి ర్మత్తపసా తవ శేషాద్రి వైభవమ్ ॥ 47

తుమ్బుతీర్థస్య మాహాత్మ్యం వద లోకోపకారకమ్ ।
వసిష్ఠపత్న్యేతి సృష్టః ప్రాహ వేఙ్కటవైభవమ్ ।
శృణ్వత్సు సర్వలోకేషు బ్రహ్మాదిషు సురేషు చ ॥ 48





పాల్గుణ మాసమున పౌర్ణమి దినమున సూర్యుడు మీనమాసముననుండగా బ్రహ్మాది దేవతలును, వ్యాసాది మౌనీంద్రులును 39

సనక సనందనాది యోగీంద్రులందరును, ముని భార్యలును, దేవతా స్త్రీలును గుమిగూడి చనుదెంచిరి. 40

పతివ్రతాతిలకమగు అరుంధతియు లక్ష్మిదేవి వక్షస్థలమున నలంకరించియున్న శ్రీ వేంకటాచలపతిని గాంచి సంతసమున నమస్కరించెను. 41

శ్రీమన్నారాయణుడట్లు నమస్కరించుచున్న యరుంధతిని గాంచి "అరుంధతీ! లెమ్ము. నీవు తపమొనరించుటచే మిక్కిలి కృశించియున్నావు! 42

నీ యభీష్టము నొసంగుదును. వరమునుకోరుకొను"మని తెలుపగా నామె భగవంతుడు తనకనుగ్రహించెనని తెలిసి కొని 43

## అరుంధతి శ్రీనివాసుని స్తుతించుట

"మహాప్రభో! దయాసాగరా! నారాయణా! శేషాద్రివాసా! భక్తజన సంరక్షకా! కరుణానిధే! నన్ను రక్షింపుము. 44

శ్రీ వేంకటాచలపతే! శ్రియఃపతే! కేశిహంతా! ప్రాణుల కందరకు నిహపరభోగముల నొసంగు సమర్థుని నిన్నుగాక వేరొకరి నెఱుంగను. 45

జగమున సంపదలనొసంగు లక్ష్మి నీవక్షస్థలమున నవ రతము విరాజిల్లుచున్నది. నీ పాదపద్మముల యందు ఉద్భ వించిన గంగను పరమశివుడెల్లప్పుడును శిరమున ధరించు చున్నాడు. శ్రీ వేంకటాచలమున నివసించుచు ఇహ పరలోక ఫలములనొసంగు దైవము నీవుగాక మరియొకరిని భూలోకమున కనజాలము". 46

ఇట్లు శేషాద్రిశిఖరమున మాణిక్యమై వెలసిన శ్రీ వేంకటా చలపతిని స్తుతించి "నా తపస్సు వలన నీవు సంతసించితివేని నీ శేషాచల వైభవమును 47

తుంబుతీర్థమాహాత్మ్యమును లోకోపకారము జరుగునటుల తెలియజేయు'మని ప్రార్థింపగా శ్రీవేంకటాచలపతి సకల లోకనివాసులును, బ్రహ్మాదులును ఇతర దేవతలును విను చుండగా శ్రీతిరుపతికొండమాహాత్మ్యము నిట్లు సెలవిచ్చెను. 48

## భగవద్వర్ణిత వేఙంకటాచల తుమ్బుతీర్థ మాహాత్మ్యాని

**శ్రీనివాసః :-**

శృణ్వ రున్ధతి ! మద్వాక్యం సర్వలోకోపకారకమ్ ।
వేఙ్కటాద్రౌ స్వామితీర్థే వేఙ్కటేశే చ యే మయి ॥ 49

భక్తిమన్తః ప్రజైశ్వర్యాఽఽయుష్మన్త శ్చ భవన్తి తే ।
వేఙ్కటాద్రి స్వామితీర్థ మన్నామాని చ కుర్వతే ॥ 50

పుత్రాణాం తే పున స్సర్వ సమ్పదా మేకభాజనమ్
'శ్రీవేఙ్కటేశే'తి సదా వాచి పఞ్చాక్షరం యది ॥ 51

బ్రహ్మాదీనాం చ సర్వేషాం వన్ద్యా ఏవ న సంశయః ।
యే తుమ్బుతీర్థాభిషేకం ఆ చరన్తి యదా తదా ॥ 52

తే నిష్పాపా మత్కృపయా లక్ష్మ్యాః పాత్రం న సంశయః ।
ఫాల్గున్యాం పౌర్ణమాస్యాస్తు ప్రత్యక్ష దివసే మమ ॥ 53

స్నాస్యన్తి భక్తిమన్తో యే తేషాం శృణు ఫలోన్నతిమ్ ।
యత్సర్వ తీర్థ స్నానేన త త్ఫలం భవతి ధృవమ్ ॥ 54

"ఫల్గునీతీర్థ" మి త్యస్య నామ లోకే భవిష్యతి ।
బ్రహ్మక్షత్ర శూద్రాణాం అపి స్త్రీణా మరున్ధతి ॥ 55

అత్ర స్నానేన దురితం నశ్యతి శ్రేయ ఏతి చ ।
మనోవాక్కాయ విహితం పాపం నశ్యతి సర్వథా ॥ 56

యత్కిఞ్చిదర్థ ముద్దిశ్య పురుషా వా స్త్రియోఽపి వా।
స్నాస్యన్త్యత్రాప్నువన్త్యేవ తం తమర్థం న సంశయః ॥ 57

పుత్రార్థీ పుత్ర మాప్నోతి ధనార్థీ లభతే ధనమ్ ।
ఆరోగ్యకామ ఆరోగ్యం అపత్యం పుత్రకామవాన్ ॥ 58

నశ్య న్త్యాపద అశ్వస్య సిద్ధయో హస్తసఙ్గతాః ।
అత్ర స్నాత్వా తు దానాని కుర్వతాం బహుళం ఫలమ్॥ 59





## భగవంతుడు శ్రీ వేంకటాచల తుంబురతీర్థ మాహాత్మ్యములను వర్ణించుట

**శ్రీనివాసుడు :-**

అరుంధతీ! సకలలోకములకు నుపకారము నొనరించు నా వాక్యమును వినుము. శ్రీ వేంకటాచలమున స్వామి పుష్కరిణియందును. శ్రీ వేంకటాచలపతినియగు నాయందును 49

భక్తికలవారు ఐశ్వర్యవంతులు, పరిపూర్ణాయుర్దాయము కలవారునగుదురు. వేంకటాచలముయొక్క స్వామి పుష్కరిణి యొక్కయు నాకు సంబంధించిన పేర్లను

తమ పుత్రులకుంచుకొనినవారు సకల సంపదలను మిక్కుటముగా ననుభవింతురు. "శ్రీవేంకటేశ"యను పంచాక్షరిని సదా జపించువారు 51

బ్రహ్మాది దేవతలకందరకును నమస్కరింపతగినవారు. తుంబురు తీర్థమున నొకప్పుడైన మునింగినవారు. 52

నా దయచే పాపములను వీడి లక్ష్మీయనుగ్రహ పాత్రుల గుదురనుటలో సందియము లేదు. ఫాల్గుణమాసమున పౌర్ణమిలో నేనవతరించిన దినమున 53

తుంబురుతీర్థమున భక్తితో స్నానమొనరించిన మనుష్యులకు కలుగునుత్కృష్ట ఫలితమును వినుము. సకల తీర్థస్నానములచే కలిగిన ఫలమీ ఫల్గునీ తీర్థస్నానమొకదానివలననే తప్పక కలుగును. 54

దీనిని **ఫల్గునీతీర్థ**మనియు పేరు లోకమున ప్రసిద్ధికలు గును. బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రులకును, స్త్రీలకును కూడ 55

ఈ తుంబురుతీర్థ స్నానమున పాపములు తప్పక నశించును. శుభములు చేకూరును. మనోవాక్కాయములచే నాచరించిన పాపములు బొత్తుగ నమసిపోవును.

పురుషులుగాని, స్త్రీలుగాని యే ఫలమును కోరియైన నీ తీర్థమున స్నానమొనరించిన వారా కోరికలను తప్పక పొందుదురు. 57

పుత్రులను కోరువారు పుత్రులను, ధనమునభిలషించు వారు ధనమును, ఆరోగ్యము నిచ్ఛగించువారారోగ్యమును, పుత్రులను పొందనుత్సహించువారు పుత్రులను పొందుదురు. 58

తుంబురుతీర్థ స్నానమాచరించినవాని కష్టములన్నియు వెంటనే నశించి పోవును. సిద్ధులు సిద్ధించును. ఈ నదిలో స్నానమొనరించి, దానములొనరించిన వారు మిక్కుటమగు ఫలమునొందుదురు. 59

మే చన్దనఞ్చ తామ్బూలం ప్రయచ్ఛన్త్యపి చోదకమ్।
తే మత్ప్రియాస్తు విజ్ఞేయాఃసత్యం సత్యం వదామ్యహమ్॥ 60

అయం సర్వోత్తరో ధర్మః ఉక్త స్తవ వరాననే ।
పతివ్రతానాం ముఖ్యా చ భవ త్వ ఞ్చ సుపుత్రిణీ" ॥ 61

ఇతి సర్వం వరం దత్త్వాఽన్తర్దధే వేఙ్కటేశ్వరః ।
య ఇదం పఠతిధ్యాయన్ శ్రుణుయాచ్చ సమాహితః।
ఘోణతీర్థ స్నానఫలం ప్రాప్నోతి హి న సంశయః ॥ 62

*ఇతి శ్రీ గారుడ పురాణే శ్రీ వేఙ్కటాచల మాహాత్మ్యవర్ణనం నామ త్రిషష్ఠితమోఽధ్యాయః*
*ఇతి శ్రీ గారుడ పురాణాన్తర్గత శ్రీ వేఙ్కటాచల మాహాత్మ్యమ్ సమ్పూర్ణమ్*

## శ్రీహరివంశాన్తర్గత శ్రీ శేషధర్మ ఘుటకమ్

# అష్ట చత్వారింశోఽధ్యాయః

### నారదాదీనాం భగవత్సేవార్థం శ్రీ వేఙ్కటాచలాగమనమ్

**యుధిష్ఠిరః -**
దేవవ్రత! మహాభాగ! సురసిన్ధుసుత ప్రభో ! ।
శ్రీనివాసస్య మాహాత్మ్యం వద నో వదతాం వర! ॥ 1

వైకుణ్ఠవాసీ దేవేశో విష్ణుః సర్వగతః ప్రభుః ।
కథం ప్రాప్తో వృషగిరిం తన్మేత్వం కృపయా వద! ॥ 2

**శ్రీ భీష్మః :-**
పురా వై నారద శ్రీమాన్ బ్రహ్మపుత్రో మహాద్యుతిః ।
హరిం ద్రష్టుమనా స్తాత వైకుణ్ఠం సముపాగతః ॥ 3

తత్ర దృష్ట్వా హరిం పార్థ క్షీరోదధ్యుపకణ్ఠతః ।
ఆయాన్తం ఋషయో దృష్ట్వా ముదమాపుశ్చ నారదమ్॥ 4





నాకు ప్రీతితో చందన తాంబూలములనుగాని, జలమును గాని ఒసంగిన జనులు నా కత్యంత ప్రీతిపాత్రులగుదురు. ఇది ముమ్మాటికిని సత్యము.

అరుంధతీ! నీకీ సర్వోత్కృష్టమగు ధర్మమును తెలిపితిని. నీవు పతివ్రతాతిలకమై సంతానవతివిక'మ్మని 61

యిట్లన్ని వరములనొసంగి శ్రీ వేంకటాచలపతి యంత ర్ధానము నందెను. దీనిని నిశ్చలచిత్తముతో చదివినను, ధ్యానించినను, వినినను ఘోణతీర్థ స్నానము వలన కలుగు ఫలితమును పొందుదురనుటలో సందియములేదు.

*ఇతి శ్రీ గరుడ పురాణమున శ్రీవేంకటాచలమాహాత్మ్యమును వర్ణించుట యనెడు అరువదిమూడవ అధ్యాయము.*
*గరుడ పురాణములోని వేంకటాచల మాహాత్మ్యము సంపూర్ణము*

## శ్రీహరివంశములోని శ్రీశేషధర్మ ఘుటకము

# నలుబది ఎనిమిదవ అధ్యాయము

### నారదుడు మున్నగు మహర్షులు శ్రీనివాసుని సేవించుటకై శ్రీ వేంకటాచలమున కేగుట

ధర్మరాజు భీష్ముని చెంతకేగి "భీష్మ పితామహా! పరమపూజ్యా! ఆకాశగంగాపుత్రా! ప్రవచననిపుణా! శ్రీనివాసుని మాహాత్మ్యమును వివరింపుము. 1

వైకుంఠలోక నివాసియు, దేవతలకు ప్రభువును, సర్వవ్యాపి యునగు శ్రీమన్నారాయణుడు శ్రీ వేంకటాచలమున కెట్లు వచ్చెనో నాకు దయతో తెలుపుమ"ని యడిగెను 2

**భీష్ముడు :-**
అంత భీష్ముడిట్లు తెలిపెను. పూర్వమొకప్పుడు బ్రహ్మ మానసపుత్రుడును, మిక్కిలి కాంతిమంతుడునగు నారదుడు శ్రీమన్నారాయణునిజూచు వేడుకతో వైకుంఠమునకేగి 3

ఓ ధర్మరాజా! పరమపదమును నారాయణుని సేవించి, పాలసముద్ర సమీపమునకు వచ్చుచున్న నారదమహర్షిని ఋషులుగాంచి పరమానందభరితులైరి. 4

అగస్త్య ప్రముఖా స్సర్వే పారాశర్య పదానుగాః ।
అనుజ్ఞాతో మునిగణై పారాశర్యో మహాద్యుతిః ॥ 5

వ్యాసో వచన మక్లీబం నారదం ప్రతువాచ హ ।
కృతకృత్యో మునో బ్రహ్మన్ త్వ మేకో జగతీ తలే ॥ 6

విష్ణు భక్తోఽసి నాన్యోఽస్తి సదా కీర్తయసే యతః ।
అహో ఖలు మనుష్యాణాం మోక్షదో విష్ణు రవ్యయః ॥ 7

స త్వయా సేవ్యతే నిత్యం కృతకృత్యో భవా నతః ।
స్రష్టా పాలయితా హన్తా హ్యేక ఏవ జనార్దనః ॥ 8

స త్వయా పూజితో నిత్యం తస్మాత్ఖలు కృతీ భవాన్।
యోఽనన్తః సర్వభూతానాం సేతుభూతో జగన్మయః ॥ 9

సంసారపాశవిచ్ఛేదీ స త్వయా పూజితో హరిః ।
ఏతే వయం మునిశ్రేష్ఠ ద్రష్టుకామా జనార్దనమ్ ॥ 10

ఈదృశం వచనం శ్రుత్వా వాసస్య జగతీపతే ।
ప్రోవాచ నారదో ధీమాన్ ఋషీన్ వేదవిదాం వరః ॥ 11

కృతకృత్యోఽస్మిభద్రం వో యూయం భూతహితే రతాః
శాస్త్రైః ధర్మః సదా లోకాన్ భక్త్యా రక్షితు మిచ్ఛత ॥ 12

వైకుణ్ఠలోకే సమ్భూతా వార్తా పరమపావనీ ।
అశ్రావి సా మయా సన్తో వక్ష్యేశృణ్వన్తు తాం కథామ్॥ 13

"మాయావీ పరమానన్దః త్యక్త్వా వైకుణ్ఠ ముత్తమమ్ ।
స్వామిపుష్కరిణీ తీరే రమయా సహ మోదతే ॥ 14

ఇత్యద్భుతతమం వాక్యం శ్రుత్వాసేన్ద్రా మరుద్గణాః ।
తత్ర సేవితు ముద్యుక్తా తదాఽహఞ్చ జగద్గురుమ్ ॥ 15







అగస్త్యుడు మున్నగు వ్యాసుని శిష్యులందరును మిక్కిలి సంతసించిరి. మునీంద్రులందరిచే ననుమతింపబడిన మహాతేజశ్శాలియగువ్యాసుడతి వినయముతో 5

నారదా! ప్రపంచమున నీవొక్కడవే జన్మ చరితార్థత నొందినవాడవు. 6

నిరంతరము భగవత్కీర్తిని పాడుచుందువు గాన నీవు విష్ణు భక్తుడవు. నీవంటి విష్ణుభక్తుడు మరియొకడులేడు. మను జులకు మోక్షమునొసంగువాడు నాశరహితుడగు విష్ణు వొక్కడేగదా! ఆహా! ఈ విషయమున వివాదములేదు గదా!

నీవాతనిని నిత్యము సేవించుచుందువుగాన నీవు కృత కృత్యుడవు. ప్రాణికోటిని సృజించువాడు, పాలించువాడు, నశింపజేయువాడు శ్రీమహావిష్ణువే. 8

అతనిని నీవనుదినము పూజించుచుందువుగాన నీవు ధన్యుడవు. సకల ప్రాణులకు సేతువువంటివాడై, జగత్తు నందంతటను వ్యాపించినవాడై (సేతువనగా ఆవలిగట్టు నెక్కించునది) 9

సంసారబంధమును ఛేదించునట్టి శ్రీమన్నారాయణుడు నీచే పూజింపబడు చున్నాడు. మునిపుంగవా! మేము శ్రీమన్నారాయణుని చూచు వేడ్కతో 10

నాతనియందు మనస్సును లగ్నము చేసి వచ్చియున్నామని పలికినంతనే ఓ రాజా! నారదుడా వ్యాసుని మాటలను విని మౌనీంద్రులలో, వేదవేత్తలలో నగ్రగణ్యుడగు నారదుడు యిట్లు పల్కెను. 11

నేను ధన్యుడనైతిని. మీకు మంగళమగుగాక! మీరు సకల ప్రాణులకు హితము నొనరించుటలో నాసక్తికలవారు. మీరు శాస్త్రములచేతను, ధర్మములచేతను, భక్తితోను లోకులను రక్షింపగోరుదురు. 12

వైకుంఠమున పుట్టి ఒక పరమపవిత్రమగు వార్తను నేను వింటిని. ఓ సజ్జనులారా! దానిని మీకు తెలిపెదను, వినుడు. 13

ఆశ్చర్యగుణవిశిష్ఠుడును, శుద్ధానంద స్వరూపుడునగు శ్రీమన్నారాయణుడు వైకుంఠమును వీడి లక్ష్మీదేవితో స్వామిపుష్కరిణీ తీరమున విహరించుచున్నాడు. 14

అని తెలిసినంతనే ఆశ్చర్యకరమగు నీవాక్యమును దేవేంద్రునితో సహా దేవతలందరును విని వేంకటాచలమున శ్రీమన్నారాయణుని సేవించుట కుద్యుక్తులైరి. నేనును (నారదుడును) శ్రీమన్నారాయణుని దర్శింప తలచితిని. 15

కిం కరిష్యథ విప్రేన్ద్రా హ్యత్ర దుర్లభదర్శనమ్ ।
తస్మాత్తత్ర గమిష్యామ ఇత్యుక్త్వా ఖం సమారుహమ్॥ 16

అగస్త్య ప్రముఖా స్సర్వే ఋషయశ్చ తపోధనాః ।
జగ్ముస్తే వ్యోమమార్గేణ యత్ర ధర్మగిరౌ హరిః ॥ 17

## శ్రీవేఙ్కటాచలవాసిని మహాజనచరిత్ర వర్ణనమ్

స్వామి పుష్కరిణీతీరం గత్వా తమృషయస్సురాః ।
స్నాత్వా పీత్వా శుభం తోయం హరిం ద్రష్టుం తదాఽచరన్॥ 18

పశ్చిమం భాగ మాసాద్య మునయో విష్ణుతత్పరాః ।
తత్రా పశ్యన్మహద్భూతం మేరు మన్దర సన్నిభమ్ ॥ 19

సహస్రాదిత్య సఙ్కాశం విద్యుచ్చఞ్చల లోచనమ్ ।
సర్వాయుధధరం దేవం దృష్ట్వా విస్మయ మాగతాః ॥ 20

దక్షిణాం దిశ మాజగ్ముః స్వామిపుష్కరిణీతటాత్ ।
తత్రా సురాన్ దానవాదీన్ రాక్షసాన్ పిశితాశనాన్ ॥ 21

నమస్యతో ధ్యాయత శ్చ జపత శ్చాపి తాన్ బహూన్।
దృష్ట్వా విస్మయ మాపన్నాః పూర్వాం దిశ ముపాయయుః ॥ 22

తత్రాఽఽసీనం దేవపతిం త్రిదశై రుప సేవితమ్ ।
యక్ష కిన్నర గన్ధర్వ చారణాద్యై రభిష్టుతమ్ ॥ 23

సిద్ధకిమ్పురుషాద్యైశ్చ ఋషిభి శ్చాప్సరో గణైః ।
స్తూయమానం హరిం సాక్షాత్ శ్రీనివాసం జగత్పతిమ్॥ 24

కదా ద్రక్ష్యామి తద్రూపం యోగినా మపి దుర్లభమ్ ।
కదా మే జన్మ సాఫల్యం భవిష్యతి సురార్చిత ॥ 25

దేహి మే దర్శనం దేవ ప్రణతార్తి ప్రణాశన ।
త్వం గతిః సర్వభూతానాం దేవానా మపి మోక్షదః ॥ 26







ఋషిపుంగవులారా! మన మిచ్చటనుండి శ్రీమన్నారాయ ణుని గాంచజాలము కాన అచ్చటికే వెడలుదమని పలికి ఆకాశముపై కెగిరితిని.

అగస్త్యాది తపోధనులందరును ఆకాశయానమున శ్రీమన్నారాయణుడు వేంచేసి యున్న శేషాద్రికేగి 17

## శ్రీవేంకటాచలమున నివసించియున్న మహాత్ముల చరిత్రను వర్ణించుట

స్వామిపుష్కరిణిలో స్నానమాచరించి, ఆ పవిత్ర పుష్కరిణీ జలమును త్రాగి, శ్రీమన్నారాయణ సంసేవనకై తిరుగుచు 18

భగవల్లగ్నచిత్తులగు నా మునులందరును పశ్చిమ దిశకేగి యచ్చట మేరు, మంధర పర్వతములను బోలి 19

వేయిమంది సూర్యుల కాంతివంటికాంతితో తేజరిల్లుచు, మెరపులవలె చలించు చూపులుగలిగి, ఆయుధముల నన్ని టిని ధరించిన గొప్ప యాకృతిగల దేవునిదర్శించి యాశ్చర్యమునందిరి. 20

అటనుండి దక్షిణదిశకు జని యచట దేవతలు, రాక్షసులు, దానవులు మాంసాహారులగు భూతములు 21

శ్రీమన్నారాయణుని నమస్కరించుచు, ధ్యానించుచు, జపించుచుండగా గాంచి విభ్రమమును పొంది తూర్పు దిక్కున కేతెంచిరి. 22

అచ్చట దేవతలచే సేవింపబడుచు యక్ష, కిన్నర, గంధర్వ, చారణులచే స్తుతింపబడుచు 23

సిద్ధ, కింపురుషాదులచేతను, ఋషులచేతను, అప్సర సముదాయముల చేతను నుతింపబడుచున్న జగత్ప్రభువును శ్రీమన్నారాయణ స్వరూపుడును 24

యోగీంద్రులకైన చూడశక్యముగాని శ్రీనివాసునినెపుడు సందర్శింతునో కదా! నాజన్మ ఎపుడు తరించునో కదా! 25

ఆర్తత్రాణపరాయణా! నాకు నీ దర్శన మొసంగుము. నీవే సకల ప్రాణులకు ఆధారమైనవాడవు. దేవతలకు మోక్షము నొసంగువాడవు. 26

పాహి పాహి జగన్నాథ భూయో భూయో నమోస్తుతే।
ఇతి స్తువన్తం దేవేశం దేవరాజం పురన్దరమ్ ॥ 27

వేఙ్కటాద్రేః పురోభాగే స్వామి పుష్కరిణీతటే ।
దేవతాభిః సమాసీనం ధ్యాయన్తం పురుషోత్తమమ్ ॥ 28

తం దృష్ట్వా విస్మితా స్సర్వే హ్యగస్త్య ప్రముఖా ద్విజాః
కౌబేరీం దిశ మాజగ్ముః ద్రష్టుకామా జనార్దనమ్ ॥ 29

తత్రాపశ్యన్ ద్విజవరాన్ సప్తద్వీపనివాసినః ।
రాజ్ఞో మునిగణాంశ్చైవ భూసురాన్ వేదవాదినః ॥ 30

భూలోకవాసిన శ్చైవ మనుజాన్ మనుజేశ్వర ।
ముద మాపు ర్మహాత్మానో మునయః శుద్ధబుద్ధయః ॥ 31

నువన్తి నృత్యన్తి నమన్తి కేచిత్ ఆనన్దజాశ్రూణి సృజన్తి కేచిత్।
ఆప్లుత్య చాప్లుత్య నదన్తి కేచిత్ గాయన్తి గీతం పరితో మహాన్తః ॥ 32

రాత్ర్యాం శశీ దేహభృతాఞ్చ చక్షుః దీనార్తిహానో దినకృద్దివా చ ।
ఏకోఽపి విష్ణుః బహుధా విభిన్నో ధాతా జనానాం దివి దేవతానామ్ ।
కృపానిధి స్తత్ర బభూవ లక్ష్యః సర్వస్య లోకస్య హితాయ నూనమ్ ॥ 33

వన్యైః పుష్పఫలైః కేచిత్ స్తోత్రై శ్చ వివిధై ర్జపైః ।
వేదపారాయణైః కేచిత్ పూజయన్తి జనార్దనమ్ ॥ 34

ధూపదీపైః గన్ధమాల్యైః అన్యైః సామాది కీర్తనైః ।
దీప్త హాటక కుమ్భై శ్చ తోరణైః ధ్వజరాశిభిః ॥ 35





ప్రభూ! రక్షింపుము, రక్షింపుము. నీకు మరల మరల నమస్కరింతు'నని శ్రీమన్నారాయణుని ధ్యానించుచున్న దేవేంద్రుని చూచి 27

తిరుమలకు కట్టెదుట స్వామి పుష్కరిణి యొద్దున దేవతా ప్రముఖులతోకలసి కూర్చొని శ్రియఃపతిని ధ్యానించుచున్న దేవేంద్రుని జూచి 28

అగస్త్యాది మహర్షులు సంభ్రమచిత్తులై యుత్తర దిక్కున శ్రీమన్నారాయణుని దర్శింపగోరి ఉత్తరదిక్కున కేతెంచిరి. 29

ఏడు దీవులయందు నివసించు బ్రాహ్మణశ్రేష్ఠులను, రాజులను, మౌనీంద్రులను, వేదవేత్తలగు బ్రాహ్మణులను 30

భూలోకమున నివసించు మనుష్యులను గాంచి నిష్కలంక జ్ఞానధనులగు నా మననశీలులు సంతసించిరి. 31

వారిలో కొందరు శ్రీమన్నారాయణుని స్తుతించుచుండిరి. కొందరు ఆనంద పారవశ్యమున నాట్యమొనరించుచుండిరి. కొందరు నమస్కరించు చుండిరి. కొందరానంద భాష్పముల విడచుచుండిరి. కొందరు దుమికి దుమికి నర్తించుచుండిరి. కొందరు అంతటను తిరుగుచు గీతముల పాడుచుండిరి. 32

శ్రీమన్నారాయణుడు మనకు రాత్రివేళ మనుజులకు నేత్రభూతుడగు చంద్రుడై యుపకరించుచున్నాడు. పగటివేళ సూర్యుడై ప్రకాశము నిచ్చుచున్నాడు. శ్రీమన్నారాయణు డొకడైయుండియు బహురూపములతో జనులకాధారమై స్వర్లోకమున దేవతలకును సంరక్షకుడై విరాజిల్లుచున్నాడు. అట్టి దయానిధి సకల లోకములకు హితమును చేయగోరి యచట ప్రత్యక్షమాయెను. 33

అడవియందలి పుష్పములతోను, ఫలములతో కొందరును, పలువిధస్తోత్రముల తోను, జపములతోను, వేదపారా యణములతో మరికొందరును 34

ధూపములతోను, దీపములతోను, చందన పుష్పమాలికల తోను, సామగానము మున్నగునవి పఠించుటతోను, బంగరు కుంభములతోను, తోరణములతోను, పతాకములతోను 35

విచిత్ర కుసుమైః కేచిత్ పూజయన్తి  జనార్దనమ్ ।
తులసీ మఞ్జరీభి శ్చ కరవీరై శ్చ జాతిభిః ॥ 36

మల్లికా కేతకీ పుష్పైః చమ్పకైః పూజయన్తి తే ।
భూసురా ఋషయశ్చైవ కలశైః పరిపూరితైః ॥ 37

పుణ్యోదకైః మన్త్రపూతైః కమణ్డలుగతై శ్శుభైః ।
పత్రకుమ్భాహృతైః కేచిత్ పూజయన్తి జనార్దనమ్ ॥ 38

పత్రశాకై ర్మూలఫలైః నైవేద్యం కల్పయన్తి చ ।
శుద్ధోదకై ర్మన్త్ర పుష్పైః ధ్యానైః స్తోత్రజపైః పరే ॥ 39

ఏవం తేషాం తు పూజాభిః పూజితో మధుసూదనః ।
ఆస్తే తత్ర జగన్నాథః స్వామి పుష్కరిణీతటే ॥ 40

'హరే మురారే పురుషోత్తమే'తి వదన్తి కేచి త్పరిరమ్భయన్తి ।
తూష్ణీం తు తిష్ఠన్తి హసన్తి కేచిత్ ధ్యాయన్తి కేచిత్ కలశం వహన్తి॥ 41

పూర్ణం మురారే రభిషేకహేతోః పుష్పాణి సౌరభ్యయుతాని గన్ధైః ।
కర్పూరకస్తూరిసుగన్ధవాసితాన్ ఆదాయ సర్వే వృషభాద్రినాథమ్ ।
తే మార్గమాణా విచరన్తి తత్ర దేవా మనుష్యా అపి యోగినశ్చ ॥ 42

భీష్మః :-
ఏవం కృత్యేషు దేవేషు ఋషిగన్ధర్వకోటిషు ।
పుష్పవృష్టిః పపాతాఽఽశు పర్వతోపరి సర్వతః ॥ 43

భేరీమృదఙ్గపటహైః నిస్సాణాద్యైశ్చ డిణ్డిమైః ।
శఙ్ఖకాహలసన్నాదైః సఙ్కులం సమజాయత ॥ 44

తస్మిన్నవసరే విష్ణుః ప్రాదురాసీత్సరస్తటే ।
మేరుమన్దరసఙ్కాశైః జామ్బూనదపరిష్కృతైః ॥ 45





విచిత్రములగు పుష్పములతోను, కొందరు తులసీదళములతోను, గన్నేరు పువ్వులతోను, జాజిపువ్వులతోను 36

మల్లె మొగలి సంపంగి పుష్పములతోను ఆ జనార్దనుని పూజించుచుండిరి. బ్రాహ్మణులును, మునీశ్వరులును నీటిని కుంభములతో గొనితెచ్చియును

పవిత్రములై మంత్రితములైన తమ కమండలములందున్న నీటితో మరికొందరును, ఆకులను కుంభములుగానమర్చి వానితో నీటిని తీసికొనివచ్చియు 38

కొందరాకుకూరలతోను, కందమూలములతోను, మరి కొందరు శుద్ధోదకములతోను, మంత్రపుష్పములతోను, ధ్యానముతోను, స్తోత్రములతోను జపములతోను శ్రీమన్నారాయణు నర్చించుచుండిరి. 39

ఈ విధమగు వారి పూజలచే పూజింపబడుచు స్వామి పుష్కరిణీ తీరమున శ్రీ శ్రీనివాసుడు విలసిల్లుచుండును. 40

హరే! మురారీ! పురుషోత్తమా!యని పలుకుచు కొంద రాలింగనమొనర్చుకొనుచున్నారు. కొందరు పరవశులై మౌనము వహించియున్నారు. మరికొందరు నవ్వుచున్నారు. మరికొందరు ధ్యానించుచున్నారు. కొందరు 41

శ్రీమన్నారాయణున కభిషేకమొనర్పవలెనని పూర్ణకలశములను వహించుచుండిరి. పరిమళ పరిపూర్ణములగు పుష్పము లను, కర్పూరము, కస్తూరి, సుగంధములతో కూడిన పరిమళ వస్తువులను తీసికొని శ్రీ వేంకటాచలపతిని వెదకుచు దేవతలు, మనుష్యులు, యోగులును సంచరించుచున్నారు. 42

భీష్ముడు :-
ఇట్లు దేవగంధర్వ ఋషీంద్రులు సంచరించుచుండగా పర్వతమందంతటను వెంటనే పుష్పవర్షము కురిసెను. 43

భేరీలు, మద్దెలలు, తప్పెటలు, చర్మవాద్య విశేషములు, ఇతర బహువిధ వాద్య విశేషములు, శంఖము, బాకాల వాయిద్యములతో పర్వతమంతయు ప్రతిధ్వనించెను.

ఆ సమయమున మేరు, మందర పర్వతములను బోలినట్టియు, బంగారు ఖచితమైనవియు 45

నానారత్నచితైర్దివ్యైః విమానైరుపశోభితః ।
కోటిసూర్యప్రతీకాశః చన్ద్రకోటిసుశీతలః ॥ 46

స్వర్లోకాత్ భూమిపర్యన్తం ప్రాదురాసీ చ్ఛ్రియఃపతిః ।
స్వామిపుష్కరిణీతీరే రవిమణ్డలసన్నిభే ।
విమానే సేవితో దేవైః శ్రీనివాసోఽవసత్ప్రభుః ॥ 47

బ్రహ్మా శివ శ్చన్ద్రదివాకరౌ స సేన్ద్రే యమాగ్నీ ధనరాట్ చ పాశీ
రక్షోఽనిలోఽసౌ వసవశ్చ దస్రౌ విరిఞ్చికోట్యో గణదేవతాశ్చ ॥ 48

పితా పితౄణాం జనకః సురాణాం మాతా శిశూనాం మహతాం మహాత్మా ।
పతిః ప్రియాణాం తరణి ర్జనానాం నిధిః కృశానా మివ నిర్ధనానామ్ ॥ 49

ఆవిర్బభూవాత్ర మహోజ్జ్వలాఙ్గః శ్రియా యుతః శ్రీవృషభాద్రినాథః ।
ప్రసన్నమూర్తిర్జగదేకబన్ధుః ప్రసన్నధామాఽథ జగన్నివాసః ॥ 50

## శ్రీనివాససేవార్థం శ్రీభీష్మకృతయుధిష్ఠిర ప్రేరణమ్

తస్మా త్పూజయితుం రాజన్ శ్రీనివాసం జగద్గురుమ్।
గచ్ఛ సౌమ్య సదాఽఽనన్దం భుక్తిముక్తిఫలప్రదమ్॥ 51

మహాపాతకయుక్తో వా యుక్తో వా సర్వపాతకైః ।
యస్య స్మరణమాత్రేణ నరః పాపైః ప్రముచ్యతే ॥ 52

శ్రీనివాసస్య సేవార్థం యో వా కో వా వ్రజే ద్యది ।
తస్యైవ వంశజా స్సర్వే ముక్తా ఏవ న సంశయః ॥ 53





అనేక రత్నములచే చెక్కబడిన విమానములచే ప్రకాశించుచు, కోటిమంది సూర్యకాంతుల బోలినదియు, కోటి చంద్రులవలె చల్లనై 46

స్వర్గలోకమునుండి భూలోకమువరకు వ్యాపించిన రూపము కలిగి స్వామిపుష్కరిణీ తీరమున సూర్యమండలమును బోలిన విమానములో దేవతలచే సేవింపబడుచు ప్రత్యక్షమై వేంచేసియుండెను. 47

ఆ దేవతలెవ్వరనగా బ్రహ్మ, శివ, చంద్ర, సూర్య, యమ, యగ్ని, కుబేర, వరుణ, నైరృతి, వాయువు, అష్టవసువులు, అశ్వినీ దేవతలు, బ్రహ్మాది దేవతాగణములున్ను48

పితృదేవతలకు, తండ్రియైనవాడును దేవతలకుత్పత్తికారకు డును, పసిపిల్లలకు తల్లివంటివాడును, మహాత్ములకు మహాత్ముడును, ప్రియురాండ్రకు భర్తయైనవాడును, జనులకు సూర్యునివలె తేజోదాయకుడును ధనములేక 49

కృశించువారికి నిధివంటివాడు, దేదీప్యమాన శరీరుడును, లక్ష్మీ సహితుడును, శాంతిస్వరూపుడును, జగత్తున కత్యంతాప్తుడును, నిర్మలమగు వైకుంఠమున నివసించు వాడును, సకలలోక వ్యాపియునగు శ్రీనివాసుడు స్వామి పుష్కరిణీ తీరమున సూర్యమండలమును బోలిన విమానములో ప్రత్యక్షమాయెను. 50

## భీష్ముడు ధర్మరాజును శ్రీనివాసుని సేవించుటకు పంపించుట

కావున ధర్మరాజా! నిర్మలానందస్వరూపుడును, ఇహ పరలోక ఫలములనొసంగు వాడును, సర్వలోకాధిపతియగు శ్రీనివాసుని పూజించుటకు వెళ్ళిరమ్ము. 51

శ్రీనివాసుని తలచినంతనే బ్రహ్మహత్యాది మహాపాతకములతోను అంతకుమించిన పాపములతో కూడినవాడైనను ఆ పాపములనుండి విముక్తుడగును. 52

శ్రీనివాసుని సేవించుటకై యేగిన మనుజుని వంశముననున్న వారందరును పాపములను వీడి మోక్షసామ్రాజ్యము నలంకరింతురనుటలో సందియములేదు. 53

యాని క్షేత్రాణి పుణ్యాని తీర్థా న్యాయతనాని చ ।
తాని సర్వాణి సేవన్తే శ్రీనివాసం జగన్మయమ్ ॥ 54

ఇదం యే పుణ్యమాఖ్యానం శృణ్వన్తి శ్రద్ధయా నరాః ।
తేషాం ముక్తిః కరస్థైవ గతానాం కిము వైభవమ్ ॥ 55

*ఇతి శ్రీహరివంశే శ్రీశేషధర్మే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్య వర్ణనం నామ అష్టచత్వారింశోఽధ్యాయః*
*ఇతి శ్రీహరివంశే శేషధర్మే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యం సమ్పూర్ణమ్*

## బ్రహ్మాణ్డపురాణాన్తర్గత శ్రీవేంకటాచలమాహాత్మ్యే
# ప్రథమోఽధ్యాయః

### భృగునారదసంవాదాత్మకసూతోక్త శ్రీవేఙ్కటాచల మాహాత్మ్యమ్

ఋషయః :-
కథితాని మహాభాగ పుణ్యక్షేత్రాణ్యనేకశః ।
ప్రశస్తాని చ తీర్థాని తాని తాని మహీతలే ॥ 1

తేభ్యోఽధికతమం క్షేత్రం తీర్థం పాపవినాశనమ్ ।
యచ్చాస్తి తాదృశం తీర్థం తన్నో బ్రూహి సునిశ్చితమ్॥ 2

యస్మిన్వసతి సర్వాత్మా మాధవో భక్తవత్సలః ।
విహర న్ముదితో నిత్యం శ్రియా భూమ్యా చ నీళయా॥ 3

యస్మింశ్చ వసతిం ప్రాప్తో దుస్తరం భవసాగరమ్ ॥
సుఖేన జన్తుస్తరతి ప్రాప్తవిత్తశ్శుచం యథా ॥ 4

తస్య క్షేత్రస్య మాహాత్మ్యం విస్తరాద్వక్తుమర్హసి ।
న చ తేఽవిదితం కిఞ్చిత్ పశ్యామో భువనత్రయే ॥ 5





భూలోకమునగల పుణ్యక్షేత్రములన్నియు విశాల తీర్థరాజములన్నియు జగద్వ్యాపి యగు శ్రీనివాసుని సేవించుచున్నవి. 54

ఈ పుణ్యచరితమును శ్రద్ధతో వినునట్టి మనుజులకు వైకుంఠము కరతలామలకమై సిద్ధించుననిన నిక శ్రీవేంకటాచలమున కేగినవారికి సిద్ధించు వైభవమును గూర్చి వివరింపనవసరముండదు కదా! 55

*ఇది శ్రీ హరివంశమున శేషధర్మమున శ్రీ వేంకటాచలమాహాత్మ్యమును వర్ణించుట యనెడు నలుబది ఎనిమిదవ అధ్యాయము.*
*శ్రీ హరివంశమున శేషధర్మమున శ్రీవేంకటాచల మాహాత్మ్యము సంపూర్ణము*

## బ్రహ్మాండపురాణములోని శ్రీ వేంకటాచల మాహాత్మ్యమున
# మొదటి అధ్యాయము

### సూతుడు భృగుమహర్షి నారదుల సంవాదరూపమున శ్రీవేంకటాచల మాహాత్మ్యమును వివరించుట

మహర్షి :-
మహాత్మా! సూతా! భూలోకమునగల ప్రసిద్ధికెక్కిన పుణ్యక్షేత్రములను గుఱించి తెలిపితివి. 1

వానియన్నిటికంటెను పాపవినాశనకరమైన తీర్థరాజము వేరొకటి యున్నచో మాకు నిశ్చయించి తెలుపుము. 2

ఏతీర్థమున సర్వాంతర్యామియు, భక్తులయందు వాత్సల్యముగల శ్రీమన్నారాయణుడు శ్రీదేవి భూదేవి నీళాదేవులతో సంతసమున సర్వదా విహరించుచుండునో 3

ఏ పుణ్యస్థల నివాసమువలన తరింప శక్యముగాని సంసార సాగరమును ధనము లభించినవాడు దుఃఖసాగరమును తరించునటుల సుఖముగా దాటునో 4

అట్టి క్షేత్రమాహాత్మ్యమును విస్తారముగా నెఱింగింపుము. ముల్లోకములయందు నీకు తెలియనిదేమియు లేదుకదా! యనిమహర్షులడుగగా 5

**శ్రీసూతః :-**
స్మారితోఽస్మి మహాభాగాః సామ్ప్రతం వచనేన వః ।
కథయిష్యామి మునయః శృణుతైకాగ్రమానసాః ॥ 6

అమువేవాధికృత్యార్థం పురా నారాయణాత్మకమ్।
అపృచ్ఛం మునిశార్దూలం వ్యాసం సత్యవతీసుతమ్॥ 7

అథ పృష్టో మయా ప్రాహ వ్యాసస్సత్యవతీసుతః ।
**శ్రీవేదవ్యాసః :-**
శృణు సూత పురావృత్త మాఖ్యానం కథయామి తే ॥ 8

కదాచిత్పర్యటన్భూమిం నారదో మునిసత్తమః ।
ఆజగామా శ్రమం పుణ్యం భృగోర్ముదితమానసః ॥ 9

శారదాభ్రనిభశ్శ్రీమాన్ వీణాం చ మహతీం దధత్ ।
ఉదతిష్ఠద్భృగుశ్శిష్యై దృష్ట్వా దేవర్షి మాగతమ్ ॥ 10

పూజయిత్వా చ తం హృష్టం పాద్యార్ఘ్యాసనవన్దనైః ।
పృష్ట్వా చ కుశలం భూయః పప్రచ్ఛ మునిపుఙ్గవమ్॥ 11

**భృగుః :-**
జగత్పర్యటితం సర్వం భగవన్నారద త్వయా ।
తేన జానాసి జగతాం వృత్తాన్తమఖిలం మునే ॥ 12

క్షేత్రాణా మధికం క్షేత్రం తీర్థానాం తీర్థ ముత్తమమ్ ।
యద్యస్తి భువి విప్రేన్ద్ర తన్మే బ్రూహి తపోనిధే ॥ 13

ఆస్తే విష్ణురచిన్త్యాత్మా విహరన్ రమయా సహ ।
యత్ర సాక్షాత్కృతో దేవో వరద స్సర్వదేహినామ్ ॥ 14

తపాంసి యత్ర సిద్ధ్యన్తి న చిరేణ తపస్వినామ్ ।
యస్మింశ్చ నివసన్ జన్తుః అఞ్జసా మోక్ష మాప్నుయాత్ ॥ 15





**శ్రీ సూతుడు :-**
పరమపూజ్యులగు మహర్షులారా! మీ మాటలచే నాకిప్పుడు జ్ఞాపకమువచ్చినది. చెప్పెదను. సావధానచిత్తులై వినుడు. 6

మున్నొకప్పుడు శ్రీమన్నారాయణుని గూర్చిన యీ విషయమును గురించియే సత్యవతిపుత్రుడునుముని పుంగవుడగు వ్యాసుని నేను ప్రశ్నించగా 7

నాతడు పూర్వము జరిగిన వృత్తాంతము నేను నీకెఱింగింతును. వినుమని యిట్లు తెలిపెను. 8

ఒక పర్యాయము నారదుడు భూమిపై సంచరించుచు సంతోషాంతరంగుడై పవిత్రమగు భృగుమహర్షి యాశ్రమమునకు చనుదెంచెను. 9

శరత్కాల మేఘమువలె తెల్లని కాంతిగలవాడును భక్తి సంపదతో పూర్ణుడును మహతియను పేరుగల వీణను ధరించి వచ్చుచున్న దేవర్షియగు నారదునిగాంచి భృగు మహర్షి శిష్యులతో లేచినిలబడి 10

అర్ఘ్యపాద్య ఆసన నమస్కారములచే పూజించి కుశలము నడిగి ఆ నారదునిట్లడిగెను. 11

**భృగుమహర్షి :-**
నారదమౌనీంద్రా! నీవు ప్రపంచమునందంతటను తిరుగుచుందువు గాన ప్రపంచ విశేషములన్నియు తెలిసికొనకలిగియున్నావు. 12

పుణ్యస్థలములలో మిన్నయు, నదులలో శ్రేష్ఠమైనదియు, భూలోకముననున్నచో నాకు తెలుపుము. 13

ఊహింపశక్యముకాని స్వరూపముగల శ్రీమన్నారాయణుడు సకలప్రాణికోటికి దర్శనమొసంగి వరములనొసంగుచు లక్ష్మీదేవితో నెచ్చట విహరించుచుండునో

తపశ్శాలుర తపములెచ్చట త్వరలో సిద్ధించునో, ఏ స్థలమున నివసించుటచే ప్రాణులు త్వరలో మోక్షము నందునో 15

ఏత దాచక్ష్వ భగవన్ విస్తరేణ తపోనిధే ।
జ్ఞాతుమర్థమిమం బ్రహ్మన్ న త్వదన్యోఽస్తి భూతలే॥ 16

## వేఙ్కటాచలస్య అనేక నామానువర్ణనపూర్వకం మాహాత్మ్యవర్ణనమ్

శ్రీనారదః :-

శృణుష్వైకమనా బ్రహ్మన్ మత్తః కథయతో మునే !
క్షేత్రాణాం క్షేత్రముత్కృష్టం తీర్థానాం తీర్థముత్తమమ్॥ 17

శ్రీవేఙ్కటగిరిర్నామ క్షేత్రం పుణ్యం మహీతలే ।
సర్వపాపప్రశమనం సర్వపుణ్యవివర్ధనమ్ ॥ 18

వక్తుం న తస్య మాహాత్మ్యం బ్రహ్మణాఽపి సురైరపి।
శక్యతే వా తథా స్మర్తుం మనసాఽపి మహామునే ॥ 19

ఆరాధ్యః సర్వదేవానాం మాధవో భక్తవత్సలః ।
విహాయ స్వం పరం ధామ రమతే రమయా సహ ॥ 20

'అఞ్జనాద్రిః వృషాద్రిశ్చ శేషాద్రిః గరుడాచలః ।
తీర్థాద్రిః శ్రీనివాసాద్రిః చిన్తామణిగిరిస్తథా ॥ 21

వృషభాద్రిః వరాహాద్రిః జ్ఞానాద్రిః కనకాచలః।
ఆనన్దాద్రిశ్చ నీలాద్రిః సుమేరుశిఖరాచలః ॥ 22

వైకుణ్ఠాద్రిః పుష్కరాద్రిః ఇతి నామాని వింశతిః ।
బ్రాహ్మణః క్షత్రియో వైశ్యః శూద్రశ్చేతరజాతయః ॥
తన్నామాని పఠేయుర్యే ముచ్యన్తే తేఽఘబన్ధనాత్॥ 23

వేఙ్కటాద్రి సమం స్థానం బ్రహ్మాణ్డే నాస్తి కిఞ్చన ।
వేఙ్కటేశసమో దేవో న భూతో న భవిష్యతి ॥ 24





దీనిని నాకు సవిస్తరముగ వివరింపుము. ఈ విషయమును తెలిసికొనుటకు నీకంటె భూలోకమున నితరులెవరును సమర్థులు కార'ని ప్రార్థించెను. 16

## వెంకటాద్రికికల పేరులన్నిటిని తెలుపుచు దాని మాహాత్మ్యమును వర్ణించుట

శ్రీనారదుడు :-

అంత నారదుడా భృగుమహర్షితో పూజ్యుడా! నేను చెప్పుచున్న దానిని సావధానముగా వినుము. పుణ్యభూములలో నుత్కృష్ట పుణ్యభూమియు నదులలో నుత్కృష్టమగు నదియునగు 17

శ్రీ వెంకటాచలమను పవిత్ర క్షేత్రము పాపవిధ్వంసకమై సకల పుణ్యముల నొసంగునదై యలరారుచున్నది. 18

దాని మాహాత్మ్యమును బ్రహ్మకాని, దేవతలుగాని చెప్పలేరు సరికదా మనస్సులో నైనను తలంపజాలరు. 19

భక్తులయందు వాత్సల్యముగలవాడును, సకలదేవతా సంపూజ్యుడగు శ్రీమన్నారాయణుడు తన వైకుంఠమును వీడి శ్రీదేవితో నా పర్వతముపై విహరించుచుండును. 20

ఈ వేంకటాచలమునకు 1. అంజనాద్రి, 2. వృషాద్రి, 3. శేషాద్రి, 4. గరుడాద్రి, 5. తీర్థాద్రి, 6. శ్రీనివాసాద్రి, 7. చింతామణిగిరి 21

వృషభాద్రి, 9. వరాహాద్రి, 10. జ్ఞానాద్రి, 11. కనకాచలము, 12. ఆనందాద్రి, 13. నీలాద్రి, 14. సుమేరు శిఖరాచలము 22

15. వైకుంఠాద్రి, 16. పుష్కరాద్రి, 17. వేంకటాద్రి, 18. నారా యణగిరి, 19. తిరుమలై, 20. సింహాచలము అని యిరువది నామములు కలవు. బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులు, శూద్రులు ఇతర జాతులవారెవరైన నాపర్వత నామములను చదివినచో పాపములనుండి విడవబడుదురు. 23

శ్రీవేంకటాచలముతో సమానమగు పుణ్యక్షేత్రము ప్రపంచమున లేనేలేదు. శ్రీ వేంకటాచలపతితో సమానుడగు భగవంతుడు భూతభవిష్యద్వర్తమానములలో నుండజాలడు. 24

తస్మిన్ బహూని తీర్థాని సురసిద్ధనిషేవితే ।
రమ్యాణి సన్తి శతశః సర్వాఘౌఘహరాణ్యపి ॥ 25

సర్వతీర్థాతిశాయీని సర్వాశ్చర్యకరాణి చ ।
సర్వసిద్ధ్యనుకారీణి సర్వమఙ్గళదాన్యపి ॥ 26

స్వామిపుష్కరిణీ నామ సరసీ రాజతే శుభా ।
యస్యాస్తీరేఽరవిన్దాక్షో వసతి ప్రీతమానసః ॥ 27

భృగుః :-

తస్మిన్ గిరౌ శ్రియా సార్ధం హిత్వా వైకుణ్ఠముత్తమమ్।
కిమర్థం వసతి బ్రహ్మన్ సాక్షాన్నారాయణస్స్వయమ్॥ 28

## నారదకృతక్షీరాబ్ధివాసిభగవద్వర్ణనమ్

శ్రీనారదః :-

కథయిష్యామి తే సర్వం వైకుణ్ఠో యేన హేతునా ।
తస్మిన్ గిరివరే రమ్యే చిరమాస్తే శ్రియా సహ ॥ 29

నారాయణమహం ద్రష్టుం కదాచిత్ క్షీరసాగరమ్ ।
గతవాంస్తత్ర చాద్రాక్షం శ్వేతద్వీపం మహోచ్ఛ్రితమ్॥ 30

తత్ర కల్పద్రుమవనే శాతకుమ్భమయం గృహమ్ ।
నానారత్నసమాకీర్ణం అనేకస్తమ్భశోభితమ్ ॥ 31

సహస్రార్కప్రతీకాశం దీప్యమానమివ శ్రియా ।
దుష్ప్రాపమమరైర్దైశ్చ సుప్రాపం కృతభక్తిభిః ॥ 32

తత్రాపశ్యం సభాం దివ్యాం దేవదేవస్య శార్ఙ్గిణః ।
అనన్తవిహగాధీశ సేనాన్యాద్యైరధిష్ఠితామ్ ॥ 33

తత్రాపశ్యం హృషీకేశం సర్వలోకైకకారణమ్ ।
సర్వాశ్చర్యమయం దేవం శయానం శేషతల్పకే ॥ 34





దేవతలచేతను సిద్ధులచేతను సేవింపబడు నా వేంకటా చలమున నూర్లకొలది సకల పాపపరిహారకములై, సుందరములై 25

అన్ని తీర్థములను మించినవియు, పలువిధముల ఆశ్చర్యమును కలిగించునవియు, సకలసిద్ధుల నొసంగు నవియు, సకల మంగళదాయకము లును నగు 26

తీర్థములు విరాజిల్లుచున్నవి. స్వామిపుష్కరిణియను మంగళావహమైన సరస్సు కలదు. దాని తీరమున శ్రీమన్నా రాయణుడు సంతోషాంతరంగుడై ప్రకాశించు చున్నాడని 27

**భృగుమహర్షి :-**

తెలుపగా భృగుమహర్షి "బ్రహ్మర్షే! ఆ పర్వతమున లక్ష్మీ దేవితో గూడనుత్కృష్టమగు వైకుంఠమును వీడి శ్రీమన్నారాయణుడెందులకు నివసించుచున్నాడో తెలియజెప్పు'మని యడిగెను. 28

## నారదుడు క్షీరసాగరశాయి యగు భగవంతుని వర్ణించుట

**శ్రీ నారదుడు :-**

నారదుడాతని ప్రశ్నను విని "భృగుమహర్షే! శ్రీమన్నారాయణుడు లక్ష్మీదేవితో నా పర్వతశ్రేష్ఠమున నెందులకు నివసించుచున్నాడో తెలిపెదను. 29

ఒకప్పుడు నేను శ్రీమన్నారాయణుని సేవింపవలెనని పాలసముద్రమునకేగి యచ్చట మిక్కిలి యెత్తగు శ్వేతద్వీపమును గాంచితిని. 30

ఆ ద్వీపమున నొక కల్పవృక్షాటవి కలదు. దాని మధ్యయందు బంగారు కుంభములతో గూడి, అనేక రత్నస్థగితమై, పెక్కు స్తంభములతోకూడి 31

వేయిమంది సూర్యులకు బోలిన కాంతికలిగి తేజోవంతమై దేవతలకైన దుర్లభమై భక్తికలవారికి సులభమైయున్నది. 32

అచ్చట నేను, ఆదిశేషుడు, గరుత్మంతుడు, విష్వక్సేనాదులచే నలంకరింపబడిన శ్రీమన్నారాయణుని దివ్యమగు సభను గాంచితిని. 33

ఆ సభలో సకల జగత్కారణుడును, అనేక విధముల నాశ్చర్యభూతుడును ఆదిశేషునిపై పవళించియున్నవాడును 34

ద్విలక్షయోజనోపేత విగ్రహం కామరూపిణమ్ ।
రజతాచలసంలీన కాలజీమూతసన్నిభమ్ ॥ 35

పుణ్డరీకవిశాలాక్షం పురాణపురుషం శుభమ్ ।
తథా సర్వావినీతానాం శాసితారం సురోత్తమమ్ ॥ 36

సంవాహ్యమానచరణం శ్రియా భూమ్యా చ సాదరమ్।
శ్రీవత్సాఙ్కముదారాఙ్గం శతపత్రనిభాననమ్ ॥ 37

యుగపన్నిర్గతాదిత్య సహస్రసదృశద్యుతిమ్ ।
శఙ్ఖచక్రధరం దేవం జ్వలచ్ఛుఞ్చలకుణ్డలమ్ ॥ 38

వైజయన్త్యా చ విపులే విభూషితమురస్థలే।
సౌదామినీ శతాధిక్యజ్వలత్పీతామ్బరోజ్జ్వలమ్॥ 39

లావణ్యామృతసన్దోహం భవసన్తాపనాశకమ్ ।
యుగాన్తార్కసహస్రాభ ముకుటోజ్జ్వలమస్తకమ్ ॥ 40

అచలం మేఘసఙ్కాశం అతీవ ప్రియదర్శనమ్ ।
కర్ణభూషోజ్జ్వలం దీప్తం కణ్ఠికోద్యోతికౌస్తుభమ్ ॥ 41

అర్కాభమణిరత్నాద్యైః జ్వలచ్ఛుఞ్చలకుణ్డలమ్ ।
ప్రత్యుజ్జ్వలితహారఞ్చ వనమాలావిభూషితమ్ ॥ 42

స్ఫురతా బ్రహ్మసూత్రేణ ప్రోద్భాసిత భుజాన్తరమ్ ।
అనేకసూర్యసఙ్కాశ కేయూరమణికాన్తికమ్ ॥ 43

మణికాఞ్చనముక్తాద్యైః కటకైరుపశోభితమ్ ।
అఙ్గుల్యాభరణైః సర్వైః నవరత్నైరలఙ్కృతమ్ ॥ 44







రెండులక్షల యోజనముల ఉన్నతమైన శరీరము కలవాడును. స్వేచ్ఛా రూపుడును, వెండికొండపై దాగిన నీలమేఘమువలె నున్నవాడును 35

తామరరేకులవలె విశాలమగు నేత్రములు కలవాడును, అనాదిపురుషుడును, దుష్టశిక్షకుడును, దేవతాశ్రేష్ఠుడును 36

శ్రీ, భూదేవులచే నొత్తబడు పాదపద్మములుకలవాడును, శ్రీవత్సమను పుట్టుమచ్చ కలవాడును, గొప్ప అవయవ కూర్పుగలవాడును, పద్మములవంటి ముఖము కలవాడును 37

ఒకేమారుదయించిన వేయిమంది సూర్యులకాంతిని బోలిన కాంతిగలవాడును, శంఖచక్రములను ధరించినవాడును, ప్రకాశించుచు చలించుచున్న కుండలములు కలవాడును 38

వైజయన్తీమాలతో అలంకరింపబడిన విశాలమైన వక్షస్థలము కలవానిని, నూరు మెరపులకంటె ఎక్కువగా ప్రకాశించెడి పీతాంబరమును ధరించినవానిని, 39

లావణ్యనిధియు, సంసారతాపపరిహర్తయు, ప్రళయ కాలమునందలి వేయిసూర్యుల వంటి కాంతిగల కిరీటముచే ప్రజ్వరిల్లువాడును 40

చలించనివాడును, మేఘమునుబోలినవాడును, ఎంత చూచినను తనివితీరని దర్శనముగలవాడును, కర్ణాభరణములచే ప్రకాశించువాడును, మెరపువలె మెడయందు ప్రకాశించు కౌస్తుభము కలవాడును 41

సూర్యకాంతులను బోలిన రత్నములతోకూడి ప్రకాశించి కదలుచున్న కుండలములు కలవాడును, వనమాలచే నలంకరింపబడినవాడును 42

కాంతివంతమగు యజ్ఞోపవీతముచే విరాజిల్లు వక్షస్థలము గలవాడును, అనేకమంది సూర్యులను బోలిన భుజకీర్తుల యందలి మణుల కాంతిగలవాడును 43

మణులతోను, బంగారముతోను, ముత్యాలతో నుజ్వలమై నవరత్నఖచితములగు కంకణములు, వ్రేళ్ళయందలి యుంగరములు మున్నగు నాభరణములచే ప్రకాశించు వాడును. 44

కర్పూరగన్ధితాస్యాబ్జం సురక్తాధరపల్లవమ్ ।
తడిచ్ఛతసహస్రాభ పీతనిర్మలవాససమ్ ॥ 45

నూపురైః కటిసూత్రేణ తడిన్మాలామ్బుదోపమమ్।
బాలసూర్య సహస్రాభ నాభిపంకజమద్భుతమ్ ॥ 46

మార్కణ్డేయభరద్వాజ పుణ్డరీకశుకాదిభిః ।
యాజ్ఞవల్క్యామ్బరీషాద్యై రన్యైశ్చ మునిపుఙ్గవైః ॥ 47

చతుర్భుజైః స్వసదృశైః శఙ్ఖచక్రగదాధరైః ।
ప్రహ్లాదప్రముఖైర్భక్తైః స్తూయమానమనేకశః ॥ 48

సనన్దసనకాద్యైశ్చ యోగిముఖ్యైరభిష్టుతమ్ ।
భుక్తిముక్తిపదం నృణాం సర్వాభీష్టప్రదాయినమ్ ॥ 49

సేవితం విధిరుద్రాద్యైః దిక్పాలైశ్చ భయాన్వితైః ।
ప్రణమ్య శిరసా దేవం స్తుత్వా స్తుతిభిరీశ్వరమ్ ॥ 50

భక్త్యా చాఽవనతో భూత్వా కృతాఞ్జలిరహం స్థితః ।
స్వాగతఞ్చైవ పృష్ట్వా మాం బహుమేనే గదాధరః ॥ 51

దేవదేవోఽథ మాం వీక్ష్య పౌత్రస్నేహాతిశీతలైః ।
వీక్షణైః హ్లాదయన్నిత్థం బభాషే మధుసూదనః ॥ 52

## నారదం ప్రతి ధరాతల విజిహీర్షుర్భగవదుక్తిః

శ్రీభగవాన్ :-
నారద శ్రూయతాం వత్స త్వయా దృష్టం జగత్త్రయమ్।
బ్రహ్మాణ్డే కుత్ర వా వాసో మమ దేశే భవే దిహ ॥ 53

విహారయోగ్యశ్చ తథా విశ్రామస్థాన ముత్తమమ్ ।
కథయ త్వం మహాభాగ యద్యస్తి భువి తాదృశమ్ ॥ 54





పచ్చకర్పూరముచే పరిమళించుచు పద్మమువంటి నోరుగల వాడును, చక్కని యెరుపురంగుగలిగి చిగురువంటి యధరోష్ఠముకలవాడును, వేయి మెరపులకాంతిని బోలిన పచ్చని పీతాంబరమును ధరించినవాడును 45

అందెలతోను, మొలనూలుతోను మెరపులుగల మేఘమును బోలినవాడును వేయిమంది బాలసూర్యులను బోలిన ఆశ్చర్యకరమగు పద్మమువంటి నాభితో ప్రకాశించువాడును 46

మార్కండేయ, భరద్వాజ, పుండరీక, శుక, యాజ్ఞవల్క్య, అంబరీషాది యోగీంద్రుల చేతను 47

తన సామ్యమునేపొంది నాల్గుచేతులతోను శంఖచక్రగదలను ధరించినవారగు ప్రహ్లాదాది భక్తులచే ననేకవిధముల నుతింపబడువాడును 48

సనక సనందనాది యోగీంద్రులచే పొగడబడువాడును. మనుజులకిహ పరభోగములను, సకలకోరికల నొసంగు వాడును 49

బ్రహ్మరుద్రాదులచే పూజింపబడువాడును, తన ఆజ్ఞాపాలనమున ప్రమాదము సంభవించునేమోయను భయముతో గూడిన దిక్పాలకులచే సేవింపబడు వాడునునగు శ్రీమన్నా రాయణుని శిరస్సుతోనమస్కరించి స్తోత్రములచే స్తుతించి

భక్తిచే వినమ్రుడనై చేతులుజోడించి నిలచితిని. శ్రీమన్నారాయణుడు నన్నుగాంచి51

స్వాగతమును పలికి గారవించి మనుమడనను వాత్సల్యముతో చల్లనగు చూపులతో నన్నానందపరచుచు నీ క్రింది విధముగ పల్కెను. 52

## భూలోకమున నవతరింపగోరి శ్రీమన్నారాయణుడు నారదునకు తెలుపుట

శ్రీభగవానుడు :-
నాయనా! "నారదా! నీవు ముల్లోకములయందును సంచరించుచుందువు. ప్రపంచములో నే దేశము నా నివాసమున కనుకూలముగానుండును? 53

విహరించుటకును, విశ్రమించుటకును తగిన స్థలమెద్ది? భూలోకమున నెచ్చటనైన నట్టి స్థలమున్నచో నెఱింగింపు"మని యడిగెను. 54

## నారదకృత భగవత్క్రీడార్హదేశప్రకాశనమ్

శ్రీనారదః :-

న త్వయాఽవిదితం కిఞ్చిత్ త్రిషు లోకేషు విద్యతే ।
తథాఽప్యయం తవ ప్రశ్నో మయి స్నేహవశాత్ ప్రభో॥ 55

త్వద్విహారోచితం స్థానం రమణీయం విలోక్యతే ।
ఆశ్చర్యప్రభవం స్థానం తత్సమం నాస్తి భూతలే ॥ 56

తవ పాదప్రభూతాయాః గఙ్గాయాశ్చైవ దక్షిణే ।
దిగ్భాగే దణ్డకారణ్యే ద్విశతైః యోజనైః మితే ॥ 57

దక్షిణామ్బునిధేశ్చాపి దక్షిణేతరభాగకే ।
పూర్వాబ్ధేః పశ్చిమే భాగే పఞ్చభిర్యోజనైః మితే ॥ 58

రమణీయమిదం స్థానం క్రీడాయోగ్యం విభో తవ ।
తత్రత్యాశ్చ జనా స్సర్వే తపః స్వాధ్యాయవర్జితాః ॥ 59

ఆధివ్యాధిహతాశ్చైవ పశ్యన్తి శరణం న చ ।
అనుగ్రహాయ వై తేషాం స్థాతవ్యం భవతా హరే ॥ 60

శ్రీభగవాన్ :-

చోళరాజసుతః కశ్చిత్ కలౌ ఖలు భవిష్యతి ।
"చక్రవర్తీ" తి మద్భక్తః తత్ర మామర్చయిష్యతి ॥
అనుగ్రహాయ తస్యాపి తత్ర స్థాస్యామ్యహం మునే ॥ 61

ఇతి శ్రీబ్రహ్మాణ్డపురాణే తీర్థఖణ్డే
శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే భగవన్నారద సంవాదే
శ్రీవేఙ్కటాచలమహిమానువర్ణనం నామ ప్రథమోఽధ్యాయః





## నారదుడు శ్రీమన్నారాయణుని విహారమునకు తగిన స్థానమును ప్రకాశింపజేయుట

శ్రీనారదుడు :-

అపుడు నేను ప్రభూ! ముల్లోకములయందును నీకు తెలియనిదేదియులేదు. కాని నా యందలి వాత్సల్యముతో నీ విట్లడుగుచున్నావు. 55

నీ విహారమునకు తగినదియు, సుందరమైనదియు, ఆశ్చర్యప్రదమైన స్థానము కలదు. భూలోకమున నట్టి స్థలమింకొకటిలేదు. 56

నీ పాదపద్మములయందు పుట్టిన గంగకు దక్షిణదిక్కున దండకారణ్యమున రెండువందల యోజనముల దూరమునను 57

దక్షిణ సముద్రమున కుత్తరదిక్కున పూర్వసముద్రమునకు పడమటి దిక్కును అయిదు యోజనముల దూరమున 58

అందమగు స్థలముకలదు. అది నీకు విహారస్థానమై యున్నది. అచ్చటి జనులందరును తపస్సు, వేదాధ్యయన మున నాసక్తిలేక 59

మానసిక దేహవ్యాధులు కలిగి దిక్కులేక నివసించి యున్నారు. నీవు వారి ననుగ్రహించుటకై వేంచేసి యుండవలెన'ని ప్రార్థించితిని 60

శ్రీభగవానుడు :-

కలియుగమున చోళరాజునకు కుమారుడు కలుగును. అతని పేరు "చక్రవర్తి". అతడు నాభక్తుడు. అతడు నన్నుపూజించును. అతనిననుగ్రహించుటకై నేనచ్చట నుండవలెన'ని శ్రీమన్నారాయణుడు నాకు తెలిపెను. 61

ఇది శ్రీ బ్రహ్మాండపురాణమున తీర్థఖండమున
శ్రీవేంకటాచలమాహాత్మ్యమున భగవన్నారదసంవాదమున
శ్రీవేంకటాచల మహిమను వర్ణించుట యనెడు మొదటి అధ్యాయము

# అథ ద్వితీయోఽధ్యాయః

## అనన్తస్య భగవత్క్రీడాద్రిత్వ ప్రాప్తిః

అథాఽఽహ భగవాన్ శేషం ఆహూయ పురతః స్థితమ్।
మేఘగమ్భీరయా వాచా హర్షోత్ఫుల్లవిలోచనః ॥ 1

శ్రీభగవాన్ :-
అనన్త మత్ప్రియో లోకే న త్వదన్యోఽస్తి కశ్చన ।
తస్మాన్మయ ప్రియం కిఞ్చిత్ కర్తవ్యం భవతాఽనఘ॥ 2

శ్రుతం హి భవతా సర్వం నారదోదీరితం వచః।
క్రీడాసముచితే దేశే వస్తవ్యమితి మే మతిః ॥ 3

తత్ర భూత్వా గిరివరో భవాన్ వసతు భూతలే ।
త్వత్ఫణామణ్డలభువి స్థాతవ్యం రమయా సహ ॥ 4

శేషః :-
అనన్తోఽహం మహాదేవ స్థాస్యామి గిరిరూపధృక్ ।
భవతా రమయా సార్ధం మమ సానుషు రమ్యతామ్ ॥ 5

గఙ్గాద్యాః సరితః పుణ్యాః తీర్థాని చ సరాంసి చ ।
వసన్తు సర్వదా తత్ర మమోపరి తవాఽఽజ్ఞయా ॥ 6

మమోపరి ప్రభూతానాం జఙ్గమస్థావరాత్మనామ్ ।
యద్యదిష్టం హి తత్సర్వం తవానుగ్రహహేతునా।
అస్త్వితి ప్రార్థయామాస శేషః సర్వహితాయ వై॥ 7

శ్రీభగవాన్ :-
సిద్ధత్వేవం ఫణీన్ద్రాఽద్య భవతా యో వరో వృతః ।
తపాంసి తత్ర సిద్ధ్యన్తు నిర్విఘ్నాని తపస్వినామ్॥ 8

అహం హి సర్వజన్తూనాం దృష్టిగోచరతాం గతః ।
వసిష్యామి శ్రియా సార్ధందదదిష్టాని దేహినామ్॥ 9





# రెండవ అధ్యాయము

## శేషుడు భగవంతుని క్రీడాపర్వతమగుట

అంతట శ్రీమన్నారాయణుడు తన కెదురుగానున్న శేషుని పిలిచి మేఘమువలె గంభీరమగువాక్కుతో సంతోష వికసితనేత్రుడై 1

శ్రీభగవానుడు :-
ఆదిశేషా! నీకంటె ప్రియమైనవారు నాకు మరియొకరు లేరు. కావున నీవు నాకొక ప్రియమును చేకూర్పవలెను. 2

నారదుడు చెప్పిన విషయములన్నియు నీవు వినియుంటివి. ఈ భూమిపై విహరించుటకు తగిన ప్రదేశములో ఉండవలెనని నా అభిమతము. 3

నీవు భూలోకమునకేగి పర్వతరాజమై యుండుము. నీ పడగ లచే నేర్పడిన భూమిపై నేను శ్రీదేవితో విహరింతున'ని యడుగగా 4

శేషుడు :-
మహానుభావా! శేషుని రూపముననున్న నేను పర్వత రూపమును ధరించి యుందును. మీరు లక్ష్మీదేవితో నా చరియలయందు క్రీడించుడు. 5

మీ ఆజ్ఞచే గంగాది పుణ్యనదులును, పుష్కరిణులును, దివ్య సరస్సులును సర్వకాలములయందు నాపై నుండునుగాక! 6

నాపై పుట్టిన చరాచరములన్నిటికిని మీయనుగ్రహముచేనభీష్టములన్నియు సిద్ధించునుగాక!' యని జనులందరకు హితమును చేకూర్పనెంచి ప్రార్థించెను. 7

శ్రీ భగవానుడు :-
ఆదిశేషా! నీ అభీష్టము సిద్ధించుగాక! అచ్చట తపస్సు చేయువారలకా తపస్సు నిర్విఘ్నముగా నెరవేరుగాక! 8

నేను దివ్యమంగళరూపముతో సర్వప్రాణులకు దర్శనమిచ్చెదను. లక్ష్మీదేవితో కూడి అక్కడే నివసిస్తూ భక్తుల అభీష్టములనిచ్చెదను. 9

## భగవతో లక్ష్మ్యాది మహిషీ పరిజనైః సహ క్రీడాచలగమనమ్

ఇత్యుక్త్వాఽథ శ్రియం ప్రాహ భగవాన్ పార్శ్వవర్తినీమ్।
భూమిం నీలాం తథా దేవీం ప్రసన్నవదనామ్బుజామ్॥ 10

శ్రీభగవాన్ :-
సఖీభిః సహితా యూయం సమాగచ్ఛత తత్ర వై ।
విహారయోగ్యో దేశోఽయం నిర్దిష్టో మునినాఽమునా॥ 11

ఇత్యుక్త్వా భగవాన్ ప్రాహ సేనాపతిమరిన్దమమ్ ।
త్వదీయానుచరై స్సార్థం సర్వైః పారిషదైర్యుతః ॥ 12

బ్రహ్మాద్యైః త్రిదశై స్సార్థం యక్షరక్షోగణాన్వితైః ।
సిద్ధవిద్యాధరై శ్చాపి కిన్నరైశ్చ మహోరగైః ।
ఋషిసంఘైర్యుతః శీఘ్రం యాహి శేషాచలం ప్రతి ॥ 13

వస్తవ్యం తత్ర హి మయా రమయా సహితేన వై ।
అనుగ్రహాయ సాధూనాం నిత్యఞ్చ ప్రయతాత్మనామ్॥ 14

ఇత్యుక్త్వా భగవాన్ దేవః శ్రియా భూమ్యా చ నీలయా।
వినతాసుతమారూఢో యయౌ వహిమహీధరమ్ ॥ 15

## అథాద్రిరూపధార్యనన్తస్య శిరఃపుచ్ఛప్రదేశవర్ణనమ్

భృగుః :-
శేషః కథం గిరివరో బభూవ స మహావపుః ।
కుత్ర పుచ్ఛప్రదేశోఽస్య శిరః పక్షభువౌ తథా ॥ 16

నారదః :-
తస్య దక్షిణకైలాసః నామకం స్థానముత్తమమ్ ।
"కాళహస్తీ"తి విఖ్యాతం శిరోదేశః ప్రకీర్తితః ॥ 17





## భగవంతుడు లక్ష్మీదేవితో, ఇతర పరిజనులతో క్రీడాచలమునకు వచ్చుట

ఈ విధంగా భగవానుడు ఆదిశేషునికి వరమిచ్చి, ప్రక్కన ప్రసన్నవదనంతోనున్న లక్ష్మీదేవితోను, భూదేవి నీళాదేవు లతో ఇట్లనెను. 10

అంత శ్రీమన్నారాయణుడు "మీరు మీ ప్రియురాండ్రతో నచ్చుటకు రండు. ఆ స్థలము విహరించుట కనువుగా నుండునని నారదమౌనీంద్రుడు చెప్పుచున్నాడ"ని పలికి 11

శత్రు సంహారకుడగు సేనాపతితో "నీవు నీ యనుచరుల తోను, ప్రమాధాదులతోను

బ్రహ్మ మున్నగు దేవతలతోను, యక్ష రక్షస్సమూహములతోను, సిద్ధ విద్యాధరుల తోను, కిన్నెరులతోను, మహానాగులతోను, 13

ఋషి సమూహములతోను శీఘ్రముగా శేషాద్రికేగుము. మనోనిగ్రహముకల సజ్జనులననుగ్రహించుటకై నేను శ్రీదేవితో నా పర్వతమున నిత్యము నివసింతును".

అని పలికి శ్రీ భూనీలాదేవులతో గరుత్మంతునిపై నెక్కి శేషాచలమునకేగెను. 15

## పర్వత రూపముననున్న ఆదిశేషునితల, తోక ప్రదేశములను వర్ణించుట

భృగుమహర్షి :-
భృగుమహర్షి యీా చరితమును విని "నారదా! దీర్ఘశరీరుడగుశేషుడు పర్వతమెట్లాయెను? ఈతని తోక యెచ్చట? తలయు, యిరుపార్శ్వములెచ్చటకలవో తెలుపు"మని యడిగెను. 16

**నారదుడు :-**
నారదుడిట్లు తెలిపెను దక్షిణ కైలాసమను నొక గొప్ప స్థానముకలదు. దానినే "కాళహస్తి"యందురు. అదియే శేషుని తలయైయున్నది. 17

శివస్య శివదః పుణ్యః శిరోదేశో విలోక్యతే ।
పుచ్ఛస్తూత్తరతః ప్రోక్తో మహతోఽస్య మహీభృతః ॥ 18

ప్రసిద్ధః పుచ్ఛ దేశోఽయం శ్రీశైల ఇతి విశ్రుతః ।
శ్రీశైలస్య ప్రదేశేఽస్మిన్ నీలకణ్ఠాశ్రమే శుభే ॥ 19

## వ్యాఘ్రపాదవృత్తాన్తః

వ్యాఘ్రపాదాభిధః కశ్చిత్ తపస్వీ నియతేన్ద్రియః ।
చిరకాలం తపస్తప్త్వా నీలకణ్ఠముమాపతిమ్ ॥ 20

తోషయామాస నియమైః సమగ్రస్తం తపోనిధిః ।
అథ కేనాఽపి కాలేన నీలకణ్ఠోమహాద్యుతిః ॥ 21

పరితుష్టః ప్రాదురభూత్ దాస్యన్ వరమభీప్సితమ్ ।
ఆలిఙ్గితో గిరిజయా గాఢమాశ్రితపార్శ్వయా ॥ 22

కైలాసగౌరమారుహ్య వృషం గగనచారిణమ్ ।
ప్రమథాద్యైః పరివృతో గణైః సమ్ప్రీతమానసైః ॥ 23

కపర్దవిలసత్సిద్ధ సిన్ధువీచిభిరాకులైః ।
సిద్ధగన్ధర్వయక్షాద్యైః పన్నగైః పరివారితః ।
భక్తానుకమ్పాం పరమాం భృశమావేదయన్నివ ॥ 24

వ్యాఘ్రపాదః ప్రణమ్యైనం భక్త్యా పరమయాఽన్వితః।
స్తుతిభిః పరితుష్టావ పుష్కలాభిః పునః పునః ॥ 25

వ్యాఘ్రపాదః-
భగవన్ కరుణాసార! సర్వలోకైకకారణ।
ప్రసీద త్వం ప్రసన్నాక్ష విశ్వాకార వృషధ్వజ ॥ 26





ఆ పవిత్రమైన తలభాగము శివునకు శివత్వమును అనగా మంగళావహుడగుట నొసంగును. ఈ వేంకటాచలమున కుత్తరభాగమాదిశేషుని తోకయైయున్నది. 18

ఈ పుచ్ఛభాగమున కల దేశమునకు "శ్రీశైల"మను పేరు ప్రసిద్ధికెక్కియున్నది. ఈ శ్రీశైల ప్రదేశమున శుభమగు నీలకంఠాశ్రమమున 19

## వ్యాఘ్రపాదుని వృత్తాంతము

వ్యాఘ్రపాదుడనునొక తపశ్శాలి యింద్రియములను జయించి చాలాకాలము పార్వతీపతియగు నీలకంఠుని గూర్చి 20

నియమములతో తపమాచరించి యాతనిని సంతస పరచెను. అంతకొంతకాలమున కాతని తపమునకు 21

తేజస్వియగు రుద్రుడు సంతసించి యాతనికిష్టమగు వరము నొసంగవలెనని అర్ధాంగమున పార్వతి గాఢాలింగనముతో విలసిల్లుచుండ 22

వెండికొండవలె తెల్లనై ఆకాశమున సంచరించు వృషభము నధిరోహించి సంతుష్టాంతరంగులగు ప్రమథగణములతో కూడి 23

జటాజూటమున ప్రకాశించుచున్న ఆకాశగంగ తరంగము లచే కలతచెందుచున్న సిద్ధ, గంధర్వ, యక్షులు మున్నగు వారితోను, పాములతోను కూడియున్నవాడై తనకు భక్తుల యందుగల దయాతిశయమును తెలుపుడు చేయుచున్న వానివలె వ్యాఘ్రపాదునకు ప్రత్యక్షమాయెను. 24

వ్యాఘ్రపాదుడు భక్త్యతిశయముతో శివునకు నమస్కరించి మరల మరల పరిపూర్ణ స్తోత్రములతో స్తుతించి సంతసపరచి 25

వ్యాఘ్రపాదుడు :-
దయానిధే! సకల లోకకారణా! నిర్మలమగు చూపులు కలవాడా! విశ్వరూపా! వృషభము జండాయందుకలవాడా! అనుగ్రహించుము. 26

రథ్యా వేదః త్రిపురదహనే వేదవక్తా చ వేధాః
సూతో యస్య స్వయముపగతౌ పుష్పవన్తౌ రథాఙ్గే ।
చాపో మేరుః త్రిదశవసతిః వాసుకిః చాపమౌర్వీ
బాణో విష్ణుః త్రిదశవపుషే కుర్మహే తే నమస్యామ్ ॥ 27

స్తుత్వైవం పరయా భక్త్యా వ్యాఘ్రపాదః తపోనిధిః ।
తూష్ణీం బభూవ పురతో మస్తకే విహితాఞ్జలిః ॥ 28

వ్యాఘ్రపాదం తపోనిష్ఠం శాన్తం ధర్మపరాయణమ్ ।
నీలకణ్ఠః సమాహూయ ప్రహసన్నిదమబ్రవీత్ ॥ 29

**నీలకణ్ఠః -**
తపసా పరితుష్టోఽస్మి కృతేనాఽనేన సువ్రతః ।
వరం వరయ భద్రం తే వరదోఽహమిహాగతః ॥ 30

**వ్యాఘ్రపాదః :-**
ఆశ్రమేఽస్మిన్ మహాదేవ వస్తవ్యం భవతా సదా ।
భవన్నామ్నా సరశ్చేదం ప్రసిద్ధిమధిగచ్ఛతు ॥ 31

అత్ర స్నాస్యతి యో మర్త్యః తీర్థేఽస్మిన్ సకృదాప్లుతః ।
స సిద్ధిం యాతు శుద్ధాత్మా పుమర్థానామభీప్సయా ॥ 32

**నీలకణ్ఠః :-**
"తథైవాస్త్వి"తి తం ప్రోక్త్వా తత్రాస్తే చన్ద్రశేఖరః ।
చిరం గిరిజయా సార్ధం వరదః సర్వదేహినామ్ ॥ 33

## అథాద్రిరూపధార్యనన్తస్య పక్షః ప్రదేశవర్ణనమ్

అథ పక్షప్రదేశోఽస్య హ్యహోబిలమితి స్మృతః ।
పరం సానం నృసింహస్య సర్వసిద్ధిప్రదాయకమ్ ॥ 34

హిరణ్యకశిపుం హన్తుం బ్రహ్మరుద్రపురస్కృతః ।
ప్రహ్లాదానుగ్రహార్థాయ హ్యవతీర్ణోఽత్ర వర్తతే ॥ 35





త్రిపుర సంహారమున వేదములు గుఱ్ఱములుగను, వేదము లను పఠించుబ్రహ్మ సారథిగను, సూర్యచంద్రులుగను, మేరువు ధనుస్సుగను, దేవతలకు స్థానమగు వాసుకి ధనుస్సుయొక్క త్రాడుగను, విష్ణువు బాణముగను రూపొందిరో అట్టిదేవతా స్వరూపుడగు నీశ్వరునకు నమస్కరింతును. 27

అని యిట్లు గాఢమైన భక్తితో స్తుతించి తపోనిధియగు నా వ్యాఘ్రపాదుడు శిరస్సున నంజలిఘటించి భక్తితో శివుని మ్రోల మాటలాడక నిలచెను. 28

తపశ్శాలియు, యింద్రియ నిగ్రహముకలవాడును, ధర్మమునందాసక్తిగల వ్యాఘ్రపాదుని శివుడు పిలచి నవ్వుచు 29

**శివుడు :-**
ధర్మచరితా! నీ తపస్సుచే సంతసించితిని. వరమును కోరుకొనుము. నీకు వరము నొసంగుటకై యిచటకే తెంచితిన'ని యాజ్ఞాపించగా 30

**వ్యాఘ్రపాదుడు :-**
మహాదేవా! నీవీ యాశ్రమమున నివసింపవలెను. నీ పేరుతో నీ పుష్కరిణి ప్రసిద్ధినొందవలెను. 31

ఈ సరోవరమున చతుర్విధ పురుషార్థముల పొందగోరి నిర్మలచిత్తముతోనొక పర్యాయమైనను స్నానమాచరించిన మనుజునకు సిద్ధికలుగునట్లు ననుగ్రహింపుమని కోరెను. 32

**శివుడు :-**
శివుడట్లే యగుగాక అని వరమొసంగి పార్వతీదేవితో సకలప్రాణులకు వరముల నొసంగుచు నచ్చట నివసించెను. 33

## పర్వతరూపమును ధరించిన ఆదిశేషుని వక్షస్థలమును వర్ణించుట

సర్వసిద్ధుల నొసంగు నృసింహునినివాసస్థానమగు నహో బిలము శేషుని వక్షస్థలము. 34

హిరణ్యకశిపుని చంపుటకును, ప్రహ్లాదుననుగ్రహించుట కును, బ్రహ్మరుద్రాదులతో నవతరించి యీయహోబిలమున నివసించుచున్నాడు. 35

న తత్సమం భువి స్థానం అస్తి లోకత్రయేఽపి వా ।
అమృతత్వమవాప్నోతి జన్తుర్దర్శనమాత్రతః ॥ 36

తస్మిన్నే కదినం వాఽపి యో వా సమధిగచ్ఛతి ।
సర్వపాపవినిర్ముక్తో విష్ణులోకే మహీయతే ॥ 37

## క్రీడాద్రిత్వాపన్న అనన్తస్య ఫణామణివర్ణనమ్

ఫణామణిప్రదేశోఽయం వేఙ్కటాద్రిరితి స్మృతః ।
శేషాద్రిః వృషభాద్రిశ్చ నారాయణగిరి స్తథా ॥ 38

న చాస్య మహిమా శక్యో వక్తుం వర్షశతైరపి ।
బ్రహ్మరుద్రపురోగైశ్చ సనకాద్యైశ్చ యోగిభిః ॥ 39

అగస్త్యాద్యా మునివరాః తపసః సిద్ధ్యపేక్షయా ।
తపాంసి సుచిరం తేపుః తన్నిర్ఝరసమాప్లుతాః ॥ 40

విష్ణోరపరదేహత్వాత్ ఆక్రామన్ న పదైర్గిరిమ్ ।
నారాయణాంశసమ్భూతః శేషోఽహిః గిరిరూపధృక్॥ 41

తస్యోపరి ప్రభూతా యే తృణగుల్మలతాదయః ।
తే హి స్థావరరూపేణ వసన్తో యోగిపూరుషాః ॥ 42

బ్రహ్మరుద్రాదిదేవేభ్యో యోగినోఽమితతేజసః ।
సర్వదా యక్షగన్ధర్వ సిద్ధకిన్నరచారణైః ॥ 43

విద్యాధరగణైశ్చాపి మహోరగగణైస్తథా ।
ఋషిభిః దేవబృన్దైశ్చ సేవావసరకాఙ్క్షిభిః ॥
సేవతేఽహర్నిశం ప్రీత్యా మహాగిరివరో హ్యయమ్ ॥ 44

ఇతి శ్రీ బ్రహ్మాణ్డపురాణే తీర్థఖణ్డే శ్రీ వేఙ్కటాచలమాహాత్మ్యే
భృగునారదసంవాదే శ్రీవేఙ్కటాచలవిస్తారవర్ణనం నామ ద్వితీయోఽధ్యాయః





అహోబిలమువంటి స్థానము ముల్లోకములయందును కానరాదు. ఈ క్షేత్రమును దర్శించిన మాత్రముననే ప్రాణులు మోక్షమునందుదురు. 36

అహోబిలము నొక పర్యాయము సందర్శించినను సకల పాపములు నశించి మోక్షసామ్రాజ్యము నలంకరించును. 37

## క్రీడాపర్వతరూపమును ధరించిన శేషుని పడగలయందలి మణులస్థానమును వర్ణించుట

శ్రీ వేంకటాచలము, శేషాచలము, వృషభాచలము, నారాయణాద్రి శేషునిమణులతో గూడిన పడగల ప్రదేశము. 38

బ్రహ్మరుద్రాదులచేగాని, సనకాది యోగులచేగాని వంద సంవత్సరములకైన నీ వేంకటాచలక్షేత్ర మహిమ వర్ణింప నశక్యము. 39

అగస్త్యాది యోగీంద్రులు తపస్సిద్ధికై యాసెలయేరులలో స్నానమాచరించి చాల కాలము తపమాచరించిరి. 40

ఈ పర్వతమైన ఆదిశేషుడు శ్రీమన్నారాయణునకు మరి యొక శరీరమై యుండుటచే నీపర్వతమును పాదములతో త్రొక్కరాదు. శ్రీమన్నారాయణుని యంశమున జనించిన యాదిశేషుడే యీ పర్వతరూపమును ధరించెనుగదా! 41

ఆకొండపై మొలచిన గడ్డిపొదలు, తీగలు మొదలగున వన్నియు చలనములేక యుండు యోగిపుంగవులనియే తలంచవలెను. 42

బ్రహ్మ, రుద్రుడు మొదలగు దేవతలకంటె మిక్కిలి తేజశ్శాలు రగు యోగీంద్రులును, యక్షులు, గంధర్వులు, సిద్ధులు, కిన్నరులు, చారణులచేతను 43

భగవంతునకు సేవలనొనర్చునవసరమునకై ఎదురుచూచు విద్యాధరులచేతను, మహా సర్పములచేతను, ఋషుల చేతను, దేవతాసమూహములచేతను యీ పర్వతమెల్లవేళల యందును ప్రీతితో సేవింపబడుచున్నది. 44

ఇది శ్రీ బ్రహ్మాండపురాణములో తీర్థఖండమున శ్రీ వేంకటాచల మాహాత్మ్యమున భృగుమహర్షి నారదుల సంవాదమున శ్రీ వేంకటాచలముయొక్క అతిశయమును వర్ణించుటయనెడు రెండవ అధ్యాయము

# అథ తృతీయోఽధ్యాయః

## భగవత్క్రీడాచలవర్ణనమ్

భృగుః :-

శ్రీవేఙ్కటగిరిం ప్రాప్య భగవాన్ పురుషోత్తమః
ఆవాసమకరోత్తత్ర తతః కిమకరో త్స్వయమ్ ॥ 1

ఉదన్తమిమమాచక్ష్వ విస్తరేణైవ నారద! ।
న త్వదన్యోఽస్తి విప్రేన్ద్ర రహస్యానాం హి వేదితా ॥ 2

నారదః :-

ఇదం రహస్యం వక్ష్యేఽద్య విస్తరేణైవ తే భృగో ।
న త్వదన్యోఽస్తి విప్రేన్ద్ర కథాయాః శ్రవణే రతః ॥ 3

యదై వ రమయా సార్ధం అనాదిః పురుషోత్తమః ।
అవతీర్ణో గిరివరం నానాధాతువిభూషితమ్ ॥ 4

గిరినిర్ఝరసంయుక్తం నదీప్రస్రవణై ర్యుతమ్ ।
వివిధైర్వృక్ష ఖణ్డైశ్చ పుష్పితైరుపశోభితమ్ ॥ 5

మాలతీకున్దకుటజైః సిన్ధువారైః కురుణ్టకైః ।
కదమ్బార్జునవంశైశ్చ చన్దనైః పనసైస్తథా ॥ 6

అశోకవకుళైర్గుఞ్జైః తమాలైస్సమలఙ్కృతమ్ ।
నానావిహగసఙ్ఘుష్టం మయూరారావనాదితమ్ ॥ 7

తుష్టపుష్టమృగాకీర్ణం సింహశార్దూలశోభితమ్ ।
విగలన్మదధారైశ్చ గజసఙ్ఘైః సుశోభితమ్ ॥ 8

గోలాఙ్గూలగణైశ్చాపి వానరైర్మదగర్జితైః ।
క్రీడావిలాసనిరతైః మృగపక్షిభిరావృతమ్ ॥ 9







# మూడవ అధ్యాయము

## భగవంతుని క్రీడాద్రిని వర్ణించుట

భృగుమహర్షి:-

భగవంతుడు శ్రీ వేంకటాచలమున నివసించిన పిమ్మట నేమిచేసెనో 1

నారదమహర్షీ! ఆచరితమును విస్తారముగా నెఱింగింపుము. రహస్యములను తెలియువారు నీకంటే నెవరును లేరని భృగుమహర్షి నారదునడుగగా నారదుడా మహర్షితో 2

భృగుమహర్షీ! ఈ రహస్యమును విస్తారముగా తెలిపెదను. నీవు తక్క ఈ కథను వినుటకాసక్తిగలవారెవరును లేరు. 3

అనేక గైరికాది ధాతువులచే నలంకరింపబడినట్టి యా పర్వత ముపై శ్రీదేవితో సనాతనుడు, త్రివిధ చేతనాచేతన విలక్షణు డగు శ్రీనివాసుడవతరించినపుడే (నారాయణుడను బ్రాహ్మ ణుడేతెంచెనని ముందునకన్వయము) ఆ పర్వతమెట్టి దనగా 4

కొండ సెలయేళ్ళతో గూడినట్టియు, నదులతోను, సెలయూటతోనమరియున్నట్టియు, పుష్పించిన పలు రకముల వృక్షసముదాయములచే రాజిల్లునట్టియు 5

మాలతి, మల్లె, కొండమల్లె, వావిలి, పచ్చపూవల గోరింట, కడప, మద్ది, చందన, పనస 6

అశోక, బొగడ, చేమంతి, చీకటి చెట్లచే నలంకరింపబడి నట్టియు పలుతెరంగుల పక్షిసముదాయముచే ప్రతిధ్వనించునట్టియు 7

మిక్కిలి సంతసించి బలిసిన మృగములతో నిండినదియు, సింహములతోను, పూలలతో నింపైనదియు మదధారలు స్రవించుచున్న యేనుగులచే సుందరమైనదియు 8

మదముచే గర్జించుచున్న కొండముచ్చులు, కోతులచే సొంపగునదియు, ఆటలయందాసక్తిగల మృగములతోను పక్షులతోను సంకీర్ణమైనదియు 9

నానారత్నసమాకీర్ణం సానుభిర్భూషితం గిరిమ్ ।
బ్రహ్మణా చ సమాదిష్టో నారాయణదిదృక్షయా ॥ 10

## నారాయణాఖ్య విప్ర వృత్తాన్తః

నారాయణాఖ్యో విప్రేన్ద్రో గిరావస్మిన్ శుభోత్తరే ।
స్వామి పుష్కరిణీతీరే సురసిద్ధనిషేవితే ॥ 11

ఇన్ద్రియాణి నియమ్యాన్తః ఆస్థితో యోగభావనామ్ ।
నారాయణం త్రిజగతా మధీశం భక్తవత్సలమ్ ॥ 12

శ్రీభూమినీలాసహితం ధ్యాయన్ హృది శుభాస్పదమ్ ।
నాసాగ్రన్యస్తనయనో విశుద్ధాత్మా చిరం ద్విజః ॥ 13

తపశ్చచార ధర్మాత్మా దుశ్చరం దుష్టమానసైః ।
విశుద్ధాత్మని విప్రేన్ద్రో తపస్యతి చిరం తదా ॥ 14

ఫలన్తి వివిధా వృక్షాః తత్రత్యాః సమయం వినా ।
సత్త్వేషు బలవత్సత్త్వం బబాధే నైవ దుర్బలమ్ ।
తపస్యతి ద్విజే శాన్తే శాన్తం సర్వమభూద్వనమ్ ॥ 15

## నారాయణాఖ్య విప్రత పస్తుష్టస్య భగవతః ఆవిర్భావః

అథాస్మిన్నన్తరే తస్య తపసా పరితోషితః ।
వాసుదేవః ప్రాదురభూత్ వరదః సర్వదేహినామ్ ॥ 16

వినతాసుతమారూఢః సుమేరుశిఖరోపమమ్ ।
దయితామఙ్కమారోప్య జ్వలత్కాఞ్చనమాలినీమ్ ॥ 17

యుగపత్స్ఫురితానేక తడిత్సదృశవర్చసమ్ ।
సహధర్మచరీం విష్ణోః అవతారానుకారిణీమ్ ॥ 18







అనేక రత్నములచేనిండినదియు, చరియలతో నలంకరింప బడినదియునగు పర్వతముపై (4వ శ్లోకముతో నన్వయము) శ్రీమన్నారాయణుడు శ్రీదేవితో నివసించి నంతనే యా పర్వతమును చూడవలెనని బ్రహ్మచేత నాజ్ఞాపింపబడి 10

## నారాయణుడను బ్రాహ్మణుని వృత్తాంతము

నారాయణుడను బ్రాహ్మణోత్తముడీ పర్వతమున కుత్తర భాగమున దేవతలచేతను, సిద్ధులచేతను సేవింపబడు స్వామిపుష్కరిణీ తీరమున 11

ఇంద్రియములను నియమించి(నియంత్రించి) నిశ్చల చిత్తముతో ముల్లోకములకు ప్రభువును, భక్తులయందు వాత్సల్యము కలవాడును. 12

మంగళస్వరూపుడును, శ్రీ భూ నీళాదేవులతో కూడిన వాడు నగు శ్రీమన్నారాయణుని ముక్కుకొనయందు దృష్టిని నిలపి నిర్మలచిత్తుడై చాలకాలమాబ్రాహ్మణుడు 13

దుష్టతలంపులుగలవారికి చేయశక్యముగాని తపము నాచరించుచుండెను. అట్లా బ్రాహ్మణోత్తముడు నిర్మల మనస్కుడై తపము నాచరించుచుండగా 14

అచ్చటి వృక్షములన్నియు కాలనియములేకయే ఫలించు చుండెను. బలవంతులగు ప్రాణులు తమ బలమును, బలములేని ప్రాణులపైజూపి బాధింపకుండెను. బ్రాహ్మణుడు శాంతస్వభావముతో తపమాచరించుచుండగా నా వనమంతయు శాంతముగా నుండెను. 15

## నారాయణుని తపమునకు మెచ్చి భగవంతుడు ప్రత్యక్షమగుట

ఇంతలో నాతని తపమునకు మెచ్చి సకల ప్రాణులకు వరముల నొసంగువాడగు నారాయణుడీ క్రింద విధముగ నావిర్భవించెను. 16

మేరు పర్వతశిఖరమువంటి గరుత్మంతునిపై నధిష్ఠించి నట్టియు, ప్రకాశించు బంగరు మాలికలుగలిగి 17

మాటిమాటికి ప్రకాశించుచున్న అనేకమెరపులవంటి కాంతిగలదియును, విష్ణువు నకు సహధర్మచారిణియై అవతారములకు తగినటుల తానును అవతరించునదై 18

భక్తానుకమ్పాభరితైః అపాఙ్గైః శీతలైః సదా।
ఆహ్లాదయన్తీమసకృత్ జగత్ స్థావరజఙ్గమమ్ ॥ 19

పద్మప్రియాం పద్మహస్తాం పద్మాలయనివాసినీమ్ ।
ఉన్నిద్రపద్మనయనాం పద్మనాభమనఃప్రియామ్ ॥ 20

నీలజీమూతసఙ్కాశః స్ఫురత్పీతామ్బరోజ్జ్వలః ।
తులసీదామహృద్యేన స్ఫురచ్ఛ్రీవత్సలక్ష్మణా ॥ 21

కౌస్తుభద్యుతిదీప్తేన వపుషా సువిరాజితః ।
నిబద్ధోదరబన్ధేన తనుమధ్యేన శోభితః ॥ 22

విధాతృగృహనాలీక ముకులోద్భవహేతునా ।
నాభిహ్రదేన నిమ్నేన గమ్భీరావర్తశోభినా ॥ 23

రమ్భేభహస్తశోభాభ్యాం ఊరుభ్యాముపశోభితః ।
జఙ్ఘాభ్యాం చారుతూణీర సదృశీభ్యాం విరాజితః ॥ 24

ప్రసన్నవదనామ్భోజః పద్మపత్రనిభేక్షణః ।
జ్యోతిర్మయేన వపుషా దీప్యమానోఽగ్రతః స్థితః ॥ 25

అథ నారాయణం విప్రో హర్షపర్యాకులేక్షణః ।
సర్వదాఽఽనన్దసన్దోహ నయనాశ్రుసమాప్లుతః ॥ 26

ఆనన్దామృతసారాబ్ధౌ మగ్నః కిఞ్చిన్న బుధ్యతే ।
ప్రదక్షిణం తదా కృత్వా భగవన్తం దయానిధిమ్ ॥ 27

భక్త్యా పరమయాఽఽవిష్టో వివేదా న్తరం న సః ।
కిం కర్తవ్యమజానానో ముహూర్తం స్మా వతిష్ఠతే ।
అథై నం పరితుష్టావ వాగ్భిః అగ్ర్యాభిరాకులః ॥ 28





భక్తులయందు దయతోనిండి చల్లనగు క్రీగంటి ప్రసారము లతో చరాచరాత్మక ప్రపంచమును పలుమారులాహ్లాదపరచు చున్నదై 19

పద్మముల యందాసక్తికలదై పద్మములచేత ధరించినదై, పద్మమున నివసించునదై, వికసించిన పద్మములవంటి నేత్రములుకలదై, పద్మము నాభియందుగల శ్రీమన్నారాయణుని మనస్సునకు ప్రియమొనగూర్చునదైన శ్రీదేవిని తొడపై కూర్చుండ 20

బెట్టుకొనినవాడును, నీలమేఘశ్యాముడును, మెరయుచున్న పీతాంబరమును ధరించినవాడును, తులసిమాలచే మనోహరమై ప్రకాశించుశ్రీవత్సమను పుట్టుమచ్చ చిహ్నముగా కలవాడును 21

కౌస్తుభమణియొక్క కాంతిచే ప్రకాశించు శరీరముతో ప్రకాశించువాడును, పటకా (కాశీకోకతో) బిగింపబడిన సన్నని నడుముతో ప్రకాశించునట్టివాడును 22

బ్రహ్మకునివాసమగు తామరమొగ్గమొలచుటచే మిక్కిలి లోతై గంభీరమగు సుడిచే ప్రకాశించు నాభిచే నొప్పారువాడును 23

అరటి బోదెలవలెను, ఏనుగు తొండమువలెను మెరయుచున్న తొడలతో విలసిల్లువాడును, అందమగు బాణముల పొదులవంటి పిక్కలచే మనోహరమైన వాడును 24

నిర్మలమగు ముఖపద్మమును, తామరరేకులవంటి నేత్రములు కలవాడును, కాంతి సముదాయమో యనునటులున్న శరీరముతో ప్రకాశించువాడునై శ్రీమన్నారాయణు డెదురుగ ప్రత్యక్షమాయెను. 25

అంతట బ్రాహ్మణుడు సంతోష విస్ఫారిత నేత్రుండై అత్యధికానందముచే వెడలుచున్న ఆనందాశ్రువులచే తడుపబడుచు 26

ఆనందామృతసాగరమున మునిగిపోయి శ్రీమన్నారా యణుని బొత్తిగా తెలియ జాలకుండునట్లు కొంతవరకున్న పిదప కరుణామయుడగు భగవంతునకు ప్రదక్షిణ మాచరించెను. 27

అతిశయిత భక్తితత్పరుడై కొంతతడవట్లే నివ్వెరబోయి నిలచియుండి తానేమి చేయవలెనో యెరుంగక క్షణకాలముండిన పిమ్మట శ్రేష్ఠములగు వాక్కులతో కాతరుడై యిట్లు స్తుతించెను. 28

## నారాయణాఖ్య విప్రకృత భగవత్స్తుతిః

విప్రః:-

దేవదేవ! జగన్నాథ! ప్రసీద పురుషోత్తమ!
పరిపాలయ మాం భక్తం శరణాగతవత్సల ॥ 29

కాలాభ! కరుణాసార కరీన్ద్రవరద! ప్రభో!।
అవలోకయ మాం నాథ! శీతలైః నయనాఞ్చలైః ॥ 30

త్వమేవ ధాతా సర్వస్య జగతోఽస్య జగన్మయ ।
రక్షితా చ త్వమేవాస్య సంహర్తా చ సురేశ్వర! ॥ 31

ప్రకృతిః పురుషశ్చైవ సర్గకాలే సుసఙ్గతౌ ।
తవేక్షణవశేనైవ సృజతో జగదవ్యయమ్ ॥ 32

న త్వత్సమోఽస్తి లోకేఽస్మిన్ నాథ లోకత్రయేఽపి వా।
కుత స్త్వదధికస్తస్మాత్ నిస్సమాభ్యాధికో భవాన్ ॥ 33

వేత్తా త్వమసి వేద్యఞ్చ వేదనోపాయ ఏవ చ ।
వేదనఞ్చ ఫలం తస్య త్వదృతే నాస్తి కిఞ్చన ॥ 34

పితా త్వమసి లోకస్య సర్వస్య జగతః పతే।
మాతా స్వయం విశాలాక్షీ లక్ష్మీ రేవానపాయినీ ॥ 35

విధాతృప్రముఖా దేవాః సనకాద్యాశ్చ యోగినః ।
మహతా తపసా వాఽపి న త్వాం జానన్తి తత్త్వతః ॥ 36

న వేదాధ్యయనేన త్వాం న యజ్ఞైః నియమైరపి ।
న దానైశ్చ తపోయోగైః వినా భక్త్యా న దృశ్యసే ॥ 37

మద్భాగ్యోపచయేన త్వం దృగ్గోచరముపాగతః ।
నిజరూపఞ్చ దేవేశ ప్రదర్శయ దయానిధే ॥ 38





## నారాయణుడను బ్రాహ్మణుడు భగవంతుని ప్రశంసించుట

**బ్రాహ్మణుడు :-**

దేవాదిదేవా! జగత్ప్రభూ! పురుషోత్తమా! శరణుజొచ్చినవారి యందు వాత్సల్యము గలవాడా! భక్తుడనగు నన్ను రక్షింపుము. 29

నల్లని కాంతిగలవాడా! దయానిధీ! గజేంద్రసంరక్షకా! ప్రభూ! నీ చల్లని క్రీగంటి ప్రసారములచే నన్ను వీక్షింపుము. 30

ఈ ప్రపంచమునంతను నీవే ధరించువాడవు. సృష్టి కాలమున సంగమించి యీ నాశరహితమగు జగత్తును సృజించిరి. 31

నీ కటాక్షవీక్షణమూలముననే ప్రకృతి పురుషులు సృష్టికాలమున నాశరహితమగు జగత్తును సంగమించి సృజించిరి. 32

ప్రభూ! నీతో సమానమైనవాడీ ముల్లోకములయందును కానరాడనిన నీకంటే నధికుడులేడని వేరుగ చెప్పవలెనా? కావున నీవు నీతో సాటియైనవాడుగాని, అధికుడుగాని లేనివాడవు. 33

తెలిసికొనువాడు, తెలియదగినవాడు, తెలిసికొనుట కుపాయభూతుడవు నీవే. నీకంటే తెలిసికొనదగినదానిని తెలియుటవలన ఫలితమునులేదు, నిన్నెఱుంగుటకు ఫలమును నీవే. అంతకన్న వేరొకటిలేదు. 34

ఈ జగత్తునకంతకు నీవు తండ్రివి. నిన్ను విడచియుండని పద్మపత్రనేత్రియగు శ్రీదేవి తల్లి. 35

బ్రహ్మాదిదేవతలును, సనకాది మౌనీంద్రులును గొప్ప తపములనాచరించియు యదార్థముగ నిన్నెఱుంగజాలరు. 36

భక్తిలేక వేదములను చదువుటవలనగాని, యజ్ఞములచేగాని, వ్రతములచేగాని దానములచేగాని, తపోధ్యానములచేగాని నీవుకానరావు. 37

నా అదృష్టవశమున నాకు దర్శనమొసంగితివి. నాకు నీ సహజ రూపమును చూపుము. 38

ధన్యోఽస్మ్యనుగృహీతోఽస్మి దర్శనేన తవ ప్రభో ।
చక్షుషోః సఫలం జన్మ జాతమద్య సురేశ్వర ॥ 39

న త్వాం పశ్యతి యో మర్త్యో వ్యర్థజన్మా స మే మతః ।
దర్శనేనైవ మచ్చిత్తం ఆప్నోత్యున్మత్తతుల్యతామ్ ॥ 40

ఏవం స్తువతి విప్రేన్ద్రే భగవాన్ ప్రీతమానసః ।
తమువాచ ప్రసన్నాక్షో మేఘగమ్భీరయా గిరా ॥ 41

శ్రీభగవాన్ :-
తపశ్చరసి విప్రేన్ద్ర కస్త్వమత్ర జితేన్ద్రియః ।
కిమర్థఞ్చ వదాఽద్య త్వం దాస్యామ్యహమభీప్సితమ్॥ 42

### భగవన్త ముద్దిశ్య విప్రకృతసర్వజనదృశ్యత్వాదిప్రార్థనా

నారాయణః :-
వరదో యది దేవేశ శ్రీనిధే! కరుణానిధే ।
వృణోమి వర మిష్టం మే శృణుష్వ ప్రీతిమానసః ॥ 43

అహం నారాయణో నామ భవద్దర్శనకాఙ్క్షయా ।
భువం సర్వాం పరిక్రమ్య నా పశ్యం త్వామహం ప్రభోః ॥ 44

బ్రహ్మాణం తపసాఽఽరాధ్య తన్నిర్దిష్టోఽహమాగతః ।
స్వామిపుష్కరిణీతీరే తపసాఽఽరాధితో భవాన్ ॥ 45

తపశ్చరన్ వసామ్యద్య చిరేణ నియతేన్ద్రియః ।
ఏవం కిల తపశ్చర్తుం అశక్యం భువి మానవైః ॥ 46

తేషామనుగ్రహార్థాయ సర్వప్రత్యక్షగోచరః ।
సర్వాభీష్టం దదన్నిత్యం స్వామిపుష్కరణీతటే ॥ 47

సేవ్యమానః శ్రియా సార్ధం విహరన్ వస మాధవ ।
గిరిశ్చా యం హి మన్నామ్నా ప్రసిద్ధి మధిగచ్ఛతు ॥ 48





స్వామీ! దేవాదిదేవా! నేనుధన్యుడను. నీ దర్శనముచే ననుగ్రహింపబడితిని. నా నేత్ర సాఫల్యమునందితిని. 39

నిన్ను కనజాలని మనుష్యునిజన్మ వ్యర్థము. నీ దర్శన మాత్రముననే నా మనస్సు ఉన్మాదావస్థను బొందు చున్నట్లున్నది. 40

అని యిట్లు స్తుతింపగనే శ్రీమన్నారాయణుడు సంతసించి మేఘమువలె గంభీరమైన వాక్కుతో నా బ్రాహ్మణునిగూర్చి 41

శ్రీభగవానుడు :-
'బ్రాహ్మణోత్తమా! ఇంద్రియనిగ్రహముకలిగి తపమా చరించుచున్న నీవెవరవు? ఎందులకు తపమాచరించు చున్నావో తెలిసిన నీకోరికను తీర్చెదన'ని పలికినంతనే

### బ్రాహ్మణుడు భగవంతుని జనులందరకును దర్శనమిమ్మని ప్రార్థించుట

నారాయణుడు :-
దయానిధే! నీవు వరముల నీయదలంచిన నేను నాకు కావలసిన వరమును కోరుకొందును. సంతోషచిత్తముతో వినుము. 43

నా పేరు నారాయణుడు. నిను చూడవలెనను కోరికతో భూలోకమంతటను తిరిగి నిన్నుగాంచజాలకపోయితిని. 44

చతుర్ముఖుని తపస్సుచే నారాధించి యాతని యాజ్ఞచే యిచ్చటకువచ్చి స్వామిపుష్కరిణీ తీరమున నిన్ను తపస్సుచే నారాధించితిని. 45

చాలాకాలమునుండి ఇంద్రియములను జయించి, తపమా చరించుచుంటిని. ఇట్టి తపస్సును భూలోకము నందలి మనుజులొనర్పజాలరు. 46

కావున నీవు మనుజుల ననుగ్రహించుచు, నందరకును ప్రత్యక్షమైన వాడవై, అందరకును కావలసిన కోరికల నిచ్చుచు, స్వామి పుష్కరిణీ తీరమున 47

ఆదిశేష, గరుడ, విష్వక్సేనాదులతో సేవింపబడుచు, లక్ష్మిదేవితోకూడ నిచ్చట విహరించుచుండుము. ఈ పర్వతము నాపేరుతో ప్రసిద్ధినొందునుగాక! యని కోరినంతనే 48

## భగవత్కృతనారాయణాఖ్య విప్రప్రార్థనాభ్యుపగమప్రకారః

శ్రీభగవాన్ :-

తథా భవతు విప్రేన్ద్ర వచనం తవ సువ్రత ।
బ్రాహ్మణో యది వా వైశ్యః క్షత్రియః శూద్ర ఏవ వా॥ 49

సపాపో యది వాఽపాపః స్వామిపుష్కరిణీజలే ।
స్నాత్వా చాత్ర వసన్తం మాం యే నమస్యన్తి మానవాః ॥ 50

దదామ్యాకల్పమేవాహం తేషాం వాసం త్రివిష్టపే ।
యః కరోత్యా ప్లవం స్వామి సరసీజలమధ్యతః ॥ 51

సోఽతీత్య నియం సర్వం బ్రహ్మభూయయ కల్పతే ।
భుక్తిముక్తిప్రదం నృణాం సర్వసిద్ధి ప్రదాయకమ్ ।
ఇదం స్థానం సరశ్చేదం నాత్ర కార్యా విచారణా ॥ 52

అద్య ప్రభృతి చైవాయం గిరిస్త్వన్నామతః సదా ।
'నారాయణాచల' ఇతి ప్రసిద్ధో భవతు ద్విజ ॥ 53

ఇతి తస్మై వరం దత్త్వా స్వరసాయుజ్యం దదౌ హరిః।
స్వామిపుష్కరిణీతీరే స్వసఙ్కల్పాగతే తతః ॥ 54

దివ్యే విమానే సర్వేషాం విలోచనపథం గతః ।
శ్రీభూమినీలాసహితః శఙ్ఖచక్రగదాధరః ॥ 55

కోటికన్దర్పలావణ్యో నీలజీమూతసన్నిభః ।
దయాపరవశో నిత్యం వసతి ప్రీతమానసః ॥ 56

*ఇతి శ్రీబ్రహ్మాణ్డపురాణే తీర్థఖణ్డే భృగునారదసంవాదే శ్రీవేఙ్కటాచల మాహాత్మ్యే*
*భగవదావిర్భావవర్ణనం నామ తృతీయోఽధ్యాయః*





## శ్రీమన్నారాయణుడు నారాయణుడను పేరుగల బ్రాహ్మణుని ప్రార్థనానుసారము అచ్చట నిలచియున్న విధము

శ్రీ భగవంతుడు :-

"ధర్మచరితా! నీ కోరికప్రకారమే యగుగాక! బ్రాహ్మణుడు కాని, వైశ్యుడుగాని, క్షత్రియుడుగాని, శూద్రుడుగాని 49

పాపాత్ముడైనను, పుణ్యాత్ముడైనను స్వామి పుష్కరిణిలో స్నానమాచరించి యిచ్చట వేంచేసియున్న నన్ను నమస్కరించిన మనుజులకు 50

ప్రళయకాలమువరకు స్వర్గమున నివాసము నొసంగుదును. స్వామిపుష్కరిణీ జలములో స్నానమాచరించినవాడు 51

నరకము నతిక్రమించి మోక్షమునందును, ఈ పర్వతము, ఈ నదియు మనుజుల కిహలోకసుఖమును, మోక్షమును కలుగజేయును, సకలైశ్వర్యములనొసంగును. ఇందు సందియములేదు. 52

నేటినుండి యీ పర్వతము నీ పేరుతో 'నారాయణాద్రి' యని ప్రసిద్ధినొందుగాక!"53

అని బ్రాహ్మణునకు వరమునొసంగి తన సాయుజ్యము నొసంగెను. స్వామి పుష్కరిణీ తీరమున తానుసంకల్పించి రావించిన 54

దివ్యమగు విమానముపై శ్రీ భూ నీళాదేవులతోను, శంఖచక్రములను ధరించియు 55

కోటిమన్మధులవంటి సౌందర్యముకలిగి నీలమేఘశ్యాముడై యందరకును దర్శనమొసంగి యీ పర్వతముపై దయాపరవశుడై, సంతోషచిత్తముతో నివసించి యుండెను. 56

*ఇది శ్రీబ్రహ్మాండపురాణమున తీర్థఖండమున*
*భృగు నారద సంవాదమున శ్రీవేంకటాచల మాహాత్మ్యమును*
*భగవంతుడు ప్రత్యక్షమగుటను వర్ణించు మూడవ అధ్యాయము*

# అథ చతుర్థోఽధ్యాయః

## భగవతః క్రీడాద్రౌ లీలార్థం మృగయా విహారః

భృగుః :-
తత్ర వాసముపేత్యాథ దేవః కిమ కరోత్తతః ।
విస్తరేణ సమాఖ్యాహి పృచ్ఛతో మమ సర్వశః ॥ 1

నారదః:-
తతః కదాచిన్మృగయా విహారాకాఙ్క్షిమానసః ।
సేనాపతిమువాచేదం ప్రహసన్నివ మాధవః ॥ 2

శ్రీభగవాన్ :-
సేనేశ! విపినోద్దేశే విహర్తుం మతిరస్తి మే।
సింహవ్యాలసమాకీర్ణే మత్తద్విపనిషేవితే ॥ 3

సజ్జీభవన్తు సైన్యాని నిదేశాద్భవతోఽధునా ।
చతురఙ్గసమేతాని సమరేష్వజితాని వై ॥ 4

ఇత్యుక్త్వా భగవాం స్తూర్ణం నిర్యయౌ మృగయా మతిః।
సేనాపతిముఖాశ్చాపి తమేవానుయయుస్తదా ॥ 5

అథోత్తరగిరౌ రమ్యే విచచార స దైత్యహా ।
సింహవ్యాళగణాన్ విధ్యన్ శరైరాశీవిషోపమైః ॥ 6

తత్రత్యాః శబరాఽధీశాః సోపహారాః సమాగతాః ।
ప్రణమ్య దేవదేవేశం అతిష్ఠన్ నమ్రమౌలయః ॥ 7

నిర్దిశ్యమానమార్గస్తు తైస్తైః శబరపాలకైః ।
విచచార బహూన్ దేశాన్ మృగయాఽఽకృష్టమానసః॥ 8

### వృషభాఖ్యాసురవృత్తాన్తః

తస్మిన్ కాలే శివే భక్తో వృషభాఖ్యో మహాసురః ।
శ్రీశైలాద్దక్షిణే దేశే విచచార మహామనాః ॥ 9





# నాల్గవ అధ్యాయము

## భగవంతుడు క్రీడాద్రియందు విలాసమునకై వేటాడుటకేగుట

భృగుమహర్షి :-
ఈ కథను విని భృగుమహర్షి నారదునితో భగవంతుడు అచ్చట నివసించిన పిమ్మట యేమిచేసెనో యా చరిత్రను వినవలెనని యడుగుచున్న నాకు వివరించి తెలుపు'మని యడిగెను. 1

నారదుడు :-
భృగుమహర్షే ! అంతటనొకప్పుడు వేటయందాసక్తి కలిగిన శ్రీమన్నారాయణుడు మందహాస మొనరించుచు సేనాపతితో 2

శ్రీభగవానుడు :-
విష్వక్సేనా! సింహములు, పాములు, మదించిన యేనుగులు సంచరించు నీ యరణ్యప్రాంతమున విహరింపవలెనని యున్నది. 3

నీ యాజ్ఞవలన యుద్ధములలో శత్రువులకు జయింప నలవికాని చతురంగములతో కూడిన సైన్యములు సిద్ధముగా నుండునుగాక! 4

యని యాజ్ఞాపించి వేటాడునుద్దేశముతో బయలుదేరెను. సేనాపతి మున్నగువారు నాతనినే వెంబడించిరి. 5

రాక్షసహంతయగు భగవంతుడు వారితో నుత్తరదిశలో సింహ వ్యాఘ్రసమూహములను సర్పములవంటి బాణముల తో సంహరించుచు పర్వతమునకుత్తరదిక్కున విహరించెను. 6

అచ్చటనుండు శబరనాయకులందరు కానుకలతో వచ్చి దేవాదిదేవునకు నమస్కరించి శిరమునువంచి నిలచిరి. 7

అట్లు వారు కానుకలనొసంగి నమస్కరించి మార్గమును చూపగా వేటాడుటయందలి ఆసక్తితో చాలదేశములు తిరిగెను. 8

### వృషభాసురుని వృత్తాంతము

ఆ కాలమున వృషభాసురుడు శివునియందు భక్తికలిగి శ్రీశైలమునకు దక్షిణదేశమున విహరించుచు 9

తతో గిరివరం దృష్ట్వా ప్రాదుర్భూతం సువిస్తృతమ్।
విస్మయావిష్టచేతాస్తు చిన్తయామాస కారణమ్ ॥ 10

“అహో కోఽప్యస్య మాయావీ స్రష్టాఽద్రేరుపరి ధ్రువమ్ ।
తమన్వేష్టుం యతిష్యేఽహం మాయినం గతభీ రహమ్ ॥ 11

అన్విష్య సహసాఽనేన యోత్స్యామి గతభీరహమ్ ।
ఇతి సఞ్చిన్త్య తత్రాయం మృగయన్నపకారిణమ్ ।
బలగర్వసమావిష్టః తత్ర తత్ర చచార హ ॥ 12

## వృషభాసుర శబరవేషధారిభగవతోః యుద్ధప్రకారః

అథాపశ్యత్ స దేవేశం విహరన్తమభీతవత్ ।
శార్‌ఙ్గపాణిం హయారూఢం శబరాకృతిధారిణమ్ ॥ 13

తం దృష్ట్వా దైత్యరాట్క్రుద్ధః సోఽయమేవేతి నిశ్చితః ।
అభ్యధావత తం తూర్ణం ‘తిష్ఠ తిష్ఠే’ తి చాబ్రవీత్॥ 14

తతః సమభవద్యుద్ధం ఘోరరూపం భయానకమ్ ।
శబరాధిపతిం దైత్యః సమాహూయాశపత్తదా ॥ 15

తతః స శబరః క్రుద్ధ సర్వసన్నాహసంయుతః ।
శ్వగణైః స్వగణైశ్చైవ బాణైశ్చ నిశితైస్తథా ॥ 16

ప్రాసైః ఖడ్గైః గదాభిశ్చ శక్తిశూలపరశ్వధైః ।
కున్తైః ముసలసఙ్ఘైశ్చ వృక్షైః పాషాణరాశిభిః ॥ 17

అయుధ్యత తదా తేన ఘోరం యుద్ధమభూద్వనే ।
తతస్తాన్ శబరాన్ సర్వాన్ వినిర్జిత్యాగ్రతః పరమ్ ॥ 18

ఆయాన్తమసురం దృష్ట్వా విష్వక్సేనం దిదేశ సః ।
సోఽపి గన్ధర్వసఙ్ఘైశ్చ సహితః ప్రత్యయుధ్యత ॥ 19





మిక్కిలి వ్యాపించి వెలసిన పర్వతరాజమును గాంచి ఆశ్చర్యచకితమానసుడై దాని కారణమునన్వేషించుచు 10

ఈ పర్వతమును సృజించిన మాయావి యెవరో ఆతడీ పర్వతముపైననే యుండును. ఆ మాయావిని నేను భయమునువీడి వెదకుటకై ప్రయత్నించి యాతనితో భయములేక యుద్ధము నొనరింతును. 11

అని ఆలోచించి అపకారమొనర్చిన తన శత్రువు నచ్చటచ్చట వెదకుచు బలగర్వముతో కూడి సంచరించెను. 12

## వృషభాసురునకును కిరాతవేషముననున్న భగవంతునకును యుద్ధము జరిగిన విధము

ఒకచోట ధనుర్ధారియై గుఱ్ఱమునెక్కి కిరాతరూపమును ధరించి ధైర్యముతో విహరించుచున్న శ్రీనివాసునిగాంచి 13

కోపించి అతడే తన శత్రువని నిశ్చయించి యాతనిని ‘ఉండు ముండు’మని వెంటనే వెంబడించగా 14

భయంకరమగు గొప్ప యుద్ధము జరిగెను. వృషభాసురు డును శబరాధిపతిని పిలచి నిందించెను. 15

అంతట నా కిరాతుడును కోపించి అన్ని విధముల సైన్యమును సమకూర్చుకొని కుక్కల గుంపులతోను, తన సేనాసమూహముతోను, తీక్ష్ణములగు బాణములతోనూ 16

ఈటెలతోను, ఖడ్గములతోను, గదలతోను, శక్త్యాయుధము తోను, శూలములతోను, గండ్రగొడ్డళ్ళతోను, బల్లెముల తోను, రోకళ్ళతోను, చెట్లతోను, రాళ్ళతోను 17

యుద్ధమొనరింపగా ఘోరమగు యుద్ధము జరిగెను. శబరులందరను జయించి మిక్కిలిముందునకు 18

తనకెదురుగా వచ్చుచున్న రాక్షసునిగాంచి విష్వక్సేను నాజ్ఞాపింపగా నాతడు గంధర్వ సంఘములతో కూడి యుద్ధమున నెదుర్కొనెను. 19

తతః సుతుములం యుద్ధం బభూవ భయదాయకమ్।
అస్త్రైః శస్త్రైః జఘానాఽశు విష్వక్సేనః ప్రతాపవాన్ ॥ 20

దైత్యస్తం దుర్జయం జ్ఞాత్వా మాయావీ చ మదోద్ధతః ।
తతః స్వమాయామాస్థాయ దైత్యః పరపురఞ్జయః ॥ 21

అసృజద్రాక్షసాన్ ఘోరాన్ శతశోఽథ సహస్రశః।
అస్త్రాణ్యపి చ దివ్యాని శస్త్రాణి వివిధాని చ ॥ 22

ప్రాయుఙ్క్త దైత్యరాట్ క్రుద్ధో నారాయణజిఘాంసయా।
యదనేన ప్రయుక్తం వై శస్త్రమస్త్రమథాపి వా ॥ 23

భస్మీకృతఞ్చ తత్సర్వం హరిణా నిజమాయయా ।
తతస్తమసురో మత్వా దుర్జయం హరిమాహవే ॥ 24

మాయాం ప్రయుజ్య మాయావీ స్వయమన్తర్దధే తతః ।
తాం మాయామాయతీం దృష్ట్వా తతః సర్వేశ్వరో హరిః ॥ 25

ప్రేషయామాస నాశాయ తతశ్చక్రం జనార్దనః ।
నాశకం సర్వదుష్టానాం సర్వదేవనమస్కృతమ్ ॥ 26

చక్రరాజాత్తతో జ్వాలాః ప్రాదుర్భూతాః సహస్రశః ।
తాభిస్తత్సైన్యమత్యుగ్రం జ్వలితం కాననం యథా ॥ 27

జ్వలిత్కఞ్చుకినో వీరా దగ్ధశ్మశ్రుశిరోరుహాః ।
ఆయుధాని విచిత్రాణి దగ్ధాన్యాసం హవిర్భుజాః ॥ 28

తేన చక్రప్రభావేణ హ్యాసురం బలమద్భుతమ్ ।
న కిఞ్చిత్ దృశ్యతే తత్ర పర్వతే పరమాద్భుతే ॥ 29

తతః సమీక్ష్య దైత్యో వై మాయాం స్వీయాం వినాశితామ్।
చిన్తయామాస చ మునే! విస్మయాకులమానసః ॥ 30





అంతట భయంకరమగు యుద్ధము జరిగెను. అస్త్రములతోను, శస్త్రములతోను పరాక్రమశాలియగు విష్వక్సేనుడు వృషభాసురుని కొట్టెను. 20

శత్రు పట్టణములను జయించువాడును మాయాకృత్యముల నొనరించువాడును, బలగర్వితుడగు వృషభాసురుడు విష్వక్సేనునిజయించుట కష్టమని తెలిసికొని తన మాయతో 21

వందలకొలది వేలకొలది భయంకర రాక్షసులను దివ్యాయుధములను శస్త్రములననేక రకములను సృజించి 22

నారాయణుని చంపవలెనను కోరికతో కోపముగా ప్రయోగించెను. ఈ వృషభాసురుడు ప్రయోగించుచున్న శస్త్రములను, అస్త్రములను 23

శ్రీమన్నారాయణుడు తన మాయచే భస్మమొనరించెను. యుద్ధమున శ్రీమన్నారాయణుని జయింపశక్యముకాదని తెలుసుకొని 24

మాయాప్రవర్తకుడగు రాక్షసుడు మాయను ప్రయోగించి తానంతర్ధానమునందెను. వచ్చుచున్న మాయను గాంచి శ్రీమన్నారాయణుడు 25

దుష్టశిక్షణ మొనరించు దక్షతకలదియు, సకల దేవతలచే నమస్కరింప బడునదియు నగు చక్రమును మాయను నశింపచేయుటకై పంపించెను. 26

అంత నాచక్రరాజమునుండి వేలకొలది జ్వాలలు విజృంభించగా దానిచే నా భయంకరమగు సైన్యమంతయు కార్చిచ్చుచే నడవి భస్మమగు రీతిని నశించి పోయెను. 27

కొందరు వీరులకు వారు ధరించిన కవచములు మండి పోయెను. కొందరకు గడ్డములు, మీసములు, తలవెంట్రుకలు కాలిపోయెను. విచిత్రములగు నాయుధము లన్నియు భస్మమైపోయెను. 28

ఆ చక్రరాజ ప్రభావముచే రాక్షససేన అంతయు నద్భుత మగు నా పర్వతమున కొంచెమైనను కానరాకుండెను. 29

తన మాయ నశింపజేయబడినంతనే రాక్షసుడాశ్చర్యచకిత మానసుడై 30

## భగవన్తం ప్రతి సంహారాభ్యుపగన్తృవృషభాసురప్రార్థనా

నిహనిష్యతి మాఞ్చాపి చక్రం నూనం తదీరితమ్ ।
సమయో మరణస్యాపి సంవృత్తో నైవ సంశయః ॥ 31

అమానుషమిమం మన్యే పరబ్రహ్మస్వరూపిణమ్ ।
స్రష్టారం సర్వలోకానాం సర్వదేవనమస్కృతమ్ ॥ 32

అనేన నిహతో నూనం విముక్తః సర్వకిల్బిషాత్।
సంసారార్ణవముత్తీర్య గమిష్యే ముక్తిసమ్పదమ్ ॥ 33

ఇతి సఞ్చిన్తయన్ దేవం వధాత్ సంహృష్టమానసః।
ప్రార్థయామాస చాభీష్టం కిఞ్చిద్ధృదయసంశ్రితమ్ ॥ 34

వృషభః :-
దేవదేవ జగన్నాథ! సర్వలోకైకకారణమ్ ।
శరణం త్వామనుప్రాప్తః ప్రణతార్తిహర! ప్రభో! ॥ 35

త్వయా తత మిదం సర్వం జగత్ స్థావరజఙ్గమమ్ ।
త్వయా విహీనం నో కిఞ్చిత్ త్రిషు లోకేషు విద్యతే ॥ 36

బ్రహ్మాద్యాః సకలాః దేవాః త్వన్నిదేశకరా మతాః ।
నిదేశాత్ వాతి తే వాతః సూర్యశ్చోదేతి చాన్వహమ్ ॥ 37

వహ్నిర్జ్వలతి తే భీతః శక్రః శాసతి శాసనాత్ ।
యమో ధావతి భీతస్తే ఇతి వేదానుశాసనమ్ ॥ 38

త్రాహి త్రాహి మహాదేవ! న జానే శరణం పరమ్ ।
యోగినో యం విచిన్వన్తి నియతా త్వాం విముక్తయే ॥ 39

స త్వమద్య మహాబాహో దృగ్గోచరగతోఽసి మే ।
క్షమస్వ మత్కృతం సర్వం అపకారం సుదుస్సహమ్॥ 40





## తన చావునంగీకరించి సమీపించనున్న వృషభాసురుడు శ్రీమన్నారాయణుని ప్రార్థించుట

ఈ చక్రము తప్పక నన్నుకూడ చంపివేయును. శివునిచే చెప్పబడిన నా మరణకాలము సమీపించినది. సందియము లేదు. 31

పరబ్రహ్మ స్వరూపుడును, సకలలోకములను సృజించు వాడును, దేవతలందరిచే నమస్కరింపబడువాడును నగు నీ శ్రీమన్నారాయణుడే యీ శబరుడని తలంతును.

శ్రీమన్నారాయణునిచే సంహరింపబడిన యెడల నా పాపములన్నియు నశించి సంసారసాగరమును దాటి పరమపదమున కేగగలనని 33

విచారించి తన మృత్యువునకు సంతసించి తన మనస్సులోని కోరికనిట్లు ప్రార్థనాపూర్వకముగా నివేదించెను. 34

**వృషభాసురుడు :-**
దేవాదిదేవా! జగత్ప్రభూ ! సకలలోకములకు ప్రధాన కారణమైనవాడా! నిన్ను శరణువేడుచున్నాను. 35

చరాచరాత్మక ప్రపంచమునందంతటను నీవు వ్యాపించి యున్నావు. ముల్లోకముల యందు నీవు లేని వస్తువేదియు లేదు. 36

బ్రహ్మాది సకల దేవతలును నీ యాజ్ఞానుసారము ప్రవర్తించు వారు. వాయువు నీయాజ్ఞచే వీచుచున్నాడు. అనుదినము సూర్యుడు నీ యాజ్ఞచే ఉదయించు చున్నాడు. 37

నీకు భయపడి యగ్నిహోత్రుడు ప్రజ్వరిల్లుచున్నాడు. దేవేంద్రుడు నీయాజ్ఞానువర్తి, నీ వలని భయముచే యముడు దూరముగా పారిపోవుచున్నాడు, అని వేదము వ్రాసుకొనుచున్నది. 38

మహాత్మా! రక్షింపుము. రక్షింపుము. నీకంటే గొప్ప శరణ్యునెఱుంగను. జితేంద్రియులగు యోగీంద్రులు నిన్ను సంసార బంధవిముక్తికై వెదకుచున్నారు.

అట్టి నీవు నాకు నేడు ప్రత్యక్షమైతివి. నే నొనరించిన క్షమింపశక్యముకాని యపరాధమును క్షమింపుము. 40

కృతాగసాం త్వాదృశేషు ప్రణామః ఖలు నిష్కృతిః ।
జీవితం తు న యాచేఽహం క్షుద్రం పాపస్య కారణమ్॥ 41

అతో యాస్యామి నిహతః చక్రేణ పరమాం గతిమ్ ।
తస్మాత్ క్షమస్వ భగవన్ శ్రీనిధే! కరుణానిధే!।
త్రాతారం నైవ పశ్యామి త్వాం వినా మధుసూదన!॥ 42

### అసురప్రార్థనయా క్రీడాద్రేః భగవద్దత్తవృషభనామధేయప్రాప్తిః

అద్య ప్రభృతి చాయం వై గిరిరుచ్ఛ్రితశేఖరః ।
మదాఖ్యయా ప్రథాం యాతు 'వృషభాచల' ఇత్యపి ॥ 43

ఇత్యేవం శోకసం తప్త మశ్రుపూర్ణాకులేక్షణమ్ ।
వృషభం తమువాచేదం ప్రహసన్ గరుడధ్వజః ॥ 44

శ్రీ భగవాన్ :-
వృషభాసుర! మద్భక్త్యా విముక్తిం యాస్యసి ధ్రువమ్।
గిరిశ్చాయం భవన్నామ్నా ప్రసిద్ధిమధిగచ్ఛతు ॥ 45

ఇత్యుక్తవతి గోవిన్దే దైత్యేన్ద్రః ప్రీతమానసః ।
చిన్తయామాస నిధనం అనుగ్రహమథో మునే ॥ 46

### వృషభాసురవధప్రకారః

తతః సుదర్శనశ్చాపి జ్వాలాజటిలవిగ్రహః ।
జహార సురశత్రోర్హి కణ్ఠనాలాత్ శిరోఽమ్బుజమ్ ॥ 47

తతో నిపాతితే భూమౌ వసురే యుద్ధదుర్మదే ।
వవృషుః పుష్పవర్షాణి దేవాః సమ్ప్రీతమానసాః ॥ 48

దేవదున్దుభయో నేదుః ననృతుశ్చాప్సరోగణాః ।
దిశః ప్రసేదుర్విమలాః వాతాశ్చైవ సుఖం వవుః ॥ 49

గోవిన్దోఽపి దయాసారో వరం దత్త్వాఽసురాయ వై
పునరభ్యేత్య శేషాద్రౌ యథాస్థానం స్థితో మునే!॥ 50





పాపచరితులకు నీవంటివారికి నమస్కరించుటయే పాపపరిహారమున కొనరించు ప్రాయశ్చిత్తము, నీచమును పాపములాచరించుటకు కారణమునగు జీవితమును కోరుకొనను. 41

కావున నీ చక్రముచే వధింపబడి యుత్తమగతినందెదను. శ్రియఃపతీ! దయా సముద్రా! నీవు తప్ప ఇతర రక్షకులులేరు. కావున నన్ను క్షమింపుము.

### వృషభాసురుని ప్రార్థనచే శ్రీమన్నారాయణుడు క్రీడాద్రికి వృషభాద్రియను నామము నుంచుట

నేటినుండి యెత్తగు శిఖరములుగల యీ పర్వతము నా పేరున 'వృషభాచల'మని ప్రసిద్ధికెక్కవలెను. 43

ఇట్లు దుఃఖాక్రాంతుడై బాష్పములచే నిండిన నేత్రములు కలిగిన వృషభాసురుని గాంచి శ్రీమన్నారాయణుడు నవ్వుచు 44

**శ్రీభగవానుడు :-**
వృషభాసురా! నాయందలి భక్తిచే నీవు తప్పక సంసార బంధములనుండి విడివడుదువు. ఈ పర్వతము నీ పేరున ప్రసిద్ధినొందునని 45

వరమునిచ్చినంతనే వృషభాసురుడు సంతుష్టాంతరంగుడై తన మరణమును, భగవంతుని యనుగ్రహమును కలుగవలెనని యాలోచింపసాగెను. 46

### వృషభాసురుని మరణ వృత్తాంతము

మంటలచే భయంకర రూపముగల చక్రాయుధము వృషభాసురుని తలయను పద్మమును కంఠమను కాడనుండి వేరుపరచెను. 47

యుద్ధమున దురహంకారముగల వృషభాసురుడుభూమిపై పడగొట్టబడినంతనే దేవతలు సంతసించి పుష్పవర్షములను కురిపించిరి. 48

దేవదుందుభులు మ్రోగెను. అప్సరోగణములాడిరి. దిక్కులు నిర్మలముగా ప్రకాశించెను. వాయువులు సుఖముగా వీచెను. 49

శ్రీమన్నారాయణుడును వృషభాసురునకు వరమునొసంగి మరల శేషాచలమునకు చనుదెంచి మునుపున్న స్థలముననే నిలచియుండెను. 50

## అఞ్జనాదేవ్యుత్పత్తిక్రమః

భృగుః :-
భూయః కథయ దేవస్య చరితాని మహాత్మనః ।
శృణ్వతో నాస్తి మే తృప్తిః అద్భుతాని మహామునే ॥ 51

శ్రీ నారదః :-
శృణుష్వైకమనా బ్రహ్మన్! మత్తః కథయతో మునే ।
మాహాత్మ్యం దేవదేవస్య చిత్రం హి మునికీర్తితమ్ ॥ 52

త్రేతాయుగేఽసురః కశ్చిత్ 'కేసరీ'త్యేవ విశ్రుతః ।
పుత్రార్థీ దేవముద్దిశ్య తపస్తేపే మహామనాః ॥ 53

నియతాత్మా శుచిర్నిత్యం నిరాహారో జితేన్ద్రియః ।
పఞ్చాక్షరేణ జప్యేన తోషయామాస శఙ్కరమ్ ॥ 54

ప్రీతః ప్రాదురభూదగ్రే శఙ్కరో లోకశఙ్కరః ।
భక్త్యా తమానతం భూమౌ! ఉవాచ చ హసన్నివ ॥ 55

శఙ్కరః :-
పరితుష్టోఽస్మి భద్రం తే తపసాఽనేన సువ్రత! ।
వరం వృణీష్వ దాస్యామి మనసా యదిహేచ్ఛసి ॥ 56

కేసరీ :-
దేవదేవ! మహాప్రాజ్ఞ పరితుష్టోఽసి చేన్మమ ।
వరదో భవ మేఽభీష్టం వరయామి సునిశ్చితమ్ ॥ 57

పుత్రమిచ్ఛామి బలినం సమరేష్వనివర్తినమ్ ।
మహాధైర్యం మహాప్రాజ్ఞం త్వత్తః సన్తుష్టమానసాత్ ॥ 58





## అంజనాదేవి పుట్టుకను వర్ణించుట

భృగుమహర్షి :-
ఈ చరితమును వినుచున్న భృగుమహర్షి నారదునితో మహా మునీ! శ్రీమన్నారాయణుని యద్భుత చరిత్రను వినుచున్న నాకు తృప్తికలుగకున్నదని పలికినంతనే నారద మౌనీంద్రుడు 51

శ్రీ నారదుడు :-
భృగుమహర్షీ! నేను చెప్పుచున్నట్టియు, మునులచే కీర్తింపబడిన దేవదేవుని మాహాత్మ్యమును సావధానముగా వినుము. 52

త్రేతాయుగమున "కేసరి" యను నొక రాక్షసుడు పుత్రులను కోరి నిర్మలచిత్తుడై రుద్రునిగూర్చి తపస్సును చేసెను. 53

మనోనిగ్రహము కలిగి శాస్త్రోక్తరీతిని యాచారముల పాటించుచు నాహారమును వీడి, ఇంద్రియములను జయించి శంకరుని "నమఃశివాయ" అను పంచాక్షరితో జపించి ప్రసన్నుని గావించుకొనెను. 54

లోకములకు సుఖమునొనగూర్చు శంకరుడు సంతసించి యాతనికి ప్రత్యక్షమై భక్తితో భూమిపై సాష్టాంగ నమస్కారము నొనర్చుచున్న కేసరినిగాంచి నవ్వుచు

శంకరుడు :-
ధర్మచరితా! నీ తపమునకు సంతసించితిని. వరమును కోరుకొనుము. నీయభీష్టము నొసంగెదనని తెలిపెను. అంత 56

కేసరీ :-
దేవాదిదేవా! నీవు సంతసించితివేని నేను కోరు వరములను నాకొసంగుము. తప్పక నేను వరమునర్థింతును. 57

ప్రసన్నచిత్తుడవగు నీ వలన బలవంతుడును, యుద్ధములలో వెనుదీయని వాడును, గొప్ప ధైర్యశాలియు, ప్రాజ్ఞుడు నగు పుత్రుడు కలుగునట్లు వరమొసంగుమని యడుగగా 58

శఙ్కరః :-

న పుత్రం దాతుమిచ్ఛామి పరితుష్టోఽప్యహం తవ।
యస్మాచ్చ విధినా పూర్వం విహితా పుత్రహీనతా ॥ వ్ 59

తథాఽపి దాస్యే కన్యాం వై రూపయౌవనశాలినీమ్ ।
తస్యాముత్పత్స్యతే పుత్రః త్వదభీష్టోఽ చిరాత్ ధ్రువమ్॥ 60

ఇతి సన్దిశ్య భర్గోఽపి తత్రైవాన్తరధీయత ।
అసురేన్ద్రోఽపి లబ్ధ్వాఽయం వరమిష్టం ముదం యయౌ॥ 61

తతస్తస్యాభవత్కన్యా లోకవిస్మయకారిణీ ।
చకార నామ తస్యా వై 'హ్యఞ్జనే'తి స దైత్యరాట్ ॥ 62

క్రమేణ వవృధే సేయ మఞ్జనా మఞ్జుభాషిణీ ।
కలేవ శశినః పక్షే సితే నయననన్దినీ ॥ 63

పితుస్తస్యాఞ్చ వవృధే ప్రమోదస్తు దినే దినే ।
పుత్రప్రీతిరభూత్ తస్య తస్యామితి చ నః శ్రుతమ్॥ 64

ప్రకాన్తకన్దుకక్రీడా మాలిభిః సహ కన్యకామ్ ।
వీక్ష్య వీక్ష్య యయౌ తృప్తిం ప్రహర్షోత్ఫుల్లలోచనః ॥ 65

తతః కపివరః కశ్చిత్ 'కేసరీ' తి భువి శ్రుతః ।
అభిగమ్య యయాచే తాం కన్యాం యౌవనశాలినీమ్॥ 66

తస్మై తామఞ్జనాం ప్రాదాత్ దైత్యః సమ్ప్రీతమానసః।
స చిక్రీడ కపి శ్చాయం కన్యయా కామరూపయా ॥ 67

ఇతి శ్రీ బ్రహ్మాణ్డపురాణే తీర్థఖణ్డే భృగునారదసంవాదే
శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే వృషభాచలోత్పత్తి అఞ్జనాదేవ్యుత్పత్తి వర్ణనం
నామ చతుర్థోఽధ్యాయః





శంకరుడు :-

కేసరీ! నేను ప్రసన్నుడనయినను నీకు మున్ను బ్రహ్మచే పుత్రులు లేకుండునటుల విధింపబడియుండుటం జేసి నీకు పుత్రునొసంగజాలను. 59

అయినను సౌందర్యవతియు, యౌవనవతియునగు కన్నియ నొసంగెదను. ఆమెకు నీవు కోరినటులనే పుత్రుడు త్వరలో తప్పక కలుగునని 60

తెలిపి యచ్చటనే యంతర్ధానమాయెను. రాక్షసరాజగు కేసరియు తన యభీష్టమునుపొంది సంతోషముతో వెడలిపోయెను. 61

కొంతకాలము పిమ్మట లోకమునకాశ్చర్యమును కలిగించు కన్నియ యాతనికి కలిగెను. ఆతడా బాలికకు "అంజన" యనుపేరుంచెను. 62

బాలిక మృదుమధురముగా భాషించుచు శుక్లపక్ష చంద్రకళ వలె నందరకానందము నొసగూర్చునదై దినదినాభివృద్ధిని గాంచెను. 63

తండ్రికామెయందు దినదినమునకు ప్రీతిమెండయ్యెను. ఆమెయందాతడు పుత్రునివలె ప్రీతినుంచెననియు వినియుంటిమి. 64

చెలికత్తెలతో నారంభింపబడిన బంతియాటలుగల నా బాలికను గాంచి ఆనంద వికసితనేత్రుడై తృప్తినిచెందెను. 65

అనంతరమొకప్పుడు 'కేసరి' యను వానరశ్రేష్ఠుడు అంజన తండ్రియగు కేసరిని జేరి యౌవనవతియగు యా కన్నియను తనకిచ్చి పరిణయ మొనరింపుమని యడిగెను. 66

రాక్షసేంద్రుడును సంతసించి యా కన్యనిచ్చి పరిణయ మొనరింపగా వానరేంద్రుడు తాను కోరిన రూపమును ధరించు నా కన్నియతో క్రీడించెను. 67

**ఇది శ్రీబ్రహ్మాండపురాణమున తీర్థఖండమున భృగు నారద సంవాదన**
**శ్రీ వేంకటాచలమాహాత్మ్యమున వృషభాచలమవతరించుట, అంజనాదేవి పుట్టుటయును**
**వర్ణించుటయనెడు నాల్గవ అధ్యాయము.**

# అథ పఞ్చమోऽధ్యాయః

## అఞ్జనాయాః శ్రీవేఙ్కటాద్రౌ తపః కరణేన ఆఞ్జనేయాఖ్యసుతోత్పత్తిః

నారదః:-

విహరన్తీ చిరం తేన కపినా సాధు కన్యకా ।
న లేభే సదృశం పుత్రం చిన్తాశోకపరాయణా ॥ 1

అహో మమ పితా మాం వై పుత్రస్నేహసమాకులః ।
పోషయామాస తస్యాహం ఆనృణ్యం కేన వాప్నుయామ్॥ 2

తస్యా మే మన్దభాగ్యాయాః సన్తతిశ్చ వినా కృతా ।
నారీణాం పుత్రహీనానాం న సుఖం పారలౌకికమ్ ॥ 3

పుత్రేణ మే విహీనాయాః కిన్ను విశ్రమ్యతే కులమ్ ।
ధన్యాః ఖలు స్త్రియస్తా వై యాః పశ్యన్తి శుచిస్మితమ్ ॥ 4

ముఖమఙ్కే శయానానాం పుత్రాణాం పుత్రవత్సలా ।
ఇతి సఞ్చిన్త్య బహుధా పుత్రార్థం సా సులోచనా ॥ 5

ద్విజానభ్యర్చ్య విధివత్ ఆశిషో వాచయన్త్యహో ।
దదావభీప్సితం తేభ్యః సర్వదైవ యశస్వినీ ॥ 6

నిమిత్తజ్ఞాంశ్చ పృచ్ఛన్తీ తానువాచ తదాఞ్జనా ।
వ్రతేషు చాప్యనేకేషు నియతా చావసత్స్వయమ్ ॥ 7

ఆస్తీర్య ముసలాంశ్చాపి గోష్ఠేషు నియతేన్ద్రియా ।
ఉపవాసపరా భూత్వా తుష్టావ జగదీశ్వరమ్ ॥ 8

ఏవవిధాన్యనేకాని కృత్వా నియతమానసా ।
చరన్తీ నైవ లేభే సా పుత్రజన్మకృతం సుఖమ్ ॥ 9

కస్య చిత్త్వథ కాలస్య దయయా ధర్మదేవతా ।
బిభ్రతీ పుల్కసీరూపం ధృత్వా వేత్రఞ్చ పుత్రికామ్ ॥ 10





# అయిదవ అధ్యాయము

## అంజనకు శ్రీవేంకటాచలమున తపమొనరింపగా నాంజనేయులను పుత్రుడు కలుగుట

నారదుడు :-

చాలకాల మా కన్యక కేసరియను వానరశ్రేష్ఠునితో విహరించుచు తగిన పుత్రుని బడయజాలక విచారగ్రస్తయై 1

“అయ్యో! నాతండ్రి నన్ను పుత్రప్రేమతో పోషించెనుకదా! ఆతని ఋణమును నేనెట్లు తీర్చుకొందును? 2

దురదృష్టవంతురాలనగు నాకు సంతతి కలుగలేదు. పుత్రులులేని స్త్రీలకు పరలోకసుఖము కలుగజాలదు. 3

పుత్రులులేని నా కులమునకు సుఖము కలుగునా ? 4

ఒడియందు పండుకొనిన పుత్రుల మందహాసవదనారవింద మును గాంచెడు స్త్రీలే ధన్యులుకదా!” అని యిట్లనేక విధముల పుత్రులకై దుఃఖించుచు 5

బ్రాహ్మణులను శాస్త్రోక్తరీతిని పూజించి వారి ఆశీర్వాదము లను చదివించుకొనెను. ఎల్లప్పుడును వారు కోరినదానిని వారికొసంగెను. 6

శకునముల నెఱింగినవారల నడుగుచుండెను. అనేక వ్రతములను స్వయముగా నియమములతో నాచరించెను. 7

పశువులశాలలయందు రోకళ్ళనుపరచి యింద్రియ జయముకలదై ఉపవాసములతో శ్రీమన్నారాయణుని సంతసింపజేసెను. 8

ఇట్లనేక విధములుగా నిర్మలచిత్తముతో వ్రతములనాచరించి పుత్రుల వలన కలుగు సుఖమును పొందజాలకపోయెను. 9

అంత కొంతకాలమునకు ధర్మదేవత దయతలచినదై సోదికత్తియ రూపమును ధరించి చేతిలో బెత్తమును పట్టుకొని చంటిపాపను చంకనెత్తుకొని 10

'పృచ్ఛధ్వం చే' త్యనుపదం భాషమాణా గతశ్రమా!
పశ్యన్తీ బాలిశాన్ పాణౌ వదన్తీ లక్షణాన్యథ ॥ 11

అఞ్జనాయాః సమీపం వై ప్రయాతా ధర్మదేవతా ।
అఞ్జనా తాం సమాహూయ వినివేశ్య వరాసనే ॥ 12

శూర్పే స్వర్ణమయే ముక్తా తణ్డులాన్ ప్రణిధాయ వై ।
తర్పయిత్వా నిమిత్తజ్ఞాం పర్యపృచ్ఛదనాకులా ॥ 13

అఞ్జనా :-
నిమిత్తజ్ఞే! కథం బ్రూహి మమ పుత్రోఽస్తి వా న వా।
సత్యేన వద ధర్మజ్ఞే పృచ్ఛన్త్యా మమ సర్వశః ॥ 14

యద్యహం ప్రాప్నుయాం పుత్ర మిష్టం బలినమఞ్జసా।
దాస్యామి తవ తత్సర్వం యద్యదిచ్ఛసి చేతసా ॥ 15

పుల్కసీ :-
అభీష్టస్తవ పుత్రో వై భవిష్యతి న సంశయః ।
మా శోకం కురు కల్యాణి! ధర్మేణ మమ తే శపే ॥ 16

శ్రీవేఙ్కటగిరౌ సప్త సాహస్రం వత్సరాన్ పునః ।
తపః కురు తతః పుత్రం అవాప్స్యపి సుశోభనమ్ ॥ 17

ఇత్యుక్త్వా సా నిమిత్తజ్ఞా యథాగతమథో యయౌ ।
అఞ్జనా చిన్తయన్తీ తద్వాక్యం తస్యా మనోరమమ్ ॥ 18

ప్రచక్రమే తపశ్చర్తుం శ్రీవేఙ్కటగిరేస్తటే ।
ఆకాశగఙ్గానికటే సిద్ధసఙ్ఘనిషేవితే ॥ 19

వాయ్వాహారా చ వాయుం వై సముద్దిశ్య సుదారుణమ్।
తపశ్చచార దాన్తేయం ప్రీణయన్తీ వ్రతైరిమమ్ ॥ 20

తతః ప్రీతమనా వాయుః ఫలమేకం దినే దినే ।
భక్షణార్థం దదౌ తస్యై దృగ్గోచరముపాగతః ॥ 21





"సోదియడుగుదురా"? యని మాటిమాటికి యడుగుచు శ్రమలేక బాలురచేతులను జూచి చేతియందలి రేఖాలక్షణ ఫలితములను చెప్పుచున్నదై 11

అంజనాదేవి వద్దకు వెళ్ళెను. అంజనాదేవియు నామెను పిలిచి యుచితాసనమున కూర్చుండబెట్టి 12

బంగరు చేటలో ముత్యాల బియ్యమును పోసి సోదికత్తెను తృప్తిపరచిన పిమ్మట విచారమును మాని 13

అంజనాదేవి :-
జాతకము నెఱింగినదానా! పుత్రుడు కలుగునో కలుగడో యని ప్రశ్నించుచున్న నాకు నిజమును తెలుపుము 14

నేను నాకిష్టుడును, బలవంతుడునగు పుత్రుని శీఘ్రముగా పొందుదునేని నీవు కోరినదంతయు మనస్ఫూర్తిగా నొసంగెదనని యడిగెను. 15

పుల్కసీ :-
అంత సోదికత్తెయ–అమ్మా! నీకు తప్పక నీవు కోరిన పుత్రుడు కలుగును. సందియము లేదు. దుఃఖించవలదు. నేను నా ధర్మముపై ప్రమాణమును చేసి చెప్పుచున్నాను.

శ్రీ వేంకటాచలమున నేడువేల సంవత్సరములు తపమా చరించిన చక్కని పుత్రుని బడయగలవని 17

తెలిపి సోదికత్తియ వచ్చినదారినే వెడలిపోయెను. అంజన సోదికత్తియ తెలిపిన మనస్సునకింపగు నా మాటను తలంచుకొనుచు 18

శ్రీ వేంకటాచలమునందలి సిద్ధసమూహముచే సేవింపబడు ఆకాశగంగ సమీపమున 19

గాలినే భక్షించుచు వాయువును వ్రతములచే సంతసింప జేయుచు తపఃక్లేశమునకోర్చి భయంకరమగు తపము నాచరించెను. 20

ఆ తపమునకు మెచ్చి వాయు వామెకు ప్రత్యక్షమై రోజు రోజునకొక ఫలము నామెకు తినుటకిచ్చుచుండెను. 21

అతీతే సప్తసాహస్రే వత్సరాణామనన్తరమ్ ।
పార్వతీసహితః శమ్భుః తదాశ్రమముపాగమత్ ॥ 22

విజహార చ తత్రాయం తత్ర తత్ర వనాన్తరే ।
తస్మిన్నవసరే తత్ర విలాసార్థముపాగతమ్ ॥ 23

చిక్రీడ వానరద్వన్ద్వం తదద్భుతమివాభవత్ ।
పార్వత్యై దర్శయామాస "పశ్య పశ్యేతి" ధూర్జటిః ॥ 24

సా చ దృష్ట్వా కపిద్వన్ద్వం క్రీడితం వ్రీడితా శనైః ।
అథ తస్యా మనశ్చాసీత్ ఆవాం కపితనూధరౌ ॥ 25

విహరిష్యావ ఇతి హి లోకస్య రుచిరీదృశీ ।
తతః కపియుగం భూత్వా పార్వతీపరమేశ్వరౌ ॥ 26

చిక్రీడతుః వనాన్తేఽస్మిన్ ఉభౌ ముదితమానసౌ ।
తయోర్వీర్యం తదా వాయురథ పత్రపుటాన్తరే ॥ 27

అహృత్య ప్రదదౌ తస్యా అఞ్జనాయాః కరాన్తరే ।
మన్వానా భక్ష్యమిత్యేవ తద్భక్షితవతీ హ్యసౌ ॥ 28

దధౌ దోహదచిహ్నాని క్రమేణ నియతేన్ద్రియా ।
అఞ్జనా కఞ్జనయనా ప్రఫుల్లనలినాననా ॥ 29

చిన్తయన్తీ కిమేతన్మే నిర్దోషాయాః సమాగతమ్ ।
అథవా విధివైరూప్య మహో మే మన్దభాగ్యతా ॥ 30

కేన దోషేణ చాహం వా ఈదృశం రూపమాగతా ।
చిన్తయన్తీ చిరం సా వై వ్రీడితా దుఃఖితా స్థితా ॥ 31

ఆశ్వాసయన్తీ తాం ప్రాహ దివి వాగశరీరిణీ ।
మా విషాదం గమః పుత్రి! భవితవ్య మిదం తవ ॥ 32

దుష్టాత్మా రావణో నామ రాక్షసో లోకకణ్టకః ।
స తు దేవస్త్రియః సర్వా బన్దిగ్రాహం గ్రహీష్యతి ॥ 33





ఇట్లు ఏడువేల సంవత్సరములు జరిగినపిమ్మట యీశ్వరుడు పార్వతీదేవితో నా యాశ్రమమునకు వచ్చి 22

ఆ యా యడవులలో సంచరించుచు నా సమయమున విలాసముగా వచ్చి 23

రెండు వానరములు కామముతో విహరింపగా దానిని నద్భుతమగుచుండగా గాంచి "చూడు, చూడు"మని పార్వతికి చూపెను. 24

ఆమె ఆ వానరజంట రమించుచుండగా గాంచి కొంచెము సిగ్గుపడెను. ఆమెకు తామిరువురుకూడ వానరరూపమును ధరించి 25

వానివలె విహరింపవలెనను కోరిక కలిగెను. లోకమున కోరికలిట్లేయుండునుకదా! అంతట పార్వతీపరమేశ్వరులు వానరజంటగానయి 26

సంతోషపరవశులై యాయడవిలో క్రీడించిరి. ఆ వీర్యమును వాయువు ఆకుదొన్నెలో నుంచుకొని 27

తెచ్చి అంజన చేతిలో నుంచెను. ఆమె దానిని తినునట్టి పదార్థముగా భావించి దానిని తినివేసెను. 28

అంత కొన్ని దినముల కింద్రియజయముకల యంజనాదేవి గర్భచిహ్నముల ధరించెను. ఆమె ముఖము వికసించిన పద్మమువలెనయ్యెను. 29

అందులకామె విచారించుచు "ఇదియేమి? ఏ పాపము నెఱుగని నాకీ గర్భమెట్లు కలిగినది? లేక ఇది బ్రహ్మ నా కొనరించిన యపకారమా? ఏమి నా దురదృష్టము?

నే నే దోషము నొనరింపగా నిట్టి ఫలితము కలిగిన"దని చాల విచారించుచు సిగ్గుపడుచు దుఃఖించుచుండెను. 31

ఆమె విచారమునుగాంచి యామె నోదార్చుచు నాకాశవాణి "అమ్మా! నీవు దుఃఖించవలదు. ఇది జరుగవలసినదే. 32

దుర్బుద్ధికల రావణుడను రాక్షసుడు లోకముల బాధించుచు, దేవతాస్త్రీలనందరను తనకు బందీలనుగా జేసుకొనును. 33

త్రిలోకీమపి యస్మాద్వై రావయిష్యతి కర్మణా ।
తస్మా 'ద్రావణ' ఇత్యేవ ప్రసిద్ధిమధియాస్యతి ॥ 34

తతస్తన్నిగ్రహార్థాయ హరిః ప్రత్యర్థితః సురైః ।
ఆగమిష్యతి భూలోకే రఘూణామన్వయే శుభే ॥ 35

తత స్తస్య సహాయార్థం అసహ్యబలవిక్రమః ।
శౌర్యధైర్యగుణోపేతో బలీయాన్ విజితేన్ద్రియః ॥ 36

అప్రమేయగుణోపేతః పుత్రస్తవ భవిష్యతి ।
ఇమామాకాశగాం వాచం శ్రుత్వా సమ్ప్రీతమానసా॥ 37

పిత్రే న్యవేదయత్సర్వం చరితఞ్చ నభస్వతః ।
తచ్ఛ్రుత్వా చ పితా తస్యాః ప్రయయౌ పరమాం ముదమ్॥ 38

సుతోత్పత్తిమథాకాఙ్క్షన్ తస్యా నిభృతమున్మనాః ।
ఆపాణ్డురీకృతా తస్యా రరాజ తనువల్లరీ ॥ 39

ఇత్థం ప్రవవృధే తస్యా గర్భః ప్రీతివివర్ధనః ।
కళఙ్కహీనా చన్ద్రస్య లేఖే వాసితపక్షకే ।
న శశాక భువం గన్తుం గర్భస్యాతిభరాత్తతః ॥ 40

పద్మకోశస్య సంలీనభ్రమరస్య శ్రియం దధత్ ।
వినీలచూచుకం రేజే కుచమండలమున్నతమ్ ॥ 41

## ఆఞ్జనేయోత్పత్తి మాసదివసనక్షత్ర నిర్ణయః

తతో వై దశమే మాసి సమ్ప్రాప్తే నలినేక్షణా ।
అసూత పుత్రం బలినం ఉదయత్యహిమత్విషి ॥ 42

శ్రావణే మాసి నక్షత్రే శ్రవణే హరివాసరే ।
కుణ్డలోద్భాసిగణ్డాన్తం ఉపవీతినముజ్జ్వలమ్ ॥ 43

కాపీనోద్భాసితఞ్చైవ దీప్యమానమివ శ్రియా ।
బిభ్రాణం వానరాణాం వై రూపమత్యద్భుతం మహత్॥ 44





ముల్లోకములను తన కృత్యములచే నేడ్పించుటంజేసి యాతడు 'రావణు'డను నామమున ప్రసిద్ధిచెందును. 34

కావున నాతనిని సంహరించుటకై దేవతలచే యాచింపబడి శ్రీమన్నారాయణుడు భూలోకమున రఘువంశమున నవతరించును. 35

ఆతని సహాయమునకై సహింపగాని బలపరాక్రమోపేతుడై పరాక్రమము, ధైర్యము మొదలగు గుణములతోకూడి, బలవంతుడై యింద్రియనిగ్రహముకలిగి 36

అసంఖ్యాక గుణములు కలిగిన పుత్రుడు నీకు కలుగు"నని వినిపింపగా నామె మిక్కిలి సంతసించి 37

తనతండ్రికీ వృత్తాంతమునంతను, ఆకాశవాణి నివేదించెను. ఆ వార్తను విని కేసరి మిక్కిలి సంతసించి 38

అంజనాదేవియందు పుత్రోదయమును కోరుచు స్థిరమగు నుత్కంఠతకలవాడై యుండెను. అంజనశరీరమంతయు తెల్లబడి 39

శుక్లపక్షమునందు కళంకములేని చంద్రరేఖవలె ప్రకాశించెను. గర్భభారముచే నామె భూమిపై కూర్చుండ జాలకుండెను. 40

ఈ విధముగా నామె గర్భము, సంతోషమును వృద్ధి పొందించుచు నభివృద్ధిచెందెను.

## ఆంజనేయుడు పుట్టిన నెల, రోజు, నక్షత్రముల నిర్ణయము

ఇట్లు పదియవమాసము రాగా సూర్యోదయకాలమున 42

శ్రావణమాసమున శ్రవణానక్షత్రమున ఏకాదశి తిథియందు కుండలములచే కపోలప్రదేశములు ప్రకాశించుచుండగా, యజ్ఞోపవీతము మెరయుచుండగా43

కాపీనధారియై శోభాయుక్తుడై అత్యంతాశ్చర్యకమగు గొప్ప వానరరూపమును ధరించి 44

రక్తాస్యపుచ్ఛమూలన్తు సువర్ణసదృశద్యుతిమ్ ।
అతోఽయం జాతమాత్రోఽపి నితరాన్తు బుభుక్షితః ॥ 45

## ఆఞ్జనేయస్య ఫలబుద్ధ్యా రవిమణ్డలం ప్రత్యుత్పతనమ్

ఉదయాచలసంరూఢం దదర్శ రవిమణ్డలమ్ ।
నితాన్తరక్తవర్ణేన ఫలబుద్ధిరభూత్తదా ॥ 46

ఫలమిత్యేవ మన్వానో రవిం భక్షితుముద్యతః ।
గ్రహిష్యామీతి నిశ్చిత్య శ్రీవేఙ్కటగిరేస్తటాత్ ॥ 47

ఉదతిష్ఠన్మహావేగాత్ ఉదయాచలశేఖరమ్ ।
గ్రహీతుముద్యతే తస్మిన్ బిమ్బం సూర్యస్య వై బలాత్॥ 48

హాహాకృతమభూత్సర్వం జగత్స్థావరజఙ్గమమ్ ।
తతః చతుర్ముఖో బ్రహ్మా స్వయమాగత్య వేగతః ॥ 49

బ్రాహ్మమస్త్రం యుయోజాస్మై కుపితః తఘాంసయా।
తదాస్త్రమాగతం దృష్ట్వా బాలః క్రీడన్నివ క్షణాత్ ॥ 50

నిరస్య పుచ్ఛప్రాన్తేన బభూవ విగతజ్వరః ।
ప్రత్యాఖ్యాతం తతో దృష్ట్వా తదస్త్రం బ్రహ్మణేరితమ్ ॥ 51

విసిష్మియే సురాణాం వై గణః కిమిదమిత్యపి ।
కథమాకాశయానం వై కథం సూర్యాభిధావనమ్ ॥ 52

ప్రత్యాఖ్యానం కథంచాసీ దిత్యాచుర్విస్మితాస్తదా ।
స సురాసురగన్ధర్వం సయక్షోరగరాక్షసమ్ ॥ 53

భువనం విస్మయం ప్రాప కర్మ దృష్ట్వాఽద్భుతం కపేః ।
హనుమానపి తం దృష్ట్వా సూర్యం నిర్విణ్ణమానసః ॥ 54

భూమౌ పపాత తేజస్వీ బ్రాహ్మేణాస్త్రేణ తాడితః ।
అథాఞ్జనా సమాగత్య శోకపర్యాకులా స్వయమ్ ॥
అశ్రుపూర్ణాక్షిపక్ష్మాగ్రా బభాషే సురసత్తమాన్ ॥ 55





ముఖము తోకమొదళ్ళలో నెఱుపురంగు అన్యత్ర బంగారు కాంతికలిగిన పరాక్రమవంతుడగు పుత్రుని గనెను. ఈతడు పుట్టినంతనే మిక్కిలి యాకలిగొని యుండెను. 45

## ఆంజనేయుడు ఫలమను బుద్ధితో సూర్యమండలముపై కురుకుట

ఉదయాద్రిపైకివచ్చి మిక్కిలి యెఱ్ఱనిరంగుతో రాజిల్లు సూర్యమండలమును గాంచి దానిని 46

ఫలమని తలంచుచు సూర్యుని తినవలెనని ప్రయత్నించి దానిని పట్టుకొందునని నిశ్చయించుకొని శ్రీ వేంకటాచల పార్శ్వమునుండి 47

మిక్కిలి వేగముతో ఉదయాద్రిశిఖరముపై కెగసెను. అచ్చట సూర్యబింబమును బలాత్కారముగా పట్టుకొన యత్నించి నంతనే 48

చరాచరాత్మక ప్రపంచమంతయు నాహాకారముల నొనర్పసాగెను. అంతనాలుగు ముఖములుకల బ్రహ్మ శీఘ్రముగా తానే వచ్చి 49

ఆగ్రహములో నాడుచున్న ఆ బాలునిచంపవలెనని కోపముతో బ్రహ్మాస్త్రమును ప్రయోగింపగా నా బాలుడు విలాసతో నొక త్రుటికాలములో 50

తోకతో దానిని త్రోసివేసి స్వస్థతచెందెను. బ్రహ్మచే విసరబడిన ఆ అస్త్రము నిరాకరింపబడుటను గాంచి 51

దేవతాసమూహ మీ బాలుడాకాశమున కెగురుటయేమి? సూర్యననుసరించి పరుగిడుట యెట్లు సమకూరెను? 52

బ్రహ్మాస్త్రమును నిరాకరించుటయేమి? యని యాశ్చర్యముతో పలుకజొచ్చిరి. దేవ, దానవ, గంధర్వ, యక్ష, నాగ, రాక్షసులతో 53

ప్రపంచమంతయు నా వానరుని యద్భుత కృత్యమును గాంచి యాశ్చర్యమును జెందిరి. హనుమంతుడును సూర్యునిగాంచి దుఃఖసంతప్తుడై 54

బ్రహ్మాస్త్రము తగిలినంతనే భూమిపైబడెను. అంజనాదేవి వచ్చి మిక్కిలి దుఃఖించుచు కన్నీటిబిందువులతో రెప్పల మొదటి భాగములు నిండియుండగా దేవతలతో 55

అఞ్జనా :-

భవన్తో నిర్ఘృణా దేవా జాతమాత్రే శిశౌ కథమ్ ।
బ్రాహ్మమస్త్రం ప్రయుజ్యాశు కృతార్థా ఇవ సమ్ప్రతి॥ 56

ఈదృశా భవతాం పుత్రా న సన్తి కిము దేవతాః ।
ప్రారబ్ధమీదృశం కర్మ కథం ఘోరతరం మహత్ ॥ 57

## ఆఞ్జనేయస్య బ్రహ్మాదిదత్తసర్వావధ్యత్వవరప్రాప్తిః

వదన్తీం పరుషం వాక్యం అఞ్జనామిత్థమఞ్జసా ।
సాన్త్వయన్త స్సురా స్సర్వే వీర్యజాతముమాపతేః ।
దేవకార్యఞ్చ సంవీక్ష్య వాచమూచురిమాం తదా॥ 58

దేవాః:-

అఞ్జనే! మా విషీద త్వం తవ పుత్రస్య ధీమతః ।
దాస్యామో దుర్లభానస్య వరాన్ వయమమానుషాన్॥ 59

ససురాసురగన్ధర్వైః యక్షరక్షోగణైస్తథా ।
పిశాచైః గుహ్యకైః సోఽయ మవధ్యో భవతు ధృవమ్॥ 60

తథా చ శస్త్రసఙ్ఘైశ్చ బాణైశ్చ వివిధైరపి ।
అవధ్యత్వమవాప్నోతి శాసనాన్నః తవాఽత్మజః ॥ 61

బలేన ప్రజ్ఞయా చాపి యాతు సర్వాతిశాయితామ్।
శత్రూణామపి దుర్ధర్షః పుత్రస్తవ భవిష్యతి ॥ 62

ఇతి దత్వా వరం దేవ గణేషు విరతేష్వథ ।
చతుర్ముఖః సమాహూయ చాఞ్జనామిదమబ్రవీత్॥ 63





అంజనాదేవి :-

దేవతలారా! మీరుబొత్తిగా దయలేనివారు. పసిపాపని యందు బ్రహ్మాస్త్రమును ప్రయోగించి కృతార్థులైనట్లుంటిరి. 56

మీకిట్టి పుత్రులులేరా? నా ప్రారబ్ధకర్మ మింత ఘోరముగా నున్నదా? 57

## బ్రహ్మాదులాంజనేయున కెవరివలనను చావులేకుండునటు వరమొసంగుట

అని కఠినోక్తులనాడుచున్న అంజనాదేవిని దేవతలందరు నూరడించుచు హనుమంతుడు ఈశ్వరుని వీర్యమువలన పుట్టినవాడగుట వలనను, రాబోవు దేవతాకార్యమును పరికించియు అంజనాదేవితో 58

దేవతులు :-

అంజనా! నీవు దుఃఖించవలదు. బుద్ధిశాలియగు నీ పుత్రునకు దివ్యములును, దుర్లభములునగు వరముల నీయగలము. 59

దేవత దానవ గంధర్వ యక్ష రాక్షస సమూహములచేతను, పిశాచములచేతను, దేవయోని విశేషములచేతను నీ హనుమంతుడు చంపబడకుండుగాక! 60

శస్త్రములచేతను, పలురకముల బాణములచేతను, మాయాజ్ఞచే చంపబడకుండుగాక! యనియు 61

బలముచేతను పాండిత్యముచేత నందరిని మించియుండ వలెననియు, శత్రువుచే నెదిరింప నశక్యుడై యుండుననియు మేము వరమొసంగుచున్నాము. 62

అని వరము లొసంగి దేవతలందరు మిన్నకుండగా బ్రహ్మ యంజనాదేవిని పిలచి 63

క్రీడాద్రేరఞ్జనాచలనామధేయప్రాప్తిః

బ్రహ్మో :-

అఞ్జనే! త్వం హి శేషాద్రౌ తపస్తప్త్వా సుదారుణమ్।
పుత్రం సూతవతీ యస్మాత్ లోకత్రయహితాయ వై ॥ 64

ప్రసిద్ధం యాతు శైలోఽయ మఞ్జనే నామతస్తవ ।
'అఞ్జనాచల' ఇత్యేవ నాత్ర కార్యా విచారణా ॥ 65

ఇతి తస్యై వరం దత్వా దేవా బ్రహ్మపురోగమాః ।
స్వం స్వం స్థానం సముద్దిశ్య యథాగతమథో యయుః ॥ 66

అఞ్జనా పుత్రమాదాయ శ్రీవేఙ్కటగిరేస్తటమ్ ।
పునరాగమ్య సా మోద మలఙ్చక్రే నిజాశ్రమమ్ ॥ 67

*శ్రీ బ్రహ్మాణ్డపురాణే భృగునారదసంవాదే తీర్థఖణ్డే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే అఞ్జనాచలాభిధానహేతువర్ణనం నామ పఞ్చమోఽధ్యాయః*

# అథ షష్ఠోఽధ్యాయః

## క్రీడాద్రేః శ్రీవేఙ్కటాభిధానోపోద్ఘాతః

భృగుః :-

అయం శిలోచ్చయః కేన "వేఙ్కటాచల" ఇత్యపి ।
మునీన్ద్ర! భువి విఖ్యాతః తద్వదస్వ సహేతుకమ్ ॥ 1

నారదః:-

అత్రాపి కారణం వక్ష్యే శైలోఽయం యేన హేతునా।
వేఙ్కటాద్రిరితి ఖ్యాతః శృణుష్వైకమనా మునే! ॥ 2

శ్రీగిరేః పశ్చిమే భాగే పురం నన్దనసంజ్ఞకమ్ ।
హస్త్యశ్వరథసమ్బాధం బభూవ భువి విశ్రుతమ్ ॥ 3





క్రీడాద్రికి అంజనాచలమని పేరుంచుట

బ్రహ్మ :-

అంజనా! నీవు శేషాలచలమున ఘోరతపమాచరించి ముల్లోకములకు మేలు చేయుటకై పుత్రుని కనియుంటివి గాన 64

పర్వతము నీ పేరున 'అంజనాచల'మని ప్రఖ్యాతిని బడయునుగాక! నీవీ విషయముననాలోచింపవలదని 65

వరమునొసంగి బ్రహ్మాది దేవతలందరును తమ తమ స్థానములకు వెడలిపోయిరి.

అంజన తన పుత్రుని తీసికొని శ్రీవేంకటాచలమునకు వచ్చి సంతోషముతో తన యాశ్రమమున ప్రవేశించెను.

*ఇది శ్రీబ్రహ్మాండపురాణమున భృగు నారద సంవాదమున తీర్థఖండమున శ్రీవేంకటాచల మాహాత్మ్యమున అంజనాచలమని పేరుకల్గుటకు కారణమును చెప్పుటయనెడు అయిదవ అధ్యాయము*

# ఆరవ అధ్యాయము

## క్రీడాద్రికి శ్రీ వేంకటాచలమను పేరు కలుగుటకు అవతారిక

భృగుమహర్షి :-

నారదమునీంద్రా! ఈ పర్వతమునకు 'వేంకటాచల'మను పేరు భూలోకమున ప్రసిద్ధికెక్కుట కేమి హేతువో తెలుపుమని భృగుమహర్షి యడుగగా నారదుడాతనితో

నారదుడు :- 1

మహర్షీ! ఈ పర్వత మేకారణమున 'వేంకటాద్రి' యని ఖ్యాతినిగాంచెనో చెప్పెదను సావధానచిత్తముతో వినుము. 2

శ్రీ పర్వతమునకు పడమటి దిక్కున 'నందన'మని పేరుకలిగి యేనుగులు, గుఱ్ఱములు, రథములతో నిబిడమై భూలోకమున ప్రసిద్ధికెక్కిన పట్టణముకలదు. 3

పురన్దరాభిధః కశ్చిత్ సోమయాజీ ద్విజోత్తమః ।
ఉవాస తస్మిన్ నగరే యాజకో వేదపారగః ॥ 4

తస్య జజ్ఞేఽతిమతిమాన్ పుత్రో మాధవసంజ్ఞకః ।
కాలక్రమేణ వవృధే వేదాధ్యయనతత్పరః ॥ 5

యో గుణైః పితరం సర్వైః అత్యక్రామదివాఞ్జసా ।
క్రమేణ మాంసలౌ బాహూ బభార ద్విజపుత్రకః ॥ 6

యౌవనే సమనుప్రాప్తే వక్షస్యతివిశాలతామ్ ।
తస్యాసీచ్చన్ద్రలేఖాఖ్యా పత్నీ కమలలోచనా ॥ 7

సర్వలక్షణసమ్పన్నా దివ్యనారీవ భామినీ ।
స తస్యామనురక్తోఽభూత్ భృశం ద్విజకుమారకః ॥ 8

తన్వ్యా హృతో యౌవనేన రూపేణాప్రతిమేన చ ।
విహరన్ ముదితో నిత్యం ఆస్తే స్మ సహ భార్యయా ॥ 9

విహారయోగ్యే దేశే చ వనోద్దేశే మనోహరే ।
అథాస్మిన్నన్తరే కాలే వసన్తః ప్రాదురాస హ ॥ 10

ఉపదేష్టుమివ క్రీడా విశేషాంస్తు ద్విజన్మనః ।
పుంస్కోకిలాః చుకూజుర్వై చూతవృక్షసమాశ్రితాః ॥ 11

వియోగిమానసేష్వన్తః జనయన్తః పరాం రుజమ్ ।
అశోకకుసుమం లోకాన్ మదనస్య దిధక్షతః ॥ 12

ప్రతప్త మివ నారాచం వ్యరోచత మనోహరమ్ ।
ప్రసూనాపచయం కర్తుం నిర్గతః చన్ద్రలేఖయా ॥ 13

విలాసవిపినోద్దేశే సర్వపుష్పమనోరమే।
ఆరామే విహరంస్తస్మిన్ తత్ర తత్ర స భార్యయా ॥ 14





ఆ పట్టణమున యజ్ఞములనొనరించువాడును, వేదముల నాసాంతము చదువు వాడునునగు పురందరుడను పేరుగల నొక బ్రాహ్మణోత్తముడు కలడు. 4

ఆతనికి మాధవుడను బుద్ధిమంతుడగు పుత్రుడు కలడు. ఆతడు వేదపారాయణ తత్పరుడై దినదినాభివృద్ధినిగాంచెను. 5

ఆతడన్ని గుణములలో తండ్రిని మించియుండెను. ఆతని బాహువులు క్రమముగా బలిసి 6

యౌవనమురాగా వక్షస్థల మతివిశాలమాయెను. ఆతనికి పద్మములవంటి నేత్రములు కలిగి 7

సర్వలక్షణోపేతయై దేవకన్యను బోలిన చంద్రలేఖ యను నామెతో వివాహము జరిగెను. ఆతడామెయందు మిక్కిలి యభిమానము కలిగియుండెను. 8

భార్యకును, యౌవనమునకును, సాటిలేని సౌందర్యమున కును వశపడినవాడై సంతసమున నామెతో 9

విహారమున కనుకూలమై మనస్సునాకర్షించు వన ప్రదేశములలో విహరించుచు నిత్యమానందించుచుండెను. 10

మాధవునకు క్రీడావిశేషములనుపదేశించుటకు వచ్చిన దోయనునటుల వసంత ఋతువు సమీపించెను. మామిడిచెట్లయందలి మొగకోయిలలు 11

ప్రియురాండ్ర నెడబాసిన పురుషుల చిత్తమున మిక్కిలి బాధనుకలిగించుచు కూయసాగెను. లోకములను దహింప గోరుచున్న మన్మథుని 12

చక్కగా కాల్చిన బాణమోయనునటుల నశోకపుష్పము సుందరమై విరాజిల్లెను. చంద్రలేఖతో పుష్పములను కోయుటకు బయలుదేరిన మాధవుడు 13

లీలోద్యాన ప్రదేశమున పుష్పములన్నిటితో మనోహరమగు నుద్యానవనమున నచ్చటచ్చట భార్యతో విహరించుచు 14

సరసీం సత్వసమ్పన్నాం దదర్శ విమలోదకామ్!
పద్మఖణ్డైశ్చ సమ్పూర్ణా మిన్దీవరవనాకులామ్ ॥ 15

సుగన్ధిభిః ప్రసూనైశ్చ పూరితాం తటభూరుహామ్ ।
తన్వ్యా చ సఞ్చరన్తీరే స్నిగ్ధచ్ఛాయాసమావృతే ॥ 16

చణ్డాలకన్యకాం తన్వీం దదర్శ సుమనోహరామ్ ।
ఇన్దీవరదళశ్యామాం ప్రఫుల్లకమలేక్షణామ్ ॥ 17

పీనోన్నతకుచాం తన్వీం పూర్ణచన్ద్రనిభాననామ్ ।
మూర్తామివాఽజ్ఞాం మారస్య సుస్నిగ్ధకుటిలాలకామ్॥ 18

తనుమధ్యాం వరారోహాం 'మాలినీం'నామ నామతః ।
తాం దృష్ట్వా విస్మయాఽవిష్ట శ్చిన్తయామా స వైద్విజః॥ 19

జాతేరననురూపాం తాం మత్వా ద్విజకుమారకః ।
"అత్యద్భుతమిదం రూపం విధినా కేన నిర్మితమ్ ॥ 20

మన్యే ద్రష్టుమశక్యం వై విధేర్వా రూపమీదృశమ్ ।
అన్ధః ఖలు జగత్స్రష్టా విధాతా రూపమీదృశమ్ ॥ 21

యతశ్చకార వై వ్యర్థం అభోగ్యమపి మాదృశామ్ ।
అథవా కిము రత్నస్య వ్యర్థయా జాతిచిన్తయా ॥ 22

కేనేదమద్భుతం రూపం లభ్యతే సుకృతం వినా ।
అథైనాముపసర్పామి సోఽహం స్పృశ్యేతరామపి ॥ 23

చణ్డాలవాటికాదృష్టం కిం రత్నం దుష్యతేఽథ వా।
ఇతి సఞ్చిన్త్య వై తస్యాః సమీపముపజగ్మివాన్ ॥ 24

అనురాగవతీ చాస్మిన్ విప్రే చణ్డాలకన్యకా ।
తయోర్విద్ధమభూచ్చేతః శితైః మదనసాయకైః ॥ 25





జంతువులతోకూడి నిర్మలమగు జలముతోనిండిన తామర పుష్పములతో నిండి పద్మవనమును బోలి 15

పరిమళించు పుష్పములతో నిండినదై, తీరమందనేక వృక్షములుకలిగిన సరస్సును గాంచి దట్టమగు నీడతో నిండినా సరస్తీరమున భార్యతో సంచరించుచు 16

మిక్కిలి లావణ్యవతియగు చండాలకన్యకను గాంచెను. ఆ యువతి నల్లకలువరేకులను బోలిన రంగుగలదై చక్కగా వికసించిన పద్మములవంటి 17

విశాలమైన నేత్రములుకలదై యుండెను. బలసి యెత్తగు కుచములు కలదై పూర్ణచంద్రుని బోలిన మోముకలదై, నిగనిగలాడు ముంగురులుకలదై, మన్మథుని యాజ్ఞయే శరీరమును ధరించినదో యనునటులున్నదై 18

సన్నని నడుము కలిగి 'మాలిని' యను పేరు కలిగిననామెను గాంచి యాశ్చర్యము కలిగి మాధవుడిట్లాలోచింపసాగెను. 19

ఈమె చండాలజాతిలో జనింపవలసినదికాదు. ఈ యద్భుతరూపమును బ్రహ్మ ఎందులకై నిర్మించెనో కదా! 20

బ్రహ్మకును నిట్టి రూపము చూడశక్యమని తలంతును. ఇట్టి రూపమును 21

మావంటి వారలకనుభవింప ననర్హముగా నిట్టిరూపవతిని సృజించిన యీ బ్రహ్మ గ్రుడ్డివాడుకదా! రత్నమునకు జాతి విచక్షణతో నేమిపని? 22

పుణ్యమును చేయనివానికీ రూపము లభించునా? అంటరానిదైనను నేనీమెను సమీపింతును. 23

మాలపల్లెలో కనుపించిన రత్నము నిందార్హమౌనా? అని చింతించి యామె చెంతకేగెను. 24

చండాల కన్నియకును మాధవునియం దనురాగము కలిగెను. తీక్ష్ణములగు మన్మథబాణములతో వారిద్దరి మనస్సులును భేదింపబడసాగెను. 25

ప్రాపయిత్వా గృహం భార్యాం చన్ద్రరేఖాం ద్విజోత్తమః ।
శనైః శనైః సమీపం వై తస్యాః స్వయముపాగమత్ ॥ **26**

అథైనాం వరయామాస హృష్టో ద్విజకుమారకః ।
అవిచార్య మాహత్పాపం తత్సఙ్గమసముద్భవమ్ ॥ **27**

'మా భైషీస్త్వం వరారోహే ద్విజోఽయమితి భామిని।
స్త్రీరత్నం దుష్కులాచ్చాపి గ్రాహ్యమిత్యనుశాసనమ్॥ **28**

అతోఽహం భవతీం యాచే వాచా మధురపూరయా।
మమ చానుమతిం దాతుం త్వయా రన్తుమిహార్హసి ॥ **29**

ఇత్యుక్త్వా పాణిమస్యా వై స్విన్నం జగ్రాహ పాణినా।
సఙ్గతః సోఽథ మాలిన్యా తయా ద్విజకుమారః ॥ **30**

తదీయమేవ మాంసాది మాహారం రోచయన్ సదా ।
సురామపి పిబన్నిత్యం చిక్రీడ చిరమున్మనాః ॥ **31**

చిరకాలే వ్యతీతే తు దరిద్రశ్చాభవద్ ద్విజః ।
విధాయ చౌర్యహత్యాది పాపాని ధనమర్జయన్ ॥ **32**

తచ్చ తస్యై దదద్విత్తం కిఞ్చిత్కాలం నినాయ సః ।
తతస్తత్రాప్యశక్తోఽయం తదీయైశ్చ నిరాకృతః ॥ **33**

చచార భువనే భ్రాన్తో న వాసం ప్రాప్య కుత్రచిత్ ।
ఆజగామ చరన్ సోఽయం సమీపం శేషభూభృతః ॥ **34**

ఆరురోహ గిరిం చాపి కథఞ్చిద్దీనచేతసా ।
తస్మిన్నేవ క్షణే తస్య శరీరమభితస్తదా ॥ **35**

ఆపాదచూడం జజ్వాల తదద్భుతమివాభవత్ ।
తత్తస్య పాపజాతఞ్చ భస్మీభూయ క్షణాన్తరాత్ ॥ **36**





అంత మాధవుడు తన భార్యయగు చంద్రలేఖ నింటికి పంపివైచి మెల్ల మెల్లగా మాలిని సమీపమునకేగెను. 26

ఆమెను గాంచి సంతసించి యామె సాంగత్యము గొప్ప పాపహేతువని విచారింపక ఆమెను వరించెను. 27

మరియు నామెతో 'సుందరీ! నేను బ్రాహ్మణుడనని భయపడ వలదు. స్త్రీ రత్నమును చెడ్డకులమునుండియైనను స్వీకరింపవచ్చునని విధియున్నది. 28

కావున నేను నిన్ను మధురవాక్కులచే వేడుకొనుచున్నాను. నన్నంగీకరించి నాతో రమింపు'మని 29

పలికి మన్మథోద్రేకముచే కలిగిన స్వేదముచే తడసిన ఆమె చేతిని తన చేతిలోనికి తీసికొని యామెతో క్రీడించెను. 30

వారి జాతికుచితమగు మాంసాదులచే తానును ప్రీతితో భుజించుచు కల్లు త్రాగుచు చాలకాలముత్కంఠకలవాడై విహరించెను. 31

చాలకాలమట్లు గడచిన పిదప నాబ్రాహ్మణుడగు మాధవుడు దరిద్రుడగుటచే దొంగతనమును, హత్యల నొనరించి ధనమును సంపాదించుచు 32

ఆ ధనము నామె కొసంగుచు కొంతకాలమును గడపెను. తుదకా కృత్యముల నొనర్పజాలక మాలినిచేతను, ఆమె బంధువులచేతను నిరాకరింపబడి 33

భూమియందంతటను మతిలేక తిరిగియు నివాసమును పొందజాలక శ్రీశేషాచలమును సమీపించెను. 34

దుఃఖముతో నెట్లో యా పర్వతము నధిరోహించెను. ఆ క్షణముననే నాతనిశరీర మంతటను 35

పాదమునుండి శిరస్సువరకు మంటలు మండదొడంగెను. అదిచాల నద్భుతముగా నుండెను. దానితో నాతని పాపసమూహ మంతయునొక్క క్షణములో 36

కృత్వా చటచటారావం పతితం ధరణీతలే ।
జాజ్వల్యమానో విప్రోఽపి బ్రహ్మతేజోభిరఞ్జసా ॥ 37

రరాజ విగతైనస్కః శరదీవ దివాకరః ।
తం దృష్ట్వా విస్మితా స్సర్వే మునయ స్తత్ర సఙ్గతాః ॥ 38

పప్రచ్ఛుస్తం మహాభాగా ద్విజపుత్రం మహర్షయః ।
"కిమిదం వద విప్రేన్ద్ర! నః పరో విస్మయో మహాన్ ॥ 39

ఆచక్ష్వాస్మాకమామూలాత్ వృత్తాన్తమిహ సర్వతః ।
ఇతి తేషాం వచః శ్రుత్వా మాధవో విస్మితో ద్విజః ॥ 40

ఆదితః ప్రభృతి ప్రాహ వృత్తాన్తం నిజమఞ్జసా ।
తచ్ఛ్రుత్వా మునయస్సర్వే విస్మయం పరమం గతాః ॥
ఊచుర్వచనమక్లిష్టం వృషశైలాశ్రితం మహత్ ॥ 41

ఋషయః :-
అనేన పాపజాతం వై యస్మాద్దగ్ధం ద్విజన్మనః ।
'వేఙ్కటాచల' ఇత్యస్య ప్రసిద్ధిర్భువి వర్తతామ్ ॥ 42

సర్వపాపాని 'వేం' ప్రాహుః 'కట' స్తద్దాహ ఉచ్యతే ।
సర్వపాపదహో యస్మాత్ వేఙ్కటాచల ఇత్యభూత్ ॥ 43

ఇత్యుక్త్వా మునయ స్సర్వే యథాగతమథో యయుః ।
ద్విజోఽపి శాన్తచిత్తోఽస్మిన్ అచలే సంయతేన్ద్రియః ।
దుశ్చరం వై తపః కృత్వా తేన కైవల్యమాప్తవాన్ ॥ 44

*ఇతి శ్రీబ్రహ్మాణ్డపురాణే తీర్థఖణ్డే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే భృగునారదసంవాదే*
*శ్రీవేఙ్కటాచలనామధేయహేతువర్ణనం నామ షష్ఠోఽధ్యాయః*







భస్మమై చటచట ధ్వనుల నొనర్చుచు భూమిపై పడి పోయెను. బ్రాహ్మణుడును బ్రహ్మతేజస్సుచే 37

పాపములు నశించి శరత్కాల సూర్యునివలె ప్రకాశించెను. ఆతనినిగాంచి యచ్చటకు విచ్చేసిన మునులందరు నచ్చటగూడి యాశ్చర్యమునుచెంది 38

యాతనితో బ్రాహ్మణోత్తమా! నిన్ను గాంచిన మాకు మిక్కుట మగు ఆశ్చర్యము కలుగుచున్నది. 39

ఈ వృత్తాంతమునంత పూర్తిగా మా కెఱింగింపు'మని యడుగగా వారి మాటలను విని మాధవుడును నాశ్చర్యమును జెంది 40

తన వృత్తాంతమును మొదటి నుండియు వినిపించెను. ఆ వృత్తాంతమును విని యాశ్చర్యమును చెందుచు వృషభాద్రియందలి గొప్పతనమును తెలుపుచు 41

మహర్షులు :-
ఈ వృషభాద్రిచే మాధవుని పాపములన్నియు నశింపచేయ బడినవి గాన నీ పర్వతమునకు 'వేంకటాచ'లమను నామము భూలోకమున వర్ధిల్లుగాక! 42

పాపములన్నిటికి 'వేం' అని పేరు. 'కట'మనగా దహింప జేయుట. సకలపాపములను దహింపజేసినది గాన దీనికి 'వేంకటాచల'మను పేరు ప్రఖ్యాతిగాంచినది. 43

అని పలికి మునులందరును వచ్చిన దారినేవెడలిపోయిరి. మాధవుడును నిర్మల మనస్కుడై దుష్కరమగు తపము నాచరించి దానిచే కైవల్యమునందెను. 44

*ఇది శ్రీ బ్రహ్మాండపురాణమున తీర్థఖండమున శ్రీవేంకటాచలమాహాత్మ్యమున*
*భృగునారద సంవాదమున శ్రీ వేంకటాచలమను పేరుకలుగుటకు*
*కారణమును తెలుపుట యనెడి ఆరవ అధ్యాయము.*

# అథ సప్తమోఽధ్యాయః

## శ్రీవేఙ్కటేశారాధకచోళరాజసుతోత్పత్తిక్రమః

భృగుః :-
చోళరాజసుతః కశ్చిత్ కలౌ ఖలు భవిష్యతి ।
'చక్రవర్తీ' స శేషాద్రౌ వైకుణ్ఠం హ్యర్చయిష్యతి ॥ 1

ఇత్యేవం కథితం పూర్వం త్వయా మే మునిసత్తమ!
తన్మమాచక్ష్వ విప్రేన్ద్ర విస్తరేణైవ నారద! ॥ 2

చోళరాజసుతః కోఽయం కుత్ర దేశే వసిష్యతి? ।
కథం వా శేషశైలేన్ద్రం అర్చయిష్యతి భక్తితః ॥ 3

తస్య వా కీదృశీ భక్తిః భవిష్యతి రమాపతౌ ।
న త్వదన్యోఽస్తి భూలోకే వేదితా భావినాం క్వచిత్ ।
మయ్యనుగ్రహబుద్ధ్యా త్వం కథయస్వ కథామిమామ్॥ 4

శ్రీనారదః :-
కలౌ చోళనృపః కశ్చిత్ బభూవ భువి విశ్రుతః ।
ధార్మికో నీతిశాస్త్రజ్ఞః శశాస పృథివీమిమామ్ ॥ 5

స కదాచిద్వనే రన్తుం ఆఖేటేన మహీపతిః ।
కిఙ్కరాన్ వనపాలాంశ్చ వ్యాదిదేశ మహామనాః ॥ 6

స్వయం వినిర్యయౌ తూర్ణం హయమారుహ్య రంహసా ।
శేషాచలవనోద్దేశే విచచార మృగాన్తకః ॥ 7

అశ్వానా ఞ్చ గజానాఞ్చ శ్రుత్వా ఘోరం మహారవమ్।
గుహాభ్యః ప్రతినిర్యాతాః సింహవ్యాఘ్రముఖామృగాః ॥ 8

ఇతః సింహా ఇతో వ్యాఘ్రా ఇతశ్చ వనవారణాః ।
ఇతి నిర్దిశ్యమానాన్వై జఘాన మృగయూథపాన్ ॥ 9





# ఏడవ అధ్యాయము

## శ్రీ వేంకటేశు నారాధించు చోళరాజ పుత్రోదయ వర్ణనము

భృగుమహర్షి :-
నారదా! కలియుగమున చోళరాజునకు పుత్రుడు కలుగును. ఆతడు 'చక్రవర్తి'యను పేరుతో శేషాచలమున శ్రీమన్నారాయణుని పూజించునని 1

నీవు మున్ను నాకు చెప్పియుంటివి. దానిని నాకు విస్తారముగా తెలుపుము. 2

ఈ చోళరాజు పుత్రుడెవరు? ఏదేశమున నివసించు చున్నాడు? శేషాచలమును భక్తితో నెట్లు పూజించును? 3

ఆతనికి శ్రియఃపతియందెట్టి భక్తి కలుగును? నీవు తప్ప భూలోకమున జరుగబోవు దాని నెఱుంగజాలినవారు లేరు. నాయందు దయయుంచి నీవీ చరిత్రను తెలుపుమని భృగుమహర్షియడుగగా 4

నారదుడు :-
కలియుగమున ధర్మకార్యతత్పరుడును, నీతిశాస్త్రము నెఱింగినవాడును నగు చోళరాజు భూమిపై ప్రసిద్ధినొంది ఈ భూలోకమును పరిపాలించెను. 5

ఆతడొక దినమున వనములో వేటాడుటకు సేవకులను, వనసంరక్షకులను నాజ్ఞాపించెను. 6

తానును గుఱ్ఱముపైనెక్కి బయలుదేరి శేషాద్రి వన ప్రాంతమున మృగములను చంపుచు విహరించెను. 7

గుఱ్ఱములయొక్కయు, ఏనుగులయొక్కయు భయంకర ధ్వనిని విని గుహలనుండి సింహములు, పెద్దపులులు మొదలగు మృగములు బయటకువచ్చెను. 8

ఇదుగో సింహము, ఇదిగో పెద్దపులి, ఇవిగో అడవియేనుగు లని చూపుచున్న మృగసమూహములను 9

సజ్ఘశశ్చ వరాహాణాం యూథాని నిశితైశ్శరైః ।
ఖడ్గాన్ ఖడ్గేన నృపతిః వివ్యాధ విపినాన్తరే ।
మృగయాఽఽకృష్టచిత్తోఽఽయం విచరన్ కాననే ముహుః॥ 10

### చోళరాజస్య మృగయావిహారకాలే నాగకన్యకాదర్శనాదిః

న లేభే విశ్రమం రాజా యథేన్ద్రియవశం గతః ।
తతస్తేన నరేన్ద్రేణ కన్యా కాఞ్చనరూపిణీ ॥ 11

నలినోత్ఫుల్లనయనా చన్ద్రబిమ్బనిభాననా ।
విశ్వవిస్మయలావణ్యా శ్యామా పీనపయోధరా ॥ 12

రాజహంసీ చరన్తీవ దృష్ట్వా యౌవనశాలినీ ।
తతః ప్రసూనాపచయం కుర్వన్తీ సా మనోరమమ్ ॥ 13

జహార చేతః తస్యేయం నదీవ పులినం జలైః ।
ప్రసూనాన్యపచిన్వన్త్యాః సన్నమధ్యవలిత్రయమ్ ॥ 14

ఉన్నమత్కుచమాలోక్య వపుస్తస్యాః భృశోత్సుకః ।
న శశాక వనోద్దేశాత్ పదాత్పదమపి స్వయమ్ ॥ 15

చలితుం నృపతిస్తత్ర వ్యాధవిద్ధో మృగో యథా ।
నిర్జితః స్మరబాణేన సోఽఽయం మర్మసు భేదినా ॥ 16

విసృజ్య సర్వసైన్యాని తత్సమీపం యయౌ నృపః ।
తతః సా చ వరారోహా విలోక్య నృపతిం తదా ॥ 17

మనోజ్ఞవేషం సమ్ప్రాప్తం న్యస్తచాపమివ స్మరం ।
విద్ధా మన్మథబాణేన బభూవాఽఽఽయతలోచనా ॥ 18

అపచేతుం న పుష్పాణి శక్తా తద్గతమానసా ।
ముహుర్విలోకయన్త్యేనం రాజానం సా మనస్వినీ ॥ 19





పందుల గుంపులను వాడిబాణములచేతను, ఖడ్గమృగము లను ఖడ్గముతోను సంహరించుచు వేటయందాసక్తికలిగి యడవిలో సంచరించుచు 10

### చోళరాజునకు వేటయందు నాగకన్యక కాన్పించుట మున్నగునవి

ఇంద్రియములకు వశమైనవానివలెనే నారాజు విశ్రమించ కుండెను. అంత నా రాజు బంగారువంటి వర్ణము కలిగి 11

పద్మములవలె వికసించిన నేత్రములుకలదై, చంద్ర బింబ మును బోలినముఖము కలదై, ప్రపంచము నాశ్చర్యపరచు లావణ్యముకలదై, నడియౌవనమందున్నదై, బలసిన స్తనములుకలదై 12

రాజహంసవలె నడచుచున్నదై, యౌవనావస్థయందున్నదై పువ్వులను కోయుచున్న

కన్యకను గాంచెను. ఇసుకతిన్నెను నీటితోనిండిన నదియాకర్షించినట్లే రాజుచిత్తము నాయువతి హరించెను. పుష్పములను కోయుచున్న యామె సన్నని నడుము కడుపునందలి మూడు ముడుతలను 14

కుచముల భారముచే వంగుచున్న శరీరము మిక్కిలి యుత్సాహముతో గాంచి యొక్కయడుగైనను యరణ్యమునుండి కదల్చజాలకపోయెను. 15

కిరాతునిచే కొట్టబడిన మృగము కదలజాలనియట్లు మర్మముల ఛేదించు మన్మథ బాణముచే జయింపబడి కదలజాలక 16

సైన్యములనన్నిటిని విడిచి యామెను సమీపించెను. ఆ యువతియు 17

ధనస్సును విడిచియున్న మన్మథునివలె సుందరరూపముగల రాజునుగాంచియా విశాలాక్షి మన్మథబాణాహతయై 18

రాజునందు లగ్నచిత్తయై పుష్పములను కోయజాలక పోయెను. మాటిమాటికి రాజునుగాంచుచు 19

కరేణ పుష్పాపచయం దృగ్భ్యాం రాజావలోకనమ్ ।
కుర్వతీ తన్మనాస్తన్వీ తథా చ స్మరవిభ్రమాన్ ॥ 20

దర్శయన్తీ తథా తన్వీ నాతిక్రాన్తా చ దృక్పథమ్ ।
తతో రాజా సమాగమ్య పృష్టవాన్ మఞ్జుభాషిణీమ్ ।
కులం వృత్తఞ్చ శీలఞ్చ తస్యాః స్వయమనిన్దితమ్ ॥ 21

**రాజా :-**

కా త్వం చరసి కల్యాణి! వనే విగతభీః కథమ్ ।
పితా కో? జననీ కా? వా కుత్ర వా వసతి స్తవ? ॥ 22

పరిగ్రహోఽసి కస్య త్వం న వా పాణిగ్రహస్తవ ।
పాణిగ్రహణకాలోఽయం వర్తతే తవ శోభనే ॥ 23

న చేత్పరిగ్రహోఽన్యస్య వరాఙ్గి! వరయే తదా ।
స్వాయత్తీకర్తుమాత్మానం జీవితఞ్చ త్వమర్హసి ॥ 24

**కన్యకా :-**

ధనఞ్జయాభిధానస్య సర్పరాజస్య ధీమతః
పుత్రీ వసామి పాతాలే లాలితా పితురన్తికే ॥ 25

భోగాన్ మానుషాంశ్చాపి భుఞ్జానా తత్ప్రసాదతః ।
క్రీడన్తీ చ వయస్యాభిః పాతాలే న్యవసం చిరమ్ ॥ 26

పాణిగ్రహణకాలే వై సమ్ప్రాప్తేఽపి పితా మమ।
చిన్తయామాస కో వాస్యాః భవితా సదృశో వరః ॥ 27

పిత్రా నానుమతా చాహం అభిలాషం తవ ప్రభో ।
బన్ధుభిశ్చ తతోఽభీష్టైః నానుమన్తుమిహోత్సహే ॥ 28

పితరం మమ పృచ్ఛస్వ గత్వా పాతాళమఞ్జసా ।
దాస్యత్యనుమతిం నూనం గుణతః శీలతస్తవ ॥ 29

వినయం రక్ష కల్యాణ! కథఞ్చిదపి చానఘ ।
చన్ద్రోదయవివృద్ధోఽబ్ధిః కిం వేలామతిలఙ్ఘతే ॥ 30





చేతితో పూలను కోయుచు కన్నులతో రాజును గాంచుచు యాతనియందు లగ్నమైన చిత్తముకలదై మన్మథ విలాసములను 20

చూపుచు యాతని దృష్టిమార్గమునుండి తొలగక నిలచెను. రాజామెను సమీపించి, ఆమె కులమును, వృత్తిని, శీలమును తెలియగోరి 21

**రాజు :-**

కల్యాణీ! నీవెవతెవు? భయములేక అడవిలో వంటరిగా నెట్లు తిరుగుచుంటివి? నీ తండ్రి యెవరు? నీ తల్లి యెవరు? నీ నివాసమెచ్చట? 22

నీ వెవరిని వివాహము చేసికొంటివి? లేక నీకు వివాహము కాలేదా? నీకిపుడు పెండ్లి వయస్సు కదా! 23

నీ కిదివరలో పెండ్లి కానిచో నేను నిన్ను వివాహము చేసికొందును. నన్ను నా జీవితమును నీ అధీనము చేసికొనుమని యడిగెను. 24

**కన్యక :-**

ఆ మాటలను విని ఆ యువతి "నేను బుద్ధిమంతుడగు ధనంజయుడను సర్పరాజు కూతురును, పాతాళలోకమున నుందును. తండ్రివద్దనేయుందును. 25

నా తండ్రియనుగ్రహమున నే ననేక దివ్యసుఖములను భవించుచు చెలికత్తెలతో నాడుకొనుచు చాలకాలము పాతాళలోకములోనే ఉంటిని. 26

నాకు వివాహవయసు రాగా నా తండ్రి 'నాకు తగిన వరుడెవ్వరా' యని ఆలోచించు చున్నాడు. 27

నేను నా తండ్రితోను, బంధువులతోను, యిష్టులతో విచారింపక నిన్ను అనుమతింపజాలను. 28

నీవు వెంటనే పాతాళమునకేగి నా తండ్రినడిగినచో, నా తండ్రి తప్పక మంచిగుణ వంతుడవు, సదాచార సంపత్తిగల నీకు నన్నిచ్చుట కంగీకరించును. 29

పుణ్యచరితా! పూర్ణచంద్రోదయమునుగాంచి యుప్పొంగి నను సముద్రము తన చెలియకట్ట నతిక్రమించనట్లే నీవును నీ వినయసంపదను వీడవలదని ప్రార్థింప 30

రాజా :-

నా యం వ్యతిక్రమః సుభ్రూః నాధర్మశ్చాత్ర విద్యతే।
గాన్ధర్వోఽయం వివాహోఽపి మునిభిః పరికీర్తితః॥ 31

పరస్పరానురాగేణ సఙ్గతాః రాజకన్యకాః ।
శ్రూయన్తే బహవశ్చాపి న విహాతుమిహార్హసి॥ 32

అయం వివాహో ధర్మ్యశ్చ స్వర్గ్యశ్చ నలినేక్షణే! ।
అస్మిన్నర్థే విశాలాక్షి! ప్రత్యవాయో న విద్యతే ॥ 33

అతస్త్వయ్యనురక్తం మాం కృతార్థయితుమర్హసి ।
జీవితం వా సుఖం వాపి త్వాం విహాయ న రోచతే॥ 34

ఇతి బ్రువతి భూపాలే కన్యా కామవశంవదా ।
లజ్జానతముఖీ భూమిం లిఖన్తీ నఖరేణ సా ॥ 35

వక్తుకామేవ సంరబ్ధా సంహృతా లజ్జయా ముహుః ।
అఙ్గీచకార చోద్వాహం రాజ్ఞా నాగస్య కన్యకా ॥ 36

జోషమాస్థాయ విపులం ముహూర్తం స్మావతిష్ఠతే।
అథనయా సమాగత్య లతామణ్డపసంశ్రితః ॥ 37

అన్వభూత్సురతం తస్యా భూయో రాగవివర్ధనమ్ ।
యామావశేషేఽథ దినే గన్తుకామా కృతత్వరా ॥ 38

ఆమన్త్రయామాస నృపం కథఞ్చిద్విరహాకులా ।
నృపశ్చ దుఃఖితోఽత్యర్థ మాశ్లిష్యాశ్లిష్య భామినీమ్॥ 39

కథఞ్చిదనుమన్తుం వై శశాక గమనం తదా ।
నృపేణానుమతా సాఽథ సఙ్గమశ్రమవిహ్వలా ॥ 40

నిమీలితార్ధనయనా నిర్గతా వరవర్ణినీ ।
తతః పాతాళమావిశ్య గత్వా చ పితురన్తికమ్ ॥ 41

చోళరాజస్య చరితం కథయామాస సర్వతః ।
నాగరాజోఽపి తాం శ్రుత్వా కథితాం కన్యయా కథామ్॥ 42





రాజు :-

సుందరీ! నేనాచరించునది శాస్త్రమర్యాద నతిక్రమించినది గాని, అధర్మముకాని కానేరదు. ఈ గాంధర్వ వివాహమును మునులుగూడ ప్రస్తుతించిరి. 31

ఒకరియందొకరికి కలిగిన యనురాగముచే ననేకమంది రాజకన్యకలు గాంధర్వ విధిచే పరిణయమాడినటుల విను చున్నాము. నీవు నన్ను విడువవలదు. 32

ఈ వివాహము ధర్మ సంగతము, స్వర్గప్రదమేకాని యిందనర్థమేమియును లేదు. 33

కావున నీయందత్యంతానురాగముకల నన్ను కృతార్థుడ నొనరింపుము. నిన్ను విడచి జీవింపజాలను. సుఖింప జాలనని 34

పలుగకనే నాగకన్యక కామపరవశయై సిగ్గుచే తలవంచి కాలిగోటికొనతో నేలపై వ్రాయుచు 35

ఏదియో చెప్పవలెనని యారంభించియు సిగ్గుచే చెప్పజాలక రాజుతో వివాహమునకంగీకరించి 36

మౌనముతో నొక క్షణకాలము నిలచెను. అంత రాజామెతో కూడి పూపొదరిండ్లలోని కేగి 37

సంప్రీతి నభివృద్ధినొందించు మన్మథక్రీడలననుభవించెను. అంతరాత్రి యొకఝాము మాత్రమే మిగిలియుండగా నాగకన్యక వెడలిపోవుతొందరతో 38

రాజును విడవజాలకుండియు నాతని ననుజ్ఞనొసంగుమని కోరెను. రాజును మిక్కిలి దుఃఖించుచు నామెను మరల మరల నాలింగనమొనర్చుకొని 39

యతికష్టముతో నామె కనుజ్ఞనొసంగెను. ఆమె రాజానుమతిని గొని మిక్కిలి యలసినదై 40

కండ్లు సగము మూసికొని బయలుదేరి పాతాళలోకమున కేగి తండ్రిని సమీపించి 41

చోళరాజు చరితమునంతను చెప్పివైచెను. నాగరాజు తన కన్నియచెప్పినదానిని విని 42

ప్రహర్షమతులం లేభే సదృశోఽయమితి బ్రువన్ ।
నిర్గత్య నృపతిశ్చాపి లతామణ్డపసంశ్రయాత్ ॥ 43

భావయన్ విభ్రమాంస్తస్యా జగామ మృగయంశ్చమూమ్॥
పశ్చిమాచలశృఙ్గాగ్రే లమ్బమానే దివాకరే ॥ 44

వ్యలోకత మహారాజః సేనామనుగతాం తదా।
అపరం దిశమాసాద్య హ్యన్వరజ్యత భాస్కరః ॥ 45

బిభ్రతీ కుఙ్కుమారక్తం పయోధరభరం తదా ।
బభౌ సన్ధ్యారుణం వ్యోమ స్ఫురత్తారకమణ్డలమ్ ॥ 46

ప్రవాళరక్తో ముక్తాభిః రఞ్జితో వారిధిర్యథా ।
జగాహే జగదణ్డాన్త స్తిమిరఞ్చ శనైశ్శనైః ॥ 47

హృదయం విషయాసక్తం అవిద్యాతిమిరం తథా ।
స చ సైన్యాన్వితస్తావత్ ప్రయయౌ నిజమాస్పదమ్ ।
స్మారం స్మారం విశాలాక్షీం సురతశ్రమవిహ్వలామ్ ॥ 48

## చోళరాజస్య నాగకన్యాయాం సార్వభౌమలక్షణోపేతసుతోత్పత్తిః

ఆపన్నసత్త్వా దదృశే నాగరాజస్య కన్యకా ।
సర్వలక్షణసమ్పన్నా పితుర్విదధతీ ముదమ్ ॥ 49

తామథా లోక్య దైవజ్ఞా ఇదమూచుర్వచస్తదా ।
అస్యాముత్పద్యతే పుత్రః చక్రవర్తీ మహాద్యుతిః ॥ 50

పృథివీం సాగరోపేతాం సశైలవనకాననామ్ ।
పాలయిష్యతి ధర్మేణ మహేన్ద్రసదృశః ప్రభుః ॥ 51

అథ సా దశమే మాసి పుత్రం ప్రాసూత సున్దరమ్ ।
సర్వలక్షణసమ్పన్నం సార్వభౌమపదోచితమ్ ॥ 52

ఇతి శ్రీబ్రహ్మాణ్డపురాణే తీర్థఖణ్డే భృగునారదసంవాదే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే
చోళరాజసుతోత్పత్తి వర్ణనం నామ సప్తమోఽధ్యాయః





మిక్కిలి సంతసించి నీకు తగిన వరుడు సమకూరెనని సంతసించెను. రాజును పూపొదరింటినుండి బయటకు వచ్చి 43

ఆమె విలాసచేష్టితములనే తలంచుచు తన సేనను వెదకుచు వెడలిపోయెను. సూర్యుడస్తాద్రికి జేరి పిమ్మట 44

తనను వెంబడించిన సేనను గాంచెను. సూర్యుడు పశ్చిమాద్రిని ప్రకాశించెను. 45

ఆకాశము కుంకుమవలె నెఱ్ఱనగు మేఘములను భరించుచు నక్షత్రములు ప్రకాశించుచుండగా సంధ్యాకాంతిచే నెఱ్ఱబారెను. 46

పగడములచే నెఱ్ఱనై, ముత్యములచే తెల్లనిదై ప్రకాశించు సముద్రమువలె నాకాశము కుంకుమవర్ణముగల మేఘము లచే నెరుపురంగును, ముత్యములవంటి నక్షత్రములచే తెల్లగను ప్రకాశించెను. 47

విషయభోగములయందాసక్తిగల మనస్సునజ్ఞాన మావరించునటుల ప్రపంచము నందంతటను మెలమెల్లగా చీకటి వ్యాపించెను. మాటి మాటి కా సంభోగ విరహిత యగు నా నాగకన్యకనే తలంచుచు తన సైన్యముతో రాజు తన నగరమునకేగెను. 48

## చోళరాజునకు నాగకన్యకయందు చక్రవర్తి లక్షణములతో గూడిన పుత్రుడు కలుగుట

నాగకన్యక గర్భమును దాల్చి సకల శుభలక్షణములతో కూడినదై తండ్రికి సంతసము నొనగూర్చుచుండెను. 49

ఆమెను గాంచి జ్యోతిశ్శాస్త్రజ్ఞులు ఈమెకు గొప్ప తేజశ్శాలియై 50

సప్తసముద్రములతోను, పర్వతములతోను, అడవులతో కూడిన భూమిని ధర్మమార్గమున పరిపాలించుచు దేవేంద్రునితో సమానమగు తేజస్సు కలిగిన చక్రవర్తి ఉదయించునని తెలిపిరి. 51

నాగకన్నియ పదియవమాసమున సకల లక్షణోపేతుడై చక్రవర్తియనదగిన చక్రవర్తికి దగిన చక్కని పుత్రుని కనెను. 52

ఇది శ్రీబ్రహ్మాండపురాణమున తీర్థఖండమున భృగుమహర్షి నారదుల సంవాదమున
శ్రీవేంకటాచలమాహాత్మ్యమున చోళరాజునకు పుత్రుడు
కలుగుట యనెడు ఏడవ అధ్యాయము.

# అథ అష్టమోఽధ్యాయః

## చోళరాజసుతస్య పాతాళాత్ స్వపిత్రన్తికే ఆగమనమ్

శ్రీనారదః :-

పుత్రస్య ముఖలావణ్యే పుత్రికాయా ధనఞ్జయః ।
తృప్తిం న విన్దతిస్మాయం ప్రీత్యుత్ఫుల్లేన చక్షుషా॥ 1

వవృధే నాగరాజస్య పరితోషేణ వై శిశుః ।
చన్ద్రమా ఇవ కృష్ణన్య పక్షే సతి దినే దినే ॥ 2

కస్య చిత్త్వథ కాలస్య పోషితో మాతురన్తికే ।
పప్రచ్ఛ మాతరం బాలః 'పితరం దర్శయేతి'హ ॥ 3

తచ్ఛ్రుత్వా పూర్వవృత్తాన్తం సా మాతాఽస్మై న్యవేదయత్।
తదాకర్ణ్య చ బాలోఽయం పునః ప్రపచ్ఛ మాతరమ్॥ 4

పితరం వీక్షితుం శీఘ్రం క్షోణీతలనివాసినమ్ ।
వర్తతే హ్యభిలాషో మే మహాన్ మనసి సంప్రతి ॥ 5

భూలోకగమనే యోగ్యం మార్గమావేదయస్వ మే ।
యేనాహం పితురుత్సఙ్గం గమిష్యామి ముదాన్వితః ॥ 6

ఇతి తస్య వచః శ్రుత్వా ప్రహృష్టా నాగకన్యకా ।
భూలోకగమనే యోగ్యం బిలఞ్చాదర్శయత్తదా ॥ 7

సోఽపి తేనైవ మార్గేణ ప్రాప్యాఽశు ధరణీతలమ్ ।
చోళరాజముపాగమ్య వవన్దే పాదయోస్తదా ॥ 8

పప్రచ్ఛ ప్రణతం భూమౌ 'కస్త్వమ్' ఇత్యవనీపతిః ।
పృష్టః ప్రాహ స బాలోఽయం వృత్తాన్తమఖిలం మునే!॥ 9

వృత్తాన్తమఖిలం రాజా శ్రుత్వా తు తదుదీరితమ్ ।
గ్రహణే బాలకస్యాస్య సంశయం పరమం యయౌ ॥ 10





# ఎనిమిదవ అధ్యాయము

## చోళరాజ పుత్రుడు తన తండ్రివద్దకు వచ్చుట

నారదుడు :-

ధనంజయుడను పేరుగల నాగరాజు తన పుత్రికకు కలిగిన పుత్రుని ముఖ సౌందర్యమును గాంచి ఆనందవికసితనేత్రుడై తృప్తినందజాలకయుండెను. 1

ఆ బాలుడట్లు శుక్లపక్ష చంద్రునివలె నాగరాజుని సంతోషాతిశయముచే దినదిన ప్రవర్ధమానుడాయెను. 2

కొంతకాలము గడచిన పిమ్మట బాలుడు తన తల్లిచెంతకు జేరి తండ్రిని జూపుమని యడిగెను. 3

ఆమె తన వృత్తాంతమునంతను తెలుపగా మరల నాబాలుడు తల్లితో 4

అమ్మా! భూలోకనివాసియగు తండ్రిని త్వరలో గాంచవలెనని నాకు మనస్సులో మిక్కుటమగు కుతూహలము కలుగుచున్నది. 5

నేను సంతసమున నాతండ్రియొడిని జేరుటకై భూలోకమునకేగు మార్గమును నాకుతెలుపుమని యడిగెను. 6

తల్లి సంతసించి భూలోకమునకు వెళ్ళుటకు తగిన సొరంగము నా బాలునకు జూపెను. 7

ఆ బాలుడా సొరంగమార్గమున భూలోకమునకేగి చోళరాజును సమీపించి యాతని పాదములకు మ్రొక్క 8

రాజు 'నీవెడవ'ని యడుగగా తన వృత్తాంతమునంతను వివరించెను. 9

రాజా వృత్తాంతమునంతను వినినను బాలుని తన పుత్రునిగా స్వీకరించుటకు సంశయించుచు 10

సంశయావిష్టచిత్తోऽయం జోషమాస్థాయ భూపతిః ।
ముహూర్తమివ భూయోऽపి తమేవాలోకయన్ స్థితః॥ 11

### చోళరాజసుతస్య అశరీర్యుక్త్యా పితృకృతరాజ్యాభిషేకక్రమః

తతశ్చాకాశగా వాణీ నృపం సంశయితం ముహుః ।
ఆశ్వాసయన్తీ వచనైః ఉచ్చచార న వీక్షితా ॥ 12

మా విచారయ రాజేన్ద్ర పుత్రోऽయం తేన సంశయః।
చక్రవర్తీ మహారాజో భవిష్యత్యసమో భువి ॥ 13

అతీవ విష్ణుభక్తశ్చ భవిష్యతి మహామతిః ।
శేషాద్రౌ చ స్వయం వ్యక్తం విష్ణుమభ్యర్చయిష్యతి ॥ 14

ప్రీతశ్చాపి మహాదేవో హ్యర్చాభావమతిక్రమన్ ।
సల్లాపం తేన సుచిరం కరిష్యతి దినే దినే ॥ 15

అభిషేచయ రాజేన్ద్ర పుత్రం రాజ్యేऽవిచారతః ।
ఇతి రాజా సమాకర్ణ్య నానృతం సురభాషితమ్ ॥ 16

శ్రద్ధధే పుత్రమిత్యేనం జయన్తం వాసవో యథా ।
తతో రాజా సమాగమ్య సంవృత్తో యత్ర సఙ్గమః ॥ 17

ఆత్మనస్తస్య మాతుశ్చ తం దేశం సుమనోరమమ్ ।
తత్ర నిర్మాయ విపులం పురం పుత్రస్య నామతః ॥ 18

తత్రాభ్యషేచయచ్చైనం ఆధిరాజ్యే సమాగతః ।
తతః స చక్రవర్తీతి ప్రథితో భువి పార్థివః ।
శశాస పృథివీం కృత్స్నాం సముద్రవసనాన్వితామ్ ॥ 19

### చక్రవర్తినం ప్రతి గోపాలనివేదిత వేఙ్కటాచల వల్మీకోదన్తః

తతః కదాచిత్ గోపాలాః తదాజ్ఞాపరిపాలకాః ।
సమాగమ్య మహీపాలం ఇదం వచనమబ్రువన్ ॥ 20





క్షణకాలము మౌనమువహించి ఆ బాలునివంక జూచుచు నిలచియుండెను. 11

### చోళరాజపుత్రున కాకాశవాణి చెప్పగా రాజు రాజ్యాభిషేకమునొనరించుట

అట్లు సంశయించుచున్న రాజును పరోక్షముగా నూరడించుచు నాకాశవాణి కాన్పించకనే 12

రాజా! సంశయింపకుము. ఈ బాలుడు నీ పుత్రుడే. ఈతడు చక్రవర్తియై భూలోకమున సాటిలేనివాడగును. 13

బుద్ధిమంతుడై శ్రీమన్నారాయణ చరణారవిందముల యందు భక్తికలిగియుండును. శేషాచలమున స్వయముగా వెలసిన శ్రీమన్నారాయణునిపూజించును. 14

భగవంతుడు విగ్రహమునుండి మౌనము వహించుటను మాని యాతనితో ప్రతిదినము మాటలాడుచుండును. 15

రాజా! నీవు సంశయింపక నీ బాలుని రాజ్యాభిషిక్తు నొనరింపు'మని పలికెను. రాజా మాటలను విని దేవవాక్యసత్యము కాజాలదని 16

ఇంద్రుడు జయంతుని పుత్రునిగా స్వీకరించినటులనే యా బాలుని తన పుత్రునిగా స్వీకరించి 17

తాను నాగకన్యకతో పరిచయమొనరించుకొనిన మనోహర ప్రదేశమున పుత్రుని పేరుతో నొక పెద్దపట్టణమును నిర్మింపజేసి 18

అచ్చట నీ బాలునికి రాజ్యాభిషేకము నొనరించెను. అనంతరమా బాలుడు 'చక్రవర్తి' యనిభూలోకమున ప్రసిద్ధి నొంది సముద్రమే వస్త్రముగా గల భూమినంతను పరిపాలించెను. 19

### చక్రవర్తితో గోపబాలురు శ్రీ వేంకటాచలమునందలి పుట్టనుగూర్చి తెలుపుట

అంతనొకప్పుడు చక్రవర్తి యాజ్ఞాపాలకులగు గోపబాలకులు వచ్చి రాజుతో 20

గోపాలాః :-

“శేషాచలే వయం రాజన్ విహరామో గవాం వ్రజాత్।
క్షీరం నిదేశాద్దేవస్య భాణ్డేషు నిహితం సదా ॥ 21

తదానయనకాలే వై దృశ్యతే మహదద్భుతమ్ ।
వివృద్ధం తత్ర వల్మీక మేకం వసతి భూధరే ॥ 22

ఆగచ్ఛామో హి మార్గేణ వయం తేన మహీపతే ।
ఆదాయ భాణ్డం క్షీరాణాం సర్వం తత్ర హి భజ్యతే ॥ 23

సావధానా అపి వయం న పశ్యామోఽత్ర కారణమ్।
విచారయ మహీపాల కిమేతదితి సంప్రతి ॥ 24

రాజా దైవికమేవేతి స నిశ్చిత్య సువిస్మితః ।
సాయం ధ్యాయన్ హృషీకేశం తద్గతేనాన్తరాత్మనా ॥ 25

శుచిర్భూతశ్చ సుష్వాప యతవాక్కాయమానసః ।
దదర్శ స్వప్నమేకఞ్చ నృపస్తస్మిన్నిశాన్తరే ॥ 26

## చక్రవర్తినో భగవత్ప్రకాశిత స్వప్నదర్శనమ్

ప్రాతరుత్థాయ విధివత్ సన్ధ్యామన్వాస భూపతిః ।
ఆహూయ మన్త్రిప్రవరాన్ ఇదం వచనమబ్రవీత్ ॥ 27

రాజా :-

మన్త్రిణః శృణుతాస్యాం వై నిశాయాం స్వప్నమద్భుతమ్।
అదృష్టపూర్వఞ్చాన్యేన గుహ్యాద్గుహ్యతరం మహత్ ॥ 28

కాలమేఘనిభః కశ్చిత్ అతిసున్దరమూర్తిమాన్ ।
అద్భుతః పురుషో దృష్టః పుణ్డరీకాయతేక్షణః ॥ 29

అపృచ్ఛం పురుషం చాహం కుత్రత్యః కో భవానితి
కిమర్థం చాగతోఽస్యద్య తవ కిం కరవాణ్యహమ్ ॥ 30







గోపాలాః :-

రాజా! మేము శేషాచలమున సంచరించుచు గోవులనుండి పాలను పిండి యా పాలను తమ యాజ్ఞచే కుండలలో నుంచి భద్రపరచుచు 21

తమ వద్దకు తెచ్చునపుడొక మహాశ్చర్యము జరుగుచున్నది. ఆ శేషాద్రియందొక పెద్ద పుట్టగలదు. 22

మేము పాలకుండలనన్నిటిని తీసికొని ఆ మార్గమున వచ్చు నపుడా పుట్టయొద్ద ఆ కుండలన్నియు బ్రద్ధలగుచున్నవి. 23

మేమెంత జాగరూకులమై గాంచినను కారణమును తెలియ జాలకున్నాము. రాజా! నీ విద్దానికి కారణము విచారించు మని విన్నవించిరి. 24

రాజు ఇదియంతయు దైవనిర్మితమేయని నిశ్చయించుకొని యాశ్చర్యమును చెందుచు, భగవంతునియందే మనస్సు నిలిపి యాతనినే ధ్యానించుచు సాయం సమయమున 25

స్నానసంధ్యాదుల నొనర్చి శుచియై త్రికరణములను (మనస్సు,వాక్కు,శరీరము) నియమించుకొని నిద్రించి తెల్లవారుఝామున నొక కలనుగాంచెను. 26

## చక్రవర్తికి భగవంతుడు కలలో తనను చూపించుట

తెల్లవారిన పిమ్మట రాజు శాస్త్రోక్తప్రకారముగా సంధ్యా వందనాది కృత్యముల నిర్వర్తించి మంత్రివర్యులను పిలిచి యిట్లు చెప్పెను. 27

రాజు :-

మంత్రులారా! ఈ రాత్రి నేనొక యద్భుతమగు కలనుగాంచితిని. అది మున్నెవ్వరును గాంచియుండరు. పరమరహస్యమైనది. వినుడు. 28

నీలమేఘశ్యాముడై మిక్కిలి సుందరవిగ్రహుడై ఆశ్చర్య భూతుడై పద్మములవలె విశాలనేత్రుడగు పురుషునిగాంచి 29

నే నాతనికి ‘అయ్యా! నీవెవరవు? ఎచ్చటివాడవు? నీవెంద కిచ్చటికి వచ్చితివి? నీకు నే నేముపకారమొనరింతు’నని 30

ఇతి పృష్టో మయా ప్రాహ దేవేన్ద్రగిరివాసినా ।
ప్రేషితోఽహం నరవ్యాఘ్ర శ్రీనివాసేన ధీమతా ॥ 31

అహం వసామి శేషాద్రేః సదా తస్యాన్తికే ముదా ।
శ్రీవేఙ్కటగిరేరస్య ప్రభావస్తు మహాద్భుతమ్ ॥ 32

నివేదయేతి దేవేన ప్రేషితోఽస్మి తవాన్తికమ్ ।
శిలోచ్చయేఽత్ర వై శఙ్ఖ చక్రావనతహస్తకః ॥ 33

శ్రీభూమిసహితో నిత్యం విహరన్ రాజతేతరామ్ ।
అద్రేర్దక్షిణతస్తస్య రాజధానీ విరాజతే ॥ 34

గజవాజిరథోపేతా సర్వాద్భుతమయీ సదా ।
తస్మిన్ గిరౌ త్రయస్త్రింశ త్కోటిసఙ్ఖ్యాశ్చ దేవతాః ॥ 35

సర్వే మహర్షయశ్చాపి సిద్ధాయోగివరా స్తథా ।
వసన్తి సర్వతీర్థాని తస్మిన్ గిరవరే శుభే ॥ 36

అణిమా మహిమా చైవ గరిమా లఘిమా తథా ।
ప్రాప్తిః ప్రాకామ్యమీశిత్వం వశిత్వం చాష్టభూతయః ॥ 37

తస్యాద్రేః పూర్వభాగే వై చరన్తి విపులం తపః ।
పూర్వస్యాం దిశి తస్యాద్రేః 'కాలహస్తీ'తి విశ్రుతమ్ ॥ 38

పురే తస్మిన్ మహాదేవో వసతి స్వయమాదరాత్ ।
కాలహస్త్యుత్తరే భాగే సువర్ణముఖరీనదీ ॥ 39

సర్వపాపప్రశమనీ దృశ్యతే మునిసేవితా ।
శుకాదయో మునివరాః తస్యాస్తీరే యతేన్ద్రియాః ॥ 40

శేషశైలేశముద్దిశ్య తపస్తప్యన్తి దారుణమ్ ।
తస్యాద్రేః పరితః సప్త యోజనాన్తః స్థితా జనాః ॥ 41

సర్వపాపవినిర్ముక్తా విష్ణులోకం ప్రయాన్తి వై ।
అష్టార్ణం మనురాజం తం జప్త్వా తు కిముత ప్రభో ॥ 42





యడిగితిని. అతడునాతో రాజా! దేవేంద్ర పర్వతమున నివసించుచున్న బుద్ధిమంతుడగు శ్రీనివాసునిచే నేను పంపబడితిని. 31

నే నెల్లపుడును శేషాచల సమీపమున నివసింతును. ఈ వేంకటాచల మహాత్మ్యమత్యద్భుతమైనది. 32

భగవంతుడు నన్నొక వార్తను నీకెఱింగింపుమని పంపియున్నాడు. అది యెద్దియనిన 'రాజా నేనీ రాళ్ళలో శంఖచక్రముల ధరించి 33

శ్రీ భూదేవులతో కూడి విహరించుచు ప్రకాశించుచున్నాను. ఆ పర్వతమునకు దక్షిణమున 34

ఏనుగులు, గుఱ్ఱములు, రథములతోకూడి సకలాశ్చర్యకరమైన రాజధాని కలదు, ఆ పర్వతమున ముప్పదిమూడు కోట్ల దేవతలును 35

మహర్షులందరును, సిద్ధులును, యోగీంద్రులును, సకల పుణ్యతీర్థములు విరాజిల్లుచున్నవి. 36

'అణిమా, మహిమా, గరిమా, లఘిమా, ప్రాప్తి, ప్రాకామ్యము, ఈశత్వము, వశిత్వ'మను నెనిమిది సిద్ధులును 37

ఆ పర్వతమునకు తూర్పుదిశలో గొప్ప తపము నాచరించుచుండును. ఆ పర్వతమునకు తూర్పు దిక్కున 'కాళహస్తి' యను పట్టణము ప్రసిద్ధిగాంచియున్నది. 38

ఆ పట్టణమున నీశ్వరుడాదరముతో నివసించుచున్నాడు. కాళహస్తి కుత్తరదిక్కున సువర్ణముఖరీనది 39

పాపములన్నిటినిపోగొట్టుచు, మునులచే సేవింపబడుచు విరాజిల్లుచున్నది. శుకమహర్షి మొదలగు యోగీంద్రులా సరస్తీరమున నింద్రియములను జయించి 40

శ్రీ శ్రీనివాసునిగూర్చి ఘోరతపము నాచరించుచున్నారు. ఆ పర్వతము చుట్టును ఏడు యోజనముల దూరములో నున్న జనులందరును 41

సకల పాపములను వీడి విష్ణులోకమునందుదురు. ఇక నా పర్వతమున నష్టాక్షరీ మంత్రమునుజపించువారి యదృష్టమును వర్ణింపతరమగునా? 42

తం ద్రష్టుం దేవదేవేశం ద్రష్టుం సద్మ చ శోభనమ్ ।
ఏహి శేషాచలం శీఘ్రం ఇత్థమాహూతవాన్ సమామ్॥ 43

అథ తేనైవ పుంసాఽహం శేషాచలముపాగమమ్ ।
వ్యోమాన్తర్వితతోదార శృఙ్గాన్తః స్తమ్భితద్రుమమ్ ॥ 44

తత్ర గత్వా స పురుషో జ్వలత్కాఞ్చనశోభితమ్ ।
దివ్యం ప్రదర్శయామాస విమానం రత్నశోభితమ్ ॥ 45

స్వయమన్తర్దధే సోఽయం పశ్యతో మమ పూరుషః ।
అన్తర్దధే విమానఞ్చ తస్మిన్నేవ క్షణాన్తరే ॥ 46

ఇతి స్వప్నో మయా దృష్టోహ్యద్భుతో రోమహర్షణః ।
అదృష్టపూర్వశ్చాన్యేన కిమేతదితి చిన్త్యతామ్ ॥ 47

మన్త్రిణః:-
దేవేన త్వయి కారుణ్యాత్ దర్శితం రాజసత్తమ!।
స వల్మీకస్థాన ఏవ దేవస్తిష్ఠత్యసంశయమ్ ॥ 48

క్షీరభాణ్డఞ్చ గోపాలా భగ్నమావేదయంస్తవ ।
గోపాలైః యత్సమాదిష్టం వల్మీకస్థానముత్తమమ్ ।
తత్ర క్షీరాభిషేకేణ దేవో వ్యక్తిం గమిష్యతి ॥ 49

### నృపనికటం ప్రతి శేషాచలోదన్త జ్ఞాపనాయ శబరాగమనమ్

ఇతి సఞ్చిన్త్యమానే వై శబరః కశ్చిదాయయౌ ।
కాలమేఘనిభో ధన్వీ ఖడ్గతూణీరభూషితః ॥ 50

బర్హిపిఞ్ఛాన్వితశిరా లతాపల్లవభూషితః ।
తూర్ణమాగత్య రాజానం ప్రణమ్య శిరసా తతః ॥ 51

వ్యజిజ్ఞపచ్చ రాజానం ప్రణతః ప్రాఞ్జలిః స్థితః ।
స్వామిన్ వసామి శేషాద్రౌ ప్రియఙ్గుకృషిమాచరన్ ॥ 52





అట్టి శ్రీ శ్రీనివాసుని సేవించుటకును, ఆ శేషాద్రిని గాంచుటకును నన్ను రమ్మని యా పురుషుడు పిలచెను. 43

నేనాపురుషునితో నాకాశమువరకు వ్యాపించిన పెద్ద శిఖరములో నిలచిన చెట్లుగల శేషాద్రికేగితిని 44

అచ్చట నా పురుషుడు ప్రకాశించుచున్న బంగారముతో సుందరమైరత్నములతో నలంకరింపబడిన దివ్య విమానమును నాకు చూపి 45

నేను చూచుచుండగనే తానంతర్ధానము నందెను. ఆ క్షణములోనే విమానముగూడ మాయమయ్యెను. 46

ఇట్టి ఒడలు గగుర్పొడుచు నాశ్చర్యకరమును మున్నెవరును గాంచని కలనుగంటిని. దీనికి ఫలితమును మీరు విచారించుడని పలికెను. 47

మంత్రులు :-
ఆస్వప్నమును విని మంత్రులు 'ఓ! రాజేంద్రా! మీయందనుగ్రహము వలనభగవంతుడే మీకిద్దానిని చూపియున్నాడు. ఆ పుట్టలోనే భగవంతుడుండుట నిశ్చయము. 48

గోపబాలుర పాలకడవలు బ్రద్దలయినవని చెప్పియున్న పుట్టలో పాలనభిషేకించుట వలన భగవంతుడు ప్రత్యక్షమగు' నని 49

### శేషాద్రి వృత్తాంతమును తెలియపరచుటకై శబరుడు రాజునొద్దకు వచ్చుట

ఇట్లు ఆలోచించుచున్నంతలో కాలమేఘమువలె నల్లని రంగుకలిగి ధనుర్బాణములను, ఖడ్గమును ధరించి 50

నెమలి పింఛమును శిరముననలంకరించుకొని, తీగెలతోను చిగురులతో నలంకరించుకొనిన బోయవాడొకడు రాజు నొద్దకు శీఘ్రముగానరుదెంచి యాతనికి శిరస్సుతో నమస్కరించి 51

చేతులుజోడించి యిట్లు విన్నవించెను. "ప్రభూ! నేను కొఱ్ఱలను పండించుకొనుచు శేషాచలమున నివసించుచున్నాను. 52

తేన జీవామి సతతం సపుత్రః సహబాన్ధవః ।
కశ్చిచ్ఛ్వేతో వరాహో వై తత్రాఽఽగత్య దినే దినే ॥ 53

ప్రియఙ్గుం భక్షయత్యేవ నిశ్శేషం మిషతాఞ్చ నః ।
తదర్థం రక్షణే తస్య నియుజ్య మమ పుత్రకమ్ ॥ 54

ప్రియం ప్రియఙ్గుం దేవాయ నివేదయితుముద్యతః।
మధ్వర్థమగమం సోఽహం సుదూరం త్రత పర్వతే॥ 55

తస్మిన్నవసరే పుత్రః ప్రియఙ్గుం లోలుపః కరే ।
సమ్మర్ద్య భక్షయిత్వాఽఽస్తే తదపశ్యం సమాగతః ॥ 56

దేవానివేదితే ప్రీతిః మమ నాసీత్ కదాచన ।
తతః కృద్ధో రుదన్తం వై పుత్రం హన్తుం సముద్యతః ॥ 57

తదా హ్యాకాశగా వాణి మామవోచత్ సుదారుణమ్ ।
"మా వధీః పుత్రమేనం వై ప్రియఙ్గుమనివేదితమ్ ॥ 58

దేవః స్వీకృతవానేవ త్వద్వృత్తేనైవ తోషితః ।
చక్రవర్తిసమీపఞ్చ గత్వా స్వప్నఞ్చ దర్శితమ్ ॥ 59

అభిజ్ఞానతయా చోక్త్వా తమాగచ్ఛేతి వై వద" ।
ఇతి తేన సమాఖ్యాతం వాచా వ్యోమగయా తదా॥ 60

వచః శ్రుత్వా విచార్యాథ "కిమేత"దితి మన్త్రిభిః ।
రాజాఽథ గోపవాక్యఞ్చ స్వప్నం శబరభాషితమ్ ॥ 61

ఏకీకృత్య సహానేన నిర్యయౌ శబరేణ సః ।
ఆదిశ్య మన్త్రిణశ్చైవ గోసహస్రభవం భువి ।
క్షీరమానయతేత్యేతత్ శేషచలతటం యయౌ ॥ 62

ఇతి శ్రీబ్రహ్మాణ్డపురాణే తీర్థఖణ్డే భృగునారదసంవాదే
శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే చోళరాజస్వప్నవృత్తాన్తవర్ణనం
నామ అష్టమోఽధ్యాయః





నేను పుత్రునితోను, బంధువుతోను కొఱ్ఱధాన్యమును పండించుకొనియే జీవించు చున్నాను. ప్రతిదినమును ఒక తెల్లని సూకరమువచ్చి 53

మేమందరమచటనుండగనే ధాన్యమునంతను తినివేయుచున్నది. కావున దానిని కాపాడుటకై నా పుత్రునచట నియోగించి 54

తేనెతో కలిపి కొఱ్ఱలను భగవంతునకు నివేదన చేయుటకై నా పర్వతమున తేనె తెచ్చుటకై చాలదూరమేగితిని. 55

నేను మరలివచ్చునప్పటికి నా పుత్రుడు కొఱ్ఱలయందాశ కలిగి వాటిని చేతిలోవేసి నలిపి తినుచుండగా జూచితిని. 56

భగవంతునకు నైవేద్యమొనరింపని వస్తువునందు నాకెన్నడును ప్రీతియుండబోదు. కావున నేను కోపముతో బాలుడేడ్చుచున్నను వానిని చంపబూనితిని. 57

అంత నాకాశవాణి ఘోరకృత్యము నొనరింపబోవు నన్ను గూర్చి "కొఱ్ఱలను నివేదింపలేదని నీ పుత్రుని చంపవలదు. 58

భగవంతునియందు నీకుగల దృఢమగు భక్తికి సంతసించి యాతడా కొఱ్ఱలనారగించి యేయున్నాడు. చక్రవర్తి వద్దకేగి స్వప్నమున భగవంతుడాతనికి ప్రత్యక్షమాయెను. 59

నీవాతని వద్దకేగి యాతనికీ గుర్తును చెప్పి జ్ఞాపకమును చేసి యాతని నా పర్వతమువద్దకు రమ్మని" తెలుపుమని భగవంతుడాకాశవాణి రూపమున తెలిపిన తెలిపితినని శబరుడు పలికినంతనే 60

విని 'ఇదియేమి'? యని మంత్రులతో నాలోచించి గొల్లల మాటలను, తన స్వప్నమును, శబరుని మాటలను 61

సమకూర్చుకొని మంత్రులకు భూలోకమునగల వేలకొలది గోవుల పాలను గొనుతెండని యాజ్ఞాపించి తాను శబరునితో శేషాద్రికేగెను. 62

ఇది శ్రీ బ్రహ్మాండపురాణమున తీర్థఖండమున భృగు నారదుల సంవాదమున
శ్రీవేంకటాచల మాహాత్మ్యమున చోళరాజు స్వప్నవృత్తాంతమును తెలుపుట
యనెడి ఎనిమిదవ అధ్యాయము

# అథ నవమోఽధ్యాయః

## చక్రవర్తినః శబరేణ సహ వరాహదర్శనార్థం శేషాచలగమనమ్

నారదః :-

నిర్గత్య రాజా శబరేణ సార్ధం ప్రియం ప్రియఙ్గుం ప్రతి భక్షయన్తమ్ ।
శ్వేతం వరాహం శబరోపదిష్టం దివ్యం విమానఞ్చ దిదృక్షురత్ర ॥ 1

విలోకయన్ శ్వేతవరాహమేకం ప్రియఙ్గుసస్యం కిల భక్షయన్తమ్ ।
గర్జన్తమాయాన్తమితస్తతోఽపి ఘోణారవం భీమపరాక్రమఞ్చ ॥ 2

దివ్యం విమానఞ్చ దదర్శ తత్ర నృపస్తదా రత్నవిభూషితం తత్ ।
అనేక సాహస్రరవిప్రకాశం స్వప్నేఽద్భుతం దృష్టమదృష్టపూర్వమ్ ॥ 3

తతో వరాహ స్సహసా ప్రియఙ్గుం వ్యాధస్య దృష్టః తమథోపభుజ్య ।
దృగ్గోచరం తస్య సమీపజాతం వల్మీకమేష ప్రవివేశ భూయః ॥ 4

తద్విమానఞ్చ దదర్శన భూయః తస్మిన్ క్షణే విస్మితచిత్త ఏషః ।
పప్రచ్ఛ తం శాబరమేవ తస్య 'హేతుం వద'స్వేతి స రాజపుత్రః ॥ 5

## చక్రవర్తి కృతక్షీరాభిషేకేణ వల్మీకాత్ శ్రీనివాసావిర్భావః

స శాబరస్తస్య చ తేన హేతుం తత్త్వేన పృష్టః స జగాద తస్మై ।
అయం వరాహో న వరాహమాత్రం దేవః స్వయం యో ధరణీం బభార॥ 6

ఇదం విమానఞ్చ తదీయమేవ దివ్యం త్వయా దృష్టమదృష్టపూర్వమ్ ।
వాసోఽస్య వల్మీకమిదం మహాత్మన్ మహత్తరం నూనమితస్తు హేతోః ॥ 7

వల్మీకతోఽస్మాచ్చ వినిర్గతోఽసౌ భూయోఽపి తత్రైవ విలీన ఆస్తే ।
అతోఽత్ర రాజన్ నిశితైః ఖనిత్రైః వల్మీకమేతత్ ప్రవిదార్య సద్యః ॥ 8





# తొమ్మిదవ అధ్యాయము

## చక్రవర్తి శబరునితో వరాహమును చూడవలెనని శేషాద్రికేగుట

నారదుడు:-

భృగుమహర్షీ! రాజు ప్రియమగు కొఱ్ఱధాన్యమును తినివేయుచున్నదని శబరుడు తెలిపిన శ్వేతవరాహమును, తనకలలో కనుపించిన దివ్యవిమానమును గాంచవలెనను 1

కుతూహలముతో బోయవానిని వెంబడించి బయలుదేరి శేషాద్రికేగి కొఱ్ఱచేనును తినివేయుచు, గర్జించుచు, నిటునటుతిరుగుచు ముక్కుతో గాలిని గట్టిగా వదలుచు గొప్ప పరాక్రమము కలిగిన శ్వేతవరాహమును 2

రత్నములచే నలంకరింపబడి, పెక్కువేల సూర్యులతో సమానమగు కాంతిగలిగి స్వప్నమున నాశ్చర్యకరమై కనుపించినదియు మున్నెన్నడు కననిదియునగు దివ్యవిమానమును దర్శించెను. 3

ఆ శ్వేతవరాహము వెంటనే ఆ వ్యాధుని కొఱ్ఱలనుభుజించి మిక్కిలి సంతసించినదై బోయవాని కంటికి కనుపించుచు వెంటనే దగ్గరలోనున్న పుట్టలో మరల ప్రవేశించెను. 4

రాజపుత్రుడా విమానమును, శ్వేతవరాహమును గాంచి ఆశ్చర్యచకితమానసుడై బోయవానితో దీనికికారణమేమి యని ప్రశ్నించెను. 5

## చక్రవర్తి పాలతో నభిషేకమొనర్చినంతనే పుట్టనుండి శ్రీనివాసుడవతరించుట

ఆ మాటలకా శబరుడు "అయ్యా! ఈ వరాహము సాధారణమగు వరాహమువలె కాక భూమినుద్ధరించుటకై వరాహరూపమును దాల్చిన శ్రీమన్నారాయణుడే. 6

నీవు మున్నెన్నడును దర్శింపనిదియునిపుడు గాంచుచున్నదియునగు దివ్య విమానమా భగవంతునిదే. ఈ కారణము వలన నీ భగవంతునికి నివాసస్థానమగు నీ పుట్టయు చాలా గొప్పది. 7

వరాహ మీ పుట్టనుండియే బయటకువచ్చి మరల నా పుట్టయందే దాగియున్నది. కావున రాజా! నీవు వాడియగు గడ్డపారతో వెంటనే యీ పుట్టను త్రవ్వించి 8

విలోక్యతాం నూనమిహైవ దేవో వసిష్యతీ తి ప్రతిభాతి మేఽద్య ।
శ్రుత్వా చ తత్ శాబరవాక్య మేష వల్మీక మేతత్ న బిభేద భీతః ॥ 9

అథాభ్యషిఞ్చత్ స తమేవ భక్త్యా గోపాహృతైః క్షీరఘటైరనేకైః ।
స తత్ర వాచాం మనసామభూమిం దదర్శ రత్నోజ్జ్వలమద్భుతఞ్చ ।
దివ్యం విమానోత్త మాశుదృష్ట్వా హృష్టశ్చ మూర్ధ్నా ప్రణనామభూయః ॥ 10

తన్మధ్యేఽసౌ నీలజీమూతకల్పం పాద్మాఽవాసం సంశ్రితత్రాణహేతుమ్।
శ్రీవత్సాఙ్కం పుణ్డరీకాయతాక్షం శఙ్ఖం చక్రం ధారయన్తం కరాభ్యామ్ ॥ 11

దాతారం తం పాణినా వై వరాణాం అన్యేనాఙ్కం బిభ్రతం భ్రాజమానమ్ ।
పీతం వస్త్రం బిభ్రతం రాజమానం కోటీరాన్తఃప్రోతరత్నోపశోభమ్ ।
శాన్తాకారం శాశ్వతం శ్రీనివాసం సేవ్యం దేవైః వాసుదేవం దదర్శ ॥ 12

స రాజపుత్రో దృష్ట్వాఽథ దేవేశం భక్తవత్సలమ్ ।
ప్రాదుర్భూతం ప్రణమ్యైనం తుష్టావ స్తుతిభిః స్వయమ్॥ 13

## చక్రవర్తికృత శ్రీనివాసస్తుతిః

రాజా:-

బ్రహ్మే రుద్రో వసవో యే చ సాధ్యాః విశ్వేదేవా మరుతః సప్త పూర్వే ।
ఏతే చాన్యే దేవముఖ్యా నియోగం పశ్యన్తస్తే విష్టపాన్ వర్తయన్తే ॥ 14

నాకారం వా రూపమత్యద్భుతం తే పశ్యన్త్యేతే యోగిముఖ్యాః పురాణాః ।
ఇత్థం భూతే మాదృశాఽనుగ్రహార్థం ప్రత్యక్షం తే రూపమేతద్బభూవ ॥ 15

హోతవ్యం త్వం పావకాన్తస్తు హోత్రం హోతా చ త్వం పావకో పి త్వమేవ ।
ఉద్దేశస్త్వం సిద్ధిరస్య త్వమేవ త్వత్తః కిఞ్చిన్నాన్యదత్రాస్తి దేవ॥ 16





చూచిన తప్పక యిందు భగవంతుడు నివసించియుండునని నాకు తోచుచున్నదని తెలిపినంతనే బోయవాని మాటలను వినియు పుట్టను త్రవ్విన నేమి ముప్పువాటిల్లునో యను 9

భయముతో రాజు పుట్టను త్రవ్వలేదు. మరియు గొల్లలు గొనితెచ్చినయనేక పాలకుండలతో నా పుట్టకభిషేకమొనర్చి నంతనే రత్నజటితమై ప్రకాశించునద్భుత మగు విమాన రాజమును గాంచి 10

దాని మధ్యమున నీలమేఘశ్యాముడును, లక్ష్మికి నివాసమైనవాడును, శ్రీవత్సమను పుట్టుమచ్చకలవాడును, పద్మమువలె విశాలమగు నేత్రములు కలవాడును, రెండుచేతులలో శంఖచక్రముల ధరించినవాడును 11

ఒకచేతితో వరములనొసంగుదునని అభయమును చూపు వాడును, మరియొక చేతిని తొడపైనుంచుకొని, చక్కని పీతాంబరమునుధరించి, కిరీటమందు గ్రుచ్చబడిన రత్నము లచే ప్రకాశించువాడును, మందస్మితవదనారవిందుడును, అవ్యయుడును, దేవతలచే సేవింపబడువాడును 12

దేవాధిదేవుడును, భక్తుల దోషములనైనను గుణములుగా స్వీకరించు స్వభావము కలవాడునునై యవతరించిన శ్రీనివాసుని సందర్శించి సంతసించి మాటి మాటికి సాష్టాంగముగ నమస్కరించి ఇట్లు స్తుతించెను. 13

## చక్రవర్తి శ్రీనివాసుని స్తోత్రముచేయుట

రాజు :-

దేవా! బ్రహ్మ, రుద్ర, వసు, సాధ్య (దేవతాగణ విశేషము) విశ్వేదేవులును, సప్త మరుత్తులును, ఇతర దేవవరులును నీ యాజ్ఞానుసారము ముల్లోకములను నడుపుచున్నారు. 14

నీ సాధారణరూపమునుగాని, యీ యద్భుతరూపమును గాని సనాతనయోగీంద్రు లైనను దర్శింపజాలరు. అట్టి నీవు మాబోంట్ల ననుగ్రహించుటకై యిట్టి రూపమును దర్శనమొసంగితివి. 15

అగ్నిముఖముగ హోమము నర్పింపతగినవాడవు నీవే. హోమము చేయువాడవు నీవే. అగ్నిహోత్రుడవు నీవే. ఆ యజ్ఞముచే పిలువబడువాడవునీవే. యజ్ఞఫలము నీవే. నీకంటె నుత్కృష్టమైనదెద్దియును లేదు. 16

సదైవైకస్త్వం పరం బ్రహ్మ పూర్వం యస్మాన్నాన్యం ప్రాహురేతత్ప్రపఞ్చమ్ ।
యత్సఙ్కల్పాత్ ప్రాకృతః సర్వ ఆదౌ యచ్చాన్తఃస్థం శాసి సర్వాత్మనేమమ్ ॥17

న బ్రహ్మోఽసీత్ పూర్వమీశో న చాఽసీత్
నేమే వ్యాప్తే రోదసీ వాఽప్యభూతామ్ ।
ఏకస్త్వం వై జాగరూకస్తు శేషే
శేషే తల్పే చారు సృష్ట్వా తదాఽఽపః ॥ 18

నో లోకస్త్వాం వేద వేత్థ త్వమేనం నాఽదిర్మధ్యం విద్యతే తేఽథవాన్తః ।
సత్యం రూపం తే శ్రుతిః కీర్తయన్తీ జ్ఞానాకారం యత్తదేతన్నమామి ॥ 19

కాలోఽసి త్వం లోకసంహారహేతు స్స్రష్టా చాదౌ రక్షకశ్చ త్వమేవ ।
సంహార్యస్త్వం సృజ్యవస్తు త్వమేవ ప్రాయో రక్ష్యం త్వం హి కర్తా చ కర్మ ॥20

త్వం యజ్ఞో దీక్షితస్త్వఞ్చ స్వాహాఽసౌ త్వం హుతాశనః ।
త్వయా వ్యాప్తమిమం లోకం అనువ్యాప్తా రమా తవ॥ 21

సోఽహం త్వాం శరణం ప్రాప్తః పద్మాసఖమజం విభుమ్ ॥
శేషిణం సర్వజగతాం ప్రణతార్తిహరం శుభమ్ ॥ 22

## శ్రీనివాసస్య చక్రవర్తిప్రార్థనయా సర్వజనదృశ్యత్వాభ్యుపగమః

స్తుత్వేతి భూపః ప్రణతః పృథివ్యాం
తుష్టావ భూయః ప్రణనామ భూయః ।
అథా స్య భక్తిం స విలోక్య దేవో
నృపాత్మజం ప్రీతమనా జగాద ।
గుహాసు బద్ధైః ప్రతిశబ్దజాతైః
ముహుస్తిరస్కృత్య పయోధిఘోషమ్ ॥ 23





అనాది పరబ్రహ్మస్వరూపుడవగు నీవు ఎల్లప్పుడును నిర్వికారుడవై ఒకే రూపముతో విలసిల్లుచుందువు. లోకులెవ్వరును నీకంటె వేరొకపరతత్వమున్నదని పేర్కొనరు. నీవీ ప్రపంచమున కంతర్యామివై వేంచేసియుండి దీనినంతను పాలించుచున్నావు.

పూర్వముబ్రహ్మకాని, రుద్రుడుకాని, భూమ్యాకాశములుగాని లేవు, నీవొక్కడవే నీటిని మాత్రమే సృష్టించి శేషశయ్యపై పవళించి జాగరూకుడవై యుంటివి. 18

నిన్ను లోకులు తెలియజాలరు. కాని నీవు లోకమును తెలియగలవు. నీకు ఆది మధ్యాంతములు లేవు. నీవు సత్యస్వరూపుడవనియు వేదము నిన్ను కొనియాడుచున్నది. అట్టి రూపమునకు నేను నమస్కరించుచున్నాను. 19

జగత్తును సంహరించు యముడవును, సృష్టించు బ్రహ్మ వును, రక్షించువిష్ణువును నీవే. సంహరించబడునదియు, సృష్టింపబడునదియు, రక్షింపబడునట్టి వస్తువు నీవే. (నీవు వానికంతర్యామివి) చేయువాడవు. 20

చేయునట్టిపనియు నీవే. నీవే యజ్ఞరూపుడవు. యజ్ఞమున దీక్షగొనిన వాడవు నీవే. దేవతలకర్పించు మంత్రము, అగ్నిహోత్రుడవును నీవే. నీవు వ్యాపించిన యీ లోకము నందంతటను శ్రీదేవియు నిన్ననుసరించియే వ్యాపించియున్నది. 21

శ్రియఃపతియు, పుట్టుకలేనివాడవును, సర్వవ్యాప్తియు, సకల లోకప్రభువును, ఆశ్రితుల ఆపదలను బాపువాడును, శుభప్రదుడునునగు నిన్ను నేను శరణు వేడుచున్నానని 22

## చక్రవర్తి ప్రార్థనచే శ్రీనివాసుడు జనులందరకును ప్రత్యక్షముగానుండుటకంగీకరించుట

స్తుతించి భూమిపై సాష్టాంగముగల మరల మరల నమస్కరించి, మరల మరల స్తుతింపగా శ్రీనివాసుడాతని భక్తికి సంతసించి పర్వతగుహలను మారుమ్రోగించునట్టి మాటలతో రాజుతో 23

**శ్రీభగవాన్ :-**

ప్రీతో౽స్మి రాజేన్ద్ర పరం తవాహం భక్త్యా౽నయా చాన్యసుదుర్లభఇచ్ఛ ।
వరం వృణీష్వాద్య యదిచ్ఛసి త్వం దాస్యామి సర్వం తవ మా విషాదః ॥ 24

**రాజపుత్రః :-**

యత్తద్రూపం దుర్లభం యోగివర్యైః రమ్యం భూయాదీదృశం సర్వదృశ్యమ్ ।
అత్రైవ త్వం సర్వదా వాసమీయాః సర్వేషాం వై మానవానాం హితాయ ॥ 25

"ఓ" మిత్యుక్త్వా౽థాపరం ప్రాహ వాక్యం
మద్భక్తస్త్వం నాస్తి తుల్యస్త్వయా౽న్యః ।
సన్తుష్టో౽హం మత్సఖిత్వం ప్రదాస్యే
వేత్థ త్వం మాం సుహృదం భక్తవశ్యమ్ ॥ 26

ఇత్యూచివాన్ మాధవో రాజపుత్రం
భూయః ప్రాహాస్మై స్మేరవక్త్రారవిన్దః ।
సేవాం రాజన్ అన్వహం మే త్రిసన్ధ్యం
కర్తుం భూయః శాసనాన్మే౽ర్హసి త్వమ్ ॥ 27

ఏతచ్ఛ్రుత్వా రాజపుత్రః స ధీమాన్ సేవాం నిత్యం నో జహౌ ప్రీతచిత్తః ।
సేవాం కుర్వన్ వేఙ్కటేశస్య రాజా తస్మిన్ వాసం పత్తనే స్మ ప్రయాతి ॥ 28

సేవాకాలేషు తస్యాయం రాజ్ఞో వై భక్తవత్సలః ।
అర్చాభావమతిక్రమ్య హితార్థానప్యుపాదిశత్ ॥ 29

### శ్రీ శ్రీనివాస మహోత్సవసేవార్థం బ్రహ్మరుద్రాద్యాగమనమ్

స కదాచిత్ ధ్వజారోహ మహోత్సవమతన్ద్రితః ।
అకారయచ్చ ధర్మేణ కన్యాం యాతి దివాకరే ॥ 30

ధ్వజం నిర్మాయ విధివత్ గరుడాధిష్ఠితం శుభమ్ ।
ఆరోపయత్ సమభ్యర్చ్య ధ్వజస్తమ్భమనుత్తమమ్ ॥ 31





**శ్రీ భగవానుడు :-**

రాజేన్ద్రా! నీకు మిక్కిలి ప్రసన్నుడనైతిని. నీ భక్తికి సంతసించి తిని. ఇతరులకు పొందశక్యముగాని నీ యభీష్టమును కోరుకొనుము. నీకు వరమునొసగెదను. నీవు దుఃఖింపవలదని పలికెను. 24

**రాజపుత్రుడు :-**

ఆ మాటలకు రాజు సంతసించి యోగీంద్రులకైన నలభ్యమై సుందరమైన నీయీ రూపము సకలజనులకు సేవింప తగినదై యిట్లే యుండుగాక! నీవు సర్వజనహితముకై నెల్లపుడు నిచ్చటనే నివసింపుమని కోరెను. 25

శ్రీనివాసుడట్లే యగుగాక యని యంగీకరించి "నీవు నా భక్తుడవు, నీతో సాటియగు భక్తుడు నాకింకొకడు లేడు. నేను సంతసించితిని. నిన్ను నా స్నేహితునిగా చేసికొను చున్నాను. నీవు నన్ను నీ స్నేహితునిగాను భక్తులకధీనుడుననియు నెఱుంగు"మని పలికి 26

మరల చిరునవ్వు చిందించు ముఖారవిందముకలిగి 'రాజా! నాఆజ్ఞానుసారము ప్రతిదినము మూడువేళలయందును నాపూజ నొనర్చుచుండు'మని యాజ్ఞాపించగా 27

రాజా మాటలకు సంతసించి శ్రీనివాసుని పూజలను విడువక ఒనరించుచు నా పట్టణముననే నివసింపసాగెను. 28

రాజు సేవలనొనరించు సమయమున భక్తులయందు వాత్సల్యముగల శ్రీనివాసుడు తానర్చావిగ్రహమను విషయ మును వదలి రాజునకు హితము నుపదేశించు చుండెను. 29

### శ్రీ శ్రీనివాసుని బ్రహ్మోత్సవమునుసేవించుటకై బ్రహ్మరుద్రాదులేతెంచుట

రాజొక పర్యాయము సూర్యుడు కన్యారాశియందుండగా ధ్వజమునెత్తించుటయను నుత్సవమును యథాశాస్త్రముగా జరిపించెను. 30

యథాశాస్త్రముగా ధ్వజముపై గరుడుని యధిష్ఠింపజేసి దానినిచక్కగా పూజించి గొప్ప ధ్వజస్తంభముపై నెక్కించెను. 31

బ్రహ్మాణమీశం సగణం శతక్రతుం
యే చైవాన్యే సన్తి దిక్పాలముఖ్యాః ।
తానఞ్జసా మన్త్రవర్యైః ద్విజాశ్చ
సేవార్థం వై స్వైరమాహూతవన్తః ॥ 32

తతో హంసం సమారుహ్య ప్రాఞ్జలిః కమలాసనః ।
ఆగతో మునిభిస్సార్ధం కాంక్షన్ సేవాం రమాపతే ॥ 33

శఙ్కరోఽపి వృషారూఢః సేవాయై గిరిజాన్వితః ।
ప్రమథాద్యైః పారిషదైరన్వితః ప్రయయౌ ముదా ॥ 34

ఇన్ద్రోఽపి సాన్ద్రసిన్ధూర ప్రస్ఫురత్కుమ్భమణ్డలమ్ ।
ఆరుహ్యైరావతం నాగం ద్రష్టుం యాత్రోత్సవం యయౌ॥ 35

అన్యే చాపి దిశాపాలాః స్వం స్వం వాహనమాస్థితాః ।
శేషాచలతటీదేశ మగమన్ ఆదృతోత్సవాః ॥ 36

నారదోఽపి హరినామసహస్రం కలయన్ విమృశన్మహతీఞ్చ ముహుః ।
ఆయయౌ హృది చ భాస్వరభూతం కలయన్ వివృణన్నిగమాదిమపి ॥ 37

అథాయయుర్ద్రష్టుకామా మహాన్తం క్షోణీపాలాః ప్రాణినః సర్వఏవ ।
పుత్రం నేత్రం ప్రార్థయానాశ్చ భూయోనానాదిగ్భ్యో నమ్రశీర్షాః తదానీమ్ ॥38

తస్య చోత్సవయాత్రాయాం శేషాచలపతేస్తదా ।
వేఙ్కటేశం ప్రార్థయన్తో నానాదిగ్భ్యః సమాగతాః ॥ 39

కిఙ్కరాశ్చైవ గాయన్తి కీర్తిం తస్య మహాత్మనః ।
ఇత్థం ప్రవవృధే తస్య దివ్యః శౌరేర్మహోత్సవః ॥ 40

అదృష్టపూర్వస్సర్వేషాం విస్మయం వ్యతనోత్ భృశమ్।
పఙ్గవో జవనా ఆసన్ కాణా వై దూరదర్శనాః ।
బభూవుః వాగ్మినో మూకా జనాస్తస్మిన్ మహోత్సవే ॥ 41





బ్రహ్మరుద్రులను, సపరివారముగా నింద్రుని, దిక్పాలకులు మున్నగు వారిని, బ్రాహ్మణులనుశ్రేష్ఠములగు మంత్రము లతో శీఘ్రముగా శ్రీనివాసుని సేవకై పిలిపించెను. 32

అనంతరము బ్రహ్మ చేతులుజోడించి హంసపైనెక్కి మును లతోగూడ శ్రీనివాసుని సేవింపగోరుచువచ్చెను. 33

రుద్రుడును వృషభవాహనమునధిష్ఠించి పార్వతితోను, ప్రమథగణములతోను గూడి శ్రీనివాసుని సేవకై సంతసముతో చనుదెంచెను. 34

ఇంద్రుడును దట్టమగు సింధూరముచే ప్రకాశించు కుంభ స్థలముగల నైరావతమను పేరుగల యేనుగుపై నధిష్ఠించి శ్రీనివాసుని యుత్సవమును సేవించుటకై బయలుదేరెను. 35

ఇతర దిక్పాలురందరును తమ తమ వాహనములపైశేషాద్రి శిఖరమున కుత్సవసందర్శనార్థమై యేతెంచిరి. 36

నారదుడును హరినామమును వేలకొలది పర్యాయములు జపించుచు, మహతి యను తన వీణను పలికించు కొనుచు మనసున తేజోరూపుడగు నారాయణుని తలంచు కొనుచు వేదములను జపించుచు చనుదెంచెను. 37

రాజులును తక్కిన జనులందరును శ్రీనివాసుని దర్శించువేడ్కతోను, కొందరు సంతానమును, మరికొందరు చూపును ప్రార్థించుచు ననేక దిక్కులనుండి వచ్చిశిరము లను వంచి నిలచిరి. 38

శ్రీనివాసుని యుత్సవమునకై నానాదిక్కులనుండి వచ్చినసేవకులందరును శ్రీ శ్రీనివాసుని ప్రార్థించుచు 39

నాభక్తులందరు నాతని కీర్తిని పాడసాగిరి. ఇట్లు శ్రీనివాసుని మహోత్సవము దివ్యముగా వృద్ధిపొందెను. 40

అచ్చట నా ఉత్సవము మున్నెన్నడును కానరానిదగుటచే నందరకునత్యంతా శ్చర్యమునొనగూర్చెను. ఆ ఉత్సవమునకుంటివారు పరుగెత్తసాగిరి. పుట్టుగ్రుడ్డి వారెంత దూరమున నున్న వస్తువునైన గాంచగల్గిరి. మూగవారు సుస్పష్టముగా మాటలాడదొడంగిరి. 41

తదా ప్రభృతి యస్మిన్ వై వర్షే వర్షే మహోత్సవే ।
నమస్య తిహరిం తత్ర స వృద్ధిం యాస్యతిధ్రువమ్ ॥ 42

తస్య చోత్సవయాత్రాయాం శేషాచలపతేస్తదా ।
పయోదా విరజీచక్రుః ప్రతోలీః వాసవాఽజ్ఞయా ॥ 43

## శ్రీ శ్రీనివాసస్య రథోత్సవావభృథోత్సవప్రకారః

సౌవర్ణం కల్పయామాస రథం రత్నపరిష్కృతమ్ ।
తస్మిన్ రథవరే రమ్యే దీవ్యతి స్మాష్టమే దినే ॥ 44

అథాష్టసు వ్యతీతేషు దివసేషు మహోత్సవే ।
శ్రవణే విష్ణునక్షత్రే ముహూర్తే తు శుభే తదా ॥ 45

చక్రం భగవతాఽజ్ఞప్తం స్వామిపుష్కరిణీజలే ।
చకారావభృథస్నానం మఖేఽస్మింశ్చ సమాపితే ॥ 46

అథాస్యాం విధివ ద్రాత్రౌ ధ్వజస్యాప్యవరోహణమ్।
చక్రుర్విప్రవరాస్తత్ర మహానైవేద్యమేవ చ ॥ 47

అథాన్యస్మిన్ దినే దేవ మానర్చ విధివ త్తదా ।
ప్రసూనైర్వివిధైశ్చాపి సుగన్ధైః సుమనోహరైః ॥ 48

హరిర్విసర్జయామాస దేవాన్ సేవార్థమాగతాన్ ।
బ్రహ్మరుద్రపురోగాంశ్చ ప్రణమ్రశిరసస్తదా ॥ 49

ఇత్థం స రాజా వృషశైలభర్తుః
మహోత్సవం దివ్యమిమం సమాప్య ।
హృష్టః కృతార్థం బహుమన్యమానో
హ్యాత్మానమావాసమియాయ భూయః ॥ 50

ఇతి శ్రీబ్రహ్మాణ్డపురాణే తీర్థఖణ్డే భృగునారదసంవాదే
శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే శ్రీశ్రీనివాసావిర్భావాది వర్ణనం
నామ నవమోఽధ్యాయః





అది మొదలు ప్రతి సంవత్సరమునను ఆ ఉత్సవమున శ్రీనివాసుని దర్శించి నమస్కరించువారు తప్పక యభివృద్ధిని గాంచుదురు. 42

ఆ శ్రీనివాసోత్సవమున దేవేంద్రుని యాజ్ఞచే మేఘములు వీధులలో దుమ్ములేకుండు నట్లు వర్షించెను. 43

## శ్రీ శ్రీనివాసుని రథోత్సవము అవభృథోత్సవ పద్ధతులు

రత్నజటితమగు బంగారురథమును నిర్మించి దానియందు శ్రీనివాసుడు విరాజిల్లుచుండగ ఎనిమిదవ రోజు నందుత్సవము నొనరించి 44

ఎనిమిది రోజులు గడచినంతనే శ్రవణానక్షత్రమున శుభముహూర్తమున45

యీ యజ్ఞము పూర్తినొందిన పిమ్మట భగవంతునాజ్ఞచే చక్రము స్వామిపుష్కరిణీ తీర్థమున నవబృథస్నానము (ఈస్నానముచే యజ్ఞదీక్ష ముగియును) 46

ఆ రాత్రి మరలయథాశాస్త్రముగా ధ్వజమును బ్రాహ్మణులు దింపి మహా నైవేద్యము నొనరించిరి. 47

మరుసటిదినమున అనేకవిధములగు పరిమళించు పుష్పములచేత సుందరములగు పుష్పములచే శ్రీనివాసుని పూజించిరి. దీనినే శ్రీపుష్పయాగమందురు. 48

శ్రీనివాసుడు తన సేవకై వచ్చి వినయముతో తలలువంచి నిలచిన బ్రహ్మరుద్రాది దేవతలకు సెలవొసంగెను. 49

ఇట్లు రాజు శ్రీ వేంకటాచలపతికి మహావైభవముతో మహోత్సవమును పూర్తిగావించి తనను కృతార్థుడయి నట్లుగా తలంచుచు తన నివాసమును జేరెను. 50

ఇది శ్రీ బ్రహ్మాండపురాణమున తీర్థఖండమున భృగు నారదుల
సంవాదమున శ్రీవేంకటాచలమాహాత్మ్యమున శ్రీ శ్రీనివాసుని యవతారాదులను
వర్ణించుట యనెడు తొమ్మిదవ అధ్యాయము.

# అథ దశమోఽధ్యాయః

## చక్రవర్తిసమీపాగత కృష్ణశర్మాఖ్య విప్రోదన్తః

నారదః :-
ఉత్సవాన్తే ద్విజః కశ్చిత్ ఆజగామ తదన్తికమ్ ।
భార్యయా సహిత శ్చైవ తదైవాఽచిరసూతయా ॥ 1

ద్విజం తమాగతం రాజా పాద్యార్ఘ్యాసనవస్త్రనైః ।
అభిపూజ్య యథాన్యాయం దృష్ట్వా కుశలమబ్రవీత్॥ 2

రాజా : -
క స్తే దేశో ద్విజశ్రేష్ఠ! కిమర్థమిత ఆగతః ।
వదస్వ కిమహం వా తే కరవాణి నిదేశకృత్ ॥ 3

విప్రః :-
దక్షిణామ్భోనిధేస్తీరే శ్రుతా చన్ద్రపురీ శుభా ।
తస్యాం వసతి ధర్మజ్ఞః కూర్మో నామ ద్విజోత్తమః ॥ 4

తస్యాహం వై సుతో రాజన్ కృష్ణశర్మేతి విశ్రుతః ।
భార్యా సుధర్మిణీ నామ్నా మమేయం పుత్రిణీ శుభా॥ 5

కాశీక్షేత్రమహం ద్రష్టుం ప్రయాస్యే ముక్తిసాధనమ్।
అస్యాః శిశుః త్రిమాసోఽయం దుర్బలా చైవ భామినీ॥ 6

ప్రవాసాయోగ్యతామస్యా దుర్బలాయాశ్చ మన్త్రయన్।
త్వత్సకాశ మహం రాజన్ సమ్ప్రాప్తస్త్వం హి రక్షితా॥ 7

విలోక్య కాశీమాయాస్యే సేయం తావన్మనస్వినీ ।
సమీపే తవ రాజేన్ద్ర వాసం యాత్వితి మే మతిః ॥ 8

'ఓ'మిత్యుక్త్వాఽథ భూపేన త్యక్త్వా భార్యాం సుతాన్వితామ్।
ఆమన్త్ర్య చ మహీపాలం యయౌ కాశీం ప్రతి ద్విజః ॥ 9

రాజా చ తస్యా వాసార్థం గృహమేకం ప్రకల్ప్య సః ।
ధాన్యం షణ్మాసపర్యాప్తం దాపయామాస చ స్వయమ్॥ 10





# పదియవ అధ్యాయము

## చక్రవర్తివద్దకేతెంచిన కృష్ణశర్మయను బ్రాహ్మణుని వృత్తాంతము

నారదుడు :-
ఉత్సవము ముగిసి రాజింటికి వచ్చిన పిమ్మట నొక బ్రాహ్మణుడు కొద్దిదినముల క్రిందటశిశువును ప్రసవించిన భార్యతో రాజునొద్దకేతెంచెను. 1

రాజా బ్రాహ్మణున కర్ఘ్యపాద్యాసనముల నొసంగి నమస్కరించి యథావిధిగా పూజించి కుశలమునడిగెను. 2

రాజు :-
బ్రాహ్మణోత్తమా ! మీ దేశమెద్ది? ఇచటికెందులకు విచ్చేసితివి? నావలన మీకేమి ఉపకారము కావలయునో ఆనతిచ్చిన అట్లే చేయుదునని అడుగగా 3

బ్రాహ్మణుడు :-
బ్రాహ్మణుడు రాజుతో 'రాజా! దక్షిణసముద్రతీరమున చంద్రపురియను పట్టణము కలదు. అందు కూర్ముడను బ్రాహ్మణోత్తముడు సకల ధర్మముల నెఱింగినవాడై నివసించుచుండెను. 4

నే నాతని పుత్రుడను. నాపేరు కృష్ణశర్మ యందురు. ఈమె నా భార్య. ఈమె పేరు సుధర్మిణి. మాకొకపుత్రుడు కలడు. 5

మోక్షమును పొందుటకు సాధనమగు కాశీక్షేత్రమును నేను చూచుటకు పోవు చున్నాను. ఈమె శిశువునకు మూడవ మాసము. నాభార్య బలములేకయున్నది.
పరదేశగమనమున కీమెకు శక్తిలేకుండుట నాలోచించి నీవద్దకేతెంచితిని. నీవు రక్షకుడవు. 7

నేను కాశీకిపోయి దర్శించివచ్చువరకీ బుద్ధిమతి నీవద్దనుండవలెనని నా యభిప్రాయమని కోరగా 8

రాజంగీకరించుటం జేసి శిశువుతో భార్యను రాజుచెంగట విడిచి రాజానుమతిని తీసికొని కాశీకేగెను. 9

రాజు బ్రాహ్మణునిభార్య నివసించుటకై యొక గృహమును నిర్మింపజేసి యారునెలల వరకు చాలిన యాహార సామగ్రినొసంగి 10

“న నిర్గచ్ఛ గృహా చ్చేతి శశాస ద్విజభామినీమ్ ।
స్వవ్యాపారే స్థితో రాజా నైవ సస్మార తాం తతః ॥ 11

కృష్ణశర్మా తతో విప్రో గత్వా ప్రస్థానముత్తమమ్
పునరాగత్య భూపాలం ఇదం వచనమబ్రవీత్ ॥ 12

కృష్ణశర్మ :-
ఆగతః కృష్ణశర్మాऽహం గఙ్గాం దృష్ట్వా సుశోభనామ్।
న్యస్తా తవాऽన్తికే భార్యా దీయతాం విరహాతురా ॥ 13

ఇత్యుక్తో భూపతిస్తేన చిన్తయామాస దుఃఖితః ।
అహో మయా ప్రమత్తేన విషయాऽऽసక్తచేతసా ॥ 14

న చిన్తితా మహాభాగా భామినీ తు ద్విజన్మనః ।
ధాన్యం షణ్మాసపర్యాప్తం దత్తమస్యై పురా మయా ॥ 15

స కాలస్తు వ్యతీతోऽద్య కిం కరోతు ద్విజన్మజా ।
గృహాన్నిర్గమనం చాస్యాః ప్రతిషిద్ధం మయా తదా ॥ 16

ఇత్థం సఞ్చిన్త్య రాజాऽసౌ ప్రేషయామాస పూరుషమ్।
ద్రష్టుం స్వ నిర్మితే గేహే సపుత్రాం ద్విజభామినీమ్॥ 17

స విలోక్యాగతస్తూర్ణం రాజానం తం వ్యజిజ్ఞపత్ ।
శిశునా సహ భార్యాऽస్య కాలధర్మముపాగతా ॥ 18

శరీరే చానయోః శుష్కే వర్తేతే చిరకాలతః ।
ఇతి తస్య వచః శ్రుత్వా స రాజా భృశదుఃఖితః ॥ 19

రాజా:-
ద్విజమాహూయ సమ్భ్రాన్త మిదం వచనమబ్రవీత్ ।
తవ భార్యా ద్విజశ్రేష్ఠ! మామనుజ్ఞాప్య భామినీ ॥ 20

దేవదేవస్య సేవార్థం ఇదానీమేవ నిర్గతా ।
శ్వ ఆనేష్యామి భద్రం తే గతాం సేవార్థమఞ్జసా ॥ 21





నీవీ యింటినుండి బయటకు రావలదని యామెనాజ్ఞాపించి తన రాచకార్యముల సందడిలో నామెను తలంచకుండెను. 11

కొంతకాలమునకు కృష్ణశర్మ కాశీనుండి తిరిగివచ్చి రాజుతో 12

కృష్ణశర్మ :-
రాజా! కృష్ణశర్మను, మంగళప్రదురాలగు గంగను చూచి వచ్చితిని. నా వియోగముచే బాధనొందుచు నీవద్దనుంచిన నా భార్యనొసంగుమని 13

ప్రార్థింపగా రాజు మిక్కిలి దుఃఖముతో నిట్లు చింతించెను. ‘అయ్యో! విషయ సుఖానుభవసంలగ్న మానసుడనై ప్రమాదవశమున 14

బ్రాహ్మణుని భార్యగూర్చి విచారింపనైతిని. మున్నెప్పుడో ఆరునెలల వరకు సరిపడు నాహారసామాగ్రిని మాత్రమొసంగితిని. 15

ఇప్పటికా గడువెపుడో ముగిసెను. బ్రాహ్మణి యెట్లుగడిపెనో? నేనామెను ఇంటి నుండి బయటకు రావల దనియు నాజ్ఞాపించితి’నని పరిపరివిధముల దుఃఖించి

యొక సేవకుని తాను నిర్మింపజేసిన గృహమును బ్రాహ్మణి శిశువుతో నేమాయెనో చూచి రమ్మని పంపించెను. 17

ఆతడు చూచివచ్చి ‘ప్రభూ! ఈ బ్రాహ్మణుని భార్య శిశువుతోగూడ మృతినొందినది. 18

వీరిద్దరి శరీరములు చాలాకాలమునుండి యెండిపోయి యున్న’వని విన్నవింపగా రాజు మిక్కిలి విచారించుచు 19

రాజు :-
కలతచెందుచున్న బ్రాహ్మణుని పిలిచి ‘బ్రాహ్మణోత్తమా! నీ భార్య నా యనుమతితో

దేవాధిదేవుని సేవించుటకై యిపుడే యేగినది. రేపు శీఘ్రముగా నామెను గొనితెత్తును. నీకు శుభమగును. 21

దిన మేకం చ విశ్రమ్య తతో యాస్యసి భార్యయా ।
ఇత్యుక్త్వాఽథ ద్విజశ్రేష్ఠం నృపః శఙ్కితమానసః ॥ 22

గృహాన్నిర్గత్య శేషాద్రిం ఆరురోహ క్షణాన్తరాత్ ।
దేవస్యావసరం వీక్ష్య ప్రాఞ్జలిః ప్రయతః స్థితః ॥ 23

స ముహూర్తం వినిశ్వస్య సఖేదం చ వ్యజిజ్ఞపత్ ।
స్వామిన్! విజ్ఞాపనామద్య శృణుష్వైకమనా మమ ॥ 24

సోఽహం హి భవతా రక్ష్యః శరణం గత ఇత్యపి ।
అప్రబుద్ధేన మత్తేన మయా వై దుష్కృతం కృతమ్ ॥ 25

న్యాసీకృతాం మహాభాగాం ద్విజవర్యేణ ధీమతా ।
న వ్యచారయమాసక్తో విషయేషు యశస్వినీమ్ ॥ 26

ఇదానీమాగతే విప్రే పూర్వవృత్తమనుస్మరన్ ।
కిమేతదితి భీతోఽహం తదుదన్తం విచారయన్ ॥ 27

శృత్వా మృతాం నిరాహారాం సపుత్రాం శుష్కదేహినీమ్।
పరం నిర్విణ్ణచిత్తోఽహం అవదం ద్విజమగ్రతః ॥ 28

"గతా సా దేవసేవార్థం శ్వ ఆనేష్యామి తాం ప్రియామ్।
సపుత్రాం తవ భార్యాం వై మా ఖైషీర్ద్విజసత్తమ!" ॥ 29

భవిష్యతి కథం చేతి భృశం చిన్తాముపాగతః ।
త్వామేవ శరణం దేవ! ప్రణతార్తిహరం గతః ॥ 30

యథా పాపం న విన్దేయం చరితార్థో యథా ద్విజః ।
దేవదేవ! తథా కర్తుం శక్తో నాన్యస్త్వయా వినా ॥ 31

త్రాహి మాం శరణం ప్రాప్తం ఇత స్త్వం దుఃఖసాగరాత్।
గతిస్త్వమేవ చాస్మాకం నాన్యోఽస్తి జగతీపతే ॥ 32

ఇతి ప్రణమ్య దేవేశం స్థితస్తూష్ణీం నృపోత్తమః ।
సాన్త్వయన్ మధురైర్వాక్యైః ఉవాచ మధుసూదనః ॥ 33





ఒక దినమిచట విశ్రమించి నీ భార్యతో వెడలిపోవచ్చునని పలికి మనమున సంశయించుచు 22

ఇంటినుండి బయలుదేరి క్షణకాలములో వేంకటాచలమున కేగి భగవంతుని సేవయగు కాలమును చూచి చేతులు జోడించి నిర్మలచిత్తుడై 23

ఒక నిముషకాలము నిట్టూర్పును విడిచి దుఃఖించుచు భగవంతునితో నిట్లు విన్నవించెను. స్వామీ! సావధానముగా నా విన్నపము నాలింపుము. 24

నేను మందమతినై మదించి చేయరాని పాపకృత్యము నొనరించితిని. నిన్నుశరణువేడినవాడను కదాయని నీవు నన్ను రక్షింపవలెను. 25

నేను విషయలంపటుడనై బ్రాహ్మణుడు నావద్ద భద్రతకై యుంచిన పరమపతివ్రతను, కీర్తిమంతురాలగు బ్రాహ్మణిని విషయలోలుడనై విచారింపనైతిని 26

ఇపుడు బ్రాహ్మణుడు తిరిగివచ్చినంతనే వెనుకటి సంగతిని తలంచుచు 'ఇదియేమి యనిభయపడి' యామె వృత్తాంతము నారసి 27

ఆహారములేక యామె శిశువుతో కృశించి మరణించెనని విని మిక్కిలి చింతాకులితస్వాంతుడనై బ్రాహ్మణునితో 28

'నీ భార్య వేంకటాచలపతిని సేవించుటకై వెడలినది. రేపామెను శిశువుతో గొనివత్తును, నీవు భయపడవలదని' పలికియు 29

ఇది యెట్లు సమకూరునా యని మిక్కిలి విచారించు చున్నాను. నీ వాశ్రితుల ఆపదలను బాపుదువని నిన్నే శరణు వేడుచున్నాను. 30

నాకు పాపము తగులకుండునట్లు బ్రాహ్మణుడు కృతార్థుడగు నట్లు నొనర్చుటకు నీవుతప్ప యితరులు సమర్థులు కాజాలరు. 31

ఓ జగత్ప్రభూ! ఈ దుఃఖసముద్రమునుండి శరణార్థుడనగు నన్ను కాపాడుము, మాకు నీవుతప్ప వేరుగతి'లేదని 32

శ్రీ వేంకటేశునికి నమస్కరించి రాజు మిన్నకుండెను. అంత శ్రీనివాసుడు సాంత్వనవాక్యములతో నాతనినోదార్చుచు 33

**శ్రీభగవాన్ :-**

మా తే వృథా భూద్రాజర్షే! మా భైషీ స్త్వం కదాచన।
తవోపాయమహం వక్ష్యే ద్విజభార్యాప్రజీవనే ॥ 34

విప్రః కాశీం ప్రయాస్యన్మాం దృష్ట్వాఽనుజ్ఞాప్య వై గతః।
సుధర్మిణీ చ మద్భక్తా సాధ్వీ మద్గతమానసా ॥ 35

తతస్తదీయా ప్రాణా వై యమాయ కిల నార్పితాః ।
శరీరే మమ రాజేన్ద్ర స్థాపితాస్తు ప్రియాసవః ॥ 36

ఇత్యుక్త్వాఽఽశ్వాస్య భూపాలం విష్వక్సేనమభాషత।
ప్రాఞ్జలిం వినయానమ్రం వేత్రపాణిం పురః స్థితమ్॥
విష్వక్సేన! మహాభాగ! మదీయాజ్ఞామిమాం శృణు ॥ 37

## అస్థికూటాభిధసరోవరమాహాత్మ్యమ్

ఇతః ఈశానదిగ్భాగే త్వస్థికూటాభిధం శుభమ్ ।
తీర్థమస్తి తతస్తోయం సమాహృత్య సుపావనమ్ ॥ 38

సుధర్మిణ్యాః సుతస్యాపి శరీరమభిషేచయ ।
సత్రా సా ప్రసుప్తేవ తత ఉత్థాస్యతి ధ్రువమ్ ॥ 39

విష్వక్సేన 'స్తథే' త్యుక్త్వా తోయమాహృత్య తీర్థతః ।
సుధర్మిణ్యాః శరీరం తత్ అభ్యషిఞ్చత్సుతస్య చ ॥ 40

ఉత్థితా ససుతా సాధ్వీ ద్విజభార్యా సుధర్మిణీ ।
అథ రాజానమాహూయ ప్రోవాచ మధుసూదనః ॥ 41

దృష్టో గిరివరస్యాయం మహిమా భవతానఘ ।
ప్రభావమచలస్యాస్య సనకాద్యాశ్చ యోగినః ॥ 42

బ్రహ్మాద్యాః సకలా దేవా న జానన్తి యథా మమ ।
యద్యదిచ్ఛతి వై జన్తుః మనసాఽభీప్సితం నృప ॥ 43

తథా సిద్ధ్యతి తత్సర్వం గిరేరస్య ప్రభావతః ।
అథ విప్రం సమాహూయ భార్యాం చాఽస్య సుధర్మిణీమ్॥ 44





**శ్రీ భగవానుడు :-**

రాజా! నీవు దుఃఖింపకుము. నీవు భయపడవలదు. బ్రాహ్మణుని భార్యబ్రతుకు నుపాయమును చెప్పెదను. 34

బ్రాహ్మణుడు కాశీకేగుచు నన్ను దర్శించి నాయనుమతిని బడసియే వెళ్ళియున్నాడు. ఆతని భార్యయగు సుధర్మిణి నా భక్తురాలు. నాయందే లగ్నమగు మనస్సు కలది. 35

కావున ఆమె ప్రాణములను యమధర్మరాజున కర్పింపక వాటిని నాయందే భద్రపరచితి'నని 36

పలికి రాజు నూరడించి చేతులు జోడించి వినయ విన మితగాత్రుడై పేపబెత్తమును చేతధరించి తనకెదురుగా నిలచిన విష్వక్సేనునితో విష్వకేనా! మహాత్మా! నా యాజ్ఞను వినుము. 37

## అస్థికూటమను పుష్కరిణి మాహాత్మ్యము

ఇచ్చటకు ఈశాన్యదిక్కున నస్థికూటమను పవిత్రతీర్థము కలదు. దానినుండి పరమపవిత్రమగు జలమును గొనితెచ్చి 38

సుధర్మిణియొక్కయు, ఆమె బాలునియొక్కయు శరీరములకు స్నానమొనర్చుము. ఆమె పసిపాపనితో నిద్రమేల్కాంచిన దానివలె తప్పక లేచునని పలికినంతనే39

విష్వక్సేనుడట్లేయని తీర్థమునుండి నీటిని తీసికొని వారిరువురి శరీరముల కభిషేకమొనర్చినంతలో 40

బాలునితో గూడ నా బ్రాహ్మణి లేచెను. అంత శ్రీనివాసుడు రాజును పిలచి41

'పాపరహితా! ఈ పర్వతముయొక్క మహిమనుగాంచితివా? ఈ నా పర్వత ప్రభావమును సనకాదియోగి పుంగవులును 42

బ్రహ్మాది సకల దేవతలును తెలిసికొనజాలరు. ప్రాణులు తమ మనస్సున కోరిన కోరికలన్నియు 43

నీ పర్వతప్రభావమున సిద్ధించు'నని పలికి బ్రాహ్మణుని, బ్రాహ్మణుని భార్యను పిలచి 44

ద్విజభార్యామథాపృచ్ఛత్ వద తే కిమభీప్సితమ్ ।
సా తథోక్తా తు దేవేన వరయామాస మాధవమ్ ॥ 45

త్వద్భక్తిశ్చ దృఢా చాస్తు మమ దేవేశ! నిత్యశః ।
ఏవం సమ్ప్రార్థితో దేవో దదౌ తస్యా అభీప్సితమ్ ॥ 46

తతో విధిశివాద్యాశ్చ సనకాద్యాశ్చ యోగినః ।
వృషాద్రిమగమన్ సర్వే ద్రష్టుకామాస్తదద్భుతమ్ ॥ 47

కృష్ణశర్మా చ సన్తుష్టో విస్మితశ్చ మహామునే ।
ప్రణమ్య స్తోత్రయామాస దేవదేవం రమాపతిమ్ ॥ 48

దేవదేవో నృపం ప్రాహ న చాస్య సదృశో భువి ।
విప్రస్య మయి భక్తస్య తథైవ నియతాత్మనః ॥ 49

అసౌ జన్మాన్తరే రాజన్ త్రయ్యన్తార్థప్రవర్తకః ।
భవిష్యతి తదన్తే చ మత్సాయుజ్యమవాప్స్యతి ॥ 50

రాజా చ విప్రమాహూయ సభార్యం పురుషర్షభమ్ ।
స్వాఽఽవాసం ప్రేషయామాస ప్రహృష్టేనాఽన్తరాత్మనా॥ 51

తదను చ నృపతిః వృషాచలం తం స్వయ మధిగమ్య దినే దినే మహాత్మా ।
విరచితదృఢభక్తిరస్య కుర్వన్ వివిధమనోరథకిఙ్కరత్వమాసీత్ ॥ 52

కథితం భావివృత్తాన్తం దేవదేవస్య శార్ఙ్గిణః ।
అర్చితశ్చ కలౌ భక్తై రద్భుతాని ప్రదర్శయన్ ॥ 53

విహరన్ రమయా చైవ సాకం తత్ర మహీధరే ।
వసిష్యతి చ హృష్టాత్మా సురసిద్ధనిషేవితః ॥ 54

ఇత్యేవం భృగవే తస్మై కథయామాస నారదః ।
వేఙ్కటాచలమాహాత్మ్యం పరం వ్యాసేన కీర్తితమ్ ॥ 55

ఇతి శ్రీ బ్రహ్మాణ్డపురాణే తీర్థఖణ్డే భృగునారదసంవాదే శ్రీవేఙ్కటాచల మాహాత్మ్యే
అస్థికూట తీర్థమాహాత్మ్యవర్ణనం నామ దశమోఽధ్యాయః





'నీకేమి వరముకావలయునో తెలుపు'మని యడుగగా నామె 45

దేవాదిదేవా! నాకు నీయందు దృఢమగుభక్తి యెల్లపుడు స్థిరముగానుండుగాక!' యని వేడెను. శ్రీనివాసుడామెకా వరము నొసంగెను. 46

అనంతరము బ్రహ్మ, రుద్ర, సనకాది యోగిపుంగవులా యద్భుతమును చూచువేడ్కతో వృషాద్రికేగిరి. 47

కృష్ణశర్మయు సంతసించి యాశ్చర్యమును చెంది శ్రీనివాసునకు నమస్కరించి స్తుతించెను. 48

శ్రీనివాసుడు రాజుతో నా భక్తుడును యింద్రియ నిగ్రహము గల యీ బ్రాహ్మణునకు సాటియగువారీ భూలోకమున నుండబోరు. 49

ఈ బ్రాహ్మణుడు రాబోవు జన్మమున వేదాంతార్థముల ప్రవర్తింపజేసి తుదకు నా సాయుజ్యమునందు'నని తెలిపెను. 50

రాజు బ్రాహ్మణుని భార్యను పిలచి సంతసమొందిన మనసుతో నాతని గృహమునకు పంపివైచెను. 51

అప్పటినుండియు రాజు స్వయముగా ప్రతిదినము వృషాచలమునకేగుచు శ్రీనివాసునియందు దృఢమగుభక్తి కలిగి శ్రీనివాసుని యాజ్ఞలనన్నిటిని సేవకునివలె నాచరించుచుండెను. 52

దేవాదిదేవుడగు శ్రీనివాసుని జరుగబోవు వృత్తాంతమును తెలిపితిని. కలియుగమున భక్తులచే పూజింపబడి ఆశ్చర్యములను చూపించుచు 53

శ్రీదేవితో నా పర్వతమున విహరించుచు దేవతలచేతను, సిద్ధులచేతను సేవింపబడుచు సంతోషముతో నివసించును. 54

అని యిట్లు నారదుడు వ్యాసునిచే కీర్తింపబడిన వేంకటాచలమాహాత్మ్యమును భృగుమహర్షికి తెలిపెను. 55

ఇది శ్రీ బ్రహ్మాండపురాణమున తీర్థఖండమున
భృగు నారదుల సంవాదమున శ్రీ వేఙ్కటాచల మాహాత్మ్యమున
అస్థికూట తీర్థమాహాత్మ్యమును వర్ణించుటయనెడు పదియవ అధ్యాయము

# అథ ఏకాదశోఽధ్యాయః

## సింహోదాఖ్యాసుర వృత్తాన్తః

భృగుః :-

నమో నమస్తే దేవర్షే! సర్వజ్ఞ కరుణానిధే ।
వేఙ్కటాచలమాహాత్మ్యం భూతం భావి చ మే!శ్రుతమ్॥ 1

కేనాకారేణ భగవాన్ ఆకల్పం నివసిష్యతి ।
కిం కరిష్యతి వా దేవః శ్రీమాన్ వేఙ్కటనాయకః ॥ 2

ఏతత్సర్వం సఙ్గ్రహేణ బ్రూహి మే మునిసత్తమ ।
యస్య శ్రవణమాత్రేణ శ్రోతవ్యం నావశిష్యతే ॥ 3

నారదః:-

శ్రూయతామిదమాఖ్యాస్యే చరితం వేఙ్కటేశితుః ।
సమ్భాషితమగస్త్యేన భావివృత్తే ప్రసజ్గతః ॥ 4

చక్రవర్తీ చ భూపాలః శాసిష్యతి వసున్ధరామ్ ।
భవిష్యతి తదా దైత్యః సింహోదో నామ వీర్యవాన్ ॥ 5

స దురాత్మా తపస్తేపే నిధ్యాయన్ పరమేష్ఠినమ్ ।
ఉత్తరే పాపనాశస్య సార్ధయోజనదూరతః ॥ 6

సరస్యఘవినాశాఖ్యే కుర్వం స్త్రిషవణాప్లవమ్ ।
ప్రజాపతే! త్వదన్యో న విశ్వోపరి బభూవ హ ॥ 7

'వయం శ్రేయస్వినః స్యామ సోఽస్తు యో నో మనోరథః॥
ఇతి మన్త్రం జపన్నిత్యం ఆరరాధ చతుర్ముఖమ్ ॥ 8

వర్షే పూర్ణే స భగవాన్ హంసారూఢః సరోజభూః ।
ఆవిర్బభూవ పురతః సింహోదస్య తపస్వినః ॥ 9





# పదునొకండవ అధ్యాయము

## సింహోదుడను రాక్షసుని వృత్తాంతము

భృగుమహర్షి :-

భృగుమహర్షి మరల నారదునితో సకలమునెఱింగిన మౌనీంద్రా! దయాసముద్రా! జరిగినది జరుగబోవునదగు శ్రీ వేంకటాచలమాహాత్మ్యమును వింటిని. మహర్షీ! నీకనేక నమస్కారములు. 1

శ్రీ వేంకటాచలపతి ప్రళయమువరకే రూపముతో నివసించును? ఏ మొనరించును?

దీనినంతను నాకు సంగ్రహముగా తెలుపుము. దీనిని వినినపిమ్మట ఇక వినవలసినదేమియునుండ'దని యడుగగా నారదుడిట్లు తెలిపెను. 3

నారదుడు :-

భృగుమహర్షీ! రాబోవువృత్తాంతమును తెలుపు సందర్భమున నగస్త్యుడు తెలిపిన శ్రీ వేంకటాచలపతి చరిత్రమును తెలిపెదను. వినుము. 4

చక్రవర్తియను రాజు భూమిని పాలించుచుండగా సింహోదుడను బలవంతుడగు రాక్షసుడుండును. 5

ఆ దుర్మార్గుడు పాపనాశనమున కుత్తరమున క్రోశదూరమున బ్రహ్మనుగూర్చి ధ్యానించుచు తపస్సును చేయును. 6

'అఘవినాశ'నియను సరస్సులో మూడువేళలయందు స్నానమొనరించి 'ప్రజాపతీ! నీకంటె నితరులు నాకు ప్రపంచమున లేరు. 7

మేము శుభములనొందెదముగాక! మా మనోరథము లీడేరునుగాక'యను మంత్రమును జపించుచు చతురానను నారాధించుచు తపమాచరించెను. 8

ఒక సంవత్సరము పూర్తి అయిన వెంటనే పద్మభవుడు హంసపై నధిరోహించి సింహోదుని యెదుట ప్రత్యక్షమై 9

బ్రహ్మో :-

ఉత్తిష్ఠో త్తిష్ఠ భద్రం తే సింహాద! కుశలీ భవ ।
తపసా తవ తుష్టోఽస్మి వరం వరయ సువ్రత ॥ 10

నమో నమస్తే విశ్వేశ సర్వకారణకారణ ।
యది ప్రీతోఽసి భగవన్ దేహి మే వర ముత్తమమ్ ॥ 11

దేవదానవగన్ధర్వ యక్షరాక్షసపన్నగాః ।
వశే తు మమ వర్తన్తాం తేభ్యో న చ భయం మమ ॥ 12

సింహాదవచనం శ్రుత్వా తథాఽస్త్వి తి విరిఞ్చనః ।
ఆభాష్యాఽన్తర్దధే సాకం యోగీశైరస్య పశ్యతః ॥ 13

తదా ప్రభృతి దుష్టాత్మా బబాధే దేవతాగణాన్ ।
క్షత్రియైః సహ దేవాంశై మునీనన్యాంశ్చ మానవాన్ ॥ 14

## సింహాదభీతదేవానాం శ్రీనివాససమీపాగమనమ్

ఏవం తేనార్దితా దేవా మునయశ్చ తపోధనాః ।
శరణ్యం శరణం జగ్ముః వేఙ్కటేశం యథా నిధిమ్ ॥ 15

దేవాః :-

దైత్యారే! దేవదేవేశ! శరణాగతవత్సల ।
త్రాహి నః పుణ్డరీకాక్ష! సింహాదాదసురాధమాత్ ॥ 16

త్రిలోకీం బాధతే నిత్యం అనుభుఙ్క్తే చ రూపిణీమ్ ।
సింహాదః కౄరచారిత్రః పాపః ప్రాప్తవరో విధేః ॥ 17

ఇతి తేషాం వచః శ్రుత్వా భగవాన్ భూతభావనః ।
మేఘధ్వని గభారేణ వచసాఽన్వగ్రహీత్ సురాన్ ॥ 18

## అథయాగత దేవానాం చక్రవర్తి నికటగమనాయ భగవదాజ్ఞా

అభయం బ్రహ్మణా దత్తం దేవేభ్యః సురసత్తమాః ।
న దానవా శ్చ తం ఘ్నన్తి నా సురా న చ పన్నగాః ॥ 19





బ్రహ్మ :-

సింహాదా! లెమ్ము, లెమ్ము, నీకు శుభమగుగాక! నీవు సుఖముగా నుండుము. నీ తపమునకు మెచ్చితిని. వరమును కోరుకొమ్మ'ని పలికెను. 10

సింహాదుడంతట విశ్వేశ్వరా! సకలకారణభూతా । నీవు సంతసించిన నాకొక నుత్కృష్ట వరమొసంగుము. 11

దేవతలు, రాక్షసులు, గంధర్వులు, యక్షులు, రాక్షసులు పాములు నా యాజ్ఞానుసారము మెలంగవలయును. వాటినుండి నాకు భయముకలుగరా'దని వరమును కోరినంతనే 12

చతురాననుడట్లేయగుగాక! యనివరమునొసంగి సింహాదుడు చూచుచుండగా యోగీంద్రులతో నంతర్ధానము నందెను. 13

ఆనాటి నుండియు సింహాదుడు దేవతాసమూహములను, దేవుని అంశమున జనించిన రాజులను, మునీంద్రులు మున్నగువారిని, మనుజులను బాధింప నారంభించెను. 14

## సింహాదుని వలన భయపడి దేవతలు శ్రీనివాసునివద్దకు వచ్చుట

ఈ విధముగా నా రాక్షసునిచే పీడింపబడిన మౌనివర్యులు, తపోధనులు పెన్నిధివలె శ్రీ వేంకటేశుని శరణుజొచ్చిరి. 15

దేవాః :-

రాక్షసులంద్రుంచువాడా! దేవాదిదేవా! ఆర్తత్రాణపరాయణా! మమ్ముల సింహాదుడను నీచరాక్షసుని బారినుండి కాపాడుము. 16

వాడు ముల్లోకములను బాధించుచున్నాడు. సుందరీమణు లను బలాత్కరించు చున్నాడు. అతడు మిక్కిలి క్రూరుడు. చతుర్ముఖునివలన వరములను పొందియున్నాడు. 17

అని వారు తెలుపగా విని శ్రీనివాసుడు మేఘమును బోలిన గంభీరస్వరముతో నిట్లనుగ్రహించెను. 18

## అభయమొసంగమని తనవద్ద కెతెంచిన దేవతలను చక్రవర్తి యొద్దకు వెళ్ళుదని శ్రీనివాసుదాజ్ఞాపించుట

దేవవరేణ్యులారా! బ్రహ్మ ఆదుర్మార్గుడగు సింహాదునకు దేవతలనుండియు, రాక్షసులనుండియు, నాగులనుండియు, 19

నైవ శక్తి ర్మనుష్యాణాం సంహారేఽస్య దురాత్మనః ।
సహాయాస్తస్య బహవః సన్తి దైత్యాంశసమ్భవాః ॥ 20

ఖరః కడారః పిఙ్గాక్షః కనకః కద్రువః కపిః ।
ఏతే హిరణాకులజాః షట్ బాణస్యా త్ర సన్తి హి ॥ 21

ప్రహ్లాదాయ వరో దత్తః పురా ప్రీతిజుషా మయా ।
తద్వంశ్యా నైవ హన్తవ్యాః సత్యపి త్రిజగత్క్షయే ॥ 22

తత్రోపాయం ప్రవక్ష్యామి సింహోదక్షపణాయ వః ।
చక్రవర్తీ వసత్యత్ర కాళహస్తిసమీపతః ॥ 23

సువర్ణముఖరీతీరే పశ్చిమే పుణ్యధామని ।
సమాప్యాయయత, స్వాంశైర్మద్భక్తం చక్రవర్తినమ్ ॥ 24

సింహోదం సుమహాబాహుం మహాబలపరాక్రమమ్ ।
స సంహరిష్యతి బలీ రాక్షసానివ రాఘవః ॥ 25

స్వస్థా భవత దేవేశాః సర్వం భద్రం భవిష్యతి ।
ఇత్యుక్త్వా భగవాన్ విష్ణుః సర్వభూతాత్మభావనః ।
విసర్జయామాస సురాన్ విమానం చావిశత్ ప్రభుః ॥ 26

### భగవదాజ్ఞయా దేవానాం ద్విజవేషేణ చక్రవర్తి నికటగమనమ్

తతో దేవాః సగన్ధర్వాః సిద్ధాశ్చ పరమర్షయః ।
అనుగ్రహీతుకామాస్తం ఆజగ్ముశ్చక్రవర్తినమ్ ॥ 27

బ్రాహ్మణాకారమాలమ్బ్య దేవగన్ధర్వతాపసాః ।
శుభాశిషం ప్రయుఞ్జానా రాజానముపతస్థిరే ॥ 28

ఆగతాంస్తాన్ మహాభాగః పూజయిత్వా యథావిధి ।
ప్రపచ్ఛ కుశలం సర్వాన్ అభివాదనపూర్వకమ్ ॥ 29

పూజితాస్తేన భూపేన దేవా బ్రాహ్మణవిగ్రహాః ।
అబ్రువన్నేకకణ్ఠాస్తే రాజానం ప్రశ్రయానతమ్ ॥ 30





మనుష్యులనుండియు చావులేకుండునట్లు వరము నొసంగెను. రాక్షసాంశమున బుట్టిన వారెందరో వానికి సహాయులు కలరు. వారు 20

ఖరుడు, కడారుడు, పింగాక్షుడు, కనకుడు, కద్రువుడు, కపి యను బాణుని సంతతివారార్గురును నీచకులమున పుట్టినవారు. 21

సంతోషాంతరంగుడనై మున్ను నేనుప్రహ్లాదుని వంశము వారెంతముల్లోకములవారిని నాశమొనరించినను వారినెవరును చంపరాదని వరమొసంగితిని 22

సింహోదుని చంపునుపాయమును చెప్పెదను. కాళహస్తి సమీపమున 23

సువర్ణముఖరీ నదీతీరమునకు పశ్చిమమున పవిత్రప్రదేశమున చక్రవర్తి నివసించు చున్నాడు. నా భక్తుడగు నా చక్రవర్తిని మీమీ యంశలచే ప్రవృద్ధబలుని గావింపుడు.

గొప్ప భుజశాలియగు నా సింహోదుని శ్రీరామచంద్రుడు రాక్షసులను సంహరించి నట్లు సంహరించగలడు. 25

మీరందరును స్వస్థచిత్తులుకండు. మీకు శుభముజరుగు'నని పలికి సకల ప్రాణుల కంతరాత్మయై విరాజిల్లెడు శ్రీనివాసుడు దేవతలను విడచి తన విమానమున ప్రవేశించెను. 26

### భగవంతుని యాజ్ఞచే దేవతలు బ్రాహ్మణవేషముతో చక్రవర్తివద్దకేగుట

దేవతలు, గంధర్వులతోను, సిద్ధులతోను, మహర్షులతోను చక్రవర్తిననుగ్రహింప జేసుకొనగోరి 27

బ్రాహ్మణవేషములతో వచ్చి రాజునకాశీస్సులనొసంగుచు సమీపించిరి. 28

వచ్చినవారి నందరను చక్రవర్తి యథాశాస్త్రముగా గౌరవించి నమస్కరించుచు కుశలమునడిగెను. 29

బ్రాహ్మణవేషధారులగు దేవతలాతనిచే పూజింపబడి యొకే స్వరమున వినయాన్వితు డగు నాతనితో నొకేమాటగా నీ క్రింది విధముగా బల్కిరి. 30

## సింహాదవధాయ చక్రవర్తినం ప్రతి దేవకృతచోదనా

బ్రాహ్మణాః :-

రాజన్! కుశల మస్మాకం త్వయి శాసతి మేదినీమ్ ।
న హిసూర్యే ప్రతపతి లోకే సమ్భవ్యతే తమః ॥ 31

సింహాదో నామ దైత్యేన్ద్రో బాధతే బ్రాహ్మణానిహ ।
న యజ్ఞాః సమ్ప్రవర్తన్తే న హోమా న చ సత్క్రియాః ॥ 32

ఉత్తరే పాపనాశస్య సార్ధయోజనదూరతః ।
స వసత్యసదాచారః ఖలో బ్రాహ్మణహింసకః ॥ 33

తం సంహర దురాత్మానం సర్వలోకైకకణ్టకమ్ ।
కృతస్తేఽనుగ్రహోఽస్మాభిః సర్వదేవాత్మభిర్నృప ॥ 34

చక్రవర్తీ:-

అనుగ్రహేణ యుష్మాకం సంహరామి న సంశయః।
సింహాదః కీదృశస్తస్య బ్రూత కిం వా బలం బుధాః ॥ 35

బ్రాహ్మణాః :-

విరిఞ్చినా దత్తవరః సింహాదః క్రూరవిక్రమః ।
అవధ్యః సర్వదేవానాం దేవస్య చ రథాఙ్గిణః ॥ 36

త్వమేవ తస్య రాజేన్ద్ర! సంహర్తా న చ సంశయః ।
దేవాః కుర్వన్తు సర్వేఽపి సన్నిధానం త్వయి ప్రభో ॥ 37

ఇత్యుక్త్వా బ్రాహ్మణాస్సర్వే సమ్ప్రయుజ్య జయాఽఽశిషః।
అన్తర్ధానం గతాస్తత్ర తదద్భుతమివాభవత్ ॥ 38

## సింహాదవధోపాయవేదనాయ భగవత్సన్నిధిం ప్రతి చక్రవర్తిగమనమ్

అథ రాజా మహాతేజా శ్చక్రవర్తీ స ధార్మికః ।
మన్త్రిభిర్మన్త్రయామాస వధోపాయం దురాత్మనః ॥ 39







## దేవతలు సింహాదుని సంహరించుటకై చక్రవర్తిని పురిగొల్పుట

బ్రహ్మాదులు :-

రాజా! నీవు భూమిని పరిపాలించుచుండగా మేమందరము క్షేమముగనే యున్నాము. సూర్యుడు ప్రజ్వరిల్లుచుండగా లోకమున అంధకారముండదుకదా! 31

సింహాదుడను రాక్షసుడు బ్రాహ్మణులను బాధించు చున్నాడు. యజ్ఞములుగాని, హోమములుగాని, సత్కర్మలు గాని జరుగుటలేదు. 32

దుష్కర్మనిరతుడు, దుష్టుడు, బ్రాహ్మణద్వేషియునగు సింహాదుడు పాపనాశనమున కుత్తర దిక్కున యోజనన్నర దూరమున నివసించుచున్నాడు. 33

ఆ దుర్మార్గుడును, సకలలోకహింసకుడునగు సింహాదుని సంహరింపుము. మేమందరము దేవతాస్వరూపులము. నిన్ననుగ్రహించుటకే వచ్చియున్నా'మని ప్రార్థించిరి. 34

చక్రవర్తి:-

చక్రవర్తి వారి ప్రార్థన నాలకించి భూదేవవరులారా! మీ అనుగ్రహముచే నేను సింహాదుని సంహరింపగలను. సింహాదుడెటువంటివాడు? వాని బలమెట్టిదియో తెలుపు'డని యడిగెను. 35

బ్రాహ్మణులు :-

బ్రాహ్మణవేషధారులగు దేవతలు 'చక్రవర్తీ'! సింహాదుడు దుష్టపరాక్రమముకలవాడు. బ్రహ్మవలన వరములను పొందినవాడు. దేవతలకెవ్వరికిని తుదకు విష్ణునకైన చంపశక్యముకానివాడు. 36

రాజేంద్రా! నీవే యాతనిని చంపకలిగినవాడవనుటలో సందియములేదు. దేవతలందరును నీయందు ఆవహించి యుందు'రని 37

పలికి బ్రాహ్మణులందరు నాశీర్వాదములను పలికి యంతర్ధానమునందిరి. అది మిక్కిలి యాశ్చర్యకర మాయెను. 38

## సింహాదుని చంపునుపాయము నెఱుంగుటకై భగవంతునివద్దకు చక్రవర్తి వెళ్ళుట

అంతట రాజగు చక్రవర్తి తన మంత్రులతో దుర్మార్గుడగు సింహాదుని చంపుటకై యుపాయమునాలోచించిన పిమ్మట 39

నిశ్చిత్య కృత్యవిత్ కృత్యం మన్త్రిభిస్సహ మన్త్రవిత్ ।
జగామ వేఙ్కటేశస్య సన్నిధిం పరయా ముదా ॥ 40

స్వర్ణపత్రైః స్వర్ణపుష్పైః తులసీదళసంయుతైః ।
అర్చయిత్వా యథాపూర్వం వేఙ్కటేశం నృపోఽవదత్॥ 41

బ్రాహ్మణప్రవరాః స్వామిన్ సింహాదేన నిపీడితాః ।
తత్సంహారనియోగం మే ప్రదదుః కిం కరోమ్యహమ్॥ 42

## చక్రవర్తి కృతాసురవధార్థకభగవద్దత్తపఞ్చాయుధధారణమ్

**శ్రీభగవాన్ :-**
శఙ్ఖచక్రే ప్రదాస్యామి భావిసాయుజ్యసూచకే ।
తథా కౌమోదకీం శార్ఙ్గం నన్దకఞ్చ మహామతే ॥ 43

పఞ్చాయుధధరో భూత్వా దురాత్మానం సురద్రుహమ్।
సబన్ధువర్గం సామాత్యం జహి సఙ్గ్రామమణ్డలే ॥ 44

ఇత్యుక్త్వా ప్రదదౌ తస్మై శుచయే చక్రవర్తినే ।
శఙ్ఖచక్రగదాశార్ఙ్గ ఖడ్గాని మధుసూదనః ॥ 45

## సింహాదేన సహ యుద్ధాయ కిరాతరూపేణ చక్రవర్తిగమనమ్

తతః స రాజతనయః పునశ్చ స్వపురం గతః ।
సేనాం సంయోజయామాస దేవతేజస్సమేధితామ్ ॥ 46

సర్వదైవతతేజోభి రుపబ్రుంహితవిగ్రహః ।
కైరాతం వపురాస్థాయ ప్రతస్థే సహసైతికః ॥ 47

కిరాతవపుషస్సర్వే సహితా విశ్వకద్రుభిః ।
సమేతం మృగయాసక్తం చక్రవర్తినమన్వయుః ॥ 48





ఆలోచనలో నిపుణుడగు చక్రవర్తి మంత్రులతో కలసి తన కర్తవ్యమును నిశ్చయించి శ్రీ వేంకటేశ్వరుని సన్నిధికి సంతోషముతో నేగెను. 40

అచ్చట వెంకటేశ్వరుని తులసీదళములతోను, బంగారు రేకులతోను, బంగారు పుష్పములతోను వెనుకటివలెనే పూజించి 41

'స్వామీ! బ్రాహ్మణశ్రేష్ఠులందరును సింహాదునిచే పీడింపబడిన వానిని చంపు బాధ్యతను నాకప్పగించిరి, నేనేమి చేయవలెను? 42

## రాక్షససంహారమునకై శ్రీనివాసుడు తన పంచాయుధములను చక్రవర్తికొసంగగా వాటిని చక్రవర్తి ధరించుట

**శ్రీ భగవానుడు :-**
ఓ రాజా! బుద్ధిమంతుడవైన నీకు రాబోవు సాయుజ్య మనెడు మోక్షాకారమును సూచించు శంఖచక్రములను, కౌమోదకి యను గదను, శారంగమను ధనస్సును, నందకమను ఖడ్గమును ఇచ్చెదను. 43

పంచాయుధములను ధరించి, దుష్టుడును, దేవతలను హింసించువాడునగు రాక్షసుని బంధువులతోను, మంత్రులతోను, యుద్ధభూమిలో జయింపు'మని 44

భగవానుడు చక్రవర్తికి తన పంచాయుధములగు శంఖ, చక్ర, గద, శార్ఙ్గ, ఖడ్గముల నొసంగెను. 45

## సింహాదునితో యుద్ధమొనర్చుటకు కిరాతరూపమున చక్రవర్తివెళ్ళుట

అంతట రాజు తన పట్టణమునకేగి దేవతాతేజముతో బలసియున్న సేనను కూర్చుకొని 46

సకల దేవతాతేజస్సులచే నినుమడింపజేయబడిన శరీరము కలవాడై కిరాత రూపమును ధరించి సైనికులతోకూడ బయలుదేరెను. 47

సైనికులందరును బోయవారి వేషములతో వేటకుక్కలను వెంటబెట్టుకొని వేట యందాసక్తిగల చక్రవర్తిననుగమించిరి. 48

ఘ్నన్తో వ్యాఘ్రాన్ వృకాన్ సింహాన్ తరక్షూన్ శల్యకాన్ కిటీన్ ।
ప్రతీరం పాపనాశస్య ప్రాపూ రాజేన్ద్రసద్భటాః ॥ 49

చోళరాజకుమారస్య వాహినీ బలగర్వితా ।
మన్దం మన్దం ప్రతీయాయ ఘోరసింహోదకాననమ్॥ 50

వనదుర్గాద్వినిష్క్రమ్య సింహోదో దైత్యభూపతిః ।
అవైక్షత కిరాతాంస్తాన్ నిర్విషాదః స్మితాననః ॥ 51

'న దేవా న చ దైతేయా న గన్ధర్వా న దానవాః ।
న చక్రవర్తినః సైన్యం కిమర్థం నో భయాధృతా' ॥ 52

ఇతి నిశ్చిత్య ధీరాత్మా నిర్గతః సైనికైస్సహ।
సింహోదః సింహమారుహ్య ప్రతీయాయ ప్రభోర్బలమ్॥ 53

కోట్యా శతసహస్రేణ ఖరసైన్యేన నిర్యయౌ ।
సర్వతః సహితః సైన్యైః కడారః షష్టికోటిభిః ॥ 54

పిఙ్గాక్షః సప్తకోటీభిః కనకో దశకోటిభిః ।
కద్రుకోఽన్యోఽర్బుదానీకః కపిః పద్మాసురావృతః ॥ 55

అన్యే చ దైత్యపతయః స్వస్వసైన్యసమావృతాః ।
ఆగతా స్సర్వ ఏవైతే మిలిత్వాఽక్షౌహిణీశతమ్ ॥ 56

### పాపనాశనతీర్థసమీపప్రవృత్త చక్రవర్తి సింహోదయుద్ధక్రమః

త్రిదశాక్షౌహిణీనాథః చక్రవర్తీ మహాబలః ।
సింహోదేన సమం యుద్ధం చకార భగవత్ప్రియః ॥ 57

సేనయోరుభయోశ్చాథ సింహోదహరిభక్తయోః ।
సమరః సుమహానాసీత్ గఙ్గాయమునయోర్యథా ॥ 58

విమానరత్నాన్యారుహ్య ప్రవీరవరణోత్సుకమ్ ।
ఆగతం దేవగాణిక్యం మధ్యే గగనమణ్డలమ్ ॥ 59





ఆ రాజభటులందరును పెద్దపులులను, తోడేళ్ళను, సింహములను, చిరుతపులులను, ముళ్ళపందులను, అడవి పందులను వేటాడుచు పాపనాశనతీర్థరాజమును జేరిరి.

అటనుండి వారుబలముచే గర్వించుచు మెల్లమెల్లగా భయంకరమగు సింహోదుడు నివసించుచున్న యడవికి జేరిరి. 50

రాక్షసరాజగు సింహోదుడు వనమునందలి తన కోటనుండి బయటకువచ్చి విచారములేక చిరునవ్వు నవ్వుచు నా బోయవారిని గాంచి 51

దేవతలుగాని, రాక్షసులుగాని, గంధర్వులుగాని, దానవులు గాని చక్రవర్తి సైన్యము గాని నన్నెదుర్కొనజాలరు. నాకు భయమెందులకు? 52

అని నిశ్చయించి ధైర్యమునుబూని సింహమునెక్కి సైని కులతోగూడ బయలువెడలి చక్రవర్తి సైన్యము నెదుర్కొనెను. 53

కోట్లకొలది, నూర్లకొలది, వేలకొలది సైనికులతో ఖరుడును, ఆరుకోట్ల సైనికులతో కడారుడును 54

ఏడుకోట్ల సైనికులతో పింగాక్షుడును, పదికోట్ల సైనికులతో కనకుడును, అర్బుద సైనికులతో కద్రుకుడును, నూరుకోట్ల రాక్షసులతో కపియనువాడును. 55

ఇతర దైత్యేంద్రులు తమ తమ సైన్యముతో కలిసి మొత్తము నూరక్షౌహిణుల సైన్యముతో వెళ్ళిరి. 56

### పాపనాశన తీర్థ సమీపమున జరిగిన చక్రవర్తి సింహోదుల యుద్ధక్రమము

మూడువందల అక్షౌహిణులకు ప్రభువును, పరాక్రమ శాలియు, భగవత్ప్రియుడునగు చక్రవర్తి సింహోదునితో సమానముగా యుద్ధమొనరించెను. 57

గంగా యమునకు సంభవించు యుద్ధమువలె సింహోద చక్రవర్తుల సైన్యముల యుద్ధము చెలరేగెను. 58

దేవతాసమూహములు శ్రేష్ఠములగు విమానములపై నధిష్ఠించి రణరంగమునందలి వీరాధివీరుల చూచు కౌతుకముతో నాకాశమధ్యమున నిలచెను. 59

ఆగతా దేవతా స్సర్వాః పరమేష్ఠిపురోగమాః ।
ద్రష్టుకామా మహాయుద్ధం దైత్యరాజాధిరాజయోః ॥ 60

తతో యుద్ధం సమభవత్ సింహాదనృపసేనయోః ।
వరార్థే కలహం చక్రుః దేవ్యశ్చాప్సరసో మిథః ॥ 61

సేనాసు క్షీయమాణాసు చక్రవర్తీ ధృతాగ్రహః ।
శార్ఙ్గం ధనురుపాదాయ సన్దధే నిశితాన్ శరాన్ ॥ 62

బాణేనైకేన రాజేన్ద్రో జఘాన దశవింశతిమ్ ।
శతం సహస్రమయుతం నియుతం ప్రయుతం తథా॥ 63

తస్య విక్రమమాలోక్య సింహాదః సింహవాహనః ।
గదయా రాజరాజాశ్వం నిజఘానాతిరంహసా ॥ 64

నిహతే తురగే రాజా గజమైరావతోపమమ్ ।
ఆరుహ్య మఘవే వాఽన్యో గదాం కౌమోదకీం దధౌ॥ 65

సా విసృష్టా నృపేన్ద్రేణ హత్వా సింహాదవాహనమ్ ।
మమర్దాక్షౌహిణీషష్టిం పునః రాజానమాశ్రితా ॥ 66

మాయామాస్థాయ సింహాదః ప్రభూతాఙ్చ క్షణాన్తరే ।
పున రుజ్జీవయామాస సేనాం కౌమోదకీహతామ్ ॥ 67

సైనికోజ్జీవనం దృష్ట్వా సింహాదస్య మహౌజసః ।
విస్మితాః సస్మితాశ్చాసన్ దివి దేవాశ్చ తాపసాః ॥ 68

అర్ధచన్ద్రేణ బాణేన శార్ఙ్గమాదాయ వీర్యవాన్ ।
శతవారం చ చిచ్ఛేద సింహాదస్య శిరో నృపః ॥ 69

కృత్తం కృత్తం పునః కృత్తం పునర్జాతం పునః పునః ।
వీక్షమాణాః శిరో దేవా విషాదం ప్రతిపేదిరే ॥ 70







ఆ రాక్షస మానుష రాజుల యుద్ధమును జూచు వేడ్కతో బ్రహ్మాది దేవతలందరును విచ్చేసిరి. 60

సింహాద చక్రవర్తి సైన్యములకు యుద్ధము జరుగుచుండగా అప్సరాంగనలు యుద్ధమున మరణించి వీరస్వర్గము నలంకరించు వరులకొరకు నాకు నాకు అని కలహము సంభవించెను. 61

చక్రవర్తి తన సైన్యము క్షీణించుటనుగాంచి శార్ఙ్గమను ధనుస్సును చేబట్టి వాడి బాణములను సంధించి 62

ఒక బాణముచేతనే పదిమందిని, యిరువది నూరుమందిని, వేయిమందిని యిట్లు వేలకొలది, పదివేలకొలది, లక్షల కొలది, పదిలక్షలకొలది సైన్యమును నాశనమొనరించెను. 63

అతని పరాక్రమమును గాంచిన సింహవాహనము నధిష్ఠించిన సింహాదుడు గదతో నతివేగమున చక్రవర్తి గుఱ్ఱమును కొట్టెను. 64

గుఱ్ఱము చనిపోయినంతనే చక్రవర్తి యైరావతమును బోలిన యేనుగుపై నెక్కి యపరదేవేంద్రునివలె విరాజిల్లుచు కౌమోదకియను గదను ధరించెను. 65

ఆ గద రాజుచే విడవబడి సింహాదుని వాహనమును చంపి అరువది అక్షౌహిణుల సేనను నాశనమొనరించి మరల రాజునొద్దకుజేరెను. 66

సింహాదుడును గొప్ప మాయచే కౌమోదకిచే చంపబడిన తనసేననంతను మరల బ్రతికించెను. 67

సింహాదుని సైనికులందరు బ్రతుకుటను గాంచి దేవత లును, తాపసులు నాశ్చర్యమునుచెంది మందస్మితము నొనరించిరి. 68

పిమ్మట చక్రవర్తి అర్ధచంద్రాకారముగనుండు బాణముతో శార్ఙ్గమును తీసికొని నూరుమార్లు సింహాదునిశిరమును ద్రుంచెను. 69

ఎన్నిమారులు రాజు ఛేదించిన నన్నిమారులును పుట్టుచున్న సింహాదుని శిరమును గాంచి దేవతలు దుఃఖించసాగిరి. 70

అస్త్రం సన్ధాయ గాంధర్వం శార్ఙ్గే శ్రీపతివల్లభః ।
ప్రాయుఙ్క్త వైరిసేనాయాం రామో మూలబలే యథా॥ 71

ఖాదన్తః ప్రహరన్తశ్చ దైతేయాన్తే పరస్పరమ్ ।
ఉన్మత్తా ఇవ భూతేన గ్రస్తా ఇవ చ బభ్రముః ॥ 72

## సమరసమయే చక్రవర్తినే వాయుకృత సుదర్శనమన్త్రోపదేశః

విరిఞ్చేనాఽభ్యనుజ్ఞాతో వాయుః బ్రాహ్మణరూపధృత్।
జజాప నృపతేః కర్ణే సౌదర్శన షడక్షరమ్ ॥ 73

గోబ్రాహ్మణహితార్థాయ చక్రేణ నృపనన్దన ।
హర దైత్యశిర శ్శీఘ్ర మిత్యుక్త్వా న్తర్దధే చ సః ॥ 74

## చక్రాయుధేన చక్రవర్తికృతసింహాదవధప్రకారః

బ్రాహ్మణస్య వచః శ్రుత్వా చక్రవర్తీ మహామనాః ।
సుదర్శనం సహస్రార మాదధే భగవానివ ॥ 75

చక్రపాణిం నృపం వీక్ష్య మత్వా చక్రధరం హరిమ్ ।
భయవిభ్రాన్తచిత్తస్యం సింహాదస్య శిరస్తదా ।
సుదర్శనేన చిచ్ఛేద చక్రవర్త్యపునర్భవమ్ ॥ 76

అన్యే తు తస్యానుచరా దైత్యవీరాస్ససైనికాః ।
గాన్ధర్వమోహితాస్తస్థుః తత్రైవ రణమణ్డలే ॥ 77

తస్యోపరి నరేన్ద్రస్య పుష్పవర్షాణి జజ్ఞిరే ।
అథ చామరవాద్యాని వాద్యన్తే స్మ సమన్తతః ॥ 78

అశరీరిగిరం శ్రుత్వా చోళరాజస్య నన్దనః ।
అస్త్రస్య మోహనస్యాఽస్య న చక్రే ప్రతిసంహృతిమ్ ॥ 79





శ్రీరామచంద్రుడు రావణుని మూలసైన్యముపై నుపయోగించినట్లు శ్రియఃపతి కతిప్రియుడగు చక్రవర్తి గాంధర్వాస్త్రమును శత్రుసేనపై ప్రయోగించెను. 71

రాక్షసులు తమలో తామొకరినొకరు భక్షించుచు కొట్టుకొనుచు పిచ్చివారివలెను, పిశాచావిష్టులవలెను తిరుగసాగిరి. 72

## యుద్ధసమయమున చక్రవర్తికి వాయుదేవుడు సుదర్శన మంత్రమునుపదేశించుట

బ్రహ్మ ఆజ్ఞానుసారము వాయువు బ్రాహ్మణవేషము ధరించి వచ్చి రాజు చెవిలో 'ఓం సుదర్శనాయ' యను షడక్షరి( ఆరుఅక్షరముల) మంత్రమునుపదేశించి73

రాజా! గోవులకును బ్రాహ్మణులకును మేలునొనరింపగోరి రాక్షసుని శిరమును శీఘ్రముగా ఖండింపు'మని పలికి యంతర్ధానమునందెను. 74

## చక్రవర్తి చక్రాయుధముతో సింహాదుని వధించిన విధమును వర్ణించుట

బ్రాహ్మణుని మాటను విని బుద్ధిమంతుడగు చక్రవర్తి వేయి అంచులుగల సుదర్శనచక్రమును భగవంతుడువలె ధరించెను. 75

చక్రమును చేతధరించిన రాజునుగాంచి శ్రీమన్నారాయణు డని తలంచి భయవిహ్వలమనస్కుడగు సింహాదుని శిరమును చక్రవర్తి మరల పుట్టకుండునట్లు సుదర్శనముతో ఛేదించెను. 76

సింహాదుని సైనికులగు రాక్షసులందరును గాంధర్వాస్త్ర మోహితులై నిలచిరి. ఆ యుద్ధరంగమందే 77

రాజుపై పుష్పవర్షము కురిసెను. అంతటను దేవవాయిద్య ములు మ్రోగెను. 78

ఆకాశవాణి మాటప్రకారము చక్రవర్తి మోహనాస్త్రము (గాంధర్వాస్త్రమును) నుపసంహరింపలేదు. 79

శ్రీనారదః:-

ఏవముక్తమగస్త్యేన యథోక్తం భవతో మయా ।
అన్యచ్చ కిఞ్చిద్వక్తవ్యం ఉచ్యతే చరితం మయా ॥ 80

కలౌ యుగే నరా స్సర్వే తత్రాఽఽయోధనమణ్డలే ।
శ్రోష్యన్తి దైత్యవీరాణాం రాత్రౌ కోలాహలం సదా ॥ 81

క్షేత్రపాలాజ్ఞయా సర్వే సింహాదాసురసైనికాః ।
నయనాగోచరా నృణాం భ్రమిష్యన్తి తతస్తతః ॥ 82

తతః సింహాదసంహారీ చక్రవర్తీ మహీపతిః ।
వ్యజిజ్ఞపత్ స్వవృత్తాన్తం వేఙ్కటేశాయ సర్వతః ॥ 83

శఙ్ఖచక్రగదాశార్ఙ్గః నన్దకాన్ నృపనన్దనః ।
అర్పయామాసహరయే వేఙ్కటాద్రినివాసినే ॥ 84

## భగవత్కృతపఞ్చాయుధకృతనిర్ణయః

రాజానఞ్చ తథా పఞ్చాయుధాన్యపి చ మాధవః ।
ఉవాచ మేఘనిర్ఘోష గమ్భీరిమభృతా గిరా ॥ 85

'రాజన్! యదేచ్ఛసి జయ మజయ్యే సామ్పరాయకే।
తదేమాన్యాయుధాన్యుచ్చైః సాహాయ్యం కుర్వతాం తవ'॥ 86

'హే! శఙ్ఖ!చక్ర! శార్ఙ్గ అసే కౌమోదకి । మహాగదే !।
రాజ్ఞోఽస్య కామదాః కాలే స్వస్వతీర్థేషు తిష్ఠత ॥ 87

స్నాతానాం స్వస్వతీర్థేషు మమ సాయుజ్యభోగదాః ।
విహరధ్వం యథాకామం మయి ధ్యానపరాయణాః ॥ 88

దత్తైర్యుష్మాభిరేతస్య సాయుజ్యం యదిహాఽఽదిశమ్।
తన్న వ్యాహన్యతాం సద్యః పునరాగమనేన వః ॥ 89





శ్రీ నారదుడు :-

ఇట్లగస్త్యుడు చెప్పినదానినంతను మీకు తెలిపితిని. ఇంకను కొంతచెప్పవలసిన చరితము చెప్పెదను. 80

కలియుగమున జనులందరును నాయుద్ధరంగమున రాక్షసవీరుల కలకల ధ్వని రాత్రులలో వినజాలుదురు. 81

ఆ క్షేత్రపాలకుని యాజ్ఞచే సింహాదుని సైనికులందరును మనుజుల కండ్లకుకానరాక ఇటునటు సంచరించు చుందురు. 82

పిమ్మట సింహాదసంహారము నొనరించిన రాజు శ్రీ వేంకటాచలపతితో తన వృత్తాంతమునంత విన్నవించుకొని 83

శంఖ, చక్ర, గద, శార్ఙ్గ, నందకములను శ్రీనివాసుని కర్పించెను. 84

## భగవంతుడు పంచాయుధములకు వాటి కర్తవ్యమును నిర్ణయించుట

శ్రియఃపతి రాజును అట్లే పంచాయుధములను గాంచి మేఘగర్జనను బోలిన గంభీరమగు వాక్కుతో నట్లానితిచ్చెను. 85

రాజా! జయింపశక్యముగాని యుద్ధమున నీవు జయమును కోరినపుడీయా యుధములన్నియు నీ కత్యధిక సాహాయ్యము నొసంగు'నని పలికి యాయుధములతో

ఓ శంఖమా! చక్రమా! శార్ఙ్గమా! కౌమోదకీ గదారాజమా! మీరందరీ రాజున కవసరసమయములలో నాతడు కోరిన సాహాయ్యము నొనరించుచు మీమీ స్థలములలో నుండుడు. 87

మీమీ తీర్థములలో స్నానమొనరించినవారికి నా సాయుజ్యము నొసంగుచు నాయందు చిత్తమునుంచి మీ యిచ్ఛ వచ్చినరీతిని విహరించుడు. 88

మిమ్ముల నీ రాజునకొసంగి నా సాయుజ్యము నొసంగితిని. మీరు వెంటనే ఇపుడే నావద్దకు మరలివచ్చి నేనీతని కొసంగిన సాయుజ్యమును చెడగొట్టవలదు. 89

మానసా మే స్త సద్యోఽహం ప్రత్యక్షవిగతాయుధః ।
కఞ్చిత్కాలం వసిష్యామి తతః కేనా పి హేతునా ॥ 90

కలౌ కశ్చిన్మహాభాగః శఙ్ఖచక్రే తు కృత్రిమే ।
కారయిత్వా స్థాపయితా విమానాదీంశ్చ మే పునః ॥ 91

తతస్తద్భక్తివశగః సర్వప్రత్యక్షగోచరః ।
ఆకల్పం నివసిష్యామి వరాభయదహస్తకః ॥ 92

ఊర్ధ్వాభ్యామపి చాన్యాభ్యాం హస్తాభ్యామతిసున్దరే ।
దధానః శఙ్ఖచక్రే చ కల్పితే లోకతుష్టయే ॥ 93

'దత్తం హి మమ సాయుజ్యం మయా తే రాజనన్దన।
గచ్ఛ ప్రశాధి రాజ్యఞ్చ మాం సేవస్వ దివానిశమ్' ॥ 94

ఇత్యాజ్ఞప్తా భగవతా శఙ్ఖచక్రగదాదయః ।
శార్ఙ్గఞ్చ స్వస్వతీర్థాని పుణ్యాని ప్రతిపేదిరే ॥ 95

పుత్రోఽపి చోళరాజస్య దేవతాశాస్యవైభవః ।
జగామ నగరీం స్వీయాం మఘవేవామరావతీమ్ ॥ 96

ఇత్థం నారదవాక్యాని శ్రుత్వా భృగురుదారధీః ।
వేఙ్కటేశే పరాం ప్రీతిం అవిన్దత మహామనాః ॥ 97

భృగురపి వృషభాచలప్రభావం మునివరసఙ్కథితం నిశమ్య భూయః ।
తదను స చ విలోకితుం రమేశం స్థిరమతినా మనసా యయౌ గిరీన్ద్రమ్ ॥98

ఇతి శ్రీ బ్రహ్మాణ్డపురాణే తీర్థఖణ్డే భృగునారదసంవాదే
శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే చక్రవర్తి పరాక్రమవర్ణనం
నామ ఏకాదశోఽధ్యాయః
ఇత్థం శ్రీ బ్రహ్మాణ్డ పురాణే తీర్థఖణ్డే భృగునారదసంవాదే అదిత ఏకాదశపర్యన్తస్య
ఏకాదశాధ్యాయాత్మకస్య శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యస్య విషయోభాగః సమాప్తిమగమత్





నా మనస్సులో తలచినంతనే నావద్దకు వెంటనే వచ్చునటు లుండుదు. నేనందరకును శంఖచక్రాద్యాయుధములులేకనే కొంతకాలమువరకు దర్శనమొసంగుచుందును. అటుపిమ్మట నేదోయొక కారణముగా 90

కలియుగమున నొక పుణ్యశాలి నా శంఖచక్రములను బోలిన శంఖచక్రములను చేయించి, విమానాదులను నిర్మింపజేయును. 91

అందువలన నాతనిభక్తికివశుడనై అందరకును దర్శనమొ సంగుచు వరమును, అభయమునునొసంగు హస్తముతో 92

కృత్రిమములై మిక్కిలి సుందరమగు శంఖచక్రములను లోకుల సంతృప్తికై రెండు చేతులయందు ధరించి ప్రళయాంతమువరకు నివసింతును. 93

చక్రవర్తీ! నీకు నా సాయుజ్యము నొసంగితినికదా! నీవు పోయి రాజ్యపరిపాలన మాచరించుచు రాత్రింపవళ్ళు నన్ను సేవింపుమని యానతిచ్చెను. 94

ఇట్లు భగవంతునిచే ఆనతీయబడి శంఖ చక్రగదాద్యా యుధములు పవిత్రములగు తమ తమ తీర్థములకు వెడలిపోయెను. 95

చోళరాజపుత్రుడగు చక్రవర్తియు దేవతలచేతను ప్రార్థింప బడదగిన వైభవము కలవాడై దేవేంద్రుడమరావతిని ప్రవేశించి నటుల తన పట్టణమునకేగెను. 96

ఇట్లు గొప్ప జ్ఞానియగు భృగుమహర్షి నారదుని మాట లను విని వేంకటేశ్వరుని యందు మిక్కిలి యనురక్తుడాయెను. 97

నారదుడు చక్కగా తెలిపిన శ్రీవేంకటాచల ప్రభావమును భృగుమహర్షి విని వెంటనే తానును శ్రీశ్రియఃపతిని దర్శింపవలెనని దృఢమగు బుద్ధికలిగి శ్రీశేషాద్రికి వెళ్ళెను.

ఇది శ్రీబ్రహ్మాండ పురాణమున తీర్థఖండమున భృగునారద సంవాదమున
శ్రీవెంకటాచల మాహాత్మ్యమున చక్రవర్తి పరాక్రమమును వర్ణించుటయనెడు
పదునొకండవ అధ్యాయము.
శ్రీ బ్రహ్మాండ పురాణములోని వేంకటాచల మాహాత్మ్యము సంపూర్ణము.

# శ్రీమార్కణ్డేయపురాణే శ్రీ వేంకటాచలమాహాత్మ్యే

## ప్రథమోऽధ్యాయః

### తీర్థయాత్రేచ్ఛయా పితృనికటే మార్కణ్డేయ విజ్ఞప్తిః

ఋషయః :-

సూత! సర్వార్థతత్త్వజ్ఞ! వేదవేదాన్తపారగ!
వేఙ్కటాచలమాహాత్మ్యం వదస్వ మునిపుఙ్గవ ॥ 1

శ్రీసూతః :-

పురా మృకణ్డుతనయః పురుషోత్తమసేవయా।
దీర్ఘమాయురవాప్యాథ ముదా పరమయా మునిః ॥ 2

స్వమాశ్రమపదం గత్వా తపస్విజనసన్నిధౌ ।
మాతుః పితుః స మతిమాన్ ప్రణామమకరోద్భువి ॥ 3

అతస్తాభ్యాం యథావృత్తం ఆఖ్యాయ మునిపుఙ్గవః ।
శ్రేయస్కరం కిఞ్చిదిచ్ఛన్ కర్తుంవై వాక్యమబ్రవీత్॥ 4

మాతః పితర్మమేష్టం యత్ శృణుతం బ్రువతో మమ।
దేవతానుగ్రహోదయః పరిపూర్ణమభూత్ కిల ॥ 5

పుణ్యస్థలేషు తీర్థేషు చరితుం విద్యతే మతిః ।
'సుఖం గచ్ఛే'తి కృపయా మాం ప్రస్థాపయతం యువామ్॥ 6

లౌకికే వైదికే కార్యే పిత్రానుజ్ఞా విశిష్యతే ।
అథాబ్రవీత్ మృకణ్డు స్తు స్వపుత్రం పుత్రవత్సలః ॥ 7

పాలితోऽహం త్వయా పుత్ర కులఞ్చ మమ పాలితమ్।
పుణ్యస్థలే పుణ్యతీర్థే చలనేచ్ఛా యతస్తవ ॥ 8

తస్మాత్తవ మతిః సౌమ్య! సమ్యగేవేతి మే మతిః।
త్వాం ప్రస్థాపయితుం పుత్ర! కథం భవతి మానసమ్ ॥ 9







# శ్రీమార్కణ్డేయపురాణ శ్రీ వేంకటాచలమాహాత్మ్యమున

## మొదటి అధ్యాయము

### మార్కండేయుడు తీర్థయాత్రలకేగవలయునను కోర్కెను తండ్రితో మనవి చేయుట

మహర్షులు :-

ఋషులు మరల సూతునితో 'సకలశాస్త్రార్థముల నెఱింగిన వాడా! వేదవేదాంతముల నాసాంతమధ్యయన మొనర్చిన సూతా! శ్రీవెంకటాచల మాహాత్మ్యమును తెలుపు'మని అడిగిరి. 1

శ్రీసూతః :-

సూతుడు వారికిట్లు తెలిపెను. పూర్వము మృకండుని పుత్రుడగు మార్కండేయుడు శ్రీమన్నారాయణుని సేవించి దీర్ఘాయుర్దాయమును పొంది మిక్కిలి సంతోషముతో

తన ఆశ్రమమున కేగి తపశ్శాలులందరును కూర్చుని యుండగా తన తల్లిదండ్రులకు భూమిపై సాష్టాంగముగ నమస్కరించెను. 3

మరియు వారికి జరిగిన వృత్తాంతమునంతయును తెలిపి శ్రేయోదాయకమగు కార్యమును చేయగోరుచు నిట్లు పలికెను. 4

జననీజనకులారా! నా కోరికను తెలుపుచున్నాను. వినుడు. భగవదనుగ్రహముచే పూర్తి ఆయుర్దాయము కలిగినదికదా! 5

పవిత్ర క్షేత్రములయందు నదులయందు సంచరింప వలెనను సంకల్పము కలుగుచున్నది. 'సుఖముగా పోయిరమ్మ'ని దయతో నన్ను సాగనంపుడు. 6

లౌకికములగు కృత్యముల నొనర్చునపుడుగాని వేదవిహిత కర్మలనొనర్చునపుడుగాని తండ్రి యాజ్ఞను పాటింపవలెను. కావున నాకనుమతి నొసంగుడ'ని యడుగగా పుత్రునియందు వాత్సల్యముగల మృకండుడు 7

'నాయనా! పుణ్యక్షేత్రములను పుణ్యనదులను సేవింపవలెనను నీ కోరిక జనించుటవలన నీచే నేనును నా కులమును సంరక్షింపబడినవి. 8

చక్కగా నున్నదనియే నా యభిప్రాయము. కాని నిన్ను పంపుటకు మా మనస్సెట్లంగీకరించును? 9

పుత్రమాత్రస్య పిత్రోస్తు విరహో దుస్సహో భవేత్ ।
లోకే సర్వత్ర విదితం సత్పుత్రస్య తు కిం పునః ॥ 10

ఉత్తమోత్తమపుత్రస్త్వం వియోగస్తేఽతిదుస్సహః ।
సత్పుత్రలక్షణం సద్భిః ఉచ్యతే తత్తథైవ హి ॥ 11

యః ప్రీణయేత్ స్వచరితైః పితరం స పుత్రః ।
యద్భర్తురేవ హితమిచ్ఛతి తత్కళత్రమ్ ।
త న్మిత్ర మాపది సుఖే చ సమక్రియం యత్ ।
ఏతత్త్రయం జగతి పుణ్యకృతో లభన్తే ॥ 12

ఆవయోః ప్రియకృత్త్వం తు మతిమానాస్తికోఽప్యసి ।
కథం త్వద్విరహ స్సహ్యో భవిష్యతి సుతాఽవయోః?॥ 13

ఆనన్దేషు చ సర్వేషు స ఏకానన్ద ఉత్తమః ।
మాతాపిత్రోః సమీపే తు వర్తతే తనయో యతః ॥ 14

తనయస్య స చానన్దః తదేవ సుకృతం మహత్ ।
పిత్రోః శుశ్రూషమాణస్తు సఞ్చరేత సమీపతః ॥ 15

అత ఆవాం విహాయ త్వం కథం గచ్ఛసి తద్వద ।
శ్రీ సూతః:-
మార్కణ్డేయః స ఇత్యుక్త పితరౌ వాక్యమబ్రవీత్ ॥ 16

మాతః పితః మా చ శోకో యువయోర్మత్కృతే క్వచిత్ ।
ప్రత్యబ్దం సర్వదాఽఽగత్య యువాం పశ్యామి సర్వదా॥ 17

పుణ్యక్షేత్రాభిగమనే పుణ్యతీర్థావగాహనే ।
యత్పుణ్యం తత్కులం సర్వం పావయేదితి హి శ్రుతమ్॥ 18

కృత్వాఽఽశీర్వచనం భూయః ప్రస్థాపయతమంజసా।
ఇత్యుక్తవాక్యే తనయే నయశాలిని తావుభౌ ॥ 19

ఆలిజ్య తనయం గాఢం ఆశీర్వాదపరౌ తదా ।
చిరం జీవ! సుపుత్ర! త్వం చిరమానన్దవాన్ భవ ॥ 20





కేవల పుత్రుడనుసంబంధమున్ననే తండ్రికాతని వియో గము దుర్భరమై యుండుట లోకసహజమైయుండ నీ వంటి సుపుత్రునివియోగమును మేము భరింపగలుగుదుమా? 10

నీవు సుపుత్రులలో నగ్రగణ్యుడవు. నీవియోగము భరింపరానిది. సత్పురుషులు సుపుత్రుని లక్షణము నిట్లు వక్కాణించుచున్నారు. 11

తన నడవడికచే తండ్రిని సంతసపరచువాడే పుత్రుడు. తానెన్ని కష్టములనైన నోర్చి భర్త హితమును కోరునదియే భార్య. కష్టసుఖములలో సమానముగా ప్రవర్తించి యాదుకొనువాడే స్నేహితుడు. ఇట్టివారిని ముగ్గురును ప్రపంచమున పుణ్యాత్ములే పొందగలుగుదురు. 12

నీవు మాకు ప్రియము నొనరించువాడవు; బుద్ధిమంతుడవు. శాస్త్రమునందు భగవంతునియందు విశ్వాసముకలిగి ప్రవర్తించువాడవు. మేమెట్లు నీ వియోగమును భరించియుండగలము? 13

పుత్రుడు తమ చెంతనుండుటయే తల్లిదండ్రుల కానందములన్నిటిలో నుత్తమానందదాయకము. 14

తల్లిదండ్రులకు సేవలనొనర్చుచు వారి సమీపమున నుండుటయే పుత్రున కానందము. అదియే పుణ్య విశేషమునై యున్నది. 15

**శ్రీ సుతుడు :-**

కావున నీవు మమ్ముల నిరువురను విడచి యెట్లు వెడలుదువో చెప్పుమ'ని యడిగెను.
ఆ మాటలకు మార్కండేయుడు 16

తల్లిదండ్రులారా! నా కొఱకై విచారింపవలదు. నేను ప్రతి సంవత్సరము మీ వద్దకు వచ్చి మిమ్ము దర్శింతును. 17

పుణ్యక్షేత్రముల కేగుట పుణ్యనదులలో గ్రుంకుటవలన కలుగు పుణ్యము వాని కులమునంతను పవిత్రమొనరించునని విందుముగదా! 18

నన్నాశీర్వదించి వెంటనే పంపించుడ'ని శాస్త్రజ్ఞుడగు కుమారుడు పలుకగా తల్లిదండ్రులు 19

ఆతనిని గట్టిగా కౌగలించుకొని 'నాయనా! నీవు చాలా కాలము బ్రతుకుము. చాలాకాలమానందము నను భవింపుము. 20

చిరం ధర్మపరశ్చ త్వం ఆవయోర్హర్షమావహన్ ।
ఇత్యుక్తస్తనయః కృత్వా ప్రదక్షిణముదారధీః ॥ 21

## పిత్రనుజ్ఞయా మార్కణ్డేయకృతపుణ్యదేశతీర్థయాత్రాక్రమః

తీర్థయాత్రాం జిగమిషుః ఖేచరేణ జగామ హ ।
కాశీస్థలేఽవరుహ్యాసౌ స్నాత్వా గఙ్గాజలే శుచిః ॥ 22

తీరమారుహ్య విశ్వేశం నత్వా క్వచిదవస్థితః ।
తత్రాఽకాశే చరన్తం తం దదర్శ ఖగపుఙ్గవమ్ ।
వైష్ణవాగ్రేసరం శ్రీమత్ గరుడం పృష్టవానసౌ ॥ 23

మార్కణ్డేయః :-
విష్ణువాహ ! నమస్తుభ్యం క్వ గచ్ఛసి మహామతే ।
పుణ్యస్థలం పుణ్యతీర్థం ఇచ్ఛన్నహమిహాగతః ॥ 24

అతీవపుణ్యం కిం కిం యత్! తన్మే వద ఖగేశ్వర ।

## మార్కణ్డేయం ప్రతి గరుడోపదిష్ట శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యమ్

ఇత్యుక్తోగరుడస్తస్మై రహస్యముపదిష్టవాన్ ॥ 25

గరుడః:-
మార్కణ్డేయ! మునిశ్రేష్ఠ! శృణు తత్త్వం వదామి తే ।
తీర్థానామధికం తీర్థం స్థలానామపి చోత్తమమ్ ॥ 26

సర్వేష్వపి చ తీర్థేషు శృణుష్వ గదతో మమ!
ఇతో దక్షిణదిగ్భాగే సువర్ణముఖరీతటే ॥ 27

అస్తి శ్రీమాన్ వేఙ్కటాఖ్యో నగేన్ద్రః స్వస్తి ప్రాప్తుం శక్యతే తత్ర సర్వైః ।
వస్తుం ద్రష్టుం పరమం యోగివర్యాః స్తోతుం వాసం సర్వదా కుర్వతేఽత్ర॥28





మాకు సంతసము నొనగూర్చుచు చిరకాలము ధర్మముల నాచరించుట యందాసక్తి కలిగియుండుమని యాశీర్వ దించినంతనే బుద్ధిమంతుడగు మార్కండేయుడు తల్లిదండ్రులకు ప్రదక్షిణ మాచరించి 21

## తండ్రియనుమతితో మార్కండేయుడు పుణ్యదేశ పుణ్యతీర్థములను సేవించిన విధము

మార్కండేయుడు తీర్థయాత్రల కేగదలంచి యాకాశ మార్గమున పయనించి వారణాశియందు దిగి గంగలో స్నానమొనరించి శుచియై 22

గట్టునకు వచ్చి విశ్వనాథునికి నమస్కరించి యొకచోట నిలిచి ఆకాశమున సంచరించుచున్న విష్ణుభక్తులలో శ్రేష్ఠుడును, పక్షిరాజగు గరుత్మంతుని గాంచి యాతనితో 23

మార్కండేయుడు :-
విష్ణువునకు వాహనమైనవాడా! నీకు నమస్కారము. నీవెక్కడికేగుచున్నావు? నేను పుణ్యక్షేత్రమును, పుణ్యనదు లను దర్శింపకోరి యిచటికి వచ్చితిని. 24

## మార్కండేయునకు గరుత్మంతుడు శ్రీ వేంకటాచలమాహాత్మ్యమునుపదేశించుట

మిక్కిలి పవిత్రములగు క్షేత్రములెన్నియో తెలుపుమని యడిగెను. గరుడుదాతనికి రహస్యము నిట్లుపదేశించెను. 25

గరుడుడు:-
మార్కండేయమునీంద్రా! యథార్థమును తెలిపెదను. వినుము. పుణ్యనదులలో గొప్పదియు, పవిత్ర క్షేత్రములలో నుత్తమమైనదియు 26

అన్ని తీర్థములలో నుత్కృష్టమైన తీర్థరాజమెద్దియో చెప్పుచున్నాను. ఇచ్చటనుండి దక్షిణదిక్కున సువర్ణ ముఖరీ నదీతీరమున 27

శ్రీవెంకటాచలమను పర్వతరాజము కలదు. అచ్చట నెట్టివారైనను శుభములనంద గలరు. యోగీంద్రులు శ్రీనివాసుని దర్శించుటకును స్తుతించుటకును యిచ్చట నెల్లపుడు నివసింతురు. 28

నామాని సన్తి సుబహూని హి తస్య లోకే
తాని బ్రవీమి శృణు పుణ్యతమాని తత్ర ।
శ్రీవేఙ్కటాద్రిరితి శేషమహీధరేతి
నారాయణాద్రిరితి చాఞ్జనభూధరేతి ।
స్వర్ణాచలేత్యపి చ రత్నమహీధరేతి
భూయాంసి సన్తి భువనోత్తమపావనాని ॥ 29

తత్కీర్తనం సకలపాపహరం మునీన్ద్ర!
తద్వన్దనం సకలసౌఖ్యదమేవ లోకే! ।
యాత్రాఽపి తం ప్రతి సురైరపి పూజనీయా
తాదృఙ్మహాన్ భవతి వేఙ్కటశైలముఖ్యః ॥ 30

తస్యానుభావం ప్రవదామి భూయః సమస్తతీర్థాని భవన్తి తత్ర।
ఏవం సమస్తేషు చ ముఖ్యతీర్థం శ్రీస్వామినామ్నాఽస్తి సరోవరం తత్ ॥ 31

మాహాత్మ్యమేతస్య మయోచ్యతే కథం యత్పశ్చిమే రోధసి భూవరాహః ।
ఆలిఙ్గ్య కాన్తామతిసౌమ్యమూర్తిః విరాజతే విశ్వజనోపకారీ ॥ 32

తద్దక్షిణతటే రమ్యే వైకుణ్ఠపురవల్లభః ।
ఆలిఙ్గితవపుర్లక్ష్మ్యా వరదో వర్తతే చిరమ్ ॥ 33

కుర్వన్త ఏవ తత్సేవాం వర్తన్తే సర్వనిర్జరాః ।
త్వం వేఙ్కటాచలం గత్వా స్నాత్వా స్వామిసరోజలే ॥ 34

విలోక్య వేఙ్కటాధీశం ఆనన్దాత్మా భవిష్యసి ।
అహఞ్చ తత్ర గచ్ఛామి సేవితుం వేఙ్కటేశ్వరమ్ ॥ 35

విష్వక్సేనశ్చ శేషశ్చ సేవేతే తం దివానిశమ్ ।
పుణ్యదేశో వేఙ్కటాద్రేః తుల్యో నైవ మహీతలే ।
స్వామిపుష్కరిణీతీర్థ తుల్యం భువి న విద్యతే ॥ 36





ఆ పర్వతరాజమున కనేకములగు పవిత్ర నామములు కలవు. వాటిని తెలిపెదను వినుము. శ్రీవెంకటాచలము, శేషాద్రి, నారాయణాద్రి, అంజనాద్రి, స్వర్ణాద్రిరత్న మహీధ రము మొదలగుననేక నామములు స్మరించినంతనే లోక ములను పవిత్రమొనరింపజాలునవై యలరారుచున్నవి. 29

మునీంద్రా! ఆ వెంకటాచల క్షేత్రమును స్తుతించిన సకల పాపములు నశించును. దానికి నమస్కరించిన సకల సౌఖ్యములు చేకూరును. ఆక్షేత్రమునకు పోవుటయు దేవతలకును పూజార్హమగుచున్నది. అట్టి విశేషమాపర్వత రాజమున కలదు. 30

ఆ పర్వత ప్రభావము నింకను తెలిపెదను. ఆ పర్వతమున సకల నదులును విలసిల్లుచున్నవి. ఈయన్ని తీర్థములలోను "స్వామిపుష్కరిణి" ప్రధానమైనది. 31

దీని మాహాత్మ్యము నేనేమని వర్ణింతును; దీనికి పడమటి తీరమున భూవరాహస్వామి భూదేవి నాలింగనమొనరించు కొని శాంతస్వరూపుడై ప్రపంచమునందలి మనుజులకుప కారము నొనగూర్చుచు ప్రకాశించుచుండును. 32

ఆ స్వామి పుష్కరిణికి దక్షిణ దిక్కున శ్రీవైకుంతనాథుడు లక్ష్మీసమేతుడై వరముల నొసంగుచు పెక్కు కాలమునుండియు వెలసియున్నాడు. 33

దేవతలందరును శ్రీ శ్రీనివాసుని సేవించుచు నచట నివసించియుందురు. నీవు వెంకటాచలమునకేగి స్వామి పుష్కరిణిలో స్నానమాచరించి 34

శ్రీ వెంకటాచలపతిని సేవించి యానంద పరిపూర్ణాంత రంగుడవు కాగలవు. నేను శ్రీ వెంకటేశ్వరుని సేవించుట కచ్చటికే వెళ్ళుచున్నాను. 35

విష్వక్సేనుడు శేషుడు శ్రీవెంకటేశ్వరునహర్నిశలు సేవించుచుందురు. భూలోకమున వెంకటాద్రితో సమానమగు పుణ్యక్షేత్రముగాని, స్వామిపుష్కరిణితో సమానమగు పుష్కరిణిగాని లేనేలేదు. 36

**శ్రీసూతః**

ఇత్యుక్త్వా గరుడస్తత్ర వేఙ్కటాచలమాగతః ।
స మునిర్గ్గరుడగిరా విస్మయాऽऽవిష్టమానసః ॥ 37

అహో శ్రుతం మహాపుణ్య స్థలం తీర్థం గరుత్మతా ।
ఇతి మత్వాऽద్రిసేవాయాం అభవచ్ఛాభిలాషవాన్ ॥ 38

*ఇతి శ్రీమార్కణ్డేయపురాణే శ్రీ వేఙ్కటాచలమాహాత్మ్యే*
*గరుడమార్కణ్డేయ సంవాదో నామ ప్రథమోऽధ్యాయః*

# అథ ద్వితీయోऽధ్యాయః

## మార్కణ్డేయస్య శుద్ధాఖ్యాగస్త్యశిష్యేణ సహ శ్రీవేఙ్కటాచలాగమనమ్

**శ్రీసూతః :-**

మార్కణ్డేయోऽథ మతిమాన్ సువర్ణముఖరీ గతః ।
తత ఉత్తరదిగ్భాగే దృష్టవాన్ శేషభూధరమ్ ॥ 1

దైవాదగస్త్యశిష్యోऽపి శేషాద్రినికటం గతః ।
వేఙ్కటాద్రేరథో భాగే తీర్థం కిఞ్చిత్ సమాగతః ॥ 2

యత్తీర్థం కాపిలం చాపి చక్రతీర్థం విదుర్బుధాః ।
తస్యోపరి క్రమాత్సన్తి తీర్థాని కతిచిద్గిరౌ ॥ 3

ఇన్ద్రస్య విష్వక్సేనస్య చక్రాదీనాఞ్చ పఞ్చకమ్ ।
అగ్నితీర్థం బ్రహ్మతీర్థం సప్తర్షీణాం క్రమేణ చ ॥ 4

ఆగత్య శిష్యసహితో మార్కణ్డేయో మహామునిః ।
చక్రాదిసప్తదశసు తీర్థేషు స్నానకృత్ శుచిః ॥ 5

తత్పశ్చిమే చ తీర్థాని విద్యన్తే వేఙ్కటాచలే ।
బ్రహ్మక్షత్రవిడన్త్యానాం అవరోహక్రమేణ తు ॥ 6





**శ్రీసూతుడు :-**

అని తెలిపిన గరుడుడు వెంకటాద్రికి వచ్చెను. మార్కండేయమహర్షియు గరుత్మంతుని మాటలను విని ఆశ్చర్యచకితమానసుడై 37

గరుత్మంతుని వలన గొప్ప పుణ్యస్థలమును వింటిని గదా! యని తలంచి శ్రీ వెంకటాచలమును సేవింప కుతూ హలము కలవాడాయెను. 38

*ఇది మార్కండేయ పురాణమున శ్రీ వెంకటాచల మాహాత్మ్యమున*
*గరుడ మార్కండేయ సంవాదమను మొదటిఅధ్యాయము*

# రెండవ అధ్యాయము

## మార్కండేయుడు శుద్ధుడను నగస్త్యుని శిష్యునితోగూడ శ్రీవెంకటాచలమునకు వచ్చుట

**శ్రీసూతుడు :-**

బుద్ధిశాలియగు మార్కండేయుడు సువర్ణముఖరీనది కేగి దానికుత్తర దిక్కున శేషాద్రిని గాంచెను. 1

తలవని తలంపుగా నగస్త్యుని శిష్యుడుగూడ వెంకటాచలం సమీపమునకు వెళ్ళెను. వెంకటాచలమునకు క్రింద 2

కపిలతీర్థము కలదు. దానినే ప్రాజ్ఞులు చక్రతీర్థమనియు నందురు. కొండపై వరుసగా కొన్ని తీర్థములు గలవు. 3

ఇంద్రతీర్థము, విష్వక్సేన తీర్థము, చక్రశంఖగదాశార్ఙాది పంచతీర్థములు అగ్నితీర్థము, బ్రహ్మతీర్థము, సప్తతీర్థములు అని వరుసగా కలవు. 4

మార్కండేయుడగస్త్య శిష్యునితో చక్రతీర్థము మొదలగు పదునేడు తీర్థములలో స్నానమాచరించి పవిత్రుడాయెను. 5

ఆ తీర్థములకు పడమటి తట్టున వేంకటాద్రియందు ఉత్తమము మొదలధమమువరకు బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్ర తీర్థములు వరుసగా నున్నవి. 6

స్నాత్వా తేష్వపి శుద్ధేనా గస్త్యశిష్యేణ సంయుతః ।
ఆరుహ్య వేఙ్కటం శైలం మధ్యేమార్గం దదర్శ సః ॥ 7

లక్ష్మీనృసింహ! ప్రహ్లాద వరదానన్దవైభవ! ।
దాసానుదాసం దేవేశ మాం పాహి మధుసూదన॥ 8

## మార్కణ్డేయస్య స్వామితీర్థస్నాన పూర్వకశ్రీవరాహసేవాప్రాప్తిః

ఇతి ప్రణమ్య శుద్ధేన స్వామిపుష్కరిణీం గతః ।
తత్ర స్నాత్వా మహాతీర్థే సఙ్కల్ప్య విధిపూర్వకమ్ ॥ 9

తత్పశ్చిమతటే శ్వేత సూకరం వసుధాధరమ్ ।
సాష్టాఙ్గఞ్చ ప్రణమ్యాథ స్తోతుం సముపచక్రమే ॥ 10

మార్కణ్డేయః:-
జలౌఘమగ్నా సచరాచరా ధరా విషాణకోట్యాఽఖిలవిశ్వమూర్తినా ।
సముద్ధృతా యేన వరాహరూపిణా స మే స్వయమ్భూర్భగవాన్ ప్రసీదతు ॥11

పోత్రిరూప! నమస్తుభ్యం పురుషోత్తమ! తే నమః ।
స్వామిపుష్కరిణీతీర వాసినే వరదాచ్యుత ॥ 12

శ్రీవేఙ్కటవరాహాయ విశ్వమఙ్గళకారిణే ।
భక్తానాం రక్షిణే తుభ్యం భగవన్ సతతం నమః ॥ 13

## శ్రీమార్కణ్డేయకృత శ్రీశ్రీనివాసస్తుతిః

ఇతి స్తుత్వాఽథ పీత్వా చ తత్పాదసలిలం ముదా ।
నిర్గత్య దక్షిణే తీరే జగామ హరిమన్దిరమ్ ॥ 14





ఆ నదులలోగూడ స్నానమాచరించి పవిత్రుడగునగస్త్య శిష్యునితో గూడి వెంకటాచలముపైకెక్కి మార్గమధ్యమున ప్రపంచమున ప్రఖ్యాతినిగాంచిన నారసింహగుహను గాంచెను. 7

'లక్ష్మీనృసింహా! ప్రహ్లాదునకు వరము నొసంగి ఆనందించిన వైభవము కలవాడా! దేవాదిదేవా! నీ దాసులకు దాసుడనగు నన్ను రక్షింపుము. 8

## మార్కండేయుడు స్వామితీర్థ పుష్కరిణిలో స్నానము నాచరించి శ్రీవరాహస్వామిని దర్శించుట

అని నిర్మల చిత్తముతో నమస్కరించి స్వామిపుష్కరిణికేగి యందు యథాశాస్త్రముగా సంకల్పముతో స్నానమాచరించి 9

దానికి పశ్చిమతీరముననున్నట్టియు భూదేవిని ధరించిన శ్వేతవరాహస్వామికి సాష్టాంగముగా నమస్కరించి స్తుతించుటకారంభించెను. 10

మార్కండేయుడు :-
గొప్ప నీటిమడుగులో మునింగిన స్థావరజంగమాత్మకమైన భూమిని ప్రపంచము నందంతటను వ్యాపించిన యే సర్వేశ్వరుడు వరాహరూపమును ధరించి తన దంతపు కొనపై వహించెనో యట్టి తన సంకల్పమాత్రముననే యవతరించు నారాయణుడు నన్ననుగ్రహించుగాక! 11

వరాహరూపమును ధరించిన పురుషోత్తమా! నీకు నమస్కారము. స్వామిపుష్కరిణీ తీరమున నివసించి వరములనొసంగు స్వామీ! నమస్కారము. 12

శ్రీ వేంకటాచలమున వెలసిన వరాహస్వామీ! ప్రపంచమునకు శుభములచేకూర్చు ప్రభూ! ఆర్తత్రాణపరాయణా! నీకనవరతము నమస్కరింతును. 13

## శ్రీ మార్కండేయమహర్షి శ్రీనివాసుని స్తుతించుట

అని వరాహస్వామిని స్తుతించి వారి పాదోదకమును సంతసముతో త్రాగి యచటినుండి దక్షిణతీరముననున్న శ్రీనివాసుని సన్నిధికి వెళ్ళెను. 14

నమస్కృత్య విమానాన్తః ప్రవిశ్యాసౌ దదర్శ హ ।
శంఖచక్రధరం దేవం! వరదం వారిజేక్షణమ్ ।
వేఙ్కటేశం ప్రణమ్యాసౌ చకార స్తుతిముత్తమమ్ ॥ 15

భాస్వచ్చన్ద్రసమే యదీయనయనే భార్యా యదీయా రమా
యస్మాద్విశ్వసృదప్యభూద్యమికులం! యద్ధ్యానయుక్తం సదా।
నాథో యో జగతాం నగేన్ద్రదుహితుర్నాథోఽపి యద్భక్తిమాన్
తాతో యో మదనస్య యో దురితహా తం వేఙ్కటేశం భజే ॥ 16

పాహి మాం వేఙ్కటాధీశ! ప్రణతార్తిప్రభఞ్జన ।
ఆత్మబన్ధో కృపాసిన్ధో! సతతం తే నమో నమః ॥ 17

నారాయణాద్రికృతవాస హరే నమస్తే
నారాయణాఖిలజగత్పతయే నమస్తే ।
కారుణ్యపూర్ణ! కమలాపతయే నమస్తే
కఞ్జాక్ష! రక్ష కమనీయతనో! నమస్తే ॥ 18

వినా వేఙ్కటేశం న నాథో న నాథః సదా వేఙ్కటేశం స్మరామి స్మరామి ।
హరే వేఙ్కటేశ ప్రసీద ప్రసీద ప్రియం వేఙ్కటేశ ప్రయచ్ఛ ప్రయచ్ఛ ॥ 19

అహం దూరతస్తే పదామ్భోజయుగ్మ
ప్రణామేచ్ఛయాఽఽగత్య సేవాం కరోమి ।
సకృత్సేవయా నిత్యసేవాఫలం త్వం
ప్రయచ్ఛ ప్రయచ్ఛ ప్రభో! వేఙ్కటేశ ॥ 20

అజ్ఞానినా మయా దోషాన్ అశేషాన్ విహితాన్ హరే!।
క్షమస్వ త్వం క్షమస్వ త్వం శేషశైలశిఖామణే ॥ 21

మార్కణ్డేయః :-
ఇతి స్తుత్వా తు భావేన శుద్ధేన సహ సాదరమ్ ।
తూష్ణీం బభూవ పురతో మస్తకే విహితాఞ్జలిః ॥ 22





అచట బయటనుండి నమస్కరించి పిదప గోపురములు దాటి విమానములోనికేగి (గర్భగుడి)శంఖచక్రములను ధరించినవాడును, వరముల నొసంగువాడును పద్మపత్ర విశాలనేత్రుడునగు శ్రీవేంకటాచలపతిగాంచి నమస్కరించి యిట్లు స్తుతించెను. 15

సూర్యచంద్రతుల్యములెవనికి నేత్రములో, లక్ష్మిఎవనికి భార్యయో, ఎవనివలన సృష్టికర్తృత్వమును బడయుదురో, యోగులెవనిని సదా ధ్యానించుచుందురో, ఎవడు జగత్తున కధిపతియో, పార్వతీపతియగు నీశ్వరుడెవ్వనియందత్యంత భక్తి కలిగియుండునో, ఎవడు మన్మథునిగనిన తండ్రియో, ఎవరు పాపములను పరిహరించువాడో యా వేంకటా చలపతిని సేవింతును. 16

శ్రీ వేంకటాచలపతీ! ఆశ్రితుల బాధలను నశింపజేయు వాడా! ఆత్మబంధూ! దయానిధే! నీ కెల్లపుడు నమస్కారము. 17

నారాయణాద్రియందు నివసించు స్వామీ! శ్రీమన్నారాయణా! సకలలోకాధిపతే! దయానిధీ! శ్రియఃపతే! పద్మపత్రేక్షణా! సుందరశరీరా! రక్షింపుము. నీకు నమస్కారము. 18

శ్రీ వేంకటేశ్వరుడు తప్ప ప్రభువులేడు. ఎల్లవేళలయందు వేంకటేశ్వరుని ధ్యానింతును. ఓ వేంకటేశా! అనుగ్రహింపుము. నా కభీష్టమునిమ్ము. 19

నేను నీ పాదపద్మములకు నమస్కరింపవలెనని కోరికతో దూరమునుండి వచ్చి సేవయొనర్చుచున్నాను. ఒకమారు చేయు నీసేవచే నిన్నునిత్యముసేవించు ఫలమును నాకిమ్ము. 20

అజ్ఞానుడనగు నేనొనర్చిన దోషములనన్నిటిని క్షమింపుము 21

**మార్కణ్డేయుడు :-**
ఇట్లు నిర్మలచిత్తముతో సాదరముగా స్తోత్రమొనరించి శిరమున కేలుమోడ్చి మౌనమువహించెను. 22

## మార్కణ్డేయస్య భగవద్దత్తభక్తినైరన్తర్యవరప్రాప్తిః

తమాహ వేఙ్కటాధీశో మార్కణ్డేయం మహామునిమ్ ।
మార్కణ్డేయ మహాబుద్ధే ప్రసన్నోఽస్మి తవానఘ ॥ 23

శ్రుత్వా గరుడవాక్యం తత్ ఆగతో యత్ వృషాచలమ్।
స్తుతిర్హి విహితా సమ్యక్ తస్మాదిష్టం దదామి తే ॥ 24

ఇత్యుక్తః స మునిః ప్రాహ మమేష్టం కిం జనార్దన !।
యథా తవ స్మృతిర్భూయాత్ సతతం వేఙ్కటేశ్వర! ॥ 25

తథా మాం పాహి దేవేశ భక్తవత్సల! తే నమః ।
తథాఽస్త్వితి కృపాం కృత్వా హరిః శుద్ధమువాచ హ ॥ 26

## శుద్ధాఖ్యాగస్త్యశిష్యస్య భగవదనుగ్రహేణ నిష్పాపత్వ ప్రాప్తిః

శుద్ధ! శుద్ధ దురన్తాని పాపాని విహితాని తే ।
తాని సర్వాణి శాన్తాని సేవయా మే న సంశయః ॥ 27

గుర్వాశ్రమమితో గత్వా ధర్మతన్త్రం సమాచర ।
ప్రదక్షిణం మద్విమానం కురుతాదితి చోక్తవాన్ ॥ 28

ప్రదక్షిణం తతః కృత్వా విమానం సమ్ప్రణమ్య చ ।
త్రిరావృత్త్యా క్వచిత్తిష్ఠన్ శుద్ధం మునిరథాబ్రవీత్ ॥ 29

కుతస్త్వమాగతః శుద్ధః కో గురుః కుత్రవాఽఽశ్రమః ।
త ఆసన్ కాని పాపాని శాన్తాని హరిసేవయా ?॥ 30

## మార్కణ్డేయం ప్రతి శుద్ధకృతస్వోదన్తజ్ఞాపనమ్

ఏతత్సర్వం వద క్షిప్రం సఖే! మయి దయా యది ।
ఇతి పృష్టోఽగస్త్యశిష్యః సఖే శృణ్వితి చాబ్రవీత్ ॥ 31





## శ్రీనివాసుడు మార్కండేయున కనవరతభక్తి యుండునట్లు వరమొసంగుట

అంత శ్రీనివాసుడు మార్కండేయునితో పాపరహితుడ వగునో మార్కండేయా! నీకు నేను ప్రసన్నుడనైతిని. 23

నీవు గరుడుని వాక్యమును విని శేషాద్రికి వచ్చి నన్ను చక్కగా స్తుతించితివి. కావున నీ కిష్టము నొసంగెదనని 24

పలికినంతనే మార్కండేయుడు జనార్దనా! నా యభీష్టమింకేమికలదు? వేంకటాచలపతీ! నాకెల్లపుడును నీ తలంపేయుండునటుల 25

నన్ను కరుణింపుము. భక్తులయందు వాత్సల్యముగల స్వామీ! నీకు నమస్కారమని ప్రార్థించెను. అట్లేయగునని మార్కండేయునకు వరమొసంగి శ్రీనివాసుడు శుద్ధునితో 26

## శుద్ధుడను అగస్త్యశిష్యునకు భగవదనుగ్రహముచే పాపములు నశించుట

శుద్ధా! నీవు లెక్కలేనన్ని పాపముల నొనరించితివి. నన్ను సేవించుటచే నీ పాపములన్నియు నశించినవి. 27

నీవు నా విమానమునకు ప్రదక్షిణము నాచరించి నీగురుని యాశ్రమమునకేగి ధర్మకార్యముల నాచరింపుమని యాజ్ఞాపించెను. 28

అట్లే శుద్ధుడు ముమ్మారు విమానమునకు ప్రదక్షిణమాచ రించి నమస్కరించి యొకచో నిలువగా మార్కండేయుడాతనితో 29

శుద్ధా! 'నీ వెటనుండి వచ్చితివి? నీ గురువెవరు? నీ ఆశ్రమమెచట? నీ యేయేపాపములు శ్రీమన్నారాయణుని సేవించుటచే నశించిపోయినవి? 30

## మార్కండేయునికి శుద్ధుడు తన వృత్తాంతమును తెలియజేయుట

నాయందనుగ్రహమున్నచో దీనినంతను వెంటనే తెలుపు'మనియడుగగా అగస్త్య మహర్షి శిష్యుడగు నాశుద్ధుడు మార్కండేయునితో 'మిత్రమా! వినుము. 31

యథార్థం శృణు మత్తస్త్వం మార్కణ్డేయ మునీశ్వర!।
కాఞ్చీదేశే మధ్యరాష్ట్రే ద్విజో బహుకుటుమ్బ్యహమ్ ॥ 32

కుటుమ్బభరణార్థాయ దుర్దానాని గృహీతవాన్ ।
వసనాసనహీనత్వాత్ భ్రమామి జగతీతలే ॥ 33

ఏకోద్దిష్టం షోడశాని బహు భక్తాని పాపినా ।
ధనం ధనమితి భ్రాన్తం భ్రాన్తచిత్తేన కేవలమ్ ॥ 34

స్నానం సన్ధ్యా జపో హోమో దేవార్చాఽతిథికర్మ చ ।
వైశ్వదేవం బ్రహ్మయజ్ఞో న కదాచిత్ కృతం మయా ॥ 35

పాపినం మాం సమాలోక్య సర్వే గ్రామే మహాజనాః ।
మహాబ్రాహ్మణ! ఇత్యేవ శపన్తో నామ చక్రిరే ॥ 36

రేవతీ నామ మే భార్యా మామవోచన్మనీషిణీ ।
బహూని పాతకాన్యత్ర కుటుమ్బభరణేచ్ఛయా ॥ 37

కుర్వన్నపి ధనం కిఞ్చిత్ న ప్రాప్నోషి క్వచిద్ద్విజ! ।
ప్రేతోద్దేశకృతా గావో గృహీతాః ప్రేతభోజనమ్ ॥ 38

ప్రేతవాసాంపి బహుశో నిన్ద్యం కర్మ సదా కృతమ్ ।
ఏవం కృతేషు పాపేషు గృహే కిఞ్చిన్న దృశ్యతే ॥ 39

అద్యాఽహారో నైవ గృహే క్షుధితాః పుత్రబాలికాః ।
తవ మే బాలకానాఞ్చ చ్ఛాదనం నైవ విద్యతే ॥ 40

అతీవ దీనోఽహమితి నిశ్చయం నాధిగచ్ఛసి ।
ఆయురారోగ్యమైశ్వర్యం దాతుం సర్వమనోరథమ్ ॥ 41

సకృదప్యానతికృతాం శక్తో వేఙ్కటనాయకః ।
ఇతి ప్రాజ్ఞా వదన్తీహ తత్ప్రయాణం కురు ద్విజ॥ 42





యథార్థముగా తెలుపుచున్నాను. మధ్య రాష్ట్రమున కాంచీ పట్టణము నా దేశము. నేను పెక్కుసంతానము కలవాడను. 32

నా కుటుంబ పోషణకై కూడని దానములను పట్టితిని, వాటివలన కట్టుకొనుటకు బట్ట నివసింప నిల్లులేక ప్రపంచమున తిరుగుచున్నాను. 33

మృతునకు గావించు ఏకోద్దిష్టశ్రాద్ధ భోజనమును చేసితిని. తరువాత నాతనికి చేయు షోడశ భోజనములనెన్నిటినో చేసితిని, దానిచే పాపినైతిని. భ్రమించిన మనస్సు కలవాడనై ధనమునే ప్రధానముగా నెంచితిని. 34

స్నానము, సంధ్య, జపము, హోమము, దేవపూజ, అతిథి అభ్యాగతుల నాదరించుట, అగ్నిహోత్రము నాచరించుట, బ్రహ్మయజ్ఞములను నేనెన్నడునాచరింపలేదు. 35

గ్రామమునందలి జనులందరు పాపాత్ముడనగు నన్నుగాంచి 'మహాబ్రాహ్మణుడు (భ్రష్ట బ్రాహ్మణుడు) అని నిందించుచు నాకు పేరుంచిరి. 36

అంత నొకప్పుడు నాభార్యయు బుద్ధిమతియగు రేవతి నాతో మీరు కుటుంబ పోషణకై చాల పాపములనా చరించితిరి. 37

అయినను కొంచెమైనను ధనమును సంపాదింపరైతిరి. చనిపోయిన వారిని గురించి యొసంగిన గోవులను పరి గ్రహించితిరి. బలవంతముగా చనిపోవుటచే ప్రేత రూపమును దాల్చినవారి శాంతికై యొసంగు భోజనము నారగించితిరి. 38

ఆ ప్రేతముల గుడ్డలనే ధరించితిరి. ఇట్లనేక నిందిత కృత్యములనెల్లపుడు నాచరించుచునేయుండినను ఇంటిలోమాత్రమేమియు కానరాకున్నది. 39

నేడింట భుజించుట కన్నములేదు. పిల్లలాకలితో నున్నారు. మీకును నాకును పిల్లలకును కప్పుకొను వస్త్రములేనేలేదు. 40

మీరు మిక్కిలి దరిద్రుడనని తలంపకున్నారు. ఆయురా రోగ్యైశ్వర్యములను సకలాభీష్టములను 41

ఒకమారు నమస్కరించిన వారికి శ్రీ వెంకటాచలపతి యొసంగు సమర్థుడై యున్నాడ'ని విజ్ఞులు తెలుపుదురు. కాన మీరు శ్రీవెంకటాచలమునకు వెళ్ళుడు. 42

ఉత్తరస్యాం దిశి నదీ సువర్ణముఖరీతి వై ।
తత్తీరే వేఙ్కటో నామ హరిక్షేత్రం మహీధరః ॥ 43

తత్ర వేఙ్కటనాథస్య సేవాం కర్తుమితో వ్రజ ।
లక్ష్మ్యంశా యోషిత స్సర్వా ఇతి విద్వద్భిరీరితమ్ ।
ప్రమాణీకృత్య మద్వాక్యం శీఘ్రం గచ్ఛ సుఖాయ వై ॥ 44

శుద్ధః :-
ఆకర్ణ్య ప్రేయసీవాక్యం పఞ్చభిర్దివసైరహమ్ ।
సువర్ణముఖరీం ప్రాప్య అగస్త్యాశ్రమముపేయివాన్ ॥ 45

సువర్ణముఖరీతీరే తపస్యన్తం శివాగ్రతః ।
ప్రణామమాచరం దృష్ట్వా నమస్తుభ్య మితి బ్రువన్ ॥ 46

కుమ్భోద్భవోఽథ మాం దృష్ట్వా కృపాలుః ఋషిసత్తమః ।
కుతస్త్వం కేన దుఃఖిత్వం కిం కార్యం?ఇతి పృష్టవాన్ ॥ 47

మాం పాహి కరుణాసిన్ధో పాపినామపి పాపినమ్ ॥ 48

మత్కృత్యం తపసా సర్వం త్వమేవ జ్ఞాతుమర్హసి ।
కాఞ్చీప్రదేశే మద్గ్రామః తద్గ్రామస్య మహాజనాః ॥ 49

పాపీతి కృత్వా మాం సర్వే 'మహాబ్రాహ్మణ' మబ్రువన్ ।
తస్మాదహం దుఃఖితస్సన్ వేఙ్కటాద్రీచ్ఛయాఽఽగతః ॥ 50

మత్పుణ్యేన భవాన్ మధ్యే మార్గే దృష్టోఽసి కేవలమ్ ।
పూర్వపుణ్యవిపాకేన దృశ్యన్తే ఖలు సజ్జనాః ॥ 51

ప్రతిగృహ్ణీష్వ మాం శిష్యం తవ శిష్యోఽస్మి సామ్ప్రతమ్।
పాపోఽహం పాపకర్మాణం పావనీకురు మాం మునే॥ 52

ఇది వాదినమాలోక్య మాముచాచ మహామునిః ।
బహు త్వయా కృతం పాపం విదితం తపసా మమ ॥ 53





ఉత్తరదిక్కున సువర్ణముఖరియను నదికలదు. దాని యొద్దున వెంకటాచలమను శ్రీనివాసునికావాస భూమి యగు పర్వతము కలదు. 43

'స్త్రీలు లక్ష్మ్యంశమున నుందువారను' ప్రాజ్ఞులమాటల ననుసరించి వెంటనే నామాటలునమ్మి శ్రీవెంకటా చలపతికి సేవలనొనరించుటకై పయనించుడు, మీకు శుభము చేకూరును, త్వరగా బయలుదేరుడు, అనెను. 44

శుద్ధుడు :-
ఇట్లు నా భార్య తెలుపగా విని నేనయిదు రోజులలో సువర్ణముఖరిని దర్శించి అగస్త్యాశ్రమమునకు వెళ్ళితిని. 45

అచ్చట ఆనదియొద్దున శివునికెదురుగా కూర్చుని తప మాచరించుచున్న అగస్త్యునకు 'నమస్కారమ'ని పలుకుచు నమస్కరించితిని. 46

దయానిధియగు అగస్త్యుడు నన్నుగాంచి నీవెచటనుండి వచ్చితివి? ఎందుకు విచారించుచున్నావు? నీకేమి యుపకారము నొనర్పవలయున'ని నన్నడిగెను. 47

నేనంతట 'దయానిధీ! పాపాత్ములలో నగ్రగణ్యుడనగు నన్ను రక్షింపుము. 48

నీ తపోమహిమచే నానడవడినంతను నీవు తెలియజాలుదువు. నాది కాంచీపట్టణము. అచ్చటిజనులందరు 49

నేను పాపాత్ముడను కదాయని అచ్చటి పెద్దలందరును మహాబ్రాహ్మణుడనని పరిహాసముగా పిలవసాగిరి. కావున నేను దుఃఖించుచు శ్రీవెంకటాచలమును దర్శించుకోరికతో వచ్చితిని. 50

నా పుణ్య విశేషమున మార్గమధ్యముననే నీ దర్శనము కలిగినది. పూర్వజన్మార్జిత పుణ్యవిశేషముచేతనే కదా సజ్జనసందర్శనభాగ్యము చేకూరును! 51

నేను నీ శిష్యుడను, నన్ను నీ శిష్యునిగా నంగీకరింపుము. పాపాత్ముడను. పాపకృత్యముల నొనరించి పాపినైన నన్ను పవిత్రునిగా నొనరింపుము. 52

ఇట్లు ప్రార్థించుచున్న నన్నుగాంచి అగస్త్య మహాముని ఓయీ! నీవు పెక్కుపాపముల నొనరించితివని నా తపస్సుచే తెలిసికొంటిని. 53

బుద్ధి ర్వేఙ్కటయాత్రాయాం యతః శుద్ధోఽసి సామ్ప్రతమ్ ।
అయం శుద్ధోఽస్త్వితి బ్రూత సర్వే విప్రా ఇతి బ్రువన్॥ 54

మామాహ త్వరితం గత్వా వేఙ్కటాహ్వయభూధరమ్ ।
భూవరాహఞ్చ లక్ష్మీశం సేవిత్వా పున రావ్రజ ॥ 55

నష్టపాపస్య తే పశ్చాత్ శ్రేయో దాస్యామి మా చిరమ్ ।
ఇత్యేవముక్త్వా భగవాన్ అగస్త్యః సేవాక్రమం చాపి మమో పదిశ్య ।
ప్రస్థాపయామాస తదాఽఽగతోఽహం మార్గభవన్తం ఖలు దృష్టవాన్ముదా॥ 56

ఏవం త్వగస్త్యశిష్యోఽహం శుద్ధనామాఽస్మి సామ్ప్రతమ్।
యామ్యాశ్రమం నదీతీరే హ్యగస్త్యస్య దయానిధేః ॥ 57

వేఙ్కటాచలమాహాత్మ్య విదామగ్రేసరం మునిమ్ ।
ద్రష్టుం మయా సహ త్వఞ్చ కిమాయాసి వదాధునా॥ 58

## మార్కణ్డేయస్య శుద్ధేన సహ సువర్ణముఖరీతీరస్థాగస్త్యాశ్రమగమనమ్

ఇతి బ్రువన్తం తం శుద్ధం మార్కణ్డేయోఽబ్రవీద్వచః ।
అహమప్యాగమిష్యామి ద్రష్టుం తం మునిపుఙ్గవమ్ ॥ 59

సువర్ణముఖరీతీరే మాం నయస్వ తదాశ్రమమ్ ।
ఇత్యుక్త్వా సహితౌ విప్రా వవరుహ్య గిరేరధః ॥ 60

సువర్ణముఖరీతీరే త్వగస్త్యాశ్రమమీయతుః ।
తత్రాఽఽశ్రమే మహర్షిభిః సేవ్యమానమనేకశః ॥ 61

వేఙ్కటేశకథావ్యాఖ్యా తత్పరం తమపశ్యతామ్ ।
తేభ్యో నమస్కృత్య తదా తం ప్రణమ్య విశేషతః ॥ 62

తపోధనేనాగస్త్యేన బహుమానేన పూజితౌ ।
మార్కణ్డేయశ్చ శుద్ధశ్చ తస్మిన్ సదసి తస్థతుః ॥ 63





శ్రీ వెంకటాచలమునకు పోవలెనను బుద్ధి కలుగుటచే నీవిపుడు పవిత్రుడవైతివి. ఇపుడు వీనిని పవిత్రుడు కావలయునని బ్రాహ్మణులందరును పలుకుదురుగాక! అని పలికి 54

నాతో 'నీవుతొందరగా శ్రీ వెంకటాచలమునకేగి భూవరాహస్వామిని శ్రీనివాసుని సేవించి మరలిరమ్ము. 55

పాపములు నశించి పవిత్రుడవైన తరువాత నీకు శుభమును చేకూర్చెదను. ఆలసింపవలద'ని తెలిపి నాకు శ్రీనివాసుని సేవించు విధమునుపదేశించి పంపించెను. నేనువచ్చుచు మార్గమధ్యములో నిన్నుగాంచితిని. 56

ఈ విధముగా నేనగస్త్యుని శిష్యుడను, శుద్ధుడనువాడను. నదీతీరమునందలి దయాళుడగు నగస్త్యుని యాశ్రమమున కేగుచున్నాను. 57

శ్రీ వెంకటాచల మాహాత్మ్యమును తెలిసినవారిలో శ్రేష్ఠుడగు మునిని గాంచుటకు నీవును నాతో వచ్చెదవా? తెలుపుమ'ని యడిగెను. 58

## మార్కండేయుడు శుద్ధునితో గూడ సువర్ణముఖరీ తీరము నందలి అగస్త్యాశ్రమమునకు వెళ్ళుట

అని పలుకుచున్న శుద్ధునితో మార్కండేయుడు 'నేనును ఆమునివరుని చూచుటకు వచ్చెదను. 59

సువర్ణముఖరీ తీరమునందలి యాయాశ్రమమునకు తీసికొని వెళ్ళుమని పలికి యిరువురును కొండదిగి 60

సువర్ణముఖరీ తీరమునందలి అగస్త్యాశ్రమమునకేగిరి. ఆయాశ్రమమున మహర్షులచేననేక విధముల సేవింపబడుచు 61

శ్రీ వెంకటాచలపతి కథలను విస్తరించి చెప్పుటలో నాసక్తి గల అగస్త్యమహర్షిని దర్శించిరి. మహర్షులకును అగస్త్య మౌనీంద్రునకును నమస్కరించి 62

తపోనిధియగు నగస్త్యునిచే సగౌరముగా పూజింపబడు యాసభలో కూర్చుండిరి. 63

## అగస్త్య వర్ణిత శ్రీవేంకటాచలవైభవమ్

విప్రా వేఙ్కటమాహాత్మ్యం శృణుతేతి ప్రసన్నధీః ।
ఉవాచాఽనన్దభరితో లోపాముద్రాపతిస్తదా ॥ 64

అగస్త్యః:-
సువర్ణముఖరీతీర ద్వయనిత్యనివాసినః ।
వేఙ్కటాచలమాహాత్మ్యం శ్రోతవ్యం పాపనాశనమ్ ॥ 65

శ్రీవేఙ్కటాచలో నామ పుణ్యక్షేత్రం మహీతలే ।
శేషాద్రిః వృషశైలశ్చ గరుడాచల ఇత్యపి ।
పుణ్యాని సన్తి నామాని పునరన్యాని కానిచిత్ ॥ 66

వైకుణ్ఠలోకాత్ గరుడేన విష్ణోః క్రీడాచలో వేఙ్కటనామధేయః ।
ఆనీయ చ స్వర్ణముఖీసమీపే సంస్థాపితో విష్ణునివాసహేతోః ॥ 67

తత్రాచలే వసన్ విష్ణుః కమలాలయయా సహ ।
ఆనన్దనిలయే చైవ వర్తతే లోకరక్షకః ॥ 68

## శ్రీనివాససేవార్థం బ్రహ్మరుద్రాదీనాం శ్రీవేఙ్కటాచలగమనవర్ణనమ్

పురా కదాచిత్కతిచిత్సమేతాః వయం హరిం సర్వజగచ్ఛరణ్యమ్ ।
అన్విష్య వైకుణ్ఠపురేఽప్యదృష్ట్వా సమాగతా బ్రహ్మగిరా వృషాద్రిమ్ ॥ 69

సమాగతాస్తత్ర తపో విధాతుం సమాః శతం సర్వతపస్విసఙ్ఘాః ।
శ్రీస్వామితీర్థస్య జలే పవిత్రే స్నానాది సర్వం కృతవన్త ఏవ ॥ 70

తత్రాగతా బ్రహ్మముఖాః సమస్తాః తత్రాఽగతా జిష్ణుముఖా స్సురాశ్చ।
తత్రాఽగతాస్తే సనకాదియోగినః సేవాపరాస్తే వృషశైలభర్తుః ॥ 71

గణైశ్చ సర్వైస్సహ శమ్భురాగతః క్షీరాబ్ధివాసా అపి సిద్ధసఙ్ఘాః ।
బృహస్పతిశ్చైవ గురుశ్చ శుక్రో వసుశ్చ రాజా హరిభక్తముఖ్యః ॥ 72





## అగస్త్యుడు శ్రీవేంకటాచల వైభవమును వర్ణించుట

అటు పిమ్మట నగస్త్యుడు నిర్మలచిత్తుడై యానంద పరిపూర్ణ మానసుడై బ్రాహ్మణోత్తములారా! శ్రీవేంకటాచల మాహాత్మ్యము నాకర్ణింపుడు. 64

**అగస్త్యుడు :-**
సువర్ణముఖరీనది రెండు తీరములయందు ననవరతము నివసించు వారందరును శ్రీ వెంకటాచలమాహాత్మ్యమును తప్పకవినవలసినదే. ఇది పాపముల నశింపజేయును. 65

భూలోకమున శ్రీ వెంకటాచలమను పుణ్యక్షేత్రముకలదు. దానికి శేషాద్రి వృషాద్రి, గరుడాచలమనియు నింకను నితరములగు పవిత్రనామము లెన్నియో కలవు. 66

శ్రీమన్నారాయణుని నివాసమునకై వైకుంఠమునుండి వేంకటాచలమను పేరుగల శ్రీమన్నారాయణుని క్రీడా చలమును గరుత్మంతుడు తెచ్చి స్వర్ణముఖీనదీ సమీపముననుంచెను. 67

ఆ పర్వతమున నానందనిలయమున శ్రీమన్నారాయణుడు లక్ష్మిదేవితో గూడనివసించుచు లోకములనురక్షించుచున్నాడు. 68

## శ్రీనివాసుని సేవించుటకై బ్రహ్మరుద్రాది దేవతలు వేంకటాచలమునకు వెళ్ళుట

మున్నొకప్పుడు మేము కొందరము కలసి సకలజగత్తునకు శరణము పొందదగు శ్రీమన్నారాయణుని వెదకుచు వైకుంఠమునకు నాతనినిగానక బ్రహ్మ చెప్పిన దానిన నుసరించి వృషాద్రికి వచ్చితిని. 69

తపశ్శాలురనేకులచ్చటకు తపమునాచరించుటకై గుంపులుగా వచ్చి నూర్లకొలది సంవత్సరములుండిరి. వారంద రును పవిత్రమగు స్వామిపుష్కరిణిలో స్నానాదులను చేసిరి. 70

శ్రీనివాసుని సేవించుటకై బ్రహ్మాదులును, దేవేంద్రాది దేవతలును, సనకసనందనాది యోగీంద్రులు నేతెంచిరి. వారందరును శ్రీనివాసుని ప్రీతితో సేవించుచుండిరి. 71

ఈశ్వరుడు తన ప్రమథ గణములతోను పాలసముద్రమున నివసించు సిద్ధులును దేవగురువగు బృహస్పతియు, రాక్షసగురువగు శుక్రుడును, హరిభక్తి పరాయణుడగు వసురాజును విచ్చేసిరి. 72

దేవాశ్చ ఋషయః సిద్ధాః చారణా వసుకిన్నరాః ।
సర్వే చ స్వామిసరసి స్నాత్వా ప్రయతమానసాః ।
ధ్యాయన్తో దేవదేవేశం అవతస్థుశ్చ తత్తటే ॥ 73

## శ్రీభగవత్ప్రాదుర్భావవర్ణనమ్

ప్రాదుర్భూతం తతస్తేజ ఏకమత్యద్భుతం తదా ।
విమానమేకం తన్మధ్యే దదృశే దివ్యమఙ్గళమ్ ॥ 74

తన్మధ్యస్థం దివ్యమూర్తిం వరేణ్యం శఙ్ఖం చక్రం ధారయన్తం కరాభ్యామ్ ।
సేవ్యత్వేన స్వం పదామ్భోజయుగ్మం సర్వేషాం సన్దర్శయన్తం కరేణ ॥ 75

స్వాఙ్ఘ్రిద్వన్ద్వం సంశ్రితానాం జనానాం సంసారాబ్ధిర్జానుదఘ్నః కిలేతి ।
న్యస్తేనోరౌ వామతో దర్శయన్తం సవ్యేనాన్యేనాపి హస్తేన సమ్యక్ ॥ 76

సర్వాభీష్టం దాతుముద్యుక్తహేతిం భక్తానాం శ్రీవాసవక్షఃస్థలఞ్చ ।
మన్దస్మేరశ్రీముఖం భూషణాఢ్యం సర్వే శ్రీమద్వేఙ్కటేశం హ్యపశ్యన్ ॥ 77

కృతప్రణామాస్తే సర్వే స్తోత్రయామాసురీశ్వరమ్ ।

### బ్రహ్మరుద్రాదికృతశ్రీశ్రీనివాసస్తుతిః

జయ దేవ జగన్నాథ! సర్వలోకైకవన్దిత!॥ 78

జయ వేఙ్కటశైలేశ కరుణాకర! పాహి నః ।
త్వాం నమామో వయం విష్ణో! వేఙ్కటాచలనాయక!॥ 79

అస్మాకం వాఞ్ఛితం దత్వా పాహి పాహి జగద్గురోః ।
ఇతి స్తుతః శ్రీనివాసో దేవైః సిద్ధైశ్చ చారణైః ॥ 80

మునిభిర్వసుముఖ్యైశ్చ బ్రహ్మాద్యై శ్శఙ్కరేణ చ ।
సర్వాన్ విలోక్య తానాహ కరుణాపయసాం నిధిః ॥ 81

సర్వేషామపి యుష్మాకం ప్రసన్నోఽస్మి సురేశ్వరాః ।
యుష్మాకం యద్యదిష్టస్యాత్ తత్తద్దత్తం మయాఽనఘా ॥ 82





దేవతలును, ఋషులును, సిద్ధులును, చారణులును, అష్టవసువులును, కిన్నరులును, అందరును స్వామి పుష్కరిణిలో స్నానమాచరించి నిర్మలచిత్తముతో దేవాది దేవుని ధ్యానించుచు నా తీరమున నివసించిరి. 73

## శ్రీ శ్రీమన్నారాయణుడవతరించిన విధము

ఆ సమయమున నొకయద్భుతమగుతేజమావిర్భ వించెను. దానిమధ్యలో దివ్యతేజోవిరాజితమగు విమాన ముండెను. 74

ఆ విమానమధ్యమున దివ్య శరీరధారియు, శ్రేష్ఠుడును, శంఖచక్రముల చేతులలో ధరించినవాడును, కుడిచేతిలో తన పాదారవిందముల నందరు నాశ్రయించవలెనని చూపువాడును. 75

తనపాదపద్మములనాశ్రయించిన జనులకు సంసార సాగ రము మొలబంటిగా మాత్రమేయుండునని ఎడమప్రక్క నడుముననుంచుకొనిన ఎడమచేతితో చక్కగాజూపు వాడును. 76

సకలకోరికల నొసంగుటకు సంసిద్ధమగుచున్న ఆయుధ మును ధరించినవాడును, లక్ష్మీనివాసస్థానము గుర్తుగల నవ్వుగలవాడును, చిరునవ్వుచిందించు ముఖము కలవాడును, అలంకారములచే నలంకరింపబడిన వాడును అగు శ్రీవెంకటాచలపతి నందరును దర్శించిరి. 77

### బ్రహ్మరుద్రాదులు శ్రీనివాసుని స్తుతించుట

వారందరును నమస్కరించి పిమ్మట శ్రీనివాసునిట్లు స్తుతించిరి. సర్వలోక సంసేవితా! జగన్నాథా! నమస్కారము. 78

శ్రీవెంకటాచలనివాసీ! దయానిధీ! మమ్ములను రక్షింపుము. శ్రీవెంకటాచలపతీ! నీకు నమస్కారము. 79

జగదారాధ్యా! మాయభీష్టములనొసంగి రక్షింపుము. ఇట్లు దేవసిద్ధచారణులచేతను

మునీంద్రులచేతను, వసువులచేతను, బ్రహ్మాదులచేతను, శంకరునిచేతను స్తుతింపబడి దయాసముద్రుడగు శ్రీనివాసుడు 81

దేవతలారా! మిమ్మనుగ్రహించితిని. మీ యభీష్టములన్నియు నొసంగితిన'ని82

ఇతి తేభ్యో వరం ప్రాదాత్ సర్వేభ్యో వేఙ్కటేశ్వరః ।
అథ తే మునయ స్సర్వే బ్రహ్మాద్యాః కిఞ్చిదబ్రువన్ ॥ 83

కృపానిధే! నమస్తుభ్యం వరదాయ నమో నమః ।
వేఙ్కటాధీశ! విశ్వేశ! శతకృత్వో నమో నమః ॥ 84

విజ్ఞాప్యం కిఞ్చిదస్తీహ శృణుష్వ కరుణాకర! ।
అనుగృహ్ణన్నశేషాంస్త్వం దదదిష్టాని సర్వశః ॥ 85

మానవానామపి సహన్ అపరాధానశేషతః ।
దయాలుత్వం ప్రకటయన్ ఇహ త్వం తిష్ఠ! కేశవ! ॥ 86

దృగ్గోచరం త్వామాలోక్య వేఙ్కటాద్రిశిరోమణే ।
కలౌ యుగే మనుష్యాశ్చ భూయాసుః వీతకల్మషాః ॥ 87

ఏవం సర్వోపకారార్థం అత్ర స్వామిసరస్తటే ।
రమాసమేతః సన్తిష్ఠస్వ తన్నః ప్రార్థితం హరే ।
ఇతి సమ్ప్రార్థిత స్సర్వైః తత్రైవాఽస్తే కృపానిధిః ॥ 88

ఇతి మార్కణ్డేయపురాణే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే
శ్రీశ్రీనివాసావిర్భావవర్ణనం నామ ద్వితీయోఽధ్యాయః





అని శ్రీవేంకటేశ్వరుడువారందరకును వరము నొసంగెను. అంతట మునులందరును, బ్రహ్మాదిదేవతలును 83

దయాసముద్రా! అభీష్టఫలప్రదా! నీకనేక నమస్కార ములు, వెంకటాచలపతీ! జగత్ప్రభూ! నీకువందల పర్యాయములు నమస్కారములు. 84

దయానిధీ! మావిజ్ఞాపనమాలింపుము. నీవందరనను గ్రహించి యన్నివిధముల కోరికలనొసంగుచు 85

నీవు మనుజుల యపరాధములన్నిటిని సహించుచు నీ దయను చూపుచు నిచట వెలసియుండుము. 86

వెంకటాచలమున కలంకారమైన స్వామీ! ప్రత్యక్షగోచరుడగు నిన్నుగాంచి కలియుగమున మనుజులందరును తమ పాపములనుండి విముక్తులగుదురుగాక! 87

ఇట్లందరికి నుపకారమొనర్చుటకై స్వామి సరోవర తీరమున శ్రీలక్ష్మీదేవితో వేంచేసియుండుము. యని వేడు కొనగా శ్రీమన్నారాయణుడచ్చటనే నివసించి యున్నాడు. 88

ఇది శ్రీమార్కండేయ పురాణమున శ్రీవేంకటాచలమాహాత్మ్యమున శ్రీ శ్రీనివాసుడవతరించుటను వర్ణించుటయనెడు రెండవ అధ్యాయము

# అథ తృతీయోఽధ్యాయః

## అగస్త్యకృత శ్రీస్వామితీర్థమాహాత్మ్యభగవద్దివ్యోత్సవయోర్వర్ణనమ్

అగస్త్యః :-

ఏతాదృశో వేఙ్కటాద్రిః సర్వలోకేషు విశ్రుతః ।
గఙ్గాదికాని తీర్థాని తత్ర సన్తి బహూన్యపి ॥ 1

తాని వక్తుం న శక్నోమి బహుత్వాత్ ఋషిసత్తమాః ।
రాజతే సర్వతీర్థానాం స్వామి స్వామిసరోవరమ్ ॥ 2

తత్ర స్నాతుం సమాయాన్తి ప్రతివర్షం జనా భువి ।
ధనుర్మాసే శుక్లపక్షే ద్వాదశ్యామరుణోదయే ॥ 3

ఆయాన్తి సర్వతీర్థాని తత్ర స్నాతా నిరేనసః ।
తస్య శ్రీవేఙ్కటేశస్య బ్రహ్మా లోకపితామహః ॥ 4

చకార కన్యామాసే తు ధ్వజారోహమహోత్సవమ్ ।
ప్రతివర్షఞ్చ తత్సేవా నిమిత్తం సర్వమానవాః॥ 5

అఙ్గకోసలకర్ణాట కాశీగుర్జరదేశకాః ।
చోళకేరళపాణ్డ్యాది సర్వదేశసముద్భవాః ॥ 6

సకుటుమ్బాశ్చ సేవార్థం ఆయాన్తి ప్రతివత్సరమ్ ।
దేవాశ్చ ఋషయః సిద్ధాః యోగినః సనకాదయః ॥ 7

యే భాద్రమాసే తు వేఙ్కటేశమహోత్సవే ।
సేవాం కుర్వన్తి తే సర్వే నిష్పాపా ఉత్తమోత్తమాః ॥ 8

పునస్త్వం ప్రవక్ష్యామి తీర్థవైభవమద్భుతమ్ ।
తచ్ఛృణుధ్వం సావధానం శ్రవణేఽపి మహాఫలమ్ ॥ 9

ఉత్తరే స్వామితీర్థస్య పాపనాశనసంజ్ఞకమ్ ।
తీర్థం మహత్సర్వపాప వినిర్మోచనసాధనమ్ ॥ 10





# మూడవ అధ్యాయము

## అగస్త్యుడు శ్రీ స్వామితీర్థమాహాత్మ్యమును, భగవంతుని దివ్యోత్సవములను వర్ణించుట

అగస్త్యుడు :-

ఇట్టి వెంకటాచలము సకలలోకముల యందు ప్రసిద్ధికెక్కి యున్నది. అచ్చట గంగాది పుణ్యనదులనేకములున్నవి. 1

అవి చాలకలవు గాన నేను చెప్పజాలను. శ్రీనివాసుని స్వామిపుష్కరిణి సకల తీర్థములలో మిన్నయై విరాజిల్లు చున్నది. 2

దానిలో స్నానముచేయుటకు మనుజులు ప్రతి సంవత్స రము వచ్చుచుందురు. ధనుర్మాసమున శుక్లపక్షమున ద్వాదశిరోజున నరుణోదయమున 3

సకల తీర్థములందు వచ్చిచేరును. అందు స్నానము నాచరించిన పాపములు నశించును. లోకములకు తాతయగు బ్రహ్మ ఆ వెంకటేశునకు 4

కన్యామాసమున ధ్వజారోహణ మహోత్సవమును చేయించెను. ప్రతి సంవత్సరమాసేవకై 5

అంగ కోసల కర్ణాటక కాశి గుర్జరదేశవాసులందరును, చోళ కేరళ పాండ్యదేశీయు లును, ఇట్లన్నిదేశముల వారును 6

దేవతలు, ఋషులు, సిద్ధులు, యోగులు, సనకాది మౌనీంద్రులును గూడ కుటుంబములతో శ్రీనివాసుని సేవకై విచ్చేయుదురు. 7

భాద్రపదమాసమున శ్రీవెంకటేశమహోత్సవమున సేవ చేయువారు పాపములు లేక సకలమానవ శ్రేష్ఠులై యుందురు. 8

స్వామిపుష్కరిణి తీర్థవైభవమును మరల తెలిపెదను. సావధానముగా వినుడు. అదివినినను గొప్ప ఫలితము కలుగును 9

స్వామి పుష్కరిణి కుత్తరమున పాపనాశనమున సాధనమై వెలయుచున్నది. 10

## కుమారధారామాహాత్మ్యమ్

తతో వాయవ్యదిగ్భాగే కౌమారం తీర్థముత్తమమ్ ।
'కుమారధారికా'చేతి నామ లోకే ప్రశస్యతే ॥ 11

అద్భుతం తస్య మాహాత్మ్యం శృణుత ద్విజపుఙ్గవాః ।
పురా కశ్చిత్ ద్విజో వృద్ధో దారిద్ర్యేణ చ పీడితః ॥ 12

కుటుమ్బభరణాయోగ్యో విలలాప దివానిశమ్ ।
ఇహ లోకే పరే లోకే సౌఖ్యహేతుర్ధనం కిల ॥ 13

తన్నాస్తి మమ పాపేన పూర్వజన్మకృతేన చ ।
పరలోకహితం ధర్మా చరణేన హి సాధ్యతే ॥ 14

శక్తిస్తదపి కర్తుం న వృద్ధత్వాత్ దుర్బలస్య మే ।
వృథా జన్మ మమైతద్ధి కర్తవ్యం కిమతః పరమ్ ॥ 15

ఇతి నిన్దాపరో భూత్వా పుత్రదారాన్ విహాయ చ ।
ఆగత్య దుఃఖిత స్సోఽథ స్వర్ణముఖ్యా స్సమీపతః ॥ 16

### దారిద్ర్యదుఃఖాసహమానవృద్ధద్విజకృతభృగుపతనయత్నః

అహం శేషాద్రిశిఖరాత్ పతిష్యే ఇతి నిశ్చితః ।
ఆరుహ్య వేఙ్కటం శైలం భృగోః పాతసమీహయా ॥ 17

ఉచ్చైఃస్వరేణ చుక్రోశ తత్ర స్థిత్వా స భూసురః ।
బ్రహ్మవిష్ణుమహేశానాః చన్ద్రసూర్యౌ తథాఽశ్వినౌ ॥ 18

సర్వభూతాని శృణ్వన్తు దుఃఖితస్య వచో మమ ।
దారిద్ర్యాత్ వృద్ధభావాచ్చ జన్మవ్యర్థమభూదితి ॥ 19

పతిష్యేఽహం పతిష్యేఽహం పతిష్యేఽహం న సంశయః।
ఇత్యాక్రోశన్తమాగత్య వేఙ్కటేశో దదర్శ హ ॥ 20

మృగయారసికస్తత్ర సఞ్చరన్ మునిపుఙ్గవమ్ ।
అధస్తాత్ పర్వతప్రాన్తే రాజపుత్రాకృతిం దధత్ ॥ 21





## కుమారధారా మాహాత్మ్యము

వాయవ్యమూలలో కుమారతీర్థము కలదు. దానికి కుమారధారికా తీర్థమనియు లోకమున ప్రసిద్ధికలదు. 11

బ్రాహ్మణోత్తములారా! ఆశ్చర్యకమగు దాని మాహాత్మ్యమును వినుడు. పూర్వమొక ముసలి బ్రాహ్మణుడు దరిద్రమువలన బాధింపబడుచు 12

కుటుంబమును భరింపజాలక రాత్రింబవళులు దుఃఖింపసాగెను. ఈ లోకమునను, పరలోకమునను ధనమేకదా సుఖసాధనము. 13

నేనొనర్చిన పూర్వజన్మ పాపముచే నాకు ధనము చేకూర లేదు. పరలోకమున సుఖపడవలెనన్న నచ్చట ధర్మాచరణము చేతనేగదా అది సుకరమగును. 14

అట్లు ధర్మము నాచరించుటకైనను నేను బలములేని వాడను ముసలివాడనగుటచే శక్తి లేకున్నది. నా జన్మ నిష్ఫలము; నేనిక నేమి చేయవలెను? 15

అని తనను నిందించుకొనుచు బిడ్డలను, భార్యను విడచి స్వర్ణముఖీనదీ తీరమునకు వచ్చెను. 16

### దారిద్ర్యదుఃఖమును సహింపజాలక ముసలిబ్రాహ్మణుడు పర్వతము నుండి క్రిందకు దుమికి ప్రాణములను బాయుటకు ప్రయత్నించుట

'నేను శేషశైలశిఖరమునుండి పడిపోవుదునని నిశ్చ యించు కొని వేంకటాద్రిపైకెక్కి క్రిందకు దుముకవలెనను తలంపుతో 17

నా పర్వతముపైకెక్కి నిలచి గట్టిగా బ్రహ్మ విష్ణు మహేశ్వరు లారా! చంద్రసూర్య అశ్వినీదేవతలారా! 18

దుఃఖించుచున్న నా మాటను ప్రాణులందరును వినుడు. దరిద్రమువలనను ముసలితనమువలనను నా జన్మ వ్యర్థమాయెను. 19

నేనీ పర్వతమునుండి పడుచున్నాను. పడుచున్నాను. పడు చున్నాను. సందియములేద'ని కేకలిడుచున్న బ్రాహ్మణుని 20

వేటయందలి ఆసక్తితో తిరుగుచున్న వెంకటాచలపతి చూచి పర్వతము క్రింద రాజకుమారుని రూపమును ధరించెను. 21

హస్తముద్ధృత్య తం పశ్యన్ ఉవాచేదం ద్విజం తదా ।

## భృగుపతనోద్యుక్తం వృద్ధం ప్రతి భగవదుక్తిః

విప్ర! విప్రాఽవరోహ త్వం మా సాహసమిదం కురు॥ 22

విప్రస్య తు భృగోః పాతః శాస్త్రేషు న హి నిశ్చతః ।
తస్మాత్ ప్రేత్య చ దుఃఖాయ మా సాహసమిదం కురు॥ 23

మయోచ్యతే తవ హితం అవరుహ్య శృణుష్వ తత్ ।
శ్రుత్వేతి తం నృపాకారం దృష్ట్వా వృద్ధో మహీసురః ॥ 24

అవరుహ్య తమాహేదం పుణ్యాత్ శైలోత్తమాత్తదా ।
పుత్రదారాంశ్చ మాం రక్ష మహైశ్వర్యప్రదో భవ ॥ 25

ఇత్యుక్తవతి విప్రేఽస్మిన్ మాధవో వాక్యమబ్రవీత్ ।
సర్వం దదామి హస్తం త్వం అవలమ్బ్యానుయాహి మామ్॥ 26

## వృద్ధస్య కుమారధారాస్నానేన కౌమారసమ్ప్రాప్తిః

ఇత్యుక్తస్తత్కరాలమ్బం కృత్వా మస్తం యయౌ ద్విజః ।
తమాదాయ హరిః శ్రీమత్ శ్రీవేఙ్కటాచలనాయకః ॥ 27

పాపనాశాదుత్తరతః ఏతత్తీర్థం నినాయ తమ్ ।
ఉవాచ ఖిన్నం స భృశం ఖేదశాన్త్యర్థమత్ర వై ॥ 28

స్నానం కురు తతః ఖేద శాన్తిస్త్రత భవిష్యతి ।
ఇత్యుక్తే తత్ర తత్తీర్థే స్నాత్వోత్థాయ యువాఽభవత్॥ 29

మనః ప్రసన్నతాం యాతం కుమారశ్చ తదాఽభవత్ ।
తీరన్తు సర్వతః పశ్యన్ తమదృష్ట్వాఽన్వతప్యత ॥ 30

మదిష్టదేవో మామత్ర త్యక్త్వా కుత్ర గతో ను కిమ్ ।
అన్తర్హితః స భగవాన్ ఆకాశస్థోఽబ్రవీదిదమ్ ॥ 31

## కుమారధారాస్నానప్రాప్తయౌవనవృద్ధం ప్రతి అన్తర్హిత భగవదుక్తిః

అయన్తు వేఙ్కటాధీశః తవ స్వామీ న సంశయః ।
దత్తం తవ కుమారత్వం తీర్థస్నానేన భూసుర! ॥ 32





## ఆత్మహత్య గావించుకొనబూనిన వృద్ధునితో శ్రీనివాసుని సంభాషణ

జూచుచు చేతినెత్తి యాతనితో ఓబ్రాహ్మణా! నీవు కొండనుండి దిగిరమ్ము. ఈ సాహసమునొనరింప వలదు. 22

బ్రాహ్మణుడిట్లాత్మహత్య నొనరించుకొనుట శాస్త్రనిషిద్ధము. కావున నీవొనరించు నీకృత్యము నీకుదుఃఖహేతువే యగును. సాహసమొనరింపవలదు. 23

నేను హితమును చెప్పుచున్నాను. దిగివచ్చి వినమ'ని తెలుపగా వృద్ధబ్రాహ్మణుడారాజపుత్రునిగాంచి, 24

పవిత్రమగు పర్వతమునుండి దిగివచ్చి 'నాబిడ్డలను, భార్యను, నన్ను రక్షించి యైశ్వర్యమునిమ్మ'ని ప్రార్థించెను. 25

ఆ బ్రాహ్మణుని ప్రార్థనను విని శ్రీనివాసుడు 'నీకన్నియు నొసంగెదను. నాచేతి పట్టుకొనిరమ్మ'ని నంతనే 26

## ముసలివానికి కుమారధారాతీర్థస్నానమున బాల్యావస్థ కలుగుట

బ్రాహ్మణుడాతని చేతిని పట్టుకొని మెల్లిగా నడచుచుండగా శ్రీనివాసుడాతనిని 27

పాపనాశన తీర్థమునకుత్తరమున నున్న కుమారధారికా తీర్థమునకు తీసికొని వెళ్ళి దుఃఖించుచున్న బ్రాహ్మణునితో నాతడు నీదుఃఖముపశమించుటకై 28

ఇందు స్నానమొనరింపుము. నీదుఃఖముపశమించును. బ్రాహ్మణుడానదిలో స్నానమొనరించి లేచి యువకుడాయెను. 29

మనస్సు నిర్మలమాయెను. అనంతర మా తీరమునందంతటను వెదకినను శ్రీ శ్రీనివాసునిగానక 30

నా యిష్టదైవము నన్నిచటవదలి యెచటికేగెనో యని దుఃఖించుచుండగా శ్రీనివాసుడు కనులకు కనుపింపక ఆకాశమున నిలచియిట్లు పలికెను. 31

## కుమార ధారా తీర్థస్నానమున యౌవనవంతుడగు వృద్ధునితో అంతర్ధానము నొందిన భగవంతుడు చెప్పుట

నీ స్వామియగు యీ వెంకటాచలపతి యీతడే. నీకీ తీర్థస్నానమున కుమారత్వము సిద్ధించినది. 32

వేఙ్కటేశేన తే దత్త మైశ్వర్యమిహ భూసుర !
త్వద్దేశం గచ్ఛ శీఘ్రం వై స్త్రీ బాలసహితో భవ ॥ 33

శరీరే చ బలం జాతం శారీరం ధర్మమాచర ।
దానాని దిశ విప్రేభ్యో బన్ధుభ్యశ్చ ధనం దిశ ॥ 34

భోజనం దిశ విప్రేభ్యః స్వయం భుఙ్క్ష్వ యథాసుఖమ్ ।
అనిషిద్ధసుఖత్యాగీ పశురేవ న సంశయః ॥ 35

నిషిద్ధసుఖభోక్తా చ పశురేవ న సంశయః ।
శ్రీవేఙ్కటేశః ప్రీయతా మిత్యేవ సకలం కురు ॥ 36

స్త్రీత్యాగభోగాకరణే నిస్స్వమేవ విదుర్బుధాః ।
ఇత్యుక్తే సర్వదేవాశ్చ సమాగత్యాఽబ్రువన్ వచః ॥ 37

అస్య తీర్థస్య మహిమా హ్యహో వాచామగోచరః ।
కుమారత్వం ధనిత్వఞ్చ సద్య ఏవ ద్విజోఽభవత్ ॥ 38

యతః కుమారతాం యాతః సద్యో వృద్ధమహీసురః ।
తస్మాత్ కుమారధారే తి లోకే ఖ్యాతిం గమిష్యతి ॥ 39

కుమారతీర్థే యః స్నాతో నిష్పాపః స సుఖీ భవేత్ ।
ఇత్యుక్త్వా సర్వదేవేషు గతేషు త్రిదివం ద్విజః ॥ 40

యాతః స్వదేశం సన్తోషాత్ మహదైశ్వర్య మాప్తవాన్ ।
పుత్రదారాది సహితో బహుధర్మం చకార హ ॥ 41

శ్రీవేఙ్కటేశః ప్రీయతా మిత్యేవ కథయన్ సదా ।
దృష్టం ఫల మవాప్యాన్తే విష్ణులోకం జగామ హ ।
కుమారధారికేత్యేవ విష్ణునాఽప్యేకదోదితమ్ ॥ 42

ఋషయః :-
తత్కదాగత్య దేవేన విష్ణునా ప్రభవిష్ణునా ।
కుమారధారికేత్యేతత్ ఉక్తం తద్విస్తరాద్వద ॥ 43

ఇతి శ్రీమార్కణ్డేయపురాణే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే
కుమారధారామాహాత్మ్యవర్ణనం నామ తృతీయోఽధ్యాయః





నీకు వెంకటేశ్వరునిచే నైశ్వర్యమీయబడినది. నీవు వెంటనే నీ దేశమునకేగి నీ భార్యాబిడ్డలతో కూడుకొనుము. 33

నీ శరీరమున బలము వచ్చినది. శరీరముతో ధర్మము నాచరింపుము. బ్రాహ్మణులకు దానములిమ్ము. బంధువు లకు ధనము నిమ్ము. 34

బ్రాహ్మణులకన్నమునిడుచుండుము. నీవును కడుపార భుజింపుము. శాస్త్రవిహిత సుఖములను విడుచువాడు పశుతుల్యుడు. 35

అట్లే శాస్త్రనిషిద్ధ సుఖములననుభవించువాడు పశువు. 'శ్రీ వెంకటేశ్వరుని ప్రీతికే నేనీ పనినొనర్చుచున్నాన'ని కర్మలనన్నిటి నొనర్పుము. 36

భార్యను విడచుట, శాస్త్రవిహిత భోగములననుభవింప కుండుట సమ్మతము కానేరద'ని పలుకగా దేవతలందరు నాతనివద్దకు వచ్చి 37

ఈ కుమారధారాతీర్థ మహిమ వర్ణింపశక్యముకానిది, ఈ బ్రాహ్మణునకొక్కక్షణములో ధనము లభించెను. 38

ముసలి బ్రాహ్మణుడీ తీర్థస్నానమున కుమారుడగుటచే నీ తీర్థము 'కుమారధార'యని ప్రసిద్ధిని గాంచును. 39

కుమారధారికా తీర్థస్నానము నొనరించువారు పాపములను వీడి సుఖింతుర'ని పలికి దేవతలందరు వెడలినంతనే మూడు దినములు నడచిన పిమ్మట బ్రాహ్మణుడు తన దేశమునకేగి చాలధనమును పొంది భార్యాపుత్రులతో కలసి అనేక ధర్మకార్యముల నాచరించెను. 41

అన్ని ధర్మములను 'శ్రీ వెంకటేశ్వరుడు సంతసించుగాక!' యను సంకల్పముతోడనే నిర్వర్తించుచు నిహలోక సుఖములననుభవించి విష్ణులోకమునందెను. 'కుమారధారికా' తీర్థమనియే శ్రీమన్నారాయణుడును దీనికొకానొకప్పుడు నామమునుంచెను. 42

అని సూతుడు తెలుపగా శౌనకాదిమునీంద్రులు 'ఎపుడు శ్రీమన్నారాయణుడు దీనికీ నామము నుంచెనో మాకు వివరింపుమ'ని యడిగిరి. 43

ఇది మార్కండేయ పురాణమున శ్రీ వెంకటాచల మాహాత్మ్యమున
కుమారధారా మాహాత్మ్య వర్ణనమను మూడవ అధ్యాయము సంపూర్ణము

# అథ చతుర్థోఽధ్యాయః

## స్కన్దస్య కుమారధారాతీర్థే తపఃకరణేన తారకవధోత్థబ్రహ్మహత్యావిముక్తిః

అగస్త్యః :-

కుమారధారికాఖ్యానం వేఙ్కటేశకథాన్వితమ్ ।
సర్వే శృణుత విప్రేన్ద్రాః వాజపేయఫలాధికమ్ ॥ 1

కదాచిచ్ఛఙ్కరసుతః తారకాఖ్యం మహాసురమ్ ।
హత్వా తత్కర్మపాకేన బ్రహ్మహత్యామవాప్తవాన్ ॥ 2

శమ్భోః సకాశమాగత్య దుఃఖితస్తారకాన్తకః ।
ఉవాచ పితరం స్వామిన్ మత్పాపం శృణు మే పితః ॥ 3

దేవానాముపకారార్థం తారకో నిహతో మయా ।
తేన తస్య వధేనైవ హత్యా మాం బాధతేఽధికమ్ ॥ 4

తత్ప్రాయశ్చిత్తమధునా ప్రబ్రూహి మమ శఙ్కర!।
సర్వజ్ఞః శఙ్కరః ప్రాహ పుత్రం దేవహితావహమ్ ॥ 5

సకృత్ నారాయణేత్యుక్త్వా పుమాన్ కల్పశతత్రయమ్ ।
గఙ్గాదిసర్వతీర్థేషు స్నాతో భవతి పుత్రక ॥ 6

ఏతత్ప్రాహ రహస్యం వై సదా మనసి తిష్ఠతు ।
అన్యచ్చ కిఞ్చిత్ తే వక్ష్యే ప్రాయశ్చిత్తమనుత్తమమ్ ॥ 7

సువర్ణముఖరీతీరే లక్ష్మీపతినివాసభూః ।
వేఙ్కటాద్రిరితి ఖ్యాతః సర్వలోకేషు వర్తతే ॥ 8

తత్ర తీర్థాన్యనన్తాని తేషు కిఞ్చిద్వదామి తే ।
చక్రతీర్థం స్వామితీర్థం మత్స్యపాణ్డవతీర్థకమ్ ॥ 9

నాగతీర్థం బిల్వతీర్థం జాబాలేస్తీర్థమేవ చ ।
ఆకాశగఙ్గాతీర్థఞ్చ పాపనాశనమేవ చ ॥ 10





# నాల్గవ అధ్యాయము

## కుమారస్వామికి కుమారధారికాతీర్థమున తపమొనరించుటచే తారకాసురవధవలన గలిగిన బ్రహ్మహత్యాపాపమునశించుట

అగస్త్యుడు:-

బ్రాహ్మణోత్తములారా! వాజపేయయాగముకంటె నధికఫలప్రదమును, శ్రీవేంకటేశ్వర కథతో కూడిన కుమారధారికా చరితమును వినుడు. 1

ఒకానొకప్పుడు శంకరుని కుమారుడగు కుమారస్వామి తారకాసురుడను రాక్షసుని ద్రుంచి ఆ కర్మఫలితముగా బ్రహ్మహత్యాపాతకమును పొందెను. 2

అందువలన తండ్రి వద్దకు వచ్చి దుఃఖించుచు 'స్వామీ! నా పాపమును వినుము.

దేవతలకుపకారమునకై తారకాసురుని ద్రుంచితిని. ఆతనివధచే బ్రహ్మహత్య నన్ను మిక్కిలిబాధించుచున్నది. 4

దానికి తగిన ప్రాయశ్చిత్తమును తెలుపు'మని యడుగగా సకలమునెఱుంగజాలిన శంకరుడు దేవతలకు హితము నొనగూర్చు తన పుత్రునితో 5

ఒకసారియైనను 'నారాయణ'యని ఉచ్చరించు మనుజుడు మూడుకల్పములవరకు గంగాది సకల తీర్థములయందు స్నానమొనరించుట వలన లభించు ఫలమునందగలుగుచున్నాడు. 6

ఇది మిక్కిలి రహస్యమైనది. దీనినెల్లపుడు మనసునునుంచు కొనుము. 7

సువర్ణముఖరీ తీరమున శ్రియఃపతికి నివాసస్థానమగు వేంకటాచలము సకల లోకములయందు ప్రఖ్యాతిని గాంచియున్నది. 8

దానిపైననేక తీర్థములు కలవు. కాని వాటిలో కొన్నిటిని తెలిపెదను. చక్రతీర్థము, స్వామితీర్థము, మత్స్యతీర్థము, పాండవతీర్థము, 9

నాగతీర్థము, బిల్వతీర్థము, జాబాలితీర్థము, ఆకాశగంగా తీర్థము, పాపనాశనము, 10

తుమ్బువామనతీర్థే చ కౌమారం ముఖ్యమేవ చ ।
వేఙ్కటాచలతీర్థాని యః కీర్తయతి సర్వదా ॥ 11

అనేకజన్మపాపాని నశ్యన్త్యేవ న సంశయః ।
స్వామితీర్థస్య తీరే తు శ్రీనివాసః పరాత్పరః ॥ 12

నిత్యం వసతి సర్వేషాం లోకానాం హితకామ్యయా ।
తత్ర వేఙ్కటశైలేశం వేఙ్కటేశేతి సర్వదా ॥ 13

యో వై స్మరతి తం నిత్యం తస్య విష్ణుః ప్రసీదతి ।
గత్వా తఞ్చ ప్రణమ్య త్వం కౌమారం వ్రజ తీర్థకమ్ ॥ 14

తత్ర స్నాత్వా తీర్థవర్యే త్రికాలం విజితేన్ద్రియః ।
శ్రీవేఙ్కటేశాయ నమః ఏవం ప్రణవపూర్వకమ్ ॥ 15

మన్త్రం జపన్ మహాబుద్ధే తపః కుర్విత్యచోదయత్ ।
పితృవాక్యం తతః శ్రుత్వా దేవసేనాపతిస్తదా ॥ 16

చక్రతీర్థే కృతస్నానః స్వామిపుష్కరిణీం యయౌ ।
వేఙ్కటాద్రేః క్రోశమాత్రే క్రోశన్తీ విస్వరం స్థితా ॥ 17

బ్రహ్మహత్యా తస్య గిరేః మాహాత్మ్యం వర్ణ్యతే కథమ్ ।
ప్రయాతః స్వామిసరసి స్నాత్వా సూనురుమాపతేః ॥ 18

వేఙ్కటేశం ప్రణమ్యాఽథ కృత్వా చాపి ప్రదక్షిణమ్ ।
బ్రహ్మరుద్రాదివన్ద్యం త్వాం భజే వేఙ్కటనాయకమ్ ॥ 19

నివారయన్ అనిష్టాని సాధయేష్టాని మాధవ ।
ఇతి స్తుత్వా వేఙ్కటేశం పాపనాశనమాయయౌ ॥ 20

తత్ర స్నానేన సర్వాణి పాపాని విలయం యయుః ।
తతో వాయవ్యదిగ్భాగే కాఞ్చిద్ధారాం జగామ సః ॥ 21





తుంబురుతీర్థము, వామనతీర్థము, కుమారతీర్థము ప్రధానమైనవి. శ్రీవేంకటాచలము నందలి పుణ్యనదులను నెల్లపుడును స్మరించువాని 11

బహుజన్మసముపార్జిత పాపముల నశించుననుటలో సందియములేదు. స్వామితీర్థతీరమున పరాత్పరుడగు శ్రీనివాసుడు 12

సకలలోకహితమునకై వేంచేసియున్నాడు. ఆ వేంకటా చలపతిని 'శ్రీవేంకటేశ్వర' అని యెల్లపుడును 13

తలంచువారిననవరతము శ్రీమన్నారాయణుడను గ్రహించును. నీవా శ్రీనివాసునకు నమస్కరించి కుమారతీర్థమునకు పోయి 14

ఆ పుష్కరిణిలో నింద్రియములను నియమించి మూడు వేళల యందును "ఓం శ్రీవేంకటేశాయ నమః"యను 15

మంత్రమును జపించుచు తపమొనరించుమ'ని ప్రేరేపించెను. దేవతలకు సేనాధిపతియగు కుమారస్వామి తండ్రి మాటలను విని 16

చక్రతీర్థమున స్నానమొనరించి స్వామిపుష్కరిణికి జనెను. శ్రీవేంకటాచలమునకు క్రోశదూరముననే బ్రహ్మహత్య గట్టిగా నేడ్చుచు నిలచిపోయెను. 17

ఆ వెంకటాచల మాహాత్మ్యము నేమనివర్ణింతును! కుమార స్వామి స్వామిపుష్కరిణిలో స్నానమొనరించి 18

వేంకటాచలపతికి నమస్కరించి ప్రదక్షిణము నొనరించి 'ప్రభూ! బ్రహ్మరుద్రాదులకును సేవింపబడదగిన వాడవును శ్రీవేంకటాచలపతివగు నిన్ను సేవించుచున్నాను. 19

నా కష్టములను పోగొట్టి నా కభీష్టములను లభింప జేయుమ'ని స్తుతించి పాపనాశనతీర్థమున కేతెంచి, 20

స్నానమొనరించినంతనే పాపములన్నియునశించి పోయెను. అంత వాయవ్యదిక్కునందలి 21

ధారారూపేణ పతితాం అత్యన్తగిరిగహ్వరే ।
చూతమన్దారపనసః కుటజైశ్చాపి చార్జునైః ॥ 22

నయనానన్దజననైః బహుశాఖిభిరావృతే ।
సింహశార్దూలశరభైః హరిణాదిమృగాన్వితే ॥ 23

తాపసైః నియతాహారైః తపోనిష్ఠైః సమన్వితే ।
తస్మింస్తీర్థే కృతస్నానః కృతదేవర్షితర్పణః ॥ 24

వసానో వాససీ శుద్ధే యతవాక్కాయమానసః ।
ప్రాఙ్ముఖః సుఖమాసీనో వేఙ్కటేశమనుస్మరన్ ॥ 25

లక్ష్మీమహీభ్యాం సహితం భూషణోత్తమభూషితమ్ ।
స్మేరాననామ్బుజం పీత వాససం తమధోక్షజమ్ ॥ 26

మహాదేవోక్తమన్త్రేణ జపం కుర్వన్ దివానిశమ్ ।
ఫలాహారో జలాహారో నిరాహారస్తతః స్థితః ॥ 27

## కుమారధారతీరే స్కన్దతపస్తుష్టభగవదావిర్భావః

తపః కుర్వతి శేషాద్రౌ నీలకణ్ఠాత్మజే శుభే ।
కుమ్భమాసే పౌర్ణమాస్యాం మఘాయాం సౌమ్యవాసరే॥ 28

మధ్యాహ్నే ప్రాదురభవత్ యథా మనసి చిన్తితః ।
భో కుమార! కుమారే తి ప్రాహ గమ్భీరయా గిరా ।
ఉన్మీల్య చక్షూంషి తదా షణ్ముఖోఽపశ్యదన్తికే ॥ 29

శఙ్ఖం చక్రం ధారయన్తం కరాభ్యాం ఫలప్రదర్శ్యూరుగవామహస్తమ్ ।
ప్రాప్యే ఇమే ఇత్యపరేణపాదౌ సన్దర్శయన్తం కరపఙ్కజేన॥ 30





పర్వతగుహలయందు ధారాపాతముగా పడుచున్నట్టియు, మామిడి, మందార, పనస, కుందమల్లె, మద్దివృక్షముల తోను, 22

నేత్రానందకరములును, అనేకశాఖలుగల వృక్షవిశేషము లతో కూడినట్టియు, సింహములు, పెద్దపులులు, ఖడ్గ మృగములు, లేళ్ళుమొదలగు మృగములతో కూడి నట్టియు, 23

ఆహారనియమము కలిగి తపశ్శాలురగు మౌనీంద్రులతో కూడినట్టియు నొకపుష్కరిణిలో స్నానమొనరించి దేవతలకు తర్పణములనొసంగి 24

శుభ్ర వస్త్రములను ధరించి, మనస్సు, వాక్కు, శరీరము లను నియమించి తూర్పుదిక్కునకభిముఖముగాకూర్చుని 25

శ్రీ భూదేవులతో కూడినవాడును, అమూల్యములగు భూషణములచే నలంకరింపబడిన వాడును, మందస్మిత వదనార విందుడును, పీతాంబరమును ధరించిన వాడును నగు వేంకటాచలపతిని 26

ఈశ్వరుదుపదేశించిన మంత్రముతో రాత్రింబవళ్ళు జపమొనర్చుచు ఫలములను భుజించుచు, నీటిని త్రాగుచు, ఆహారమును వీడియుండెను. 27

## కుమారధారతీరమున కుమారస్వామి తపమునకు మెచ్చి భగవంతుడవతరించుట

ఇట్లు తపమొనరించుచుండగా కుంభమాసమున పౌర్ణమి తిథిలో మఖనక్షత్రమున బుధవారమున 28

మధ్యాహ్న సమయమున కుమారస్వామి ధ్యానించినరీతి నావిర్భవించి 'కుమారా! కుమారా!' యని మేఘగంభీర ధ్వనితో పిలువగా కుమారస్వామి కనులుతెరచి 29

ఒకచేతిలో శంఖమును మరియొకచేత చక్రమునుధరించి తననుకొలచిన వారికి సంసారము, మొలలోతు నీళ్ళలో నున్నవానికి ఆ నీటివలన ప్రమాదము సంభవించకుండు నటులే భయావహము కాజాలదని ఫలమును చూపు నొకచేతిని కటిప్రదేశమున నుంచికొని, తన పాద పద్మములే పొందదగిన మరియొకచేతితో పాదపద్మములను చూపించు చున్నట్టియు, 30

లక్ష్మీమహీభ్యాం లలితాకృతిభ్యాం అశేషభూషోత్తమభూషితాభ్యామ్ ।
అతిప్రసన్నాననపఙ్కజాభ్యాం నిషేవ్యమాణం నితరాం ప్రహృష్టమ్ ॥

దృష్ట్వోత్థితో దేవవరః కుమారః ప్రదక్షిణానాం త్రితయం విధాయ ।
ప్రణమ్య సాష్టాఙ్గమనన్యచేతాః కృతాఞ్జలిః స్తోత్రమథో చకార॥ 32

జయ దేవ! జగన్నాథ! జయ! లక్ష్మీపతే! హరే ।
జయ లోకేశ! సర్వేశ! దోషాపహ నమో నమః ॥ 33

## భగవత్సేవార్థం కుమారధారాప్రభృతి బ్రహ్మరుద్రాద్యాగమనమ్

సర్వవాద్యాన్యవాద్యన్త శఙ్ఖధ్వనిరభూన్మహాన్ ।
తుమ్బురుర్నారదశ్చైవ వీణాహస్తౌ సమాగతౌ ।
బ్రహ్మా చ స్కన్దసాన్నిధ్యం జ్ఞాత్వా సర్వై స్సమాగతః ॥ 34

పార్వతీసహితశ్శమ్భుః పుత్రస్నేహాదుపాగతః ।
ఆరుహ్య వృషభం విఘ్న రాజాద్యైః ప్రమథైర్వృతః ॥ 35

ఇన్ద్రాదయో లోకపాలా స్త్వశేషా అమృతాన్ధసః ।
వైఖానసా వాలఖిల్యా ఋషయో యే తపోధనాః ॥ 36

గన్ధర్వాప్సరసాం సఙ్ఘాః నాగవిద్యాధరాదయః ।
యే దేవయోనయ స్సన్తి తేఽపి సర్వే సమాగతాః ॥ 37

జయ జయ వేఙ్కటశైలనాథ! విష్ణో! మునిజనసేవిత! శేషశైలవాస।
సకలజనహితావతీర్ణ! దేవ! జయ జయ భక్తజనాభిరామ! పాహి ॥ 38

ఇతి స్తుత్వా ప్రణమ్యాఽథ దదృశు ర్వేఙ్కటేశ్వరమ్ ।
శ్రీభూమిసహితం విష్ణుం చతుర్బాహుం కిరీటినమ్ ॥ 39

శఙ్ఖచక్రధరం దేవం వనమాలావిభూషితమ్ ।
శేషేణ పక్షిరాజేన విష్వక్సేనేన పార్షదైః ॥ 40





సుందరాంగులై నానావిధ ఆభరణవిశేషములచే నలంకరింపబడినవారై , నిర్మలమై ప్రసన్నమైన ముఖపద్మవిరాజిత లైన శ్రీభూదేవులచే సేవింపబడుచు మిక్కిలి సంతసముతో నున్న 31

శ్రీనివాసునిగాంచి కుమారస్వామి లేచినిలచి ముమ్మారు ప్రదక్షిణమాచరించి సాష్టాంగముగా నమస్కరించి యితర చింతలులేక చేతులుజోడించి 32

ప్రభూ! శ్రియఃపతీ! పాపహారికా! సర్వనియన్తా! నీవు సర్వోత్కృష్టుడవై వెలుంగుదువుగాక! నీకనేక నమస్కారము ల'ని స్తుతించెను. 33

## భగవత్సేవకై కుమారధారకు బ్రహ్మరుద్రాదులు వచ్చుట

వెంటనే సకల వాద్యములు మ్రోగెను. గొప్పశంఖధ్వని ఆయెను. తుంబురుడు నారదుడును వీణను చేతబూని వచ్చిరి. బ్రహ్మయు శ్రీమన్నారాయణుడు కుమారస్వామికి ప్రత్యక్షమాయెనని తెలిసికొని యందరతో వచ్చెను. 34

ఈశ్వరుడును తన కుమారునియందలి ప్రీతితో విఘ్నేశ్వరాది ప్రమధగణములతో గూడ వృషభవాహనా రూఢుడై విచ్చేసెను. 35

ఇంద్రాది లోకపాలురును, మిగిలిన దేవతలందరును, వైఖానసులును, వాలఖిల్యులును, ఋషులు, తపోధనులు 36

గంధర్వులు, అప్సరస సమూహములును, నాగ, విద్యాధరులును ఇట్లు అందరును వేంచేసిరి. 37

వారందరును 'వెంకటాచలపతీ! మౌనీంద్రసంసేవితా! శ్రీ శేషాద్రిశిఖరవాసా! సకలప్రాణికోటికీ హితమొనరింపగోరి అవతరించిన ప్రభూ! భక్తజనసుఖావహా! రక్షింపుము' 38

అని స్తోత్రమొనరించి నమస్కరించి శ్రీ భూదేవి సహితుడును, చతుర్భుజములు కలవాడును, కిరీటమును ధరించినవాడును 39

శంఖచక్రభూషితుడును, వనమాలా విరాజితుడును, ఆదిశేష, గరుత్మంత, విష్వక్సేనాదులచేతను 40

ప్రత్యహం సేవ్యమానశ్చ ప్రహ్లాదాదిభిరేవ చ ।
శుకేన శుకసన్నానైః ఛత్రచామరధారిభిః ।
ప్రసన్నం వేఙ్కటాధీశం ప్రణమ్య పునరుత్థితాః ॥ 41

వ్యాసాదయః ప్రణమ్యాఽథ సర్వే తూష్ణీం స్థితాస్తదా ।
సర్వేషు శృణ్వత్సు తదా హరసూనుస్తమబ్రవీత్ ॥ 42

## స్కన్దకృత శ్రీ శ్రీనివాసస్తుతిః

నమామ్యహం వేఙ్కటనాథ! విష్ణో!నారాయణాశేషజగన్నివాస! ।
భక్తార్తిహారిన్ భగవన్! మురారే! భాస్విన్దునేత్రాఖిలలోకపూజ్య!॥ 43

బ్రహ్మరుద్రాదివన్ద్యాయ బ్రహ్మణేఽనన్తశక్తయే ।
నారాయణగిరీశాయ నమో నారాయణాయ తే ॥ 44

దేవాధిదైవతపతే! సతతం నమస్తే
సేవా పరేషు సుతరాం కరుణాకరాయ ।
దావానలాయ మహతే దనుజాటవీనాం
శ్రీవాస! వక్షసి ధృతోత్తమకౌస్తుభాయ ॥ 45

పశ్యన్తి త్వాం భాగ్యవన్తో హి లోకే
విశ్వత్రాణాయోద్యతం వేఙ్కటేశమ్ ।
లక్ష్మీభూభ్యాం పార్శ్వయుగ్మస్థితాభ్యాం
ద్వాభ్యాం నిత్యం సేవితం నిత్యబన్ధుమ్ ॥ 46

అహో! భాగ్యమహోభాగ్యం అహోభాగ్యమహో మహత్ ।
వేఙ్కటేశం కృపాసిన్ధుం దృష్టవానస్మి సామ్ప్రతమ్ ॥ 47

ఇత్యుక్త్వా పార్వతీపుత్రః ప్రేమావేశవశాత్తదా ।
అశేషవదనై ర్విష్ణుం ఆబభాషే ఘనధ్వనిః ॥ 48

"చక్షూంషి మే కృతార్థాని దర్శనాద్వేఙ్కటేశ తే ।
శ్రీసూక్తామృతసేకేన కర్ణానపి తథా కురు ॥ 49





ప్రహ్లాదాదులచేతను, శుకయోగీంద్రునిచేతను, శ్రీశుకుని చేతను, (ఛాయా) శ్రీశుకుడు శ్రీనివాసుని కైంకర్యమునకై సృష్టించిన ఛత్రచామరముల ధరించినవారి చేతను పూజింపబడుచు నిర్మలరూపుడై వెలుంగుచున్న శ్రీవేంకటాచలపతికి నమస్కరించి మరల లేచినిలచిరి. 41

వ్యాసాదులను నమస్కరించి మౌనమువహించి నిలచిరి. అపుడందరు వినుచుండగా శివునికుమారుడగు కుమారస్వామి వేంకటాచలపతినిట్లు స్తుతించెను. 42

## కుమారస్వామి శ్రీనివాసుని స్తుతించుట

ఓ వెంకటాచలపతీ! నారాయణా! సకలలోకములయందు వ్యాపించి యుండువాడా! భక్తుల బాధను తొలగించు వాడా! మురారీ! సూర్యచంద్రులు నేత్రములుగాకలవాడా! సకల జనవంద్యా! 43

బ్రహ్మరుద్రాదులచే నమస్కరింపబడువాడా! పరబ్రహ్మ! నిరవధికశక్తిశాలీ! నారాయణాద్రినివాసా! నీకు నమస్కారము. 44

నీకు సేవలనొనర్చుట యందాసక్తిగలవారల విషయమై మిక్కిలి యనుగ్రహమును జూపువాడవును, గొప్ప రాక్షసులనెడు కారడవులకు కార్చిచ్చువంటివాడవును, లక్ష్మికి నివాసమగు వక్షస్థలమున కౌస్తుభమణి నురమున దాల్చినవాడవు దేవాధిదేవుడవగు నీకు నమస్కారము. 45

ప్రపంచపరిరక్షణమునకు సంసిద్ధుడవు, ఇరుపార్శ్వముల యందును శ్రీభూదేవులచే నమరియుండి సేవింపబడు వాడును, ఎల్లవేళలయందు నాపద్బాంధవుడైనవాడును వేంకటాచలపతియగు నిన్నదృష్టవంతులే సేవింప జాలుదురు. 46

దయాసాగరుడగు శ్రీ శ్రీనివాసునినిపుడు గాంచిన నా భాగ్యమేమని వర్ణింతును! ఏమి నా భాగ్యము! ఏమి నాభాగ్యము! 47

అని పలికి కుమారస్వామి ప్రేమాతిశయముతో తన యారు ముఖములతోను మేఘగంభీరధ్వనితో 48

శ్రీ వేంకటేశా! నీ దర్శనముచే నా నేత్రములు సాఫల్యము నందినవి. నీ మృదుమధుర భాషణములను వినిపించి నా చెవులను గూడ కృతార్థత నొందింపుము. 49

ఇతి వాదిని పుత్రే తు మహాదేవమువాచ హ ।
హరిః స్మేరముఖామ్భోజః శృణ్వత్సు సకలేష్వపి ॥ 50

ధన్యోఽసి సుతరాం శమ్భో! సత్పుత్రేణాఽమునా త్వహో।
అనేకజన్మతపసాం ఫలం సత్పుత్రతా ఖలు ॥ 51

అనేకజన్మపాపానాం ఫలం దుష్పుత్రతా భువి ।
ఇత్యుక్త్వా పునరూచే తం తనయం శూలపాణినః ॥ 52

ధన్యోఽసి కృతకృత్యోఽసి వరం వరయ సామ్ప్రతమ్ ।
తపసా తవ సన్తుష్టిః స్తోత్రేణ చ మమాభవత్ ॥ 53

ప్రమాణీకృత్య వచనం పితుః ప్రామాణికోత్తమ!
ద్వాదశాబ్దం తపః కృత్వా శాన్తోఽసీ హ సుఖీ భవ ॥ 54

స్కన్దః :-
అతః పరం కిం కరణీయమాస్తే మయాఽద్య లబ్ధా తవ దేవ సేవా ।
సమస్తలోకైరపి వేఙ్కటేశ! సమ్ప్రార్థ్యతే తావకపాదసేవా ॥ 55

అహో హ్యస్యాపి భూభర్తుః మహిమా సుతరాం హరేః।
మమాద్య తారకవధోద్భూతా హత్యా పృథక్ స్థితా ।
శ్రీనివాసదయామ్భోధే దురితక్షయకారక!॥ 56

### భగవద్వర్ణిత కుమారధారాస్నానకాలాదినిర్ణయః

శ్రీభగవాన్ :-
మదీయం మన్త్రముచ్చార్య సుఖీ భవ మహామతే ।
ఏతత్పర్వతమారోఢుం వాఞ్ఛా యస్యావివేకినః ॥ 57

పాతకం దూరతో నశ్యేత్ కిము భక్తిమతస్తవ ।
తత్రాపి స్వామిసరసి స్నానం కోట్యఘనాశనమ్ ॥ 58

శృణ్వన్తు దేవతాః సర్వాః శృణు స్కన్ద! వచో మమ ।
కుమారధారికే త్యేవ త్వన్నామ్నేదం భవిష్యతి ॥ 59





కుమారస్వామి యిట్లు పలుకగనే శ్రీనివాసుడీశ్వరునితో మందస్మితవదనారవిందుడై దేవతలందరు వినుచుండ 50

శంభూ! ఈ నీ సుపుత్రునిచే నీవు ధన్యుడవైతివి. పలు జన్మల సముపార్జిత తపములకు ఫలితము సుపుత్రులను పొందుటయేకదా! 51

బహుజన్మలచే సంపాదించిన పాపముల ఫలితముగా దుర్మార్గులగు పుత్రులును లభింతుర'ని పలికి కుమారస్వామితో 52

నీవు ధన్యుడవు; కృతార్థుడవైతివి. వరమును కోరు కొనుము. నీ తపస్సు చేతను నీ వొనరించినస్తోత్రము చేతను నాకు తృప్తి కలిగినది. 53

నీ తండ్రి మాటలయందు విశ్వాసముంచి పండ్రెండు సంవత్సరములు తపము నాచరించి అలసిపోతివని పలుకగనే కుమారస్వామి 54

స్కందుడు :-
స్వామీ! మీ పాదసేవకంటె నాకేమి కావలయును. శ్రీవేంకటేశా! నీ పాదపద్మములసేవ లోకులందరిచేతను ప్రార్థింపబడుచుండనది నాకీనాడు 55

లభించినది. అది యంతయు వరాహస్వామి కృపయే. శ్రీనివాసా! నాకిపుడు తారకాసురవధచే సంభవించిన బ్రహ్మహత్యాపాతకమొకవైపున బాధించుచున్నది. పాప పరిహారము నొనరించు కృపాసముద్రా! నా పాపమును బాపుమని ప్రార్థింపగా శ్రీమన్నారాయణుడు 56

### శ్రీనివాసుడు కుమారధారలో స్నానమొనరించుకాలము మున్నగువాటి నిర్ణయము

కుమారస్వామీ! నా మంత్రము నుచ్చరించి సుఖపడుము. ఈ పర్వతమునధిరోహింప వలెనని కోరికగల బుద్ధిహీనుని యొక్కయు 57

పాపములు సమూలముగా నశించును. ఇక నిట్టి భక్తికల నీ పాపములు నశించెననివేరుగా చెప్పవలయునా? అదియునుగాక స్వామిపుష్కరిణి స్నానము కోటిజన్మల పాపమును నశింపజేయును. 58

దేవతలందరును నీవును నా మాటను వినుడు. నీ పేరుతో నీ పుష్కరిణి 'కుమారధారికాతీర్థమ'ని ప్రసిద్ధి నొందును గాక! 59

తత్ర స్నాతి పుమాన్ స్త్రీ వా౽వశ్యం కో౽పి తు మానవః ।
తస్య పాపాని నశ్యన్తి సత్యం సత్యం వదామ్యహమ్ ॥ 60

యో మాఘమాసే వరపఞ్చదశ్యాం మఘాయుతాయామథవా౽పి కశ్చిత్ ।
స్నాత్యత్ర భక్త్యా చ కుమారధారికా తీర్థే స వన్ద్యో విధిరుద్రజిష్ణుభిః ॥ 61

మదావిర్భావదివసే యః స్నాతి మనుజోత్తమః ।
తస్య పుణ్యఫలం వక్తుం శేషేణా పి న శక్యతే ॥ 62

వర్షే వర్షే చ దివసే స్నాతవ్యమఖిలైరపి ।
కుమారధారికాస్నాన మశేషాఘహరం విదుః ॥ 63

తస్య పుణ్యఫలం వక్తుం శేషేణాపి న శక్యతే ।
తస్మింస్తీర్థే స్వర్ణదానం అణు మేరుసమం భవేత్ ॥ 64

వస్త్రదానఞ్చ గోదానం భూదానఞ్చ తతో౽ధికమ్ ।
యో వా దదాతి మత్ప్రీత్యా తస్య లక్ష్మీః గృహే స్థితా ॥ 65

అన్నం దదాతి చైకస్మై తత్తీర్థదివసే తు యః ।
ఫలం స లభతే విప్రః సహస్రాన్నప్రదానజమ్ ॥ 66

ప్రపాం యః కురుతే మార్గే శీతలోదకపూరితామ్ ।
తత్సన్తతిమహం సర్వాం రక్షామి కృపయా౽నఘ ॥ 67

తామ్బూలం చన్దనం వా౽పి బ్రాహ్మణానాం దదాతి యః ।
తే నిష్పాపా భవన్త్యేవ దశపూర్వైః దశాపరైః ॥ 68

కుమ్భమాసే పౌర్ణమాస్యాం ప్రాదుర్భావదినే హరేః ।
కుమారధారికాస్నానం కులకోటిం సముద్ధరేత్ ॥ 69

ఇతి మన్త్రం సముచ్చార్య స్నాత్వా౽నన్తఫలం లభేత్ ।
వర్షే వర్షే కుమ్భమాసే పౌర్ణమాస్యాం మఘాయుజి ॥ 70

దేవా మనుష్యాః సర్వే చ స్నాతుమాయాన్తు సర్వదా ।
పుణ్యదేశేషు సర్వేషు వేఙ్కటాద్రిః విశిష్యతే ॥ 71





ఆ సరస్సున స్త్రీలుగాని పురుషులుగాని ఏ ప్రాణి కోటియైనను స్నానమొనరించిన పాపములు నశించును. ఇది ముమ్మాటికిని సత్యము. 60

మాఘమాసమున పంచమి తిథియందు మఖనక్షత్రమున కుమారధారికలో భక్తితో స్నానమొనరించిన మనుజునికి బ్రహ్మ రుద్ర దేవేంద్రాదులు కూడ నమస్కరింతురు.

నేనవతరించిన రోజున నీ కుమారధారికలో స్నానమొన రించిన పుణ్యఫలమును శేషుడైనను చెప్పజాలడు. 62

ప్రతి సంవత్సరమును ప్రతి దినమును కుమారధారికలో నందరును స్నానమొనర్చి తీరవలెను. అది యనేక పాపములను నశింపజేయును. 63

ఆపుణ్యఫలమును శేషుడైన తెలుపజాలడు. ఆ తీర్థములో బంగారమును దానమొనరించినది కొంచెమైనను మేరు పర్వతమంత గొప్పదై ఫలితము నొసంగును. 64

వస్త్రదానమును, గోదానము, భూదానమునెవడు నా ప్రీతికై యొసంగునో వాని యింట లక్ష్మి నివసించును. 65

నేనవతరించిన దినమున నొకనికి అన్నమును పెట్టినను వేయిమంది కన్నదానమొనరించిన ఫలితమునందును. 66

ఈ నదికేగుమార్గమున చల్లనినీటితో నిండిన చలవ పందిరిని పెట్టిన వారి సంతతినంతను నేను దయతో రక్షింతును. 67

బ్రాహ్మణులకు కుమారధారికా తీరమున తాంబూలమును గాని చందనమునుగాని యొసంగినవారి పదితరముల వెనుక పదితరముల ముందువారును పాపవిముక్తులై విలసిల్లుదురు. 68

కుంభమాసమున పౌర్ణమిరోజున శ్రీనివాసుని యవతార దినమున కుమారధారికలో స్నానమొనరించిన కోటికుల ముల వారుద్ధరింపబడుదురు. 69

అను మంత్రమునుచ్చరించిన లెక్కలేని ఫలితముల నందును. ప్రతి సంవత్సరమునను కుంభమాసమున పౌర్ణమిరోజున మఖనక్షత్రమున 70

దేవతలు మనుజులందరును స్నానమొనర్చుట కిచటికి వత్తురుగాక! సకలపుణ్యక్షేత్రములలోను వేంకటాచలము గొప్పది. 71

తత్ర సర్వేషు తీర్థేషు స్వామిపుష్కరిణీ వరా ।
తతోఽప్యేతద్వరం తీర్థం మదావిర్భావవాసరే ॥ 72

ఇహ శమ్భుకుమార! త్వం! ఆకల్పం పూజయన్ వస ।
ఏతత్తీర్థస్య మాహాత్మ్యం బుద్ధ్వా వై సర్వదేవతాః ॥ 73

ప్రతివర్షం స్నాతుమత్ర మాం ద్రష్టుఞ్చ తపోధనాః ।
ఆయాన్తి సావధానం వై మమాఽఽవిర్భావవాసరే ॥ 74

తస్మాచ్ఛమ్భుకుమార! త్వం! సర్వదా వస పర్వతే ।
ఇత్యుక్త్వా తం తు హస్తేన పస్పర్శ గుహమచ్యుతః ॥ 75

*ఇతి శ్రీమార్కణ్డేయపురాణే శ్రీ వేఙ్కటాచలమాహాత్మ్యే కుమారధారాస్నానేన స్కన్దస్య తారకవధజనిత బ్రహ్మహత్యావినిర్ముక్తివర్ణనం నామ చతుర్థోఽధ్యాయః*

## అథ పంచమోఽధ్యాయః

### అగస్త్యాదీనాం కుమారధారాతీర్థస్నానార్థం శ్రీవేఙ్కటాచలాగమనమ్

*అగస్త్యః :-*

తతస్తు దేవాఋషయశ్చ సర్వే గన్ధర్వవిద్యాధరయక్షసిద్ధాః ।
"ఆశ్చర్యమాశ్చర్య"మితి బ్రువాణా దివ్యం హరేర్నామ చ కీర్తయన్తః ।
కుమారధారాం సతతం స్తువన్తో యయుః స్వధామాని ముదాన్వితాస్తే ॥ 1

శివాత్మజోఽపి తత్రైవ భజన్ వేఙ్కటనాయకమ్ ।
కుమారధారికాతీరే తిష్ఠత్యేవ చిరం కిల ॥ 2

వర్షే వర్షే సమాయాన్తి సిద్ధగన్ధర్వదానవాః ।
ఋషయశ్చ తథా సర్వే భూలోకే ప్రాణినస్తథా ॥ 3

స్నాతుం తస్మిన్ మహాతీర్థే త్వహో వేఙ్కటవైభవమ్।
సువర్ణముఖరీతీరే లోపాముద్రాపతిః స్వయమ్ ॥ 4





సకల తీర్థములలోను స్వామిపుష్కరిణి శ్రేష్ఠమైనది. దానికంటెను నేను పుట్టినదినమున కుమారధారికా తీర్థస్నానము గొప్పది. 72

కుమారస్వామీ! నీ విచటనే ప్రళయాంతము వరకు నుండి నన్ను పూజించుచుండుము. ఈ తీర్థమాహాత్మ్యము నెఱింగి సకలదేవతలును 73

ఈ నదీస్నానము నొనరించుటకును నన్ను సేవించుటకును ప్రతి సంవత్సరమును నా అవతారదివసమున శ్రద్ధగాచనుదెంతురు. 74

కావున నీవిచటనే నివసింపుమ'ని పలికియాతనిని చేతితో స్పృశించెను. 75

*ఇది శ్రీమార్కండేయ పురాణమున శ్రీవేంకటాచల మహాత్మ్యమున కుమారధారాస్నానముచే కుమారస్వామికి తారాకాసురవధచే సంభవించిన బ్రహ్మహత్యాపాపము నశించుటయనెడు నాల్గవ అధ్యాయము*

## అయిదవ అధ్యాయము

### అగస్త్య మహర్షి మున్నగువారు కుమార తీర్థ స్నానమునకై శ్రీవేంకటాచలమున కేగుట

*అగస్త్యుడు:*

అనంతరము దేవతలు, ఋషులు, గంధర్వులు, విద్యాధరులు, యక్షులు సిద్ధులాశ్చర్యమాశ్చర్యమని పలుకుచు హరినామస్మరణ మొనర్చుచు కుమారధార ననిశమును స్తుతించుచు సంతోషముతో తమ తమ నిలయములకు జేరిరి. 1

కుమారస్వామియు శ్రీనివాసుని సేవించుచు కుమారధారికా తీరముననే చాలకాలముండెను. 2

ప్రతి సంవత్సరమందును సిద్ధులు, గంధర్వులు, రాక్షసులు, ఋషులు మొదలగు వారందరును, భూలోక నివాసులందరును 3

ఆ పుణ్యతీర్థమున స్నానమాచరించుట కేతెంతురు. వేంకటాచలమాహాత్మ్యము వర్ణనాతీతము గదా! సువర్ణ ముఖరీతీరమున లోపాముద్ర భర్తయగు నగస్త్యుడిట్లు 4

ఇత్యుక్త్వా మునిముఖ్యేభ్యః పునరేవమువాచ హ ।
పఞ్చషేభ్యో దినేభ్యోఽథ సేయం పఞ్చదశీ శుభా ॥ 5

యూయం సర్వేఽపి మునయో మార్కణ్డేయ! మహామునే!।
శుద్ధకాఞ్చీప్రదేశీయా! సర్వే గచ్ఛత వేఙ్కటమ్ ॥ 6

పునః స్వామిసరస్తీరే వేఙ్కటేశం విలోక్య చ !
తదుత్తరే పాపనాశ తీర్థే స్నానాదికారిణః ॥ 7

కుమారధారికాం గత్వా స్నానం కురుత సత్తమాః ।
సర్వపాపవిశుద్ధ్యర్థం ఐశ్వర్యసమవాప్తయే ॥ 8

మార్కణ్డేయ! మహాభాగ కిం తీర్థాచరణేన తే ।
సర్వతీర్థస్నానఫలం అమునైవ భవిష్యతి ॥ 9

**శ్రీసూతః :-**

ఇత్యుక్త్వా సర్వ ఏవైతే సమారుహ్య వృషాచలమ్ ।
స్వామిపుష్కరిణీస్నానం కృత్వా దృష్ట్వా చ కేశవమ్ ॥ 10

పూర్ణిమాదివసే మాఘే పాపనాశే కృతాఽఽప్లవాః ।
కుమారధారికాతీర్థే స్నాతుం సర్వే సమాగతాః ॥ 11

సమస్తదేశజాన్ మర్త్యాన్ సర్వాన్ దేవాన్ ఋషీనపి ।
యోగినః సనకాద్యాంశ్చ సిద్ధగన్ధర్వకిన్నరాన్ ॥ 12

సమాగతాన్ స్వర్ణముఖీ తీరజాన్ ఋషిసత్తమాన్ ।
అగస్త్యశిష్యం శుద్ధఞ్చ మార్కణ్డేయమథాగ్నిజః ॥ 13

దృష్ట్వా స స్నాతుమాయాతాన్ ప్రహృష్టహృదయోఽభవత్।
సర్వే కుమారధారాయాం సస్నుః సఙ్కల్పపూర్వకమ్ ॥ 14

వేఙ్కటేశార్పణం కృత్వా దానం చక్రుశ్చ కేచన ।
గన్ధర్వయక్షోర సిద్ధసాధ్య దేవాదిబృన్దేష్వపి తీర్థవర్యే ।
స్నాతేషు సర్వేషు ముదాఽన్వితోఽసౌ సస్నౌస్వయం శఙ్కరనన్దనోపి ॥ 15





చెప్పి మరల వారితో నేటినుండి అయిదు ఆరుదినము లలో పౌర్ణమిరోజున 5

ఓ మార్కండేయా! పవిత్ర కంచీపురనివాసులును, మీరును వేంకటాచలమునకు వెళ్లుడు. 6

అచ్చట స్వామిపుష్కరిణీతీరమున శ్రీవేంకటేశ్వరుని సేవించి దానికుత్తరదిశలోనున్న పాపనాశన తీర్థమున స్నానాదికము నొనరించి 7

కుమారధారికాతీర్థమున సకల పాపపరిహారమునకును, ఐశ్వర్యలాభమునకును స్నానమొనరింపుడు. 8

పూజ్యుడవగు మార్కండేయ మహర్షీ! నీవు తీర్థయాత్ర చేయవలసిన పనిలేదు. సకల తీర్థస్నాన మొనరించిన ఫలితమును నీ స్వామిపుష్కరిణీస్నానము వలననే పొందగలవు. 9

**శ్రీసూతుడు :-**

అని పలుకగా వారందరును వృషభాద్రిపైకెక్కి స్వామి పుష్కరిణిలో స్నానమాచరించి శ్రీనివాసుని సందర్శించి 10

మాఘమాసమున పౌర్ణమి దినమున పాపనాశన తీర్థమున స్నానమొనరించి కుమారధారికాతీర్థమున స్నానము చేయుటకై వచ్చిన 11

సకల దేశనివాసులగు మనుష్యులను సకలదేవతలను, ఋషులను, యోగులను, సనకాదులను, సిద్ధ, గంధర్వ, కిన్నరులను 12

స్వర్ణముఖరీతీర్థతీరమునందుద్భవించినవారిని, ఋషి పుంగవులను, అగస్త్యుని శిష్యుడగు శుద్ధుని మార్కండేయుని 13

గాంచి కుమారస్వామి మిక్కిలి సంతసించెను. అందరును కుమారధారాతీర్థమున సంకల్పముతో స్నానమొనరించిరి. 14

కొందరు వేంకటేశార్పణముగా దానముల నొనరించిరి. గంధర్వులు, యక్షులు, నాగులు, సిద్ధులు, సాధ్యులు, దేవతాసమూహములన్నియు స్నానముచేయుచుండగా కుమారస్వామియు సంతోషముతో స్నానము నాచరించెను. 15

విష్ణోర్నుకఞ్చ శ్రీసూక్తం భూసూక్తఞ్చ జపన్ సదా ।
తీరమారుహ్య విప్రాణాం నమశ్చక్రే ప్రసన్నధీః ॥ 16

నమో బ్రహ్మణ్యదేవాయే త్యుచ్చరన్ పార్వతీసుతః ।
తదా ప్రాదురభూద్దేవో వరదః శఙ్ఖచక్రధృక్ ॥ 17

పశ్యన్తస్తం సిన్ధుజాకాశ్యపీభ్యాం యుక్తం దేవా ఋషయో మానుషాశ్చ ।
మార్కణ్డేయః స్వర్ణముఖ్యా ద్విజాశ్చ శుద్ధాః తేనుః సర్వ ఏవ ప్రణామమ్ ॥18

లక్ష్మీమహీసేవిత! వేఙ్కటేశ! కృపానిధే!కృష్ణ!జగత్త్రయేశ!
మాం పాలయాఽనాథమనాథబన్ధో నమో నమస్తే చరణామ్బుజాయ ॥ 19

ఇతి కృతనతీన్ దృష్ట్వా దేవః ప్రసన్నమనాస్తదా ।
విజితజలదధ్వానం వాక్యం స్వయం హరిరబ్రవీత్ ।
ఇహ విధికృతం స్నానం దానం మమ ప్రియబుద్ధితః ।
సకలదురితం హత్వా దత్తే సుఖాన్యఖిలాన్యపి ॥ 20

మార్కణ్డేయ! మహాబుద్ధే! సర్వతీర్థఫలం తవ ।
అనేన దత్తం శుశ్రూషాం మాతాపిత్రోః కురుష్వ హ ॥ 21

అగస్త్యశిష్య! విప్రేన్ద్ర! త్వత్పాపాన్యఖిలాన్యపి ।
గతాన్యనేన దత్తాని! శ్రేయాంసి బహుశో మయా ॥ 22

పుత్రదారాదిసంయుక్తః సదాచారరతః సదా ।
దానాని బహు కుర్వాణః సుఖీ భవ సుఖీ భవ ॥ 23

ఇతి బ్రువన్ వేఙ్కటేశో దృగ్గోచరమథో యయౌ ।
ఇత్థం దేవస్వామినోక్తే గతేష్వపి సురేషు చ ॥ 24

శుద్ధః స్వదేశమాగత్య పుత్రదారసమన్వితః ।
స్నానం దానం జపం కుర్వన్ 'వేఙ్కటేశ' ఇతి బ్రువన్ ॥ 25





విష్ణుసూక్తమును, శ్రీ సూక్తమును, భూసూక్తమునెల్ల వేళలయందును పఠించుచు గట్టునకు వచ్చి నిర్మల మనస్కుడై బ్రాహ్మణులకు 16

'బ్రాహ్మణ దేవతలకు నమస్కారమ'ని పలుకుచు నమస్కరింపగా శంఖధారియగు శ్రీమన్నారాయణుడు సాక్షాత్కరించెను. 17

సముద్రతనయయగు లక్ష్మీదేవితోను, కశ్యపప్రజాపతి కుమార్తెయగు భూదేవితోను కూడిన శ్రీమన్నారాయణుని గాంచుచు మౌనీంద్రులు, మనుజులు, మార్కండేయుడు స్వర్ణముఖీ తీర నివాసులగు బ్రాహ్మణులును, పరిశుద్ధులై నమస్కరించి 18

శ్రీభూసంసేవితచరణా! శ్రీవేంకటేశా! దయాసముద్రా! కృష్ణా! త్రిజగత్స్వామిన్! దీనజనబంధూ! దిక్కులేని నన్ను రక్షింపుము. నీ పాదపద్మములకు నమస్కారమని ప్రార్థించెను. 19

ఇట్లు ప్రణమిల్లుచున్న వారిని గాంచి శ్రీమన్నారాయణుడు సంతుష్టాంతరంగుడై మేఘగర్జనమును మించిన గంభీర వాక్కుతో వారితో నిట్లు పలికెను. ఈ పుష్కరిణిలో యథాశాస్త్రముగా భక్తివిశ్వాసములతో వేంకటేశార్పణ ముగా నొనరించిన స్నానము, దానము సకల పాపములను పారద్రోలి సకల సౌఖ్యములనొసంగును. 20

ప్రాజ్ఞుడవగు మార్కండేయా! నీ కఖిలపుష్కరిణీ స్నానము నీ పుష్కరిణీ స్నానమువలననే లభించినది. నీవు నీ తల్లిదండ్రులకు సేవ నొనర్పుము. 21

అగస్త్యశిష్యా! శుద్ధా! నేను నీ పాపములనన్నిటిని పోగొట్టి యనేక శుభముల నొసంగితిని. 22

నీవు నీ భార్యాబిడ్డలతో కూడి సదాచార సంపన్నుడవై యనేక దానములనొనర్చుచు సుఖముగా నుండుము. 23

అని వరముల నొసంగి యంతర్ధానము నందెను. ఇట్లు శ్రీమన్నారాయణుడు తెలుపగా దేవతలందరును వెడలి పోయిన పిమ్మట 24

శుద్ధుడు తన దేశమునకు వచ్చి భార్యాబిడ్డలతోగూడి 'శ్రీవేంకటేశ్వరా'యని పలుకుచు స్నాన, ధ్యాన, జపముల నొనరించుచు 25

ఇహలోకే పరత్రాపి పరం సౌఖ్యమవాప్తవాన్ ।
మృకణ్డోరాశ్రమం గత్వా మార్కణ్డేయః ప్రసన్నధీః ॥ 26

పితరౌ తు నమస్కృత్య వృత్తాన్తం సర్వమబ్రవీత్ ।
వాక్యం గరుత్మతః పూర్వం వేఙ్కటాచలవైభవమ్ ॥ 27

అగస్త్యశిష్యవృత్తాన్తం సువర్ణముఖరీస్థలమ్ ।
శ్రీవేఙ్కటేశసేవాఞ్చ స్వామి పుష్కరిణీతటే ॥ 28

కుమారధారికాతీర్థ మాహాత్మ్యం స్కన్దవైభవమ్ ।
ఆవిర్భావం తస్య హరేః వాక్యం తస్య సుధామయమ్ ॥ 29

ఉక్త్వా స్వపిత్రోః సకలం శుశ్రూషామకరోత్తదా ।
శ్రీ సూతః :-
వేఙ్కటేశస్య మాహాత్మ్యం! యః శృణోత్యపి వా సకృత్ ॥ 30

సర్వపాపవినిర్ముక్తః సర్వశ్రేయో భవిష్యతి ।
వేఙ్కటాద్రేస్తు మాహాత్మ్యం కుమారసరసస్తథా ।
శృణోతి వా పఠతి వా తస్య పుణ్యమనన్తకమ్ ॥ 31

కుమారధారికాతీర్థ తీరే పఠతి యస్త్విదమ్ ।
శృణోతి వా తస్య తస్య సర్వాభీష్టప్రదో హరిః ॥ 32

*ఇతి శ్రీ మార్కణ్డేయపురాణే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే అగస్త్యాదీనాం కుమారధారాతీర్థస్నానాది వర్ణనం నామ పఞ్చమోఽధ్యాయః*

*ఇత్థం శ్రీమార్కణ్డేయ పురాణాన్తర్గతః ప్రథమ ప్రభృతి పఞ్చమపర్యన్తపఞ్చాధ్యాయాత్మకః శ్రీవేఙ్కటాచల మాహాత్మ్యపరోభాగః సమాప్తిమగమత్*





భూలోక స్వర్లోకసౌఖ్యములను పొందెను. మార్కండేయుడు మృకండుని యాశ్రయమునకేగి శాంతచిత్తముతో 26

తల్లిదండ్రులకు నమస్కరించి 'మొదట గరుత్మంతుని మాటలను, పిమ్మట వేంకటాచల వైభవమును 27

అగస్త్యశిష్యుని వృత్తాంతమును సువర్ణముఖరీ స్నానమును స్వామి పుష్కరిణీతీరమున శ్రీవేంకటేశ్వరుని సేవను 28

కుమారధారికా తీర్థ వైభవమును కుమారస్వామి చరితమును, అతనికి శ్రీమన్నారాయణుని సాక్షాత్కారమును యాతని యమృతవాక్కులను 29

**శ్రీ సూతుడు :-**

చెప్పి వారికి శుశ్రూషనొనర్చెను, ఇట్లీ మార్కండేయ చరితమును తెలిపి సూతుడు శౌనకాది మహర్షులతో శ్రీవేంకటేశ్వర మాహాత్మ్యము ఒకపర్యాయమైన వినినవారు 30

సకల దురితదూరులై శుభములనందగలరు. వేంకటాచల మాహాత్మ్యమును, కుమారధారికాతీర్థ మాహాత్మ్యమును వినువారి చదువువారి పుణ్యము చెప్పశక్యముకాదు. 31

కుమారధారికాతీర్థతీరమున కూర్చుని వేంకటాచల మాహాత్మ్యమును వినువారికి చదువువారికి సకలాభీష్టము లును శ్రీమన్నారాయణుడొసంగును. 32

**ఇది శ్రీ మార్కండేయ పురాణమున శ్రీవేంకటాచలమాహాత్మ్యమున ఆగస్త్యాది మౌనీంద్రులు, కుమారధారా తీర్థ స్నానమొనరించిన విధమును వర్ణించుటయనెడు అయిదవ అధ్యాయము.**

**శ్రీ మార్కండేయ పురాణములోని మొదటి అధ్యాయము మొదలు అయిదు అధ్యాయములయందు శ్రీ వేంకటాచలమాహాత్మ్య వర్ణనభాగము సంపూర్ణము**

## శ్రీ వామనపురాణే శ్రీ వేంకటాచలమాహాత్మ్యే

# వింశోఽధ్యాయః

### ప్రయాగమాహాత్మ్యమ్

యచ్ఛరీరం త్రయోవేదాః యచ్చేష్టాఽథర్వణఃస్మృతః।
యదఙ్గాని షడఙ్గాని తస్మై వాగాత్మనే నమః ॥ 1

వ్యాసః :-
కదాచిత్ దుఃఖితః ప్రాహ జనకో మిథిలాధిపః ।
శతానన్దం మహాభాగం సర్వజ్ఞం తత్త్వదర్శినమ్ ॥ 2

### సీతాది స్వసుతావివాహోద్యర్థం జనకనృపకృతానుతాపక్రమః

జనకః :-
బ్రహ్మన్! మాం బాధతే దుఃఖం సీతాదర్శనజం మహత్।
కేన దుఃఖమిదం త్యక్ష్యేక ఆరాధ్యోఽఘనాశనః ॥ 3

దుష్టాత్మా రావణో రక్షః పతిః వైశ్రవణానుజః ।
హరేదయోనిజాం సీతాం కిన్ను న జ్ఞాయతే మయా ॥ 4

కమారాధ్య మహాభాగ లప్స్యే జామాతరం వరమ్ ।
సమానోత్తమవంశ్యఞ్చ యోగ్యమస్యా మహామునే! ॥ 5

మమాపి దుహితా చైషా హ్యూర్మిలా నామ నామతః ।
కుశధ్వజస్య చ సుతే కనిష్ఠభ్రాతురేవ మే ॥ 6

మాణ్డవీశ్రుతకీర్త్యాఖ్యే సుశీలే సుమనోహరే ।
క్వాఽసాం చక్రే వరాన్ బ్రహ్మన్ ఇతి చిన్తాకులోఽస్మ్యహమ్॥ 7

పరమధ్యాత్మవిద్యోగీ దృష్టలోకపరావరః ।
పురోహితోఽస్య వంశస్య గతిర్మేఽస్తు భవానిహ ॥ 8







## శ్రీవామనపురాణ శ్రీ వేంకటాచలమాహాత్మ్యమున

# ఇరువదియవ అధ్యాయము

### ప్రయాగ మాహాత్మ్యము

మూడువేదములెవనికిశరీరమో, అథర్వణమెవని చేష్టయో, శిక్షావ్యాకరణాదులెవరి యవయవములో అట్టి ప్రణవ స్వరూపునకు (శబ్దబ్రహ్మకు) నమస్కారము. 1

వ్యాసుడు :-
ఒకానొకప్పుడు పూజ్యుడును సకలశాస్త్రముల నెఱింగిన వాడును వేదాంత తత్వజ్ఞుడగు శతానందుని జనకచక్రవర్తి యిట్లు ప్రశ్నించెను. 2

### సీతమున్నగు తనకన్నియల వివాహమునకై జనకచక్రవర్తి దుఃఖించుట

జనకుడు :-
మహర్షీ! సీతనుచూచుచున్న కొలది నాకు దుఃఖమతి శయించుచున్నది. ఈ దుఃఖమెట్లుపశమించును? పాపపరిహారమునకై యెవ్వని నారాధింపవలెను? 3

దుర్మార్గుడును, రాక్షసాధిపతియును కుబేరుని సోదరుడు నగు రావణుడు భూపుత్రికయగు సీతను దొంగిలించునో ఏమో, నాకేమియు తెలియకున్నది. 4

ఏ దేవునిఆరాధించిన నా కుమార్తెకు ఉత్తమవంశజునిగాని లేక నాకుతగిన (తుల్యమైన) ఉత్తమవంశమున జనించిన వానిగాని సరిపురుషుని నాకుఅల్లునిగా బడయుదునో కదా! 5

ఊర్మిళయను మరియొక కుమార్తె కలదు. నా చిన్న తమ్ముడగు కుశధ్వజుని కుమార్తెలిర్వురు 6

మాండవి శ్రుతకీర్తియను వారు మంచినడవడిక కలిగిన సుందరాంగులై యున్నారు. వీరునల్వురకును తగిన వరులను బ్రహ్మదేవుడెచ్చట నిర్మించెనో కదా!యని నేననవరతము విచారగ్రస్తుడనగుచున్నాను. 7

వేదాంత విద్యనెఱింగిన వాడవు. భగవద్ధ్యాన తత్పరుడవు. లోకమందలి హెచ్చుతగ్గులను ఆసాంతమును గాంచినవాడవు. మా వంశమునకు పురోహితుడవు నీవే, నాకుశరణ్యుడవు. 8

వేదశాస్త్రపురాణజ్ఞః కాలవిత్ కాలధర్మవిత్ ।
దుఃఖినాం దుఃఖహర్తా చ సుఖినాం స్మయనాశనః ॥ 9

త్వం మే గతిశ్చ పరమా భవదుఃఖవినాశన! ।
రాజానో విషయాసక్తాః కామక్రోధసమన్వితాః ॥ 10

కన్యారత్ననిమిత్తఞ్చ హ్యాగమిష్యన్తి కోటిశః ।
తేభ్యో యుద్ధం కథం దాస్యే ఏకోऽహం బ్రహ్మవిత్తమ!॥ 11

ఏతావన్తమహం కాలం సుఖం రాజ్యమశాసిషమ్ ।
ఇదానీమస్మి దుఃఖార్తో వృద్ధః పుత్రీ! తపోధన! ॥ 12

అజో వివిక్తో విమలో విష్ణుభక్తో మమాత్మజాః ।
చత్వార ఏతే శిశవః శిఖినో నాస్త్రకోవిదాః ॥ 13

మమానుజస్య పుత్రాశ్చ విచికిత్సో వికర్తనః ।
ప్రతర్దన ఇతి త్వేతే త్రయశ్చ శిశవస్తథా ॥ 14

వృద్ధత్వాదాత్మనశ్చైవ పుత్రాణాఞ్చైవ శైశవాత్ ।
కన్యకానాఞ్చ రత్నత్వాత్ దుఃఖితోऽహం తపోధన! ॥ 15

కస్మాదస్మాదహం మోహాత్ నిర్గమిష్యామ్యుపాయతః ।
తం మే వద త్వం బ్రహ్మర్షే గమిష్యామీహ కాం గతిమ్ ॥ 16

యేన మన్వాదయస్తీర్ణాః సంసారాఖ్యం మహార్ణవమ్।
ఇహ దుఃఖఞ్చ రాజానః తన్మే బ్రూహి తపోధన! ॥ 17

కం ధ్యాత్వా పురుషో లోకే భుక్తిం ముక్తిఞ్చ విన్దతే ।
ఆపద్రక్షాకరః కో వా తం దేవం బ్రూహి సత్తమ! ॥ 18





వేదశాస్త్ర పురాణముల నెఱింగినవాడవు, త్రికాలములను కాలానుసారమొనర్పవలసిన ధర్మముల తెలిసినవాడవు. దుఃఖములోనున్నవారి దుఃఖమును సుఖించుచున్నవారి గర్వమును హరించువాడవు. 9

దుఃఖమునుబాపు నో ఆచార్యా! నీవే నాకుత్కృష్టగతియైన వాడవగుము. విషయభోగలాలసులై, కామక్రోధములతో గూడినవారైన రాజులనేకులు 10

కన్యామణులకొఱకై కోట్లకొలది యేతెంచుచున్నారు. వారిలో వంటరివాడునగు నేనెట్లు యుద్ధము నొనర్ప గలను? 11

ఇంతకాలము నేను సుఖముగా రాజ్యపాలనము నొనరించితిని. ఇపుడు నేను దుఃఖపీడితుడనగుచున్నాను. ముసలివాడను, సంతానవంతుడను. 12

అజుడు, విముక్తుడు, విమలుడు, విష్ణుభక్తుడను వారు నల్వురును నా పుత్రులు. ఉపనయనమొనర్పబడినవారు. ధనుర్విద్యయందు నైపుణ్యములేనివారు. 13

విచికిత్సుడు, వికర్తనుడు, ప్రతర్ధనుడను ముగ్గురును నా సోదరుని పుత్రులు. 14

ఓ తపోధనా! నేను ముసలివాడనగుటచేతను బాలురు పసివారగుటచేతను, కన్నియలు రత్నములవంటి వారగుటచేతను నేనుదుఃఖించుచున్నాను. 15

నేనీ దుఃఖమునుండి యేయుపాయముచే బయట పడుదును? నేనెవరిని శరణు పొందవలెనో నీవు నాకు తెలియజేయుము. 16

మనువు మున్నగు వారేయుపాయముచే సంసార మహాసాగరమును (భూలోకదుఃఖమును) తరించిరి! ఓ తపస్సంపన్నా నాకీ విషయము నెఱింగింపుము. 17

ఎవనిని ధ్యానించుటచే పురుషుడిహపరలోక సుఖముల నందగలుగుచున్నారు. ఆపదలనుండి కాపాడువాడెవడో తెలియజెప్పుమని ప్రార్థించెను. 18

## జనకనృపతాపాపనోదనార్థం శతానన్దోక్త పురాతనేతిహాసః

**శతానన్దః :-**

రాజన్ మనుష్యా అపి యం ప్రపన్నాః సన్త్యక్తదుఃఖాః సుఖినో భవన్తి ।
వక్ష్యామి దేవం వరదం రమేశం తం ప్రాప్య దుఃఖామ్బునిధిం తరిష్యసి ॥ 19

పురాఽహం చమ్పకారణ్యాత్ తమసాతీరముత్తమమ్ ।
వాల్మీకిం మునిశార్దూలం ద్రష్టుమస్మి గతో నృప ॥ 20

తేనాగమనతుష్టేన ప్రత్యుద్యాతో నృపోత్తమ!
ఉపచారైశ్చ పాద్యాద్యైః అతిథిః పూజితోస్మ్యహమ్ ॥ 21

అభివన్ద్య మునిశ్రేష్ఠం తచ్ఛిష్యైశ్చ నమస్కృతః ।
క్రియాం మాధ్యాహ్నికీం కృత్వా భుక్త్వా వాల్మీకినా సహ॥ 22

అన్యైశ్చ మునిభి స్సార్థం భరద్వాజాదిభిస్తదా ।
వాల్మీకేరాశ్రమే రమ్యే హ్యాసం వాల్మీకినా సహ ॥ 23

ఉక్త్వా కాలోచితా వార్తాః కథాశ్చాత్ర పురాతనీః ।
హృష్టావన్యోన్య సఙ్గేన హ్యభూవ పరమం నృప ॥ 24

ఏతస్మిన్నన్తరే స్వర్గాత్ ఆజగామ చ నారదః ।
శుద్ధస్ఫటిక సఙ్కాశో మహాత్మా మహతీం దధత్ ॥ 25

తం దృష్ట్వా మునిశార్దూలం ఉదతిష్ఠత్తదాసనాత్ ।
సహ శిష్యైర్మయా సార్ధం వాల్మీకిః భగవాన్ ఋషిః ॥ 26

కృతాఞ్జలిపుటో భూత్వా ప్రీతిసంహృష్టమానసః ।
సశిష్యః కల్పయామాస పూజాం తస్య విధానతః ॥ 27

ఇదం పాద్యమిదం త్వర్ఘ్యం ఇదమాసనమేవ చ ।
ఇదం మూలం ఫలం స్వాదు భగవన్ ప్రతిగృహ్యతామ్॥ 28





## జనకచక్రవర్తి దుఃఖమును పోగొట్టుటకై శతానందుడు ప్రాచీన చరిత్ర నొకదానిని తెలుపుట

**శతానందుడు :-**

రాజా! మనుజులెవనిని శరణుపొంది దుఃఖములను వీడి సుఖించుచున్నారో అట్టి శ్రియఃపతిని గూర్చి తెలుపుదును. అతనినాశ్రయించి దుఃఖసముద్రమును దాటగలవు. 19

నేనొకప్పుడు మునిపుంగవుడగు వాల్మీకిని చూడగోరి చంపకారణ్యమునుండి తమసానదీ తీరమునకేగితిని. 20

నారాకచే సంతసించి ఆ వాల్మీకి మహర్షి నన్నెదుర్కొని అర్ఘ్యపాద్యాది ఉపచారములచే నన్ను పూజించెను. 21

నేనును వాల్మీకి మహర్షికి నా సంతోషమును తెలిపి అతని శిష్యులచే నమస్కరింపబడి యపరాహ్ణకాలమున నొనర్ప దగిన స్నానసంధ్యాదుల నొనర్చి వాల్మీకితో గూడ భుజించి 22

భరద్వాజుడు మున్నగు మునీంద్రులతో నందమగు వాల్మీకాశ్రమమున వాల్మీకితోగూడ విశ్రమించితిని. 23

అందరమును కలసి ఆయాసమయములకు తగిన వార్తలను ప్రాచీనేతిహాసములను భాషించుకొనుచు ఒకరితోనొకరము కలియుటచే మిక్కిలి సంతసించితిమి. 24

ఇంతలో నిర్మలమగు స్ఫటికపుఱాయివలె తెల్లనికాంతి గలిగి మహతియనువీణను ధరించిన నారదమహర్షి విచ్చేసెను. 25

ఆ మునిపుంగవుని గాంచి వాల్మీకి మహర్షి శిష్యులతోను నాతోను ఆసనమునుండి లేచి 26

చేతులు జోడించి సంతుష్టాంతరంగుడై శిష్యులతో గూడ శాస్త్రోక్తరీతి నాతనిని పూజించెను. 27

మరియు 'నారదమునీంద్రా! ఇదిగో పాద్యము. ఇదిగో అర్ఘ్యము. ఇదిగో ఆసనము. ఇదిగో రుచికరమగు కందమూల ఫలములు. స్వీకరింపుడు. 28

ఆగతస్త్వం చిరాద్బ్రహ్మన్ స్వాగతం తే తపోధన! ।
శతనన్దః :-
इతి వాల్మీకినా శిష్యైః అభివాద్య చ పూజితః ॥ 29

నిషసాద చ సుప్రీతో నారదో మృగచర్మణి ।
ఆస్వాద్య ఫలమూలాని శ్రమం స్వమపనీయ చ ॥ 30

కుశలం పరిప్రపచ్ఛ వాల్మీకిం మునిపుఙ్గవమ్ ।
"నిర్విఘ్నం తే తపో బ్రహ్మన్ వర్ధతే త్రివిధం మునే ॥ 31

అవన్ధ్యాస్తరవః కాలే భవన్త్యపి తవాఽఽశ్రమే ।
అపి క్రియార్థాః సమిధః సులభాశ్చ కుశా అపి" ॥ 32

ఇతి పృష్టస్తదా ప్రీత్యా ప్రాహ నారదముత్తరమ్ ।
"త్వత్ప్రసాదాన్మునిశ్రేష్ఠ సర్వం మఙ్గలమేవ మే ॥ 33

వర్ధతే చ తపో బ్రహ్మన్ త్రివిధం కాలవిత్తమ! ।
అకాలేఽపి ఫలన్త్యేవ తరవో వాసవాజ్ఞయా" ॥ 34

ఇత్యుక్తో నారదస్తేన ప్రముమోద మహాద్యుతిః ।
కృతాఞ్జలిపుటాః సర్వే పరివార్య చ నారదమ్ ॥ 35

తదాగమనసంహృష్టాః తస్థుః తద్వనవాసినః ।
నారదేనాభ్యనుజ్ఞాతః ప్రాప్య కృష్ణాజినాసనమ్ ॥ 36

కృతాఞ్జలిపుటో భూత్వా ప్రహ్వో వాక్యవిశారదః ।
నారదం పరిప్రచ్ఛ వాల్మీకిర్మునిపుఙ్గవమ్ ॥ 37

"త్రైలోక్యే వైష్ణవం క్షేత్రం కిం శ్రేష్ఠం భువి నారద! ।
ఆబ్రహ్మలోకం సర్వం త్వం విశేషం దృష్టవానసి ॥ 38





మీరు చాలకాలమునకు వేంచేసితిరి. మీకు స్వాగతమ'ని నమస్కరించి పూజింపగా 29

నారదుడు మిక్కిలి సంతసించి కృష్ణాజినముపై కూర్చుండి ఫలమూలములను భుజించి తనశ్రమను పోగొట్టుకొని 30

వాల్మీకి మహర్షితో తపోనిధీ! మానసిక, వాచనిక, శారీరక తపము వృద్ధిపొందు చున్నదికదా! 31

నీ ఆశ్రమమునందలి వృక్షములు ఫలపుష్పభరితములై యొప్పారుచున్నవికదా! అని ప్రశ్నించెను. 32

వాల్మీకి నారదమహర్షిచే నిట్లడుగబడి మిక్కిలి సంతసించి యాతనితో 'మహర్షిసత్తమా! మీయనుగ్రహమున నాకన్నియు శుభకరములుగనేయున్నవి. 33

మూడు కాలములయందును నాతపమవిఘ్నముగ కొనసాగుచున్నది, ఇంద్రుని యాజ్ఞచే తమకనువగు కాలము కాకున్నను వృక్షములు ఫలించుచునేయున్నవి. 34

అని తెలుపగనే నారదుడు మిక్కిలిసంతసించెను. మహర్షు లందరును చేతులు జోడించి నారదుని చుట్టుముట్టి 35

యాతనిరాకచే మిక్కిలి సంతసించిరి. నారదుని యనుమతినిబడసి వాల్మీకి కృష్ణాజినమున కూర్చుండి 36

చేతులు జోడించి సవినయముగ నారదునితో 37

నారదా! ముల్లోకములయందు నేవిష్ణుక్షేత్రముగొప్పది? నీవు బ్రహ్మలోకమునుండి మనుష్యలోకము వరకంతటను గల విశేషములు దర్శింతువుగదా! 38

యత్తీర్థే సర్వతీర్థాని సన్నిధానం వ్రజన్తి చ ।
యత్క్షేత్రవాసినాం పుణ్య మనన్తమితి కీర్త్యతే॥ 39

యత్రాऽऽస్తే భగవాన్ విష్ణుః సశ్రీభూః పురుషోత్తమః ।
తద్బ్రూహి మమ దేవర్షే! క్షేత్రం త్రైలోక్యపావనమ్ ॥ 40

నారదః :-
సాధు పృష్టం త్వయా బ్రహ్మన్ సర్వేషాం హితకామ్యయా।
తత్తే వక్ష్యామి వాల్మీకే! సమాహితమనాః శృణు ॥ 41

ఇమమేవ పురా ప్రశ్నం పృష్టః ప్రాహ మహేశ్వరః ।
పుత్రేణ షణ్ముఖేనైవ జిష్ణునా హిమవద్గిరౌ ॥ 42

స్కన్దః :-
'హత్వా దేవాసురే యుద్ధే తారకాఖ్యం మహాసురమ్ ।
ఆగతోఽస్మి జయీ తాత! పాదమూలం త్రిలోచన! ॥ 43

బుభుక్షా బాధతే తీవ్రా బ్రహ్మహత్యాసముద్భవా ।
స్నాత్వా భోక్ష్యామి యత్తీర్థే తత్తీర్థం తాత మే వద' ॥ 44

స్కన్దం ప్రతి శంకరోక్త బ్రహ్మహత్యావిముక్తి హేతూపన్యాసః

మహేశ్వరః :-
సకృన్నారాయణేత్యుక్త్వా పుమాన్ కల్పశతత్రయమ్ ।
గఙ్గాదిసర్వతీర్థేషు స్నాతో భవతి పుత్రక! ॥ 45

శ్రుత్వా పరమమిత్యుక్త్వా భుక్త్వా పిత్రా సహోమయా।
తతః పప్రచ్ఛ పితరం శఙ్కరం లోకశఙ్కరమ్ ॥ 46





ఏ పుణ్యతీర్థమున సకలతీర్థములును కలసియుండును? ఏ పుణ్యభూమిలో నివసించువారి పుణ్యమింతయని చెప్పుటకలవికానిది? 39

ఏ పుణ్యక్షేత్రమున శ్రీమన్నారాయణుడు శ్రీభూదేవులలో నివసించును? ముల్లోకములను పవిత్రమొనరించు నా క్షేత్రమును గురించి తెలుపుమని యడిగెను.
40

**నారదుడు :-**
నారదుడంత వాల్మీకితో పూజ్యుడా! సకలలోకములకు హితమునొనరింపగోరి చక్కగా నడిగితివి. నేను నీకు తెలిపెడుదానిని సావధానముగా వినుడు. 41

ఈ విషయమునే పూర్వము జయశీలుడైన కుమార స్వామిచే హిమవత్పర్వతమున నీశ్వరుడు ప్రశ్నింపబడి సమాధానమొసంగెను. వినుము. 42

**కుమారస్వామి అడుగుచున్నాడు :-**
తండ్రీ! దేవాసుర యుద్ధమున తారకాసురుడను రాక్షసుని సంహరించి మీ పాదపద్మముల సన్నిధానమును జేరితిని. 43

నాకా బ్రహ్మహత్య వలన ఆకలి చాలతీవ్రముగా బాధించు చున్నది. నేనేతీర్థమున స్నానమునాచరించి భుజింపవలెనో తెలుపుమ'ని యడిగెను. 44

**శంకరుడు కుమారస్వామికి బ్రహ్మహత్యపోవు నుపాయమును వివరించుట**

**మహేశ్వరుడు :-**
ఈశ్వరుడాతని ప్రార్థననాలకించి ''కుమారా! ఒక్క పర్యాయము 'శ్రీమన్నారాయణా'యని పలికిన మనుజునకు మూడు కల్పములలో గంగాదిసకల పుణ్యనదులలో స్నానమాచరించిన ఫలముసిద్ధించును. కావున నీవట్లు 'నారాయణా'యని యుచ్చరించి భుజింపుమని' పలికెను. 45

కుమారస్వామియట్లే యుచ్చరించి తల్లియగు పార్వతితోను తండ్రియగు శంకరునితోను భుజించి, లోకములకు సుఖమునొనగూర్చు శంకరునితో46

ఉక్తో నారాయణో దేవః త్వయా సర్వాఘనాశనః ।
జనైరారాధితః కేన కర్మణా దృశ్యతే భువి ॥ 47

స కుత్ర సేవ్యతే దేవః ప్రియం తస్యాపి కిం పితః ।
నారదః :-
ఇతి పృష్టః పునస్తేన పుత్రం ప్రాహోఽథ శఙ్కరః ॥ 48

యం యోగినో మునివరా హృది సన్నిషణ్ణం
జ్యోతిర్మయం ప్రణవరూపం మచిన్త్యరూపమ్ ।
ఆదిత్యమణ్డలనివాసమనన్తమాద్యమ్
ఆరాధయన్తి సతతం తముదీరయామి ॥ 49

శంకరః :-
పురా దక్షాధ్వరే పుత్ర! తస్య శీర్షం మయా హృతమ్ ।
తచ్చ హస్తతలే లగ్నం బ్రహ్మహత్యా చ సఙ్గతా ॥ 50

స్వర్గే కపాలీ భిక్షార్థీ పర్యటన్నియతేన్ద్రియః ।
న మోక్షం బ్రహ్మహత్యాయా! అపశ్యం తత్ర పుత్రక! ॥ 51

మేరౌ బ్రహ్మసరస్తీరే తప ఉగ్రముపాశ్రితః ।
స్నాతుమభ్యాగతో బ్రహ్మ మామపశ్యచ్చతుర్ముఖః ॥ 52

తఞ్చ దృష్ట్వా ప్రణమ్యాహ మతిష్ఠం పురతస్తదా ।
స మాం కపాలినం దృష్ట్వా కిమిత్యాహ పితామహః ॥ 53

తచ్ఛ్రుత్వా బ్రహ్మణో వాక్యం తతో దేవం వ్యజిజ్ఞపమ్ ।
కిం బ్రువే తాత! శప్తోఽస్మి దక్షం హత్వా తు తేన హ॥ 54

హత్యామోక్షం న పశ్యామి కుత్ర వా కేన కర్మణా!
దృష్టో భవాన్ మయా దిష్ట్యా శాపమోక్షం వదస్వ మే ॥ 55





సకలపాప పరిహారము నొనరించువాడని నీవు తెలిసిన శ్రీమన్నారాయణుడు జనులేవిధముగా నారాధించిన భూలోకమున ప్రత్యక్షమగును? 47

**నారదుడు :-**
ఆతని నెచ్చట సేవింపవలెను? అతనికేమి ప్రీతిని కలిగించున'ని యడుగగా శంకరుడిట్లు తెలిపెను. 48

యోగీంద్రులు తమ మనమున నమరియున్నట్టియు, జ్యోతిస్వరూపుడును, ఓంకారవాక్యుడును, ఇట్టివాడని మాత్రమే యూహింపనలవికాని స్వరూపము కలవాడును, సూర్యమండలమున నివసించువాడును, అంతములేని వాడును, పురాణపురుషుడునునగు యేభగవంతు నారాధించుచున్నారో యాతనిని గూర్చి తెలిపెదను. 49

**శంకరుడు :-**
పూర్వము దక్షప్రజాపతి యాగమున దక్షునిశిరమును నేను ద్రుంచితిని. అంతనాతని శిరము నా అరచేతి యందంటు కొని యుండిపోవుటయేగాక నాకు బ్రహ్మహత్యయు ప్రాప్తించెను. 50

నేనట్లు కపాలమును చేతధరించి యింద్రియములను జయించి భిక్షాటనము నొనరించుచు స్వర్గమున తిరుగుచు నచట బ్రహ్మహత్యపోవునుపాయమునుగానక! 51

మేరుపర్వతమునందలి బ్రహ్మసరోవర తీరమున ఘోర తపమునాచరించుచుండగా బ్రహ్మస్నానమునకై వచ్చి నన్నుగాంచెను. 52

నేనాతనికి నమస్కరించి యెదుటనిలచితిని. అతడు నా చేతియందలి కపాలమునుజూచి 'ఇదియేమని' యడిగెను. 53

నేనాతనితో తండ్రీ! ఏమి చెప్పుదును? దక్షుని చంపి వానిచే శపింపబడితిని. 54

ఎచ్చటను నేపుణ్యకర్మవలనను బ్రహ్మహత్యాపరిహారము కనుపించకున్నది. నాకు యదృష్టవశమున నీవు కనుపించితివి. నాకు శాపమోక్షమును తెలుపుమ'ని ప్రార్థించితిని. 55

ఇత్యుక్తశ్చ మయా పుత్ర! బ్రహ్మ ప్రాహ చ మాం తదా।
మా విషీద! మహాదేవ! హత్యామోక్షం వదామి తే ॥ 56

## ప్రయాగక్షేత్రస్య భగవద్వర్ణిత ప్రయాగాభిధాననిరుక్తిః

పురా శఙ్కర! గఙ్గాయా యమునాయాశ్చ సఙ్గమే ।
ధనుస్త్రిశతవిస్తీర్ణే పుణ్యక్షేత్రే చ మాధవే ॥ 57

మాధవప్రీతయే తత్ర యజ్ఞా స్సర్వే మయా కృతాః ।
ప్రాదురాసీత్తదా వేద్యాం మాధవో భక్తవత్సలః ॥ 58

శఙ్ఖచక్రగదాపాణిః శ్రీవత్సాఙ్కశ్చతుర్భుజః ।
ప్రాఞ్జలిస్తం ప్రణమ్యాహం 'ప్రసీదే' త్యస్తువం తదా ॥ 59

ప్రసన్నో మాధవః ప్రాహ "బ్రహ్మన్! ప్రీతోఽస్మితేఽధ్వరైః ।
ప్రకృష్టాశ్చ కృతా యజ్ఞాః ప్రీతోఽహం చ త్వయాఽనఘ ॥ 60

యత్తద్భృహ్మన్నిదం క్షేత్రం ప్రయాగాఖ్యం గమిష్యతి ।
అస్యాం వేద్యామహం నిత్యం సన్నిధానం కరోమి తే ॥ 61

ఇతః ప్రభృతి యే పాపాః పురుషా యాః స్త్రియశ్చ వా ।
క్షేత్రేశం మాం ప్రపశ్యన్తి ముక్తాస్సర్వే భవన్తు తే ॥ 62

ఇతి దత్త్వా వరం దేవో మమాభీష్టఞ్చ మాధవః ।
ఆస్తే లక్ష్మ్యా మహాదేవ ప్రయాగే పుణ్యసత్తమే ॥ 63

త్వఞ్చ హత్యాసమాయుక్తో మోక్షం తత్ర గమిష్యసి ।
శఙ్కరః –
ఇత్యుక్త్వా మాం తతో బ్రహ్మ సత్యలోకం జగామ హ ॥ 64

## శంకరహస్తాత్ కపాలవినిర్ముక్తిప్రకారః

తతః ప్రీతో వరం లబ్ధ్వా పుణ్యకేత్రం గతోఽస్మి తత్।
క్షేత్రే ప్రవిష్టమాత్రే తు మయా హత్యా పృథక్ స్థితా ॥ 65







అపుడు బ్రహ్మయిట్లు తెలిపెను. 'శంకరా! దుఃఖింపకుము. నీకు బ్రహ్మహత్యాపోవు నుపాయమును తెలిపెదను. 56

## ప్రయాగ క్షేత్రమునకు భగవంతుడు ప్రయాగయను పేరు కలుగుటకు కారణమును చెప్పుట

పూర్వము గంగాయమునలు కలయు స్థలమున మూడు వందల ధనువుల వైశాల్యముగల మాధవక్షేత్రమున 57

శ్రీమన్నారాయణుని ప్రీతికైయనేక యజ్ఞముల నాచరించితిని. ఆ యజ్ఞవేదికనుండి భక్తులయందు వాత్సల్యముగల శ్రీమన్నారాయణుడు 58

శంఖచక్రగదాధారియై శ్రీవత్సమను పుట్టుమచ్చగలిగి చతుర్బాహువులతో ప్రత్యక్షమాయెను. నేనాతనికి నమస్కరించి 'యనుగ్రహింపుమ'ని ప్రార్థించితిని.

శ్రీమన్నారాయణుడు 'బ్రహ్మా! నీయజ్ఞములచే సంతసించితిని. నీవు చాల గొప్ప యజ్ఞములు నాచరించితివి. నీవలన నేను చాల సంతసించితిని. 60

నేటినుండియు గొప్ప యజ్ఞములు చేసిన భూమియగుటచే దీనికి ప్రయాగయను పేరుకలుగును. ఈ వేదికలో నేను నిత్యము నివసింతును. 61

నేటినుండి పాపాత్ములైన పురుషులుగాని స్త్రీలుగాని యీక్షేత్రపాలకుడనగునన్ను సేవించిన పాపవిదూరు లగుదురు. 62

అని శ్రీమన్నారాయణుడు వరమునొసంగి నా కోరికలను తీర్చి పుణ్యక్షేత్రమగు ప్రయాగలో శ్రీదేవితో నివసించుచున్నాడు. 63

నీవచటికేగిన బ్రహ్మహత్యాదోషము నశించున'ని పలికి బ్రహ్మ సత్యలోకమున కరిగెను. 64

## శంకరుని చేతినుండి కపాలము విడివడుట

నేనంతసంతసించి పుణ్యక్షేత్రమగు ప్రయాగకేగితిని. ఆ క్షేత్రమున ప్రవేశించిన మాత్రముననే బ్రహ్మహత్య నా నుండి 65

పఞ్చక్రోశాద్బహిర్భూతా క్రోశన్తీ విస్వరం గతా ।
కపాలశ్చ చ్యుతో హస్తాత్ ప్రససాద మనో మమ ॥ 66

తతః స్నాత్వా ప్రయాగేఽహం దేవం నత్వా చ మాధవమ్।
అయాచం మాధవం క్షేత్రం దేహీదం మే జనార్దన॥ 67

ఇత్యుక్తో మాధవో దత్త్వా క్షేత్రం మే వరదః ప్రభుః ।
శ్రియా పరమయా యుక్తః శఙ్ఖచక్రగదాధరః ॥ 68

స్వం లోకఞ్చ యయౌ 'దేవః తపః కుర్వితి'మాం వదన్।
తత్రాహఞ్చ తపః కృత్వా బ్రహ్మహత్యాం వ్యపోహ్య చ।
విహరన్నుమయా సార్ధం తత్రైవ హి షడానన ! ॥ 69

లక్ష్మీసహాయం రమణీయవేషం అజం హరిం కాలఘనాభిరామమ్ ।
పీతామ్బరం పాటలపాణిపాదం ధ్యాత్వాఽర్చయం స్తత్ర వసామి పుత్ర' ॥70

ఇతి శ్రీవామనపురాణే క్షేత్రఖణ్డే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే
ప్రయాగమాహాత్మ్యవర్ణనం నామ వింశో ఽధ్యాయః

# అథ ఏకవింశోఽధ్యాయః

## అథ స్కన్దం ప్రతి శఙ్కరకృతం తపఃసముచిత వేఙ్కటాద్రివర్ణనమ్

నారదః:-

స్కన్దః శ్రుత్వా పితుర్వాక్యం మఙ్గలం పాపనాశనమ్ ।
పునః పప్రచ్ఛ సంహృష్టః పితరం తత్త్వదర్శినమ్ ॥ 1

'మమా పి తపసో యోగ్యం క్షేత్రం బ్రూహి శుభాన్వితమ్।
న విఘ్నాస్తపతో యత్ర ప్రభవన్తి మమ ప్రభో ॥ 2

త్వయాఽఽజ్ఞప్తస్తప్స్యే భవదుఃఖవినాశన!।
యోగీన్ద్రవన్ద్యచరణ ద్వంద్వానందైకలక్షణ! ॥ 3





అయిదు క్రోశులదూరముగా తొలగిపోయి గట్టిగా నేడ్చుచు వెడలిపోయెను. నాచేతినుండి కపాలము జారిపోయెను. నా మనస్సు నిర్మలమాయెను. 66

అంతనేను ప్రయాగలో స్నానమునాచరించి మాధవునకు నమస్కరించి యీ క్షేత్రమును నానివాసమున కొసంగుమ'ని ప్రార్థించితిని. 67

మాధవుడట్లే నన్ననుగ్రహించి లక్ష్మీదేవితోగూడి శంఖ చక్ర గదాధారియై 68

నీవిచట తపమునొనరింపుమ'ని నన్నాజ్ఞాపించి తనవైకుంఠ మునకేగెను. నేనచట తపమునాచరించి బ్రహ్మహత్యను పోగొట్టుకొని పార్వతితో విహరించుచు69

మనోహరరూపుడై, పాపపరిహారకుడై, నీలమేఘశ్యాముడై పీతాంబరధారియై, పద్మమువలెనెఱ్ఱనగు హస్తములు పాదములు కలవాడై శ్రీదేవితోగూడిన శ్రీమన్నారాయణుని ధ్యానించుచు పూజించుచు నివసించుచుంటిమి. 70

శ్రీవామనపురాణమున క్షేత్రఖండమున శ్రీ వేంకటాచల మాహాత్మ్యమున ప్రయాగ మాహాత్మ్యవర్ణనమను ఇరువదియవ అధ్యాయము

# ఇరువది యొకటవ అధ్యాయము

## శంకరుడు కుమారస్వామితో తపమొనరించుటకు వేంకటాచలము తగినదని వర్ణించుట

**నారదుడు:-**

వాల్మీకిమహర్షీ! కుమారస్వామి తండ్రిచెప్పిన మంగళ ప్రదమును పాపనాశకము నగు చరితమునువిని సంతసించి మరలనిట్లు ప్రశ్నించెనని నారదుడుడిట్లు చెప్పనారంభించెను. 1

నాయనా! నాతపమునకు తగినదియు, మంగళకరమగు నదియు, తపోభంగము కలుగని పుణ్యస్థలమేది? 2

సంసార దుఃఖపరిహారకా! మునిబృంద నమస్కృత పద యుగళా! నిర్మలా నందస్వరూపా! నీచేనాజ్ఞాపింపబడిన వాడనై తపంబొనరింతును. 3

మమ శఙ్కర! తద్బ్రూహి వైష్ణవం క్షేత్రముత్తమమ్ ।
ఏవముక్తస్తతః శమ్భుః పుత్రేణ ప్రాప్తకారిణా॥ 4

ఉమామాలోక్య సంహృష్టో ధ్యాత్వా చైనం బభాణ హ ।
శృణు పుత్ర! మహాభాగ! దేవదుఃఖవినాశన ॥ 5

వృషో నామ మహాశైలో వృషేణారాధితః పురా ।
తం గచ్ఛ శిఖినా పుత్ర కురు త్వం తత్ర వై తపః ॥ 6

నారదః –
ఇతి ప్రతి మాదిష్టః పునరాహ చ షణ్ముఖః ।
ఉక్తో యస్త్వత్ర భవతా వృషాభిఖ్యో మహాగిరిః ॥ 7

నాయం కులాచలో నూనం కుత్రాఽఽస్తే సమహాగిరిః।
కిమర్థఞ్చ వృషస్తత్ర తపస్తేపే మహాతపాః ॥ 8

వృషః కిం వృషభో ధర్మో మనుర్వా నీలలోహిత! ।
ప్రోక్తః కోఽయం భగవతా! బ్రూహి మే పుత్రవత్సల!॥ 9

ఇతి పృష్ట స్తత స్తేన ప్రాహ తం వృషభధ్వజః ।
నాయం కులాచలః పుత్ర మేరు పుత్రో మహాగిరిః ॥ 10

అంజనో నామ నామ్నా చ త్రిషు లోకేషు విశ్రుతః ।
శైలః స్వర్ణమయో వత్స రత్నసానుః సుశోభనః ॥ 11

శేషమారుతసంవాదే విధూతో దక్షిణాం దిశమ్ ।
నియుక్తోయం గిరిః పుత్ర పూర్వమేవ తు విష్ణునా ॥ 12

సర్వతీర్థమయః పుణ్యః పావనోఽఞ్జనభూధరః ।
సుదుర్లభో మనుష్యాణాం దేవభూమౌ వసన్నిహ ॥ 13

స్థాతవ్యం భవతా శైల దక్షిణస్యాం దిశీతి వై ।
ఏవముక్తోఽపి హరిణా పితృస్నేహవశేన సః ॥ 14

శంకరా! పరమపవిత్రమగు విష్ణుక్షేత్రమును తెలుపుమ'ని కర్తవ్యమును
లెస్సగనాచరించు కుమారస్వామి ప్రార్థించెను. 4

అంతనీశ్వరుడు పార్వతివైపుజూచి సంతసించి కొంచెము సేపు మనముననాలోచించి
'పుణ్యచరితా! దేవతల దుఃఖ మును పరిహరించువాడా! కుమారా! వినుము. 5

మున్నొకప్పుడు వృషాద్రిని వృషుడనువాడు పూజించెను. నీవునెమలితో
నచటకేగితపము నాచరింపుము. 6

అని యాజ్ఞాపింపగా కుమారస్వామి మరల నీశ్వరునితో నాయనా! నీవు
వృషపర్వతమును గూర్చి చెప్పితివిగదా! 7

ఇది కులపర్వతములలోనిదికాదు. ఆ పర్వతమెచ్చట నున్నది; వృషుడచ్చట నేల
తపమాచరించెను? 8

పుత్రప్రియా! శంకరా! నీవుచెప్పిన ఈ వృషుడనువాడు వృషభమా? ధర్మమా?
మనువా? ఎవరోతెలుపుమ'ని 9

యడుగగా నీశ్వరుడు కుమారస్వామికిట్లు తెలిపెను. 'నాయనా! వృషాద్రి
కులాచలముగాదు. మేరుపర్వత పుత్రుడు. చాలగొప్పపర్వతము. 10

ముల్లోకములయందును "అంజనాద్రి" యని ప్రఖ్యాతి గనిన పర్వతము, ఈపర్వతము
బంగారుమయము, రత్నచరియలుకలిగి మిక్కిలి యందముగా నుండెను. 11

ఆదిశేష, వాయువులకుజరిగిన వాదములో నాపర్వతము దక్షిణదిక్కున
కెగరగొట్టబడినది. ఇంతకుపూర్వమే యాపర్వతమిట్లు దక్షిణదిశనుండవలెనని
శ్రీమన్నారా యణుని సంకల్పమైయున్నది. 12

"ఈ అంజనాద్రి సకలతీర్థస్వరూపమైనది, పవిత్రమైనది, పుణ్యప్రదమైనది, ఇది
మనుజులకు మిక్కిలి దుర్లభమైనదగుటచే ఈ దేవభూమిలో 13

నాపర్వతమునకు దక్షిణదిక్కున నివసింపుమ'ని శ్రీమన్నారాయణు డాజ్ఞాపించినను
ఆపర్వతము తన తండ్రియగు మేరుపర్వతమును విడచియుండజాలక 14

పితురాజ్ఞామవేక్ష్యాయం కఞ్చిత్కాలమవర్తత! ।
శేషమారుతసంవాదే ప్రవృత్తే లోకభీషణే ॥ 15

మేరుణైవాఽభ్యనుజ్ఞాతః ప్రయాతో దక్షిణాం దిశమ్ ।
ఆస్తే పూర్వోదధేః పశ్చాత్ వత్సాయం పఞ్చయోజనే ॥ 16

ఉత్తరే దక్షిణాబ్ధేస్తు షట్త్రింశద్యోజనాన్తరే ।
తీరే పుణ్యతమే పుత్ర! రుక్మనద్యాస్తథోత్తరే ॥ 17

క్రోశద్వయార్ధమాత్రే తు హరిచన్దనమణ్డితే ।
వనే రమ్యతమే వత్స! నానాపాదపమణ్డితే ॥ 18

సిద్ధా మునిగణాస్తత్ర తపః కుర్వన్తి నిత్యశః ।
చణ్డాలయవనాద్యైస్తు వేదబాహ్యైశ్చ నాస్తికైః ॥ 19

నారోఢుమపి యః శక్యః పావనః పర్వతోత్తమః ।
శుకాద్యా మునయః కేచిత్ భృగ్వాద్యాశ్చ తపోధనాః ॥ 20

ప్రహ్లాదప్రముఖాః పుణ్యాః అమ్బరీషాదయో నృపాః ।
విష్ణురేవాపరం దేహం మన్వానాః తం నగోత్తమమ్ ॥ 21

పద్భ్యామాక్రమితుం భీతాః పర్యన్తేష్వేవ వర్తనాః ।
తన్నిర్గతనదీష్వేవ కుర్వాణాః స్నానతర్పణే ॥ 22

తపః కుర్వన్తి వాఞ్ఛన్తః సాక్షాత్కర్తుం జనార్దనమ్ ।
ఏవంవిధః స శైలేన్ద్రో నిత్యమత్యన్తపావనః ॥ 23

శిఖరం యస్య దృష్ట్వైవ సద్యః పాపైః ప్రముచ్యతే ।
తత్రాఽఽస్తే కోలరూపీ తు మహావిష్ణుః సనాతనః ॥ 24





శ్రీమన్నారాయణుని యాజ్ఞనుపొంది కొంతకాలమచ్చటనే యుండెను. పిదప శేషునకును, వాయువునకును వివాదము లోకములను భయపెట్టునట్లు జరుగ

తనతండ్రియగు మేరుపర్వతముచే నాజ్ఞాపింపబడి దక్షిణ దిశకేగి తూర్పు సముద్రమువెనుక అయిదు యోజనముల దూరమున 16

దక్షిణసముద్రమున కుత్తరదిక్కున ముప్పదియారు యోజనములలో పవిత్రమగు సువర్ణముఖరీనదీ తీరమున కుత్తరమున 17

రెండున్నర క్రోశుల దూరములో పసుపువన్నెగల చందన వృక్షములచే నలంకరింపబడినదియు, పలురకముల వృక్షములచే నమరియున్నదియు నగు సుందరవనమున వచ్చి చేరెను. 18

సిద్ధులును మునిసంఘములు నచట నెల్లపుడును తపము నొనరించు చుందురు. చండాలురు, యవనులు, వేదముల యందు విశ్వాసము లేనివారు. భగవంతుని వేదములను దూషించువారు 19

నాపర్వతము నెక్కజాలరు. ఆ పర్వతము పరమపవిత్రమై నది. శుకమహర్షి మున్నగు మహర్షులను, భృగుమహర్షి మున్నగు తపశ్శాలురును, 20

ప్రహ్లాదాది పుణ్యపురుషులును, అంబరీషాది రాజేంద్రులు నాపర్వతరాజమును విష్ణుని మరియొక దేహమనియే తలంచుచు 21

దానిని పాదములచేత్రొక్కుటకు భయపడుచు దాని సమీప మునందే నివసించుచు ఆపర్వతమునుంచి బయలు వెడలిన నదులలోనేస్నానమును తర్పణముల నాచరించుచు 22

శ్రీమన్నారాయణుని ప్రత్యక్షము నొనరించుకొనవలెనని కోరుచు తపము నాచరించుకొనవలెనని కోరుచు తపము నాచరించుచుందురు. ఈ విధముగా నా పర్వతరాజ మెల్లప్పుడును మిక్కిలి పవిత్రమైనది. 23

ఈ పర్వతరాజముయొక్క శిఖరమును జూచినంతనే వెంటనే పాపములు నశించిపోవును. ఆ పర్వతమున శ్రీమన్నారాయణుడు 24

ఉద్ధృతాం ధరణీం దేవీమాలిఙ్గ్యాఙ్కే నిధాయ చ ।
ఆరాధితో మునిగణైః త్రిసన్ధ్యం శ్రద్ధయాఽన్వితైః ॥ 25

తదా ప్రభృతి తత్పుణ్యం వారాహం క్షేత్రముచ్యతే ।
తస్మిన్ పుణ్యతమే క్షేత్రే వారాహే వేఙ్కటాచలే ॥ 26

సన్నిధౌ భూవరాహస్య యే కేచిన్నియతవ్రతాః ।
శాస్త్రోక్తేన విధానేన వారాహం మన్త్రముత్తమమ్ ॥ 27

జపన్తి విజితాత్మానో మాసమేకం నిరన్తరమ్।
గృహక్షేత్రాదికం తేషాం సద్యః సిద్ధ్యతి వాఞ్ఛితమ్ ॥ 28

పృథివీం యే చ వాఞ్ఛన్తి రాజానః శాసితుం చిరమ్ ।
యే తు తత్ర ప్రకుర్వన్తి మహాదానాని షోడశ ॥ 29

ప్రీణయన్తో మహీం దేవీం దక్షిణాభిః తదుద్ధృతామ్ ।
తేషామాదివరాహస్తు భగవాన్ భక్తవత్సలః ॥ 30

ప్రయచ్ఛతి చిరం కాలం మహీం సాగరమేఖలామ్ ।
బుద్ధజానపదోపేతాం హతావగ్రహకణ్టకామ్ ॥ 31

అనాదృత్య తు యస్తత్ర వరాహవదనం హరిమ్ ।
ధరణీఞ్చ తదఙ్కస్థాం పృథ్వీం శాసితుమిచ్ఛతి ॥ 32

తేన దోషేణ తద్రాజ్యం పీడ్యతేఽవగ్రహైః సదా ।
దస్యుభిః శత్రుభిశ్చైవ మహారోగైస్తథైవ చ ॥ 33

తస్మాత్తత్ర స్థితం దేవం వరాహం ధరణీయుతమ్ ।
సమ్యగారాధయేద్రాజా భక్తిశ్రద్ధాసమన్వితః ॥ 34

తస్యాగ్రే దేవదేవస్య సరస్త్రైలోక్యపావనమ్ ।
స్వామిపుష్కరిణీ నామ సరసాం వరమస్తి వై ॥ 35





తానుద్ధరించిన భూదేవినాలింగన మొనర్చుకొని తన తొడపై నిడుకొని వరాహ రూపమున విరాజిల్లుచున్నాడు. ముని సమూహములచే మూడువేళలయందును శ్రద్ధతో పూజింపబడుచుండును. 25

ఆనాటినుండియు నా క్షేత్రము వరాహక్షేత్రమని వ్యవహ రింపబడుచున్నది. అట్టి పుణ్యప్రదమగు వరాహక్షేత్రముగల వెంకటాద్రియందు 26

భూదేవితో కూడిన వరాహస్వామి సన్నిధిలో నింద్రియ జయముకలిగి విధివిధానముగా వరాహమంత్రమును 27

ఒక నెలదినములెల్లపుడును నిర్మలచి త్తముతో జపించిన వారి యభీష్టములును, ఇండ్లు భూములును వెంటనే సిద్ధించును. 28

చిరకాలము రాజ్యపాలనము నభిలషించు రాజులు పదునారు దానముల నొనరించి 29

దక్షిణ నొసంగి వరాహస్వామిచే నుద్ధరింపబడిన భూదేవిని సంతసపరచినచో భక్తవత్సలుడగు వరాహస్వామి 30

వారికి చాలకాలము సముద్రములచే చుట్టబడినదియు, విజ్ఞులతోను, అజ్ఞులతోను నిండిన దేశములతో గూడినదియు, ఆటంకములును, ముండ్లవలెబాధించు దుఃఖములు లేనిదియునగు భూమి నొసంగును, 31

వరాహరూపుడగు శ్రీమన్నారాయణుని యాతని తొడ యందున్న లక్ష్మినితిరస్కరించి రాజ్యపాలనము చేయగోరు 32

మనుజుని రాజ్యము అతివృష్టి అనావృష్టి దోషములచేతను. దొంగలచేతను, శత్రువులచేతను, గొప్ప రోగములచేతను పీడింపబడును. 33

కావున రాజు భూదేవీ సహితుడగు వరాహస్వామిని భక్తిశ్రద్ధలతో పూజింపవలెను. 34

ఆ వరాహస్వామి కెదురుగా ముల్లోక పావనియగు స్వామి పుష్కరిణి సక తీర్థరాజమై విరాజిల్లుచున్నది 35

త్రైలోక్యే యాని తీర్థాని పావనాన్యపి దేహినామ్ ।
పుష్కరిణ్యశ్చ నద్యో యాః సన్తి బ్రహ్మాణ్డగోచరాః ॥ 36

తాని సర్వాణి షడ్వక్త్ర! స్వాత్మనాం పావనాయ వై ।
వర్షే వర్షే సమాయాన్తి తత్తీర్థే స్నాతుమాత్మజ! ॥ 37

వైవస్వతే మనౌ పుత్ర! లోకం శాసతి చాఽజ్ఞయా ।
ధర్మో మనుస్తపస్తేపే సోఽయం వృష ఇతీరితః ॥ 38

తపశ్చరతి తస్మింస్తు వవృధే ధర్మ ఉత్తమః ।
తతః ప్రసన్నో భగవాన్ మహాకోలో మహీయుతః ॥ 39

సమక్షమబ్రవీద్ధర్మం శరన్మేఘ ఇవ స్థితః ।
ధర్మ! త్వయా తపస్తప్తం వృషశ్చ వవృధే యతః ॥ 40

తస్మాదయం గిరివరో వృషాభిఖ్యాం గమిష్యతి ।
తవాపి లోకపాలత్వం యమాత్పశ్చాద్భవిష్యతి ॥ 41

ఇత్యుక్త్వాఽన్తర్దధే దేవో గిరిమూర్ధ్ని షడానన ।
అథ లబ్ధవరో ధర్మో జగామ చ యథాగతమ్ ॥ 42

ఇదానీఞ్చ మహాభాగ! వాయురాస్తే తపశ్చరన్ ।
జపన్ సతారకం మన్త్రం గణయన్నక్షమాలయా ॥ 43

పరాత్పరతరం రామం అర్చయన్ విధిపూర్వకమ్ ।
శ్రీభూమిసహితం దేవం చతుర్బాహుం కిరీటినమ్ ॥ 44

శఙ్ఖచక్రధనుర్బాణ పాణిం నీలోత్పలద్యుతిమ్ ।
దేవదేవం జగన్నాథం అపరోక్షం నిరీక్షితుమ్ ।
సర్వప్రాణాత్మకో వాయుః తపస్తీవ్రం చరత్యహో ॥ 45

బ్రహ్మాదిదేవా అపి దేవదేవం వాఞ్ఛన్తి యం సేవితుమాత్తభావాః ।
తం వై వరేణ్యం సకలాన్తరస్థం ద్రష్టుం తపో వర్ధయతే స వాయుః' ॥ 46





ప్రాణికోటిని పవిత్రము నొనరింపజాలు ముల్లోకముల యందలి తీర్థములును పుష్కరిణులును, సకల చరాచర ప్రపంచమునందలి నదులును 36

బిడ్డా! షడాననా! తమను పవిత్రము నొనరించుకొను స్వామిపుష్కరిణీ స్నానమునకై ప్రతిసంవత్సరమును వచ్చుచున్నవి. 37

వైవస్వతమనువు తనయధికారముచే లోకమును పాలించు చుండగా ధర్మరూపుడగు మనువు తపమునాచరించెను. ఆతడే "వృషు"డని పిలువబడు చుండెడివాడు. 38

అతడు తపము నాచరించుచుండగా ధర్మముచక్కగా నభి వృద్ధిని గాంచెను. అంతట వరాహస్వామి భూదేవితో గూడ 39

శరత్కాలమేఘమువలె ప్రత్యక్షమై "ధర్మా! నీ వాచరించిన తపమువలన ధర్మ మభివృద్ధి నొందినది, 40

కావున నీ పర్వతము "వృషాద్రి" యని ప్రఖ్యాతినొందును. నీవును యమధర్మరాజు తరువాత లోకపాలకుడవగుదువు. 41

అని వరము నొసంగి యాపర్వత శిఖరమున నంతర్ధానము నందెను, ధర్ముడను మనువు తాను వచ్చినదారినే వెడలి పోయెను. 42

సకల చరాచరములకు ప్రాణస్వరూపుడగు వాయువిపు డచ్చట తారక మంత్రమును, జపించుచు జపమాలతో లెక్కించుచు 43

యథాశాస్త్రముగా పరాత్పరుడగు శ్రీరాముని, భూదేవితో గూడినవాడును నాలుగు భుజములుకలవాడును, కిరీటమును ధరించినవాడును 44

శంఖమును, చక్రమును,ధనుస్సును బాణమును ధరించినవాడును. నల్లకలువను పోలిన కాంతిగలవాడును, దేవాదిదేవుడును. జగత్ప్రభువునునగు శ్రీమన్నారాయణుని సాక్షాత్కరింపగోరి అందరకును ప్రాణమైన వాయువు ఘోరతపము నాచరించెను. 45

బ్రహ్మాదిదేవతలును దేవాదిదేవుడగు శ్రీమన్నారాయణుని సుస్థిరమనస్కులై సేవింపనిచ్చగింతురో అట్టి సకల చరా చరాంతర్భూతుడగు భగవంతుని సాక్షాత్కరింపవలెనని వాయువు తపమును వృద్ధిపొందించుకొనసాగెను. 46

నారదః :-
ఇత్యుక్తో గురుణా స్కన్దః పప్రచ్ఛ పితరం పునః ।
మమాపి వైష్ణవం మన్త్రం వైష్ణవేష్వపి చోత్తమమ్ ॥ 47

మన్త్రేషు వరదం శమ్భో! బ్రూహి తత్ప్రాప్తిసాధనమ్ ।
ఇతి విజ్ఞాపితః శమ్భుః పుత్రేణాక్లిష్టకారిణా ॥ 48

## తపః కరణాయ స్కన్దస్య శ్రీవేంకటాచలగమనమ్

విధినాఽఽశు తతః ప్రాదాన్మన్త్రం తస్మై స తారకమ్।
లబ్ధ్వా మన్త్రం మహాదేవాత్ స్కన్దః ప్రీతోఽభవత్పితుః ॥ 49

ప్రహ్వః ప్రదక్షిణం కృత్వా పితరం సోఽభ్యవాదయత్ ।
ప్రణమ్య మాతరం పశ్చాత్ ప్రతస్థే శిఖివాహనః ॥ 50

తం ప్రస్థితం తతో దృష్ట్వా దేవాస్త్విన్ద్రపురోగమాః ।
అనుజగ్ముర్మహాత్మానం దేవసేనాపతిం విభుమ్ ॥ 51

తైర్దేవైరన్వితో గచ్ఛన్ శిఖినా వేగగామినా ।
గిరిం స పాదలక్షప్ర స్రవణైరన్వితం యయౌ ॥ 52

అధ్వశ్రమహరే తస్మిన్ నిషణ్ణః సమరుద్గణః ।
అదృష్ట్వా తత్ర పితరౌ విషణ్ణోఽభూత్ సురాగ్రణీః ॥ 53

## బృహస్పత్యుక్తః స్కన్దోత్పత్తిక్రమః

తం విషణ్ణం తతో దృష్ట్వా గురుః ప్రాహేన్ద్రచోదితః ।
మా విషీద మహాబాహో! దేవసేనాపతేఽగ్రణీః! ॥ 54

కిం న స్మరసి చాత్మానం వైష్ణవం ధామ శాశ్వతమ్ ।
నారదః :-
ఇత్యుక్తో గురుణా స్కన్దః ప్రీతః ప్రాహ బృహస్పతిమ్ ॥ 55

కోఽహం బ్రూహి గురో నాఽహం జానామ్యాత్మానమాత్మనా।
ఏవముక్తో గురుశ్చైనం వక్ష్యామీత్యాహ కారణమ్ ॥ 56





నారదుడుః :-
అని యీశ్వరుడు తెలుపగా కుమారస్వామి 'తండ్రీ నాకు విష్ణుమంత్రములకెల్ల మిన్నయు, 47

మంత్రములలో త్వరలో వరమునొసంగు మంత్రమై నదియు, భగవంతుని పొందుటకు సాధనమైనదియునగు విష్ణుమంత్రము నుపదేశింపుమ'ని పుణ్యశీలుడగు పుత్రుడు ప్రార్థింపగా 48

## కుమారస్వామి తపమొనరించుటకై శ్రీవేంకటాచలమునకేగుట

నాతడు యథాశాస్త్రముగా నాతారకమంత్రమునుప దేశించెను. ఈశ్వరుని వలన మంత్రోపదేశమును పొంది కుమారస్వామి సంతసించి 49

అతివినయము కలవాడై తండ్రికి ప్రదక్షిణము నాచరించి పిమ్మట తల్లికిని ప్రదక్షిణము నొనరించి బయలుదేరెను. 50

అట్లు బయలు వెడలిన కుమారస్వామిని గాంచి ఆతనితో గూడ నింద్రాది దేవతలును బయలుదేరిరి. 51

అట్లాదేవతలతో కూడుకొని వేగముగా పయనించు నెమలిపై నెక్కి లక్షపాతికవేల సెలయేరులతో గూడిన శ్రీవేంకటాచలమునకేగి 52

దేవతాసంఘములతో ప్రయాణమువలన కలిగిన శ్రమను పరిహరించు నా పర్వతముపై కూర్చుండి యచ్చట తన తల్లిదండ్రులను గానక దుఃఖించెను. 53

## బృహస్పతి కుమారస్వామి పుట్టుకను తెలుపుట

అట్లు దుఃఖించుచున్న కుమారస్వామిని గాంచి యింద్రుడు ప్రేరేపింపగా బృహస్పతి యాతనిని దేవసేనానాయకా! భుజబలసంపన్నా ! దుఃఖించకుము. 54

నాయనా! నీవెవరవో, నిత్యమగు వైకుంఠమెట్టిదో నీవు మరచితివా? అని అడుగగా కుమారస్వామి సంతసించుచు 55

"ఆచార్యా! నేనెవరను? నన్ను నేనెఱుంగజాలకున్నాను. మీరు తెలుపు"దని ప్రార్థింపగా బ్రహ్మ "అయినచో చెప్పెదను విను"మని 56

ఉపప్లుతైః తారకేణ దేవైః సేనాపతీప్సుభిః ।
యాచితః ప్రాహ భగవాన్ బ్రహ్మా కారణవిత్ సురాన్ ॥ 57

బ్రహ్మో :-
సురేన్ద్ర! దక్షేణ విమానితాఽథ సతీ యదా యోగవిసృష్టదేహా ।
తదా ప్రతిజ్ఞాం హ్యకరోత్ త్రినేత్రః సతీం వినాఽన్యాం న భజామి చేతి ॥58

తపశ్చచారాతిమహత్ సుఘోరం దిగమ్బరః స్థాణువదూర్ధ్వబాహుః ।
త్రిలోచనస్తమ్భితవాయుచారో విచిన్తయన్నాత్మని చాత్మభావమ్ ॥ 59

కాలే హి తస్మిన్ అసురాస్తపోఽచరన్మాం ప్రీణయన్నుగ్రతపాః స తారకః ।
ప్రీతస్తతోఽహం వరదస్తమబ్రువం వరం వృణీష్వేతి మనోరథేప్సితమ్ ॥ 60

అయాచతాన్యేన తదా హ్యవధ్యతాం
వినా చ శమ్భోస్తనయేన సోఽసురః।
తథాఽస్త్వితి ప్రత్తవరో మయా తతో
నాశేఽసురస్యాస్య పరో న విద్యతే ॥ 61

సతీ చ సా పర్వతరాజకన్యకా ప్రవర్ధతే మేనకయోపలాలితా।
తయైవ సంయోజ్య చ శఙ్కరం విభుం సురేశ్వరం ప్రార్థయ తారకాన్తకమ్॥62

విష్ణోః కలాంశో భవితా భగవాన్ నః సుఖావహః ।
బృహస్పతిః :-
ఏవముక్తో విరిఞ్చేన కామమాహూయ దేవరాట్ ॥ 63

రతిదేవీసమాయుక్తం వసన్తసహితం తదా ।
అచోదయత్కర్మసిద్ధ్యై దేవానామేవ శఙ్కరమ్ ॥ 64

వశీకర్తుఞ్చ పార్వత్యా సంయోక్తుం కృతనిశ్చయః ।
జగామ కామః స్థాణుం తం గిరిజాయాశ్చ సన్నిధౌ ॥ 65

జగ్రాహాస్త్రం త్వభూద్దగ్ధః త్రినేత్రేణ తపోఽవ్యయాత్ ।
కామం దగ్ధ్వా శివస్తఞ్చ జహావాశ్రమముత్తమమ్ ॥ 66





తారకాసురునిచే బాధపెట్టబడి సేనాపతి నభిలషించు దేవతలచే ప్రార్థింపబడి రాబోవు కార్యము నెఱింగిన బ్రహ్మ దేవేంద్రునితో నిట్లు పలికెను. 57

దక్షప్రజాపతిచే నవమానింపబడిన సతీదేవి తన తపశ్శక్తిచే నగ్నిహోత్రమును సృజించుకొని యందు దేహమును విడువగా నీశ్వరుడు సతీదేవిని తప్ప నితరులను పెండ్లి యాడనని ప్రతిజ్ఞనొనరించి 58

వస్త్రమును ధరింపక చేతులు పైకెత్తి ప్రాణవాయువు నరికట్టి ఆత్మస్వరూపమును మనమున ధ్యానించుచు ఘోరతపము నాచరించెను. 59

అదేసమయమున తారకాసురుడు నన్ను సంతసపరచుచు నన్ను గూర్చి గొప్పతపము నాచరించెను. అంత నేను సంతసించి యాతని యభీష్టమును తీర్పగోరి వరమును కోరుకొమ్మనగా 60

ఆతడు రుద్రుని పుత్రునిచేతప్ప తక్కినవారెవ్వరిచేతను చంపబడకుండునట్లు వరమును కోరుకొనెను. నేనటులే యంగీకరించి వరము నొసంగితిని. తారకాసురుని చంపుట కితరులెవరికిని సాధ్యముకాదు. 61

సతీదేవియు పర్వతరాజపుత్రియై మేనకచే లాలింపబడుచు వృద్ధిపొందుచున్నది. ఆమెకు శంకరునితో పరిణయ మొనరించి యపుడాతనిని తారకాసురుని సంహరించు పుత్రునికై ప్రార్థింపుము. 62

రుద్రునకు విష్ణునియంశమున మన కందరకును సుఖము నొనగూర్చు పుత్రుడు కలుగగలడ'ని చెప్పినంతనే ఇంద్రుడు, 63

దేవతలపని చక్కబరచుటకై రతీదేవి వసంతులతోగూడిన మన్మథుని పిలచి పంపించి దేవతల కార్య (తారకాసుర సంహారము) మును సాధించుటకై వియోగింపగా 64

మన్మథుడు శంకరుని వశపరచుకొని పార్వతీదేవితో కూర్చుటకు నిశ్చయించు కొని పార్వతీపరమేశ్వరుల సన్ని ధానమునకేగి ధనువునెక్కుపెట్టెను.

ఈశ్వరుడు తన తపస్సు భంగమగుటవలన నాతనిని తన తృతీయనేత్రాగ్నితో దగ్ధమొనరించి ఆ యాశ్రమమును విడచిపోయెను. 66

తపస్వినామయుక్తం హి సన్నిధానం తు యోషితః ।
జగామ కైలాసగిరే రుత్తరే చాశ్రమోత్తమమ్ ॥ 67

తతశ్చోమాతపఃశక్త్యా వశీకృతపరాక్రమః ।
ఉపయేమే తదా శమ్భురుమాం కామమజీవయత్ ॥ 68

కైలాసశృఙ్గే హిమవత్ప్రదేశే కలాధరః కామవశం ప్రపన్నః।
రేమే హి సమ్ప్రాప్య మనోరథాంస్తాన్ ఉమాసమేతః శరదాం శతం సః ॥ 69

తతస్తమిన్ద్రప్రముఖాశ్చ దేవా యయాచిరే దేహి సుతం భవేశ! ।
పాపేన తారేణ హి పీడితాః స్మః పాపఇచ్ఛ తం హన్తుమలం మహాన్తమ్ ॥ 70

ఇతి యాచితో గిరిజాపతిరేతానమరా న్విజనో భవితేతి బభాణ ।
కుపితం గిరిశం మరుతో విదితాః సహసా వివిశుః కకుభో హి దశైతే ॥ 71

విససర్జ తదా తేజః క్షుభితం గిరిజాపతిః ।
తచ్చ తేజోమయం భూత మావవార హి మేదినీమ్ ॥ 72

తేన తేజోమయేనేయం వికీర్ణా సర్వమేదినీ ।
ధర్తుం తదక్షమా దేవీ తేజః ప్రాహ మరుద్గణాన్ ॥ 73

అహో! దగ్ధా ఽస్మి మరుతః పాన్తు మాం భవతేజసః ।
తతో దృష్ట్వా తు దేవాస్తే మేదినీం పరితాపితామ్ ॥ 74

ఇత్యూచురగ్నిదేవం స్వే తేజస్తేజసి ధారయ।
ఇత్యాదిష్టో జాతవేదా స్తేజ ఆవార్య శామ్భవమ్ ॥ 75

రరక్ష మేదినీం దీనా మాపదో హవ్యవాహనః ।
తేజ స్తతో ధారయన్తం శామ్భవం జాతవేదసమ్ ॥ 76

ప్రీతా ఽ ఽహ పార్వతీ దేవీ త్వమగ్నే పుత్రవాన్ భవ।
ధృతం తేజస్త్వయా యస్మాత్ తస్మాత్త్వం సర్వజన్తుషు ॥ 77





స్త్రీల సన్నిధానమున నుండుట తపస్వులరకు తగనిదికదా! కావున కైలాసపర్వతమున కుత్తరదిశలోనున్న ఆశ్రమమున కేగెను. 67

పిమ్మట పార్వతి తపశ్శక్తిచే నామెకు వశుడై యామెను వివాహమాడి మదనుని బ్రతికించెను. 68

కైలాసశిఖరమున హిమవత్పర్వతప్రదేశమున ఈశ్వరుడనేక వందలసంవత్సరములు కామునకులోబడి మనస్సు నందలి కోర్కెలను తీర్చుకొనుచు పార్వతీదేవితో విహరించెను. 69

అంత నింద్రుడు మొదలగు దేవతలు 'శంకరా! పాపాత్ముడగు తారకాసురునిచే మిక్కిలి పీడింపబడుచున్నాము. ఆదుర్మార్గుని సంహరించుటకు తగిన పూజ్యుడగు పుత్రుని మాకిమ్మని 70

వేడుకొనగా నీశ్వరుడు దేవతలను తొలగిపొండ'ని యాజ్ఞాపింపగా దేవతలు రుద్రునకు కోపమువచ్చినదని తెలిసికొని పదిదిక్కులకును పారిపోయిరి. 71

శంకరుడు ప్రపంచమంతయును క్షోభపడునట్లు తేజమును విడచెను. ఆ తేజస్సు భూమియందంతటను వ్యాపించెను. 72

ఆ తేజమట్లు వ్యాపింపగా నద్దానిని భూదేవి భరింపజాలక వాయువులతో 73

"నేనీశ్వరుడు విడచిన తేజమువలన దహింపబడు చున్నాను. నన్ను రక్షింపుడ'ని వేడుకొనెను. వాయువులు మిన్నకుండగా దేవతలు భూదేవిబాధనుగాంచి 74

అగ్నిదేవుని 'నీ తేజమున నీశంకర తేజమును ధరింపుమ'ని యాజ్ఞాపింపగా అగ్నిహోత్రుడట్లుచేసి 75

దీనావస్థలోనున్న భూదేవి నాపదనుండి కాపాడెను. అట్లు శంకరతేజమును ధరించిన యగ్నిహోత్రుని పార్వతిగాంచి 76

సంతసించి 'అగ్నిహోత్రా ! నీకు సత్పుత్రుడు కలుగుగాక! నీవు శంకరుని తేజమును ధరించితివిగాన నాయాజ్ఞచే ప్రాణులందరి 77

గర్భే గర్భధరో భూత్వా విహర త్వం మమాஉజ్ఞయా ।
ప్రీతాஉస్మి తే త్వయా హ్యగ్నే స్కన్నం గర్భం ధృతం యతః ॥ 78

భక్త్యా యే త్వాం పూజయన్తి తేషాం పుత్రా భవన్తు వై।
ఇతి తస్మై వరం దత్త్వా శశాప మరుతః శివా ॥ 79

ఇతః ప్రభృతి యుష్మాకం అప్రజాః సన్తు పత్నయః ।
ఉమా శశాప పృథ్వీఞ్చ పుత్రప్రీతిం న లప్స్యసే ॥ 80

మత్పుత్రో న ధృతో యస్మాత్ బహుభార్యా భవిష్యసి ।
తతః ప్రసన్నా సా దేవీ శఙ్కరేణ సమాగతా ॥ 81

తప స్తప్తుం జగామాஉஉశు భృగుప్రస్రవణం తదా ।
తతో విమనసో దేవాః పునరూచుః చతుర్ముఖమ్ ॥ 82

భవదాజ్ఞా కృతాஉస్మాభిః వ్యర్థా సా చాభమత్ప్రభో! ।
శశాప సా తదాస్మాన్వై కిం కుర్మో బ్రూహి కా గతిః ॥ 83

ధాతా విజ్ఞాపితో దేవైః ఆహ తాన్ సా యథా உబ్రవీత్।
తద్వచః సత్యమేవాస్తు తస్యా వాఙ్ నానృతా భవేత్ ॥ 84

కిఞ్చ వక్ష్యామ్యుపాయం వో జాతవేదాః ప్రదాస్యతి ।
యూయం గఙ్గాం ప్రార్థయధ్వం సా గర్భం ధారయిష్యతి॥ 85

ఇతి తస్య వచః శ్రుత్వా దేవా జగ్ముర్యథాగతమ్ ।
గఙ్గాం సమ్ప్రార్థయామాసుః దేవాః సర్వే సమాగతాః ॥ 86

తతః సా ప్రార్థితా దేవైః విసృష్టం వహ్నినా విభో! ।
త్వాం దధ్రే పార్వతీ గఙ్గా తేజోరాశిం మహాద్యుతిమ్ ॥ 87

సా చ త్వాం వ్యసృజద్గఙ్గా సన్తప్తా తేజసా తవ ।
ఉమాஉஉశ్రమప్రదేశే తత్ జాతరూపమభూద్వనమ్ ॥ 88







గర్భమునను జఠరాగ్నిగా విహరింపుము, జారిన శంకరుని తేజోరూప గర్భమును నీవుధరించితివిగాన నేను నిన్నను గ్రహించితిని. 78

నిన్ను భక్తితో పూజించు వారికి పుత్రులు కలుగునటుల వరమొసంగుచున్నానని పలికి వాయువులను జూచి 79

'నేటినుండియు మీ భార్యలు సంతానవతులు కాకుందురుగాక! యని శపించి మరియు భూదేవితో 80

నాపుత్రరూపమగు శంకరుని తేజమును నీవు ధరింప లేదుకావున నీకు సంతానసుఖము కలుగకుండునుగాక! నీవనేకులకు భార్యవై యుందువుగాక ! యని శపించి పిమ్మట శాంతించి శంకరునితో కలిపి 81

భృగు పర్వతచరియలలో తపమాచరించుటకు వెడలి పోయెను, అంత దేవత లుద్విగ్నమనుస్కులై బ్రహ్మతో తిరిగి 82

'ఓచతురాననా ! నీయాజ్ఞను పాటించితిమి గాని యదివ్యర్థ మయినది. ఆమె మమ్ములను శపించినది. ఇక నేమి చేయుదము గతియేమ'ని విచారింపసాగిరి.

దేవతలిట్లు విన్నవించుకొనగా బ్రహ్మవారితో 'పార్వతీదేవి వాక్కసత్యము కానేరదు. అది యట్లేయగును. 84

మీకొక యుపాయమును చెప్పెదను. మీరగ్నిహోత్రుని ప్రార్థించిన నాతడు తనయందు భద్రపరచిన శంకరుని తేజమును మీకొసంగగలడు, మీరు గంగను ప్రార్థించిన నామె దానిని భరించున'ని 85

తెలుపగా దేవతలు వచ్చినదారినే వెడలిపోయి అందరును కలిసి గంగను ప్రార్థించిరి. 86

అంతనోకుమారా! గంగ వారిప్రార్థన నాలకించి అగ్నిహోత్రుడు విడచిన గొప్ప ప్రకాశముకలిగి కాంతి పుంజుడ వగు నిన్ను పర్వతరాజపుత్రి యగు గంగధరించెను. 87

గంగయు నీతేజమును భరింపజాలక పార్వతి ఆశ్రమ సన్నిధానమున నా తేజమును విడువగా నావనమంతయు బంగరుమయమాయెను. 88

కుమారం త్వాం తదా దృష్ట్వా జాతం హృష్టాదివౌకసః ।
షట్ కృత్యాః ప్రేషితా దేవైః అదధుస్త్వాం షడాననమ్ ॥ 89

## బృహస్పతికృతస్కన్దస్తుతిః

ఏవం ప్రభావో బాల్యే త్వం కుమార! సురతాపహన్! ।
త్వాం ప్రపద్యే సువర్ణాభ! శఙ్కరాత్మజ! శఙ్కర! ॥ 90

త్వం విష్ణుస్త్వం విధాతా చ త్వం రుద్రః కాలరూపధృక్।
శిఖివాహన! షడ్వక్త్ర కుమారస్తారకాన్తకః ॥ 91

సుబ్రహ్మణ్యః శిఖీ స్కన్దః కుమారః షోడశాబ్దకః ।
శరజన్మా శక్తిహస్తో గాఙ్గేయోఽగ్నిసముద్భవః ॥ 92

ఏకవక్త్రో ద్విబాహుశ్చ కుమారః పురుషోత్తమః ।
మాతృప్రీత్యా చ షడ్వక్త్రః పార్వతీప్రీతివర్ధనః ॥ 93

ఉజ్జ్వల షడ్ద్వితీయాక్షి విరాజ తణ్ముఖ శఙ్కరనన్దన వీర!।
సర్వదిగీశ్వరసైనికనాథ శం దిశ శక్తిధరేశకుమార! ॥ 94

ద్వాదశహస్తవిరాజిత హే తే! దుఃఖపరామరవైరిహరేశ!।
ద్వాదశకోటిరవిద్యుతితేజ! శం దిశ శక్తిధరేశ కుమార!॥ 95

యే తవ బాలరవిద్యుతిరాజ త్ఫుల్లసరోరుహకాన్తిపదాబ్జమ్।
నో శిరసా ప్రణమన్తి కుమార! తే తనయ తు న హీహ లభన్తే ॥ 96

స్ఫురన్తం చలన్తం తడిత్కోటికాన్తిం
మయూరాధిరూఢం మనోహారివేషమ్।
పులిన్దాపతిం త్వాం ప్రపద్యే కుమారం
కుమారఞ్చ మే దేహి మృత్యుఞ్జయ! త్వమ్ ॥ 97





అట్లుపుట్టిన నిన్ను కని దేవతలందరును సంతసించి ఆర్గురుకృత్తికలను పంపగా వారు ఆరు ముఖములుగల నిన్నుపోషించిరి. 89

## బృహస్పతి కుమారస్వామిని స్తుతించుట

దేవతల దుఃఖమును పోగొట్టసమర్థుడవగు కుమారా! నీవు బాల్యమున ఇట్టి ప్రభావమును కలిగియున్నావు. మేలిమి బంగరు రంగుగలవాడా! శంకరపుత్రా! సుఖముల నొసంగువాడా! 90

నీవు విష్ణువువు, నీవే చతుర్ముఖుడవు నీవే రుద్రుడవు, నీవే కాలస్వరూపుడవు, నెమలివాహనుడవు, ఆరుముఖ ములవాడవు, కౌమారావస్థలోనున్న వాడవగుచునే తారకాసుర సంహారకుడవు. 91

సుబ్రహ్మణ్యుడవు, మయూర వాహనుడవు, స్కందుడవు, పదునారు సంవత్సరముల వాడవు, రెల్లునందు జనించిన వాడవు. శక్తియను ఆయుధమును ధరించినవాడవు, గంగా పుత్రుడవు, అగ్నినుండి పుట్టినవాడవు. 92

ఒక ముఖము కలవాడు, రెండుబాహువులు కలవాడవు, పురుషోత్తముడవు, తల్లులకు సంతసము నొనగూర్చ వలెనని యారుముఖములను ధరించినవాడవు, పార్వతి కానందము నొసంగువాడవు, ఇట్టివాడవగుచు 93

పండ్రెండునేత్రములచే విరాజిల్లు ఆరుముఖములచే నలరారు, శంకరుని పుత్రుడవగుటచే పరాక్రమోపేతా! దిక్పాలురందరకును సేనానాయకుడైనవాడా! శక్తిధరా! కుమారా! మాకు సుఖము నొనగూర్పుము. 94

పండ్రెండుచేతులచే ప్రకాశించు ఆయుధములను ధరించిన వాడా! దేవతలను బాధించు రాక్షసులద్రుంచువాడా! ప్రభూ! పండ్రెండుగురు సూర్యులనుబోలిన కాంతిగలవాడా! శక్తియను ఆయుధమును ధరించినవాడా! కుమారస్వామీ! 95

బాలసూర్యుని కిరణముల కాంతిచే వికసించి ప్రకాశించు పద్మములవంటి కాంతి గల నీ పాదములకు నమస్కరింపని వారికి సంతానమీజన్మమున కలుగనేరదు. 96

ప్రకాశించు వాడవును, కోటిమెరుపుల కాంతిగల వాడవును, నెమలివాహనారూఢుడవును, సుందరరూపుడ వును, కిరాతాధిపతియు కుమారుడవగు నిన్ను శరణు వేడుచున్నాను. మృత్యువును జయించిన స్వామీ, నాకు కుమారునిమ్ము. 97

నారదః -
ప్రసన్నో బభూవాథ వాగ్భిః స్తుతోஉసౌ
గురుం ప్రాహ భూతేశపుత్రో మహాత్మా ।
వరం తే దదామీ హ పుత్రానభీష్టాన్
స్వమృత్యుం జయత్వఞ్చ తారుణ్యమేవమ్ ॥ 98

స్తోత్రేణానేన యో మర్త్యః త్వయోక్తేన గురో! భువి ।
ఆనన్దయతి మాం నిత్యం త్రిసన్ధ్యం మానవోత్తమః ॥ 99

పుత్రధనధాన్యాది సమ్పదో లభతే ధ్రువమ్ ।
అపమృత్యుజయం చాపి సౌభాగ్యం రాజపూజ్యతామ్ ॥ 100

నారదః :-
ఇది దత్త్వా వరం తస్మై దేవాన్ సర్వాన్ విసృజ్య చ ।
జగామ శిఖినా తస్మాత్ కుమారో వృషభాచలమ్ ॥ 101

తత్ర రమ్యే శుచౌ దేశే దదర్శ సర ఉత్తమమ్ ।
స్నానార్థం దేవపూజార్థం పద్మోత్పల సుశోభితమ్ ॥ 102

## స్కన్దస్య తపఃకరణప్రకారః

కృతస్నానః సరస్తీరే కుమారః సముపావిశత్ ।
దృష్ట్వా తపన్తం వాయుఞ్చ తత్సమీపే షడాననః ॥ 103

త్రిసన్ధ్యం దేవదేవేశం నారాయణమనుస్మరన్ ।
అతిష్ఠత్తప ఉగ్రఞ్చ సమాధిధ్యానసంయుతః ।
ధ్యాయన్నారాయణం దేవం శఙ్ఖచక్రధరం పరమ్ ॥ 104

పాదద్వయాలఙ్కృతభూమిభాగో భాసా జ్వలత్కాఞ్చనతుల్యతేజాః ।
ధ్యాయన్ పరం బ్రహ్మ కుమార ఆస్తే పరాత్పరం యన్మహతో మహత్తత్ ॥105

ఇతి శ్రీవామనపురాణే క్షేత్రఖణ్డే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే సుబ్రహ్మణ్యస్య
వృషభాద్రిప్రాప్తివర్ణనం నామ ఏకవింశో ఽధ్యాయః





అనియిట్లు బృహస్పతి స్తుతింపగా శివునికుమారుడగు సుబ్రహ్మణ్యేశ్వరుడు సంతసించి యాతనితో బృహస్పతీ! నీకు నీవభిలషించినట్టి పుత్రులను నీవు నీ మృత్యువును జయించునటులను, నీకు యౌవనము నొసంగుచున్నాను. 98

నీవిపుడు స్తుతించిన యీస్తోత్రముచే భూలోకమున నన్ను మూడువేళల యందును సంతసపరచునట్టి మనుష్యుడు 99

పుత్రులను, ధనధాన్యములను, సంపదలను బలవంతపు చావులను పొందకుండుట,సౌభాగ్యమును, రాజమర్యాద లను పొందును. 100

అనియిట్లు వరము నొసంగి దేవతలను విడచి మయూర మునెక్కి యచ్చటి నుండి వేంకటాచలమునకు వెళ్ళెను. 101

నారదుడు :-
ఆ పర్వతమున నొక సుందర పవిత్రస్థలమున చక్కని తటాకమును గాంచెను. ఆ తటాకము స్నానమునకు తగినదై, దేవపూజకు తగిన పద్మములతోను కలువలతోను ప్రకాశించునదై యుండెను. 102

## కుమారస్వామి తపమొనర్చిన విధము

ఆ సరస్సున కుమారస్వామి స్నానమొనర్చి ఆ సమీపము ననే వాయువు తపమాచరించుచుండుటను గాంచి యాతని దగ్గరనే 103

పరాత్పరుడును, శంఖ చక్ర ధారియగు తానును మూడు వేళలయందును శ్రీమన్నారాయణుని ధ్యానించుచు సమాధి నిష్ఠుడై ధ్యానయోగము నవలంబించి మహత్తరమైన తపస్సున నుండెను. 104

రెండుపాదములను భూమిపైనిలపి బంగారుకాంతితో ప్రకాశించుచు పరులుగా తలంపబడు బ్రహ్మరుద్రేందా దుల కంటెగొప్పవాడును తననుమించిన గొప్పవస్తువులే నట్టి శ్రీమన్నారాయణునిగూర్చి ధ్యానించుచు ఘోర తపము నాచరించెనని నారదుడు వాల్మీకిమహర్షికి తెలిపెను.

ఇది శ్రీవామన పురాణమున క్షేత్రఖండమున శ్రీవేంకటాచలమాహాత్మ్యమున
సుబ్రహ్మణ్యుడు శ్రీవృషభాద్రి కేగుట యనెడు ఇరువది యొకటవ అధ్యాయము